# తులనాత్మక రాజకీయాలు

## ఎం.ఏ.రాజనీతి శాస్త్రము,రెండవ సంవత్సరము,పేపర్-1


**రచయితలు**

**ఆచార్య ఎం.వి.యస్.కోటేశ్వరరావు.**M.A.,Ph.D.
అసోసియేట్ ప్రొఫెసర్
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము
ఆచార్య నాగార్జున యూనివర్సిటి
నాగార్జున నగర్

**డా॥ ఎం.పాండు రంగారావు.**M.A.,Ph.D.
లెక్చరర్
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర పి.జి.విభాగము
సర్ సి.ఆర్.ఆర్.కాలేజి
ఏలూరు

**డా॥ వి.దోసగిరి రావు.**M.A.,Ph.D.
అసోసియేట్ ప్రొఫెసర్
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము
ఆంధ్ర విశ్వవిద్యాలయ,విశాఖపట్నం.

**డా॥ వి.బాలకృష్ణ** M.A.,Ph.D.
లెక్చరర్
రాజనీతి శాస్త్ర పి.జి.విభాగము
సర్ సి.ఆర్.ఆర్.కాలేజి, ఏలూరు.

**డా॥ కె.రామచంద్రమూర్తి.**M.A.,Ph.D.
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము
సర్ సి.ఆర్.ఆర్.కళాశాల,ఏలూరు.

సంపాదకులు
**ఆచార్య వి.భవాని** ,M.A.,Ph.D.
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము.
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

సమన్వయ కర్త
**డా.యం.రవిశేఖర్.,యం.ఏ.,యల్.యల్.బి.,పి.హెచ్.డి.,**
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగము
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

డైరెక్టర్
**ఆచార్య .వి.చంద్రశేఖర రావు. ఎం.కాం.,పి.హెచ్డి**

దూరవిద్యా కేంద్రము
**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ,నాగార్జున నగర్-522 510**

Ph :0863-2293299 , (08645) 211023 ,211024, Cell :9848285518
E-mail : info@anucde.ac.in
Website: www.anucde.ac.in

# ముందుమాట

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 1976లో స్థాపించబడినది మొదలు నేటి వరకు ప్రగతి పథంలో పయనిస్తూ వివిధ కోర్సులు, పరిశోధనలు అందిస్తూ, 2003వ సంవత్సరంలో NAAC చే $B^{++}$ (80-85) గ్రేడును సంపాదించుకొని దేశంలోనే ఒక ప్రముఖ విశ్వవిద్యాలయంగా గుర్తింపు సాధించుకొన్నదని తెలియజేయటానికి ఎంతో సంతోషిస్తున్నాను. ప్రస్తుతం గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాలలోని సుమారు 300 అనుబంధ కళాశాలల విద్యార్థులకు డిగ్రీ, పి.జి. స్థాయి విద్యాబోధనతో పాటు పరిశోధన డిగ్రీలను కూడా ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం అందిస్తోంది.

ఉన్నత విద్యను అందరికి అందించాలన్న లక్ష్యంతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, దూర విద్యా కేంద్రాన్ని స్థాపించింది. దీని ద్వారా పూర్తి స్థాయిలో కళాశాలకు వెళ్ళి విద్య నభ్యసించలేనివారికి, ఎంతో వ్యయ భరితమైన ఫీజులు చెల్లించలేని వారికి, ఉన్నత విద్య చదవాలన్న కోరికవున్న గృహిణులకు ఈ దూర విద్యావకాశం ఎంతో దోహదపడుతుంది. ఇట్టి వారందరికి తమ ముంగిట్లో విద్యను అందించే ఉద్దేశ్యంతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, 2003-04 విద్యా సంవత్సరంలో డిగ్రీస్థాయిలో బి.ఎ., బి.కాం.; పి.జి. స్థాయిలో ఎం.ఎ., ఎం.కాం., ఎం.ఎస్.సి., ఎం.బి.ఎ, ఎల్ఎల్.యమ్ కోర్సులను ప్రారంభించడం జరిగింది.

ఈ దూర విద్యా పద్ధతి ద్వారా విద్యనభ్యసించే విద్యార్థుల కొరకు రూపొందించే పాఠ్యాంశాలు, సులభంగాను, సరళంగాను, విద్యార్థి తనంతట తానుగా అర్థం చేసికొనేలా ఉండాలనే ఉద్దేశ్యంతో విశేష బోధనానుభవం కలిగి, రచనా వ్యాసంగంలో విశేష అనుభవంగల అధ్యాపకులతో పాఠ్యాంశాలను వ్రాయించటం జరిగింది. వీరు ఎంతో నేర్పుతో, నైపుణ్యంతో, నిర్ణీత సమయంలో పాఠ్యాంశాలను తయారుచేశారు. ఈ పాఠ్యాంశాలపై విద్యార్థినీ విద్యార్థులు, ఈ పాఠ్యాంశాల బోధనలో నిష్ణాతులైన వారు ఇచ్చే సలహాలు, సూచనలు సహృదయంతో స్వీకరించబడతాయి. నిర్మాణాత్మకమైన సూచనలను గ్రహించి ముున్ముందు చేసే ప్రచురణలలో మరింత నిర్దిష్టంగా, మరింత సులువుగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ప్రచురణ చేయగలం. ఈ పాఠ్యాంశాల అవగాహన కోసం, సంశయాల నివృత్తి కోసం డిగ్రీ స్థాయిలో వారాంతపు తరగతులు, పి.జి. స్థాయిలో కాంటాక్ట్ క్లాసులు ఏర్పాటు చేయుటం జరిగింది.

దూర విద్యా కేంద్రం ద్వారా విజ్ఞాన సముపార్జన చేసి, ఉన్నత విద్యార్హతలు సంపాదించి జీవనయాత్ర సుగమం చేసుకోవడమేగాక, చక్కటి ఉద్యోగావకాశాలు పొంది, ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరాలని వాటి ద్వారా దేశ పురోగతికి దోహదపడాలని నా ఆశయం. రాబోయే సంవత్సరాలలో దూర విద్యా కేంద్రం మరిన్ని కొత్త కోర్సులతో దిన దినాభివృద్ధి చెంది ప్రజలందరికి అందుబాటులోకి రావాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ మా ప్రయత్నానికి సహకరించిన దూర విద్యా కేంద్రం డైరెక్టర్లకు, సంపాదకులకు, రచయితలకు నా అభినందనలు.

**ఆచార్య .కె.వియన్నా రావు**
ఇన్‌చార్జ్
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

## M.A. (Final) Political Science

## SYLLABUS

# PAPER - I : COMPARATIVE POLITICS

1. Introduction :
   a) Meaning, Nature and Scope
   b) Growth of the Study of Comparative Politics
2. Political Development and Political Modernisation
   a) Concept of Development Syndrome - Analysis of Lucian pye.
   b) Political Modernisation and Political Decay - Samuel Huntington
3. Dependency Theory :
   a) Centre - periphery - The Third World Perspectives
   b) Origins and relevanc
4. National Building in Developing Socieites - Ethnicity, Region, Religion and Political Mobilisation.
   a) Mexico b) Nigeria c) Pakistan
5. Political Culture and Political Socialisation :
   a) Political Culture - Meaning and Nature
   b) Change and Political Socialisation
   c) Agents of Political Socialisation
6. Ideology :
   a) Political Ideology : Meaning, Nature and General Characteristic
   b) Ideologies and Political Systems
7. Constitutionlism :
   a) Meaning and Development of the term
   b) Problems and Prospects
8. Party Systems and Election :
   a) Party System - Nature, Determinats and Functions
   b) Typological Illustration
   c) Elections - Comparative Systems
9. Pressure Groups
   a) Group Theory - Meaning and Salient Features, Functions
   b) Characteristic Features of Pressure Groups and their Functions.
10. Democracy in Developing Countries
    a) Problems of Democracy

b) Decline and Breakdown of Democractic Institutions

c) Resurgence of Democracy

11. Representation :
    a) Doctrine of Legislative Mandate
    b) Representation - Territorial, Proportional, Minority and functional
12. Civil Culture

**Text Books :**

1. Gabriel Almond and Bingham Powell, Comparative Politics; A development Approach.
2. Lucian Pye : Aspects of Political Development
3. J.C. Johari : Comparative Politics
4. Howard, J. Wiarda : New Directions in Comparative Politics

**References Books :**

| | | | |
|---|---|---|---|
| 1. | S.M. Lipset | : | The Political Man |
| 2. | Mortan R. Davies & vaugham A Lewis | : | Models of Political Systems, |
| 3. | Gwendolen Carter & John H. Herz | : | Government and Politics in the twentieth century |
| 4. | Samuel, H. Beer | : | Modern Political Development |

**M.A. Political Science (Final) DEGREE EXAMINATION, DECEMBER 2005.**

Paper I - **COMPARATIVE POLITICS**

Time : Three hours  Maximum : 100 marks

Answer any FIVE questions
All questions carry equal marks.

1. Explain the growth of comparative politics in modern times.
   నవీన కాలములో తులనాత్మక రాజకీయాల అధ్యయన అభివృద్ధిని గూర్చి వివరింపుము.

2. Examine the concept of political modernisation.
   రాజకీయ ఆధునీకీకరణ భావనను గూర్చి పరిశీలింపుము.

3. Discuss the patterns and problems of Nation Building in developing nations.
   అభివృద్ధి చెందుచున్న దేశాలలో జాతీయ నిర్మాణ ధోరణుల్ని, సమస్యలను చర్చించుము.

4. Explain the concept of Political Culture.
   రాజకీయ సంస్కృతి భావనను గూర్చి వివరింపుము.

5. Discuss the problems and prospects of constitutionalism in the third world countries.
   మూడవ ప్రపంచ దేశాలలో రాజ్యాంగతా వాద సమస్యలను మరియు భవితను గూర్చి చర్చింపుము.

6. Discuss the nature and functions of political parties in a democratic political systems.
   ప్రజాస్వామ్య రాజకీయ విధానంలో రాజకీయ పార్టీల స్వభావమును మరియు విధులను చర్చింపుము.

7. What is Group Theory? Discuss its features and significance.
   సమూహ సిద్ధాంతమనగానేమి? దాని లక్షణములను మరియు ప్రాముఖ్యతను చర్చించుము.

8. Write an essay on the decline and breakdown of democratic institutions today.
   నేడు ప్రజాస్వామ్య వ్యవస్థ క్షీణించుటకు మరియు విఫలమగుటకు గల కారణములను గూర్చి వ్యాసమును వ్రాయుము.

9. Discuss the problems of Representation.
   ప్రాతినిధ్య విధానమునకు గల సమస్యలను చర్చింపుము.

10. Write short notes on any TWO of the following :

    (a) Concept of Dependency, (b) Political Development, (c) Minority Representation, (d) End of Ideology.

    ఈ క్రింది వాటిలో ఏ రెండింటికైన జవాబులను వ్రాయుము.

    (a) ఆధారిత భావన, (b) రాజకీయాభివృద్ధి, (c) అల్ప సంఖ్యాక ప్రాతినిధ్యము, (d) భావజాల ముగింపు.

(DPS 21)

**M.A. (Final) DEGREE EXAMINATION, MAY 2006.**

Political Science

Paper I - **COMPARATIVE POLITICS**

Time : Three hours Maximum : 100 marks

Answer any FIVE questions

All questions carry equal marks.

1. Trace the growth of the study of 'comparative politics'
   'తులనాత్మక రాజకీయాల' అధ్యయన పెరుగుదలను గుర్తింపుము.

2. Estimate Lucian Pye's contribution to the study of comparative politics.
   తులనాత్మక రాజకీయాల అధ్యయనమునకు లూసియన్‌పై కృషిని అంచనావేయుము.

3. What is the debate on the 'centre-periphery' dichotomy ?
   'కేంద్రము – పరిధి'ల ద్వంద్వములపై గల చర్చ ఏమి ?

4. What are the major problems that Mexico faces in the Nation - building process ?
   జాతీయ నిర్మాణ ప్రక్రియలో మెక్సికో ఎదుర్కొను ముఖ్య సమస్యలు ఏవి ?

5. Explain the concept of Political culture.
   రాజకీయ సంస్కృతి భావనను గూర్చి వివరింపుము.

6. Do you think that 'ideology' plays a significance role in the contemporary political world ?
   ప్రస్తుత (సమకాలీన) రాజకీయ ప్రపంచంలో 'భావజాలము' ప్రముఖమైన / ప్రాముఖ్యమైన పాత్రను పోషించునని నీవు తలంచెదవా ?

7. What are the problems of constitutionalism that a developing nation faces ?
   ఒక అభివృద్ధి చెందుతున్న దేశం / జాతి ఎదుర్కొను రాజ్యాంగవాద సమస్యలు ఏవి ?

8. What kind of electoral reforms are suggested to a developing nation ?
   అభివృద్ధి చెందుతున్న దేశానికి / జాతికి ఏ రకమైన ఎన్నికల సంస్కరణలు సూచించబడుచున్నవి ?

9. Discuss the scope of 'pressure' groups in the developed nations.
   అభివృద్ధి చెందిన దేశాలలో/జాతులలో 'వత్తిడి' సమూహాల పరిధిని చర్చించుము.

10. Write short notes on any TWO of the following :
    (a) Political system
    (b) Multi-party system
    (c) Democratic process in the decision - making.
    (d) Representation.

    ఈ క్రింది వానిలో ఏ రెండింటికైనా సంక్షిప్తముగా వ్రాయుము :

    (a) రాజకీయ వ్యవస్థ
    (b) బహుళ – పార్టీల వ్యవస్థ
    (c) నిర్ణయీకరణలో ప్రజాస్వామిక ప్రక్రియ
    (d) ప్రాతినిధ్యము.

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | పరిచయం | 1.1 - 1.16 |
| 2. | రాజకీయాభివృద్ధి - రాజకీయ ఆధునీకరణ | 2.1 - 2.11 |
| 3. | ఆధీనత భావ సిద్ధాంతము | 3.1 - 3.6 |
| 4. | రాజకీయ భావజాలం - రాజకీయ వ్యవస్థలు | 4.1 - 4.8 |
| 5. | రాజకీయ సంస్కృతి | 5.1 - 5.8 |
| 6. | రాజకీయ సామాజికీకరణ | 6.1 - 6.9 |
| 7. | రాజ్యాంగ వాదం | 7.1 - 7.9 |
| 8. | పార్టీ వ్యవస్థ, స్వభావము, విధులు, వివిధ దేశాలలో పార్టీ వ్యవస్థ | 8.1 - 8.13 |
| 9. | ప్రభావ వర్గాలు | 9.1 - 9.10 |
| 10. | ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందుతున్న రాజ్యాలు | 10.1 - 10.12 |
| 11. | ప్రాతినిధ్యము | 11.1 - 11.13 |
| 12. | పౌర సంస్కృతి | 12.1 - 12.12 |

పాఠం- 1

# పరిచయము (INTRODUCTION)

## 1.0 లక్ష్యం :

ఆధునిక రాజనీతి శాస్త్రంలో తులనాత్మక రాజకీయాల అధ్యయనం ఇటీవల కాలంలో చాల ప్రాధాన్యతను సంతరించుకొంది. తులనాత్మక రాజకీయాలు అంటే ఏమిటి? వాటి స్వభావము, పరిధి, తులనాత్మక రాజకీయాల అధ్యయన వికాసం మరియు రాజకీయాల అధ్యయనంలో వివిధ దృక్పధాలను గురించి తెలుసుకోవటమే ఈ పాఠం యొక్క లక్ష్యం.

## విషయ సూచిక


1.1 పరిచయం
- 1.1.1 ప్రాంతీయతత్వం
- 1.1.2 అమూర్త రాజకీయ భావాలు (Configurative)
- 1.1.3 లాంచనత్వము

1.2 రెండవ ప్రపంచ యుద్ధానంతరము రాజనీతి శాస్త్ర అధ్యయన దృక్పధంలో మార్పులు
- 1.2.1 అధ్యయన పరిధి విస్తృతకై అన్వేషణ
- 1.2.2 వాస్తవికతకై అన్వేషణ
- 1.2.3 నిర్దుష్టమైన ఫలితాలకై అన్వేషణ : (The search for precision)
- 1.2.4 నూతన అంశాలకై అన్వేషణ.
- 1.2.5 తులనాత్మక రాజకీయాలు - నిర్వచనం

1.3. ఆధునిక తులనాత్మక రాజనీతి ప్రధాన లక్షణాలు
- 1.3.1 విశ్లేషణాత్మక మరియు అనుభవవేద్య దర్యాప్తులు
- 1.3.2 మౌలిక సదుపాయాలను అధ్యయనము చేయుట
- 1.3.3 అభివృద్ధి చెందుచున్న సమాజంపై శ్రద్ధ
- 1.3.4 అంతర్గత పద్ధతులు

1.4 తులనాత్మక రాజనీతి శాస్త్ర స్వభావము మరియు పరిధి
- 1.4.1 రాజకీయ కార్యకలాపం
- 1.4.2 రాజకీయ ప్రక్రియ
- 1.4.3 రాజకీయ శక్తి

1.5. తులనాత్మక రాజనీతి అభివృద్ధి
- 1.5.1 అభివృద్ధి చెందని దశ

1.5.2 అభివృద్ధి చెందుచున్న దశ

1.5.3 అభివృద్ధి చెందిన దశ

1.6 తులనాత్మక రాజకీయ అధ్యయన వివిధ దృక్పధాలు:

1.6.1 సాంప్రదాయక దృక్పధము

1.6.1.1 తాత్విక దృక్పధము

1.6.1.2 చారిత్రిక దృక్పధము

1.6.1.3 చట్ట పరమైన దృక్పధము

1.6.1.4 వ్యవస్థ లేదా సంస్థా దృక్పధము

1.6.1.5 సాంప్రదాయ దృక్పధము - విమర్శ

1.7 ఆధునిక దృక్పధాలు.

1.7.1 సామాజిక దృక్పధము

1.7.2 మనస్తత్వ శాస్త్ర దృక్పధము

1.7.3 ప్రవర్తన దృక్పధము

1.7.4 శాస్త్రీయ దృక్పధము

1.7.5 నిర్మితుల - విధుల దృక్పధము

1.7.6 వ్యవస్థా దృక్పధము

1.7.7 ఆర్థిక దృక్పధము

1.7.8 అనుకరణ దృక్పధము

1.7.9 మార్క్సు దృక్పధము

1.8 సారాంశము

1.9 మాదిరి ప్రశ్నలు

1.10 చదువదగిన గ్రంధాలు

## 1.1 పరిచయం:

ఆధునిక రాజనీతి శాస్త్రంలో తులనాత్మక రాజకీయాలు ప్రముఖ స్థానాన్ని ఆక్రమించుకొన్నవి. తులనాత్మక రాజకీయ అధ్యయనానికి చిరకాల చరిత్ర ఉంది. దీని ప్రారంభం క్రీ.పూ. 4వ శతాబ్దంలో అరిస్టాటిల్‌తో మొదలైంది. అరిస్టాటిల్ రాజనీతి శాస్త్ర పితామహుడే కాకుండా శాస్త్రీయ దృక్పధంతో తులనాత్మక రాజకీయాల అధ్యయనానికి కూడా ప్రారంభకుడని చెప్పవచ్చును. నేటి రాజకీయాధ్యయనాల్లో తలెత్తే అంశాలు, అధ్యయన పద్ధతులు మొ॥ వాటిని ఆయన అప్పుడే తన రచనల్లో ప్రస్తావించారు. అరిస్టాటిల్ నుంచి స్ఫూర్తి పొందిన అనేక తత్వవేత్తలు - సిసిరో, పోలిబియస్, టాసిటస్, మాకియావెల్లీ, మాంటెస్క్యూ, బోడిన్ సాధారణ రాజకీయ వ్యవస్థల అధ్యయనం, వాటి వర్గీకరణ రకాలు, వాటి అభివృద్ధి, వాస్తవంలో అవి ఎలా పనిచేస్తున్నాయో పరిశీలించటం మొదలగు అంశాలను వివిధ కాలాల్లో తమ రచనల్లో ప్రస్తావించారు; విశ్లేషించారు, సిద్ధాంతీకరించారు కూడా.

గ్రీకుల కాలం నుంచి 19 వ శతాబ్దం వరకు రకరకాల సిద్ధాంతాలు రాజనీతి అధ్యయనంలో వెలువడ్డాయి. అయితే 19 వ శతాబ్దం నాటికి అనేక ఇతర అంశాలు కూడా చోటుచేసుకొని రాజకీయ వ్యవస్థల వర్గీకరణ విస్తృతంగా పెరిగింది.

కొంతమంది రచయితలు ముఖ్యంగా డేవిడ్ ఆప్టర్ ప్రభుత్వాలను నియంతృత్వ, అల్పజన పరోక్ష ప్రాతినిధ్య, ప్రత్యక్ష ప్రాతినిధ్య ప్రభుత్వాలను ప్రాతినిధ్య పరంగా వర్గీకరించారు. మార్క్సిస్టులు ప్రబల ఆర్థికవర్గం ప్రాతిపదికగా భూస్వామ్య, బూర్జువా, శ్రామికవర్గ వ్యవస్థలుగా వర్గీకరించారు. గతంలో రాజనీతి శాస్త్రవేత్తలు పైనుదహరించబడిన రాజకీయ వ్యవస్థల వర్గీకరణను సాంప్రదాయక పద్ధతుల ద్వారా అధ్యయనం చేయబడేది.

సాంప్రదాయ పద్ధతులననుసరించి అధ్యయనం చేయు రాజనీతి శాస్త్రవేత్తలు పాశ్చాత్యరాజ్యాలు లేదా పశ్చిమ రాజ్యాలలోని ప్రభుత్వాలను, ప్రభుత్వాంగాలను (శాసన నిర్మాణ సభ కార్యనిర్వాహక, న్యాయశాఖ) వివిధ రాజ్యాంగాలను, పౌరహక్కులు, విధులు, రాజకీయబద్ధత (Political Obligation), రాజకీయ సూత్రాలు, సిద్ధాంతాలు మొదలగు అంశాలకు మాత్రమే పరిమితమైరి.

రెండవ ప్రపంచ యుద్ధానికి పూర్వము తులనాత్మక ప్రభుత్వాలపై సాంప్రదాయ పద్ధతుల ద్వారా జరిపిన అధ్యయనంను ఆల్మండ్ మరియు పావెల్ మూడు సిద్ధాంత భావనలతో వివరించిరి. అవి. 1 ప్రాంతీయ తత్వం (Parochialism), 2. అమూర్త రాజకీయత్వం. (Configurative), 3. లాంఛనత్వం (Formalism),

**1.1.1 ప్రాంతీయత్వం (Parochialism)** : రెండవ ప్రపంచయుద్ధంనకు పూర్వము తులనాత్మక ప్రభుత్వ అధ్యయనం కేవలం ఐరోపా ఖండంలోని అగ్రరాజ్యాలైన బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, రష్యా రాజ్యాలలోని ప్రభుత్వాలను, ప్రభుత్వ సంస్థలను గురించి అధ్యయనము చేయుటకు మాత్రమే పరిమితమైంది. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా (దక్షిణ అమెరికా) ఖండాల్లోని రాజకీయ వ్యవస్థలను గూర్చి అతి తక్కువమంది మాత్రమే అధ్యయనం చేసెడివారు. అదియును కూడా వారు ఏదో ఒక ప్రాంతానికి లేదా (క్షేత్ర అధ్యయనం) (Case study) మాత్రమే పరిమితమై పరిశోధనలను జరిపిరి. ఒక విధంగా చెప్పాలంటే ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాలలోని రాజకీయ వ్యవస్థలను అధ్యయనం చేయటంలో రాజనీతి శాస్త్రజ్ఞులు నిర్లక్ష్యము వహించారనే చెప్పవచ్చును. ఐరోపాలోని అగ్రరాజ్యల్లోని రాజ్యాంగాలును, ప్రభుత్వ సంస్థల నిర్మాణాలను, వివిధ రూపాలను, వ్యవస్థల పనితీరును గురించి అధ్యయనం చేస్తూ అవే ప్రపంచ రాజకీయ వ్యవస్థలకు ప్రాతిపదికగా భావించిరి.

**1.1.2. అమూర్త రాజకీయ భావాలు (Configurative)** : తులనాత్మక ప్రభుత్వ అధ్యయనములో ప్రధానముగా ఆయా వ్యవస్థలు ఏ విధమైన ప్రభుత్వాలను కలిగి ఉన్నది. ఉదా॥ పార్లమెంటరీ విధానము, అధ్యక్ష ప్రభుత్వ విధానం, ఏకకార్య నిర్వాహక వర్గ ప్రభుత్వము. బహుకార్య నిర్వాహకవర్గ ప్రభుత్వ విధానములను మొ॥ అంశాలను గూర్చి మాత్రమే అధ్యయనం చేయడమైనది. వివిధ వ్యవస్థల మధ్య తులనాత్మక పరిశోధన లేదా అధ్యయనం అతి తక్కువగానే ఉన్నది. ఫ్రెడ్రిక్ రచించిన రాజ్యాంగ ప్రభుత్వం ప్రజాస్వామ్యం (Constitutional Government and Democracy) 19 వ శతాబ్దం నాటి అమూర్త రాజకీయ భావాలను చర్చించింది. తన రచనల్లో ప్రజాస్వామ్య వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయుటకు ప్రజాస్వామ్య సంస్థల నిర్వహణ, అనుకూల వాతావరణం, సుస్థిర రాజకీయ సంప్రదాయాలు మొ॥ అంశాలను విశదీకరించిరి. ఫ్రెడ్రిక్ రచనల్లో కూడ ఐరోపా రాజకీయ వ్యవస్థలకు మాత్రమే పరిమితమైనదేగాని తులనాత్మక విశ్లేషణ అంతగా లేదు.

**1.1.3. లాంఛనత్వం (Formalism)** : సాంప్రదాయక దృక్పథంను అనుసరించిన రాజనీతి శాస్త్రజ్ఞులు ప్రభుత్వ సంస్థలు, వాటి చట్టబద్ధత, నియమాలు, సూత్రాలు, రాజకీయ భావాలు, రాజకీయ సిద్ధాంతాలుపై మాత్రమే కేంద్రీకరించిరేగాని, ఆ సంస్థలు పని చేసే తీరు తెన్నులు, వివిధ సంస్థల మధ్యనున్న సమ సంబంధ సామ్యాలు (Interaction), ప్రవర్తన (behaviour)

గూర్చి అధ్యయనము చేయలేదని విమర్శకు గురియైనది. ఉదా॥ బ్రిటిష్ రాజ్యాంగాన్ని గురించి అధ్యయనం చేస్తున్నప్పుడు ఇంగ్లండ్‌లో రాజ్యాంగం ఏ రకంగా అభివృద్ధి చెందింది, లాంచనప్రాయమైన సంస్థలు నిర్మాణంలో ఏ ఏ చట్టాలు ఏ ఏ కాలంలో దోహదం చేశాయి మొదలగు అంశాలను వివరించడానికే ప్రయత్నాలు జరిగాయి. వాస్తవానికి ఇంగ్లాండ్‌లో రాజ్యాంగానికి సంబంధించినంత వరకు అధికార పత్రాలంటూలేవు. ఆ దేశ రాజ్యాంగమంతయు ఆ దేశ ప్రజల ఆచార సాంప్రదాయాల మీద ఆధారపడినది. బ్రిటిష్ పాలకుడికి, ప్రజలకు మధ్య జరిగిన ఒప్పందాలు, రాజకీయ సంబంధాలను సూచించే ప్రకటనలు, చట్టాలు - మాగ్నకార్టా, బిల్ ఆఫ్‌రైట్స్ ఈ కోవకు చెందినవే.

రెండవ ప్రపంచ యుద్ధానికి పూర్వం రాజనీతి శాస్త్ర పరిశోధన అమెరికా ప్రజాస్వామ్య వ్యవస్థలోని అధిపతి ('boss') యంత్రాంగం ("machine") ల మధ్య సంబంధం, వత్తిడి వర్గాలు, లాబియింగ్ ల (Lobbying) ప్రభావము వార్త ప్రచార ప్రసార సాధనాల (mass communication) పై ఏవిధంగా ప్రభావితం చేస్తుంది, మరియు ప్రభుత్వ నిర్వహణలో రాజకీయ పాలనా నాయకత్వం (Politico - administrative leadership) ఎదుర్కొనుచున్న సమస్యలపై మాత్రమే దృష్టిని కేంద్రీకరించబడెను. మరియు ప్రజాస్వామ్యము VS నియంతృత్వముపై చర్చ జరిగేది. అలాగే బ్రిటిష్ వారు అనుసరించిన పార్లమెంటరీ వ్యవస్థ, ఆమెరికా అనుసరించిన అధ్యక్ష విధానముపై చర్చ జరిగేది. ఈ రెండు వ్యవస్థలలోని లోటుపాట్లను తులనాత్మకంగా సాంప్రదాయ పద్ధతులలో రాజనీతి శాస్త్రజ్ఞులు విశ్లేషించెడివారు.

## 1.2 రెండవ ప్రపంచ యుద్ధానంతరము మార్పులు:

అయితే రెండవ ప్రపంచ యుద్ధానంతరము తులనాత్మక రాజకీయ అధ్యయనంలో ఎన్నో మార్పులు చోటు చేసుకొన్నాయి. రాజనీతి శాస్త్రజ్ఞులు తమ అధ్యయనంలో నూతన దృక్పథాలను, పద్ధతులను అవలంభించారు. అందుకు కారణం రెండవ ప్రపంచ యుద్ధానంతరము ప్రపంచ రాజకీయ వ్యవస్థలో ప్రధానంగా మూడు మార్పులు చోటు చేసుకున్నవి. అవి:

1. రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా (దక్షిణ అమెరికా) ఖండాల్లోని వలస ప్రాంత ప్రజల్లో జాతీయ భావము పెల్లుబికినది. వారి జాతీయోద్యమాల ద్వారా, రాజకీయ స్వాతంత్రోద్యమాల ద్వారా వలస విధానం బలహీనబడి ఎన్నో నూతన రాజ్యాలు ఆవిర్భవించినవి. వారి భిన్న సంస్కృతులు, సాంఘిక సంస్థలు, వివిధ రాజకీయ లక్షణాలు కలిగి నూతన రాజ్యాలుగా, ఆవిర్భవించినవి. వీటినే 'అభివృద్ధి చెందుతున్న రాజ్యాలు' అందురు.
2. అట్లాంటిక్ రాజ్యాల రాజకీయ ప్రాబల్యము బలహీన పడింది. అంతర్జాతీయ శక్తి (International Power) పూర్వపు వలస ప్రాంతాలకు, మధ్య ప్రాశ్చ్య దేశాలకు విస్తరించబడినది.
3. జాతీయ, అంతర్జాతీయ రాజకీయ వ్యవస్థలో విధానాలను, నిర్దేశించే స్థాయికి కమ్యూనిజం (కమ్యూనిష్టు రాజ్యాలు) ఒక బలమైన శక్తిగా, పోటీగా ఎదగగలిగినవి.

పై అంశాలను అధ్యయనం చేయుటకు నూతన పద్ధతులను అనుసరించే ప్రయత్నంను ఆధునిక రాజనీతి శాస్త్రజ్ఞులు అవలంబించిరి. ఆ ప్రయత్నంలో భాగంగానే వారు నాలుగు అంశాలను దృష్టిలో పెట్టుకొని అధ్యయనము చేసిరి. అవి:

**1.2.1 అధ్యయన పరిధి విస్తృతికై అన్వేషణ: (Search for broader scope)** : పాశ్చాత్యేతర రాజ్యాల అధ్యయన ఆవశ్యకతను సర్వత్రా గుర్తించడం జరిగింది. తులనాత్మక పద్ధతిలో రాజకీయ అంశాలను, రాజకీయ ప్రక్రియలను అధ్యయనము చేయుటకు ఆధునిక రాజనీతి శాస్త్రజ్ఞులు నూతన దృక్పథాలను ప్రవేశ పెట్టిరి. దానితోపాటు విధాన నిర్ణయం (Policy Decision), విధాన అధ్యయనం పట్ల ఆధునిక కాలంలో ఆసక్తి బాగా పెరిగినది. పాశ్చాత్యేతర రాజనీతి శాస్త్రజ్ఞులు ఎంతో కాలంనుండి

నిర్లక్ష్యమునకు గురియైన పాశ్చాత్యేతర రాజ్యాల వినూత్నమైన సాంఘిక, రాజకీయ సంస్థల మరియు సాంస్కృతిక లక్షణాలను అన్వేషించి విశ్లేషించడమైనది.

**1.2.2. వాస్తవికతకై అన్వేషణ (Search for Realism):** అమెరికన్ రాజనీతి శాస్త్రజ్ఞులు సాంప్రదాయ వైఖరిపట్ల తీవ్ర అసంతృప్తి చెంది అనుభవపూర్వక అధ్యయనం పట్ల ప్రధానంగా ప్రవర్తనావాద ఉద్యమంవైపు ఆకర్షితులైరి. ఈ ప్రవర్తనావాద దృక్పథం విషయ సేకరణ, పరిశీలన మరియు వాస్తవికతపై ఆధారపడి ఉంటుంది. వాస్తవములను సేకరించి మానవుని ప్రవర్తనకు రాజ్యానికి వున్న సంబంధాలను విశ్లేషించిరి. వ్యక్తి వాస్తవిక ప్రవర్తనమీదనే రాజకీయ సామాజిక దృక్పధం కేంద్రీకరించబడుతుంది. రాజకీయ పాత్రదారుడుగా (Political Actor), ఒత్తిడి వర్గ సభ్యుడుగా, పార్టీ సభ్యునిగా, శాసన సభ్యునిగా రాజ్యంలో వ్యక్తియొక్క ప్రవర్తనను ప్రవర్తనావాదం అధ్యయనం చేయును. ప్రవర్తనావాద ఉద్యమంలో సంస్థలకంటే వ్యక్తికి అధిక ప్రాధాన్యత ఇవ్వబడినది. చట్టం, సిద్ధాంతము, ప్రభుత్వం మొదలగు అంశాలను అధ్యయనం చేయుట నుండి విధాన రూపకల్పన వైపు ఆధునిక రాజనీతి శాస్త్రజ్ఞులు దృష్టిని మరల్చిరి. పాశ్చాత్య రాజ్యాల్లోని ప్రభుత్వ ప్రక్రియ రాజకీయ సమాచారము, రాజకీయ సామాజికీకరణ మొదలగు అంశాలను అధ్యయనము చేయుటయేగాక, పాశ్చాత్యేతర రాజ్యాల్లోని రాజకీయ వ్యవస్థలను గూర్చి కూడా అధ్యయనం చేయడం ప్రారంభించిరి. ఈ విధముగా ఆధునిక తులనాత్మక రాజకీయాలు కొత్త వరవడిని, నూతన ఉత్తేజానికి రూపకల్పన చేయబడినది.

**1.2.3. నిర్దుష్టమైన ఫలితాలకై అన్వేషణ: (The search for precision):** పాశ్చాత్య రాజ్యాలలో సాంకేతిక వైజ్ఞానిక రంగాల్లో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులు కూడా రాజనీతి శాస్త్రంలో నిర్దుష్టమైన పరిశోధనలకు, అన్వేషణకు దోహదమైనది. రాజకీయ హేతువు (Political Phenomena) ను శాస్త్రీయ పద్ధతిలో విశ్లేషించి రాజనీతి శాస్త్ర అధ్యయనమునకు వర్తింపజేసిరి. ఈ ప్రక్రియను పూర్వము అర్థ శాస్త్రము, మనస్తత్వ శాస్త్రములందు శాస్త్రవేత్తలు ఉపయోగించేవారు. ఆధునిక శాస్త్రవేత్తలు విషయ అన్వేషణలో అనుభవ పూర్వక పద్ధతులను (empirical methods) పాటించి తగిన సమాచారమును సేకరించి విశ్లేషించెడివారు. శోధకుడు పరిమాణాత్మక పద్ధతిని (quantification method) ఉపయోగించుట వలన స్పష్టమైన నిర్ణయాలు, ఫలితాలు కనుగొనుటకు వీలుపడినది. తత్ఫలితంగా రాజకీయ హేతువును అధ్యయనం చేయుటలో తులనాత్మక రాజనీతి శాస్త్ర స్వభావములో మార్పు వచ్చినది.

**1.2.4 నూతన అంశాలకై అన్వేషణ (The search for intellectual order):** నూతన అభివృద్ధి దశలో, ఆధునిక దృక్పధాల్లో అధ్యయనం చేయు రాజకీయపార్టీలు, వత్తిడి వర్గాల (Pressure groups) కార్యకలాపాలు, ఎన్నికల ప్రక్రియ, వార్త ప్రచార ప్రసార సాధనాల పాత్ర మొ॥ అంశాలకు సాంప్రదాయ పద్ధతుల్లో అధ్యయనం చేయు రాజ్యము, రాజ్యాంగము, ప్రాతినిధ్యం, పౌరహక్కులు - బాధ్యతలు మొదలగు అంశాలు కొలమానము కావు. తులనాత్మక రాజనీతి శాస్త్ర అభివృద్ధి దశలో రాజకీయ సంస్కృతి, రాజకీయాభివృద్ధి, ఆధునికీకరణ, రాజకీయ సమాజీకరణ మొ॥ నూతన అంశాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వబడినది. రాజకీయ ప్రక్రియను సంపూర్ణంగా అవగాహన చేసుకొనుటకు సాంఘిక జీవనము మొత్తం అధ్యయనము చేయవలసిన ఆవశ్యకత ఉంది. ఈ నేపధ్యంలోనే మానవుని సంస్కృతిని, అదేవిధంగా సామాజిక శాస్త్రమును, మనస్తత్వ శాస్త్రమును కూడా అధ్యయనం చేయవలసిన ఆవశ్యకత ఎంతో ఉంది. జర్మన్ సామాజిక శాస్త్రవేత్త మార్క్స్‌వెబర్, అమెరికా రాజకీయ సామాజిక శాస్త్రవేత్త టాల్కట్ పరసన్స్ (Talkott Parsons) మరియు హెరాల్డ్ లాస్‌వెల్, ఆల్మండ్ మరియు పవల్ (Almond and Powell) మొదలగు వారు ఆధునిక తులనాత్మక రాజకీయాల్లో ఆధునిక దృక్పధాల అభివృద్ధికి దోహదపడిన వారిలో ముఖ్యులు.

**1.2.5 తులనాత్మక రాజకీయాలు - నిర్వచనాలు:** తులనాత్మక రాజకీయాలను వివిధ రచయితలు ఈ క్రింది విధముగా నిర్వచించిరి.

యం.జి. స్మిత్ అభిప్రాయంలో "రాజకీయ వ్యవస్థల ఏర్పాటు వాటి లక్షణాలను, వాటి సంబంధాలను, విభేదీకరణలు మరియు మార్పులను గురించి అధ్యయనము చేయునదే తులనాత్మక రాజనీతి శాస్త్రము" అని నిర్వచించెను.

ఎఫ్.ఎ.ఫ్రీమన్ "ప్రభుత్వము యొక్క వివిధ స్వరూపాలు మరియు రాజకీయ సంస్థల గురించి తులనాత్మక విశ్లేషణయే తులనాత్మక రాజకీయ శాస్త్రము".

కర్టిన్ అభిప్రాయంలో "తులనాత్మక రాజనీతి ప్రత్యేకంగా వివిధ రాజ్య వ్యవస్థల యొక్క క్రమములను (Regularities), పోలికల (Similarities) ను, వ్యత్యాసాలను, రాజకీయ ప్రవర్తనలను అధ్యయనము చేయుట జరుగుతుంది. దీనిలో అర్థవంతంగా విశ్లేషణలు, చెప్పగలిగే ఊహాత్మకాంశాలు (Hypothesis), భావాలను పరిశీలించుకొనుట, సేకరించిన అంశాలను స్వీయానుభావ విషయాలను తరగతులుగా విభజించడం, పరిశీలించిన అంశాలను ఆచరణకు సాధ్యమైనట్లు చేయడం, వివిధ రకాలైన పరిశోధనా పద్ధతులైన నమూనాలను, వివిధ రకాలుగా కమ్యూనికేషన్ అంశాలను అధ్యయనం చేయడం జరుగుతుంది. దీనివలన విజ్ఞానము పెరుగుతుంది."

పై నిర్వచానలాధారంగా తులనాత్మక రాజకీయ, లక్షణాలను ఈ క్రింది విధంగా అర్థము చేసుకొనవచ్చును.

## 1.3 ఆధునిక తులనాత్మక రాజనీతి ప్రధాన లక్షణాలు: (Main Characteristic Features of the Comparative Politics.)

ఆధునిక తులనాత్మక రాజకీయాలు కొన్ని లక్షణాలు కలిగి ఉన్నాయి. వాటిని ఈ క్రింది విధంగా చర్చించవచ్చును. అవి:

1. విశ్లేషణాత్మక మరియు అనుభవ వేద్య దర్యాప్తులు.

   (Analytical and Empirical Investigation)

2. మౌలిక సదుపాయాలను అధ్యయనము చేయుట

   (Study of Infra - structure)

3. అభివృద్ధి చెందుచున్న సమాజముపై ప్రత్యేక శ్రద్ధ

   (Emphasis on the Study of developing countries)

4. అంతర్గత పద్ధతులు (Inter disciplinary method)

**1.3.1. విశ్లేషణాత్మక మరియు అనుభవ వేద్య దర్యాప్తులు:** తులనాత్మక రాజనీతి అధ్యయన పద్ధతి చివరి అభివృద్ధి దశలో (Highly sophisticated stage) ఎన్నో నూతన పదములను (Rule - making, Rule application, Rule adjudication, Political culture (రాజకీయ సంస్కృతి) Political Socialisation (రాజకీయ సమాజీకరణ)), పద్ధతులను ముఖ్యంగా విశ్లేషణాత్మక మరియు అనుభవ వేద్య పద్ధతులను ఉపయోగించి వ్యవస్థ యొక్క వివిధ రూపములను అధ్యయనము చేయుట జరిగినది. వీరు సాంప్రదాయక పద్ధతులను విడనాడిరి. వీరు వ్యవస్థ పైబడు అనేక స్థాంఘిక రాజకీయ పర్యావరణ ప్రభావములను గూడ అధ్యయనము చేసిరి.

**1.3.2. మౌలిక సదుపాయాలను అధ్యయనము చేయుట:** తులనాత్మక రాజనీతి అధ్యయనము కేవలము లాంచనప్రాయమైన వ్యవస్థలను అధ్యయనం చేయుటయేగాక, దానికి సంబంధించిన మౌలిక అంశములను కూడా విశ్లేషిస్తుంది. వ్యక్తుల ప్రవర్తన మరియు దానియొక్క ప్రభావము సమాజంపై ఎంతవరకు ఏ విధంగా పడుతుంది, ఏ ప్రభావము ద్వారా ఏ

మార్పు జరుగుతుందో వీరు అనుభవ వేద్య పద్ధతుల్లో అధ్యయనం చేయుట వలన తులనాత్మక రాజనీతి శాస్త్ర అధ్యయన పద్ధతి శాస్త్రీయతను సంతరించుకొంటుంది. ఈ పద్ధతిలో 'ప్రభుత్వం' నకు (Government) బదులు రాజ్యవ్యవస్థ (Political System) ను అధ్యయనము చేయుట జరిగింది. ఈ వ్యవస్థ అనేది సామాజిక వ్యవస్థ మొత్తంలో ఒక భాగంగా ఉంటుంది. ఉత్పాదిత (In put) - ఉత్పాదక (Out put) వ్యవస్థల సిద్ధాంతములో పర్యావరణ ప్రభావము కూడా ఈ లక్షణాలలోని భాగమే. అందువలన తులనాత్మక రాజనీతి శాస్త్ర అధ్యయనములో ప్రధానంగా మనము మౌలిక సదుపాయములను విశ్లేషణాత్మక అధ్యయనము చేయుట జరుగుతుంది.

**1.3.3. అభివృద్ధి చెందుచున్న సమాజంపై శ్రద్ధ:** సమకాలీన రాజనీతి శాస్త్రము ప్రధానముగా ప్రస్తుత సమకాలీన రాజ్యవ్యవస్థలన్నింటిలో మౌలిక అంశాలను గూర్చి అధ్యయనము చేస్తుంది. తులనాత్మక రాజనీతి యొక్క అధ్యయనం అభివృద్ధి చెందిన పాశ్చాత్య రాజకీయ వ్యవస్థలకే పరిమితమవకుండా, అభివృద్ధి చెందుతున్న మూడవ ప్రపంచ దేశాల రాజకీయ వ్యవస్థలకు కూడా విస్తృత పరచబడింది. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలయొక్క లేదా అభివృద్ధి చెందుతున్న దేశాలను అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చి ఈ రెండు వ్యవస్థలలో ప్రధానంగా కనిపించు లక్షణాలు ఏమిటి? పోలికలు ఏమిటి? అనేది తులనాత్మక రాజనీతి అధ్యయనము యొక్క ప్రధాన లక్షణం. దీనిలో ఎక్కువగా అధ్యయనం చేసేది అభివృద్ధి చెందిన దేశాల వ్యవవస్థలకంటే అభివృద్ధి చెందుచున్న దేశాలయొక్క రాజ్యవ్యవస్థలనే మనము ప్రమాణిక వ్యవస్థలుగా తీసుకోవటము దీని ప్రధాన లక్షణము. ఈ రాజ్యాలలో ప్రస్తుతము అమలులో ఉన్న ప్రజాస్వామ్య వ్యవస్థని విశ్లేషించుట ఈ శాస్త్రం లక్షణం.

ప్రధానంగా అభివృద్ధి చెందుచున్న దేశాలల్లోని రాజ్యవ్యవస్థలో ఎటువంటి మార్పులను ఆహ్వానిస్తున్నాయి, ఎటువంటి మార్పులు, డిమాండులు, మద్దతులు వ్యవస్థను బలహీన పరచుటకుగాని, లేదా పరిరక్షించి వ్యవస్థ సామర్థ్యమును పెంచుచున్నాయో మనము తులనాత్మక పద్ధతి ద్వారా తెలుసుకొనవచ్చును. తత్ఫలితంగా వివిధ దేశాలలో ప్రజాస్వామ్య వ్యవస్థలు క్షీణించకుండా వాటి అభివృద్ధికి ఏ విధమైన నిర్ణయాలను తీసుకొనవలెనో సూచించుట జరుగుతుంది.

**1.3.4. అంతర్గత పద్ధతులు:** రాజనీతి శాస్త్రముపై ఇతర సాంఘిక శాస్త్రాల ప్రభావాన్ని నేటి రాజనీతి సిద్ధాంతాలు సంపూర్ణంగా గుర్తించి రాజనీతి శాస్త్రాన్ని ఇతర సాంఘిక శాస్త్రాలతో మేళవించి అధ్యయనం చేసే అంతర్గత పద్ధతులను అనుసరించడం జరిగింది. తులనాత్మక రాజనీతి అధ్యయన శాస్త్రవేత్తలు ఎన్నో నూతన పదాలను సమాజశాస్త్రం (Sociology), మనస్తత్వ శాస్త్రం, ఆర్థిక శాస్త్రం మరియు జీవశాస్త్రముల నుండి గ్రహించి రాజనీతి శాస్త్రంలో పొందుపరచుట జరిగినది. ఉదా॥ వ్యవస్థల సిద్ధాంతము (System Theory) నకు అసలు మూలం, జీవశాస్త్రం. ఈ జీవశాస్త్రం మూలంనుంచి మొదట మానవ శాస్త్రం ఈ సిద్ధాంతమును గ్రహించింది. తరువాత వరుసగా సమాజ మరియు మనోవైజ్ఞానిక శాస్త్రాలలో ఈ సిద్ధాంతము చోటు చేసుకుంది. శాస్త్రాల వల్ల ప్రభావితులైన అమెరికన్ రాజనీతి శాస్త్రజ్ఞుడు డేవిడ్ ఈస్టన్ ఈ వ్యవస్థ సిద్ధాంతాన్ని గ్రహించారు. ఫలితంగా తులనాత్మక రాజనీతి అధ్యయనంలో నిర్మితుల విధుల (Structural - functional) మరియు ఉత్పాదక - ఉత్పాదిత విశ్లేషణలు ప్రాచుర్యాన్ని పొందాయి. ఈ అంతర్ శాస్త్ర అధ్యయన పద్ధతి వలన, రాజనీతి శాస్త్రాల్లో విప్లవాత్మక మార్పులొచ్చాయి.

## 1.4. తులనాత్మక రాజనీతి శాస్త్ర స్వభావము, పరిధి: (Nature and Scope of the Comparative Politics.)

తులనాత్మక రాజకీయాల అధ్యయన పరిధి చాలా విస్తృతమైనది. దీనివలన రాజకీయ ప్రక్రియ, విధాన నిర్ణయము, విధాన అమలు, అధికారము ఉపయోగించుట, మొదలగు విషయాలు తెలుస్తాయి. ఇందులో రాజ్యాంగ, రాజ్యాంగేతర సంస్థలు ప్రభుత్వము నిర్ణయాలు చేయునప్పుడు, ప్రభుత్వంతో ఎలాంటి సంబంధము కలిగి వుంటాయి మొదలైన విషయాలు తెలుస్తాయి. అలాగే

వివిధ రాజకీయ సంస్థల వివిధ పద్ధతులను గూర్చి తులనాత్మకంగా మనకు తెలియచేస్తాయి. తులనాత్మక రాజకీయాలు కేవలం వివిధ దేశాల్లో విధాన రూపకల్పన, విధానం అమలు చేయుట, వివిధ రాజకీయ వ్యవస్థల అధ్యయనము మాత్రమేగాక రాజ్యాంగేతర సంస్థలు, రాజకీయ ఉద్యమ సంఘాలతో ఎలాంటి సంబంధము కల్గివున్నాయో మనకు తులనాత్మక పరిధి అధ్యయనము ద్వారా తెలుస్తుంది.

తులనాత్మక రాజకీయాలు కాల పరిమితి లేని అంతములేని ఎప్పటికప్పుడు మార్పుచెందు, విశ్వవ్యాప్తమైన కార్యపద్ధతి. ఈ కార్యక్రములలో ప్రత్యేకమైన నిర్ణయీకరణను అధ్యయనము చేసి తద్వారా ఫలవంతమైన విధానాలను రూపొందించుటకు ఈ విధమైన రాజకీయ క్రియ చోటు చేసుకొంటుంది. రాజకీయ క్రియ తులనాత్మక రాజనీతి అధ్యయనంలో ఒక ప్రత్యేకతను సంతరించుకొన్నది. అందువలన రాజనీతి శాస్త్రవేత్తలు రాజకీయ క్రియను వివిధ అర్ధములతో, వివిధ పద్ధతులలో నిర్వచించుట జరిగినది. మైఖెల్ ఓక్షాట్ అభిప్రాయములో సివిల్ వ్యవస్థలో మానవుల సమూహమునకు సంబంధించిన క్రియగా రాజకీయ క్రియగా రాజకీయ క్రియ (Political action) ను వర్ణించారు. ఈ వ్యవస్థ యొక్క వివిధ రూపములను, పద్ధతులను సక్రమముగా ఏర్పాటు చేయుటకు ఒకరితో మరొకరు సంభాషించుకొనుటకు రాజకీయ క్రియగా చెప్పినారు. అలాగే ఏర్పాటు చేసిన మార్పులను, మార్పుదిశగా అభివృద్ధి పథమైన అంశములను మార్చుట కొరకు కూడా ఈ రాజకీయ క్రియ ఏర్పడుతుందని చెప్పినాడు. డేవిడ్ ఈస్టన్ దీనిని "సమాజం కొరకు అధికారయుతమైన విలువల కేటాయింపుగా" (Authoritative allocation of values for the whole society) వర్ణించాడు. హెరాల్డ్ లాస్‌వెల్ మరియు రాబర్టు డాల్ దీనిని "శక్తిని వినియోగించు ప్రత్యేకమైన అంశము' 'గా అభివర్ణించటం జరిగింది. జీన్‌బ్లాన్‌డెల్ (Jean Blondel) దీనిని "నిర్ణయాలు తీసుకొనుట" (Decision taking) గా అభివర్ణించినాడు. కాబట్టి రాజనీతి శాస్త్రజ్ఞుల మధ్య రాజకీయ క్రియను గురించి ఏకాభిప్రాయము లేదని మనకు విశదమగుచున్నది.

తులనాత్మక రాజనీతి అధ్యయనంలో రాజకీయాలు అనునవి మూడు అర్ధములలో మనము వాడవచ్చును. అవి:

1. రాజకీయ కార్యకలాపం(Political activity),
2. రాజకీయ ప్రక్రియ (Political Process),
3. రాజకీయ శక్తి (Political power)

**1.4.1. రాజకీయ కార్యకలాపం (Political Activity):** రాజకీయ కార్యకలాపములు ప్రధానంగా సమాజములో సమూహముల మధ్య (groups) ఏర్పడు భిన్నాభిప్రాయములను పరిష్కరించుటకు మరియు అధికారము కొరకు పోరాటానికి ఎవరు ఆధిపత్యము వహిస్తారో దీనిలో పూర్తిగా చర్చించుట జరుగుతుంది. వివాదములను పరిష్కరించుటలో, సమస్యలను తగ్గించుటలో రాజకీయ కార్యకలాపములు ప్రత్యేకమైన తీర్మానముల ద్వారా మరియు ప్రత్యేక పద్ధతుల ద్వారా పరిష్కరించుటకు జరుపు ప్రయత్నములను రాజకీయ కార్యకలాపములంటారు.

విలువలు కోరుకునే ప్రజలకు, ఆ విలువలను కేటాయించే అధికారమున్న వ్యక్తుల మధ్య తప్పనిసరిగా సమస్యలు తలెత్తుటకు అవకాశము ఉంది. అటువంటి వివాదములను, సమస్యలు ఎప్పుడైనను వ్యవస్థ సుస్థిరతకు, ప్రభుత్వ సుస్థిరతను భంగము కలుగజేస్తాయి. ఏ దేశములోనైనా అంతర్యుద్ధముగాని లేదా తిరుగుబాటులుగాని జరుగుచున్నయెడల ఆయా దేశాలలో రాజకీయ కార్యకలాపాలు జరగవు. ఇటువంటి సందర్భాలలో ఆయా జాతులు అనుకున్న లక్ష్యాన్ని సాధించకపోవచ్చు.

సమాజములోని ఏ వర్గము లేదా గ్రూపునకు సంబంధించిన ప్రజలు వారికి కావలసిన విధాన నిర్ణయముల కొరకు ప్రత్యేకముగా డిమాండు చేయవచ్చు. అటువంటి సందర్భాలలో కొంతవరకు వివాదము ఏర్పడుటకు అవకాశముంటుంది. అటువంటి వివాదములను సామరస్య పూర్వకముగా పరిష్కరించుటకు తృప్తికరమైన విధానాలను, రాజకీయ కార్యకలాపములను రూపొందించవలెను.

**1.4.2. రాజకీయ ప్రక్రియ** (Political Process): రాజకీయ ప్రక్రియ రాజకీయ కార్యకలాపము యొక్క అదనపు కార్యక్రమము. విధాన నిర్ణయ, విధాన రూపకల్పన ప్రక్రియలో అన్ని విధములైన ఏజన్సీల పాత్రను కూడ రాజకీయ కార్యకలాపము ప్రభావితం చేస్తుంది. అందువలన రాజనీతి శాస్త్ర అధ్యయనము యొక్క పరిధి చాల విస్తృతంగా పెరుగుతుంది. ప్రభుత్వేతర సంస్థల (ప్రసారసాధనాలు, రాజకీయ పార్టీలు, వత్తిడి వర్గాలు) యొక్క పాత్రను, అవి ఏ విధముగా విధాన నిర్మాణ ప్రక్రియలో భాగస్వాములవుతాయో, దీని ద్వారా మనకు విశదముగా తెలుస్తుంది. ప్రభుత్వేతర సంస్థలు ప్రధానముగా ప్రభుత్వముపై ఒత్తిడితెచ్చి వారియొక్క ప్రత్యేక కోరికలను పొందుటకు ప్రభుత్వమును ప్రభావితపరుస్తాయి. అందువలన ఈ ప్రభావ వర్గాల మధ్య ప్రభుత్వమునకు మరియు ఇతర వ్యవస్థల మధ్య అంతర్గత సంబంధములు ఏర్పడి ఒకదానినొకటి ప్రభావిత పరుస్తాయి. ఆ విధముగా రాజ్యపరిధిలో ఒక వర్గానికి మరొక వ్యవస్థకు మధ్య, వర్గానికి సంస్థల మధ్య పోటీ ప్రారంభమై అధికారాన్ని హస్తగతము చేసుకొనుటకు ప్రయత్నం చేయుట జరుగుతుంది. కావున ఇది రాజకీయ కార్యకలాపముల ద్వారా జరిగి కొన్ని పర్యాయములు ప్రభుత్వము ఏర్పాటుకు కూడ దారి తీయవచ్చును. అందులో ప్రభుత్వేతర సంస్థలు ప్రభుత్వాన్ని ప్రభావిత పరచి తద్వారా విధాన నిర్మాణములో తమ వంతు పాత్రను నిర్వహిస్తాయి. అందువలన కొన్నిసార్లు ప్రభుత్వాన్ని అన్ని వైపులనుండి అవి ప్రభావిత చేయటం జరుగుతుంది. సాధారణంగా ఈ కార్యకలాపములన్ని రాజకీయ ప్రక్రియగా పరిగణింపబడతాయి.

తులనాత్మక రాజనీతి, రాజకీయ కార్యకలాపములు, రాజకీయ ప్రక్రియల వర్గములో చేరుతుంది. అందువలన రాజకీయ ప్రక్రియను అధ్యయనం చేయాలంటే ఒక ప్రభుత్వాన్నే కాక ప్రభుత్వముతో సంబంధమున్న సంబంధములేని అనేక సంస్థల అధ్యయనం కూడా చాల ముఖ్యమైనది.

**1.4.3 రాజకీయ శక్తి (Political Power):** తులనాత్మక రాజకీయ పరిధిలో రాజకీయ శక్తి కూడా చేరి ఉంటుంది. రాజకీయ శక్తిని గూర్చి వివిధ రాజనీతి శాస్త్రవేత్తలు విభిన్న రకాలుగా నిర్వచించారు. వాటిలో కొన్ని నిర్వచనములను పరిశీలిద్దాము.

- F.A. ఫ్రెడ్రిక్ అభిప్రాయం ప్రకారము "రాజకీయ శక్తి అనగా ఒక రకమైన మానవ సముదాయమే"
- హెరాల్డ్ లాస్‌వెల్ ఉద్దేశ్యములో "విధానములోని శక్తి, వ్యక్తుల మధ్య ఉండు సంబంధ బాంధవ్యములకు సంబంధించినది.

ఈ 'శక్తి' ని రాజకీయాలలో అధ్యయనం చేయుట వలన తులనాత్మక రాజనీతి పరిధి పెరుగుటయేగాక రాజనీతి పద్ధతి యొక్క నిర్మాణం కూడ పెరుగుతుంది. ఎందుకనగా ఈ పరిధిలో రాజకీయ వ్యవస్థయొక్క సమాచార వ్యవస్థకూడ చేర్చబడినది. రాజకీయాలను సరిగా అధ్యయనం చేయుటకు పాలక, పాలిత వర్గాలను గుర్తించి, వారి శక్తి సామర్థ్యములపై అంచనా కూడా అత్యంత ముఖ్యమైనది. కాబట్టి తులనాత్మక రాజకీయాల్లో శక్తి (Power) ని అధ్యయనం చేయడం ముఖ్యం.

## 1.5. తులనాత్మక రాజనీతి అభివృద్ధి: (Evaluation or Development of Comparative Politics):

తులనాత్మక రాజనీతి అధ్యయనములో 1950 దశకములో ఎంతో మార్పు వచ్చినది. నూతన ప్రక్రియలు, నూతన నమూనాలు, నూతన పద్ధతులు తులనాత్మక రాజకీయ అభివృద్ధికి మూలకారణములు అని చెప్పవచ్చును. అమెరికాలోని రాజనీతి శాస్త్రవేత్తలు తులనాత్మక రాజనీతి అధ్యయనంపట్ల శ్రద్ధను కనపరచి రాజనీతి విభాగ అధ్యయనమును "విదేశ అధ్యయనమునుండి తులనాత్మక అధ్యయన విషయముగా మార్చుట" మరియు ప్రభుత్వ అధ్యయనములను రాజనీతి శాస్త్ర అధ్యయనములుగా మార్చి (from the study of Governments to the study of Political Systems) అధ్యయనము చేయుటలో తులనాత్మక రాజనీతి ప్రాముఖ్యత రాజనీతి శాస్త్రముతో ఎంతో అభివృద్ధి చెందినది. రాజనీతి శాస్త్ర అధ్యయనంలో వచ్చిన మార్పుల ఫలితంగా విదేశీ ప్రభుత్వాల అధ్యయనం (Study of Foreign Governments) తులనాత్మక రాజకీయ వ్యవస్థలు (Comparative Political Systems) గా నేడు అధ్యయనం గావింపబడుచున్నది.

2)

**తులనాత్మక రాజనీతి అభివృద్ధి:**

తులనాత్మక రాజకీయాల అభివృద్ధిని అమెరికా శాస్త్రవేత్తలు మూడు రకాలుగా విభజించిరి. అవి:

1. అభివృద్ధి చెందని దశ (Under developed stage or Unsophisticated stage)
2. అభివృద్ధి చెందుతున్న దశ (Developing stage)
3. అభివృద్ధి చెందిన దశ : (Developed stage or Highly sophisticated stage)

**1.5.1 అభివృద్ధి చెందని దశ :** గ్రీక్ తత్వవేత్తలైన ప్లేటో, అరిస్టాటిల్, మాకియావెల్లి, డిటాక్వేలీ, లార్డ్‌బ్రైస్, ఆస్ట్రో గార్మికే మరియు మాక్స్ వెబరు మొదలగువారు మొదటి తరగతి తులనాత్మక రాజనీతి శాస్త్ర అభివృద్ధికి చెందిన వర్గంగా భావించడం జరిగినది. ఈ శాస్త్రవేత్తలు తమ రచనల్లో తులనాత్మక పద్ధతిని ఉపయోగించి వివిధ రాజనీతి వ్యవస్థలను, సంస్థలను సాంప్రదాయ పద్ధతిలో అధ్యయనము చేసిరి. వీరు అధ్యయనంలో వారి కాలంలో అమలులో వున్న వివిధ రాజకీయ వ్యవస్థలను కూలంకషముగా అధ్యయనం చేసి వాటిని విదేశీ రాజకీయ వ్యవస్థలతో పోల్చి, భవిష్యత్ రాజకీయ వ్యవస్థలను రూపొందించారు. ఉదా॥ అరిస్టాటిల్ 158 రాజ్యాంగాలను పరిశీలించి ఆయా రాజ్యాలల్లోని పరిపాలకుల సంఖ్యలను, ప్రభుత్వ పరిపాలన ధ్యేయమును, స్వభావమును ఆధారంగా ప్రభుత్వాలను ఆరు తరగతులుగా విభజింపబడెను. అవి. 1. రాజరికము (2) నియంతృత్వం (Tyranny) 3. కులీనపాలన 4. అల్పజన పాలన (5) పాలిటి (6) ప్రజాస్వామ్యంగా విభజించెను.

మాకియావెల్లి రచనలైన 'ది ప్రిన్స్' (The Prince), **"Discourses on Live"** నందు అధికారాన్ని ఎలా సంపాదించుకోవాలి, దానిని ఎలా నిలబెట్టుకోవాలి, ఏ విధంగా విస్తృతం చెయ్యాలి అన్న విషయానికే మాకియావెల్లి అధిక ప్రాధాన్యత నిచ్చెను. అలాగే అభివృద్ధిచెంది స్థిరపడిన రాజ్యాలలో ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడటానికి అవసరమైన పూర్వ పరిస్థితుల గురించి విస్తృతంగా చర్చించెను. మాకియవెల్లి తులనాత్మక రాజకీయ అధ్యయానికి ఒక శాస్త్రీయ దృక్పధాన్ని కల్పించెను. అలాగే మాంటెస్క్యూ 'అధికారవృధక్కరణ' సిద్ధాంతం యాంత్రికంగా కన్పించినప్పటికీ ఆధునిక తులనాత్మక అధ్యాయనాలకు ఒక ప్రాతిపదికను కల్పించినది.

**1.5.2. అభివృద్ధి చెందుతున్న దశ: (Sophisticated Stage):** శామ్యూల్. హెచ్.బీర్, యమ్. యస్. బర్నార్డ్ ఉలమ్ మరియు రాయ్. సి. మెక్రడిస్‌లు మొదలగువారు రాజనీతి శాస్త్రములోని తులనాత్మక అధ్యయనంలోని రెండవ దశకు చెందినవారు. ఈ రాజనీతి శాస్త్రవేత్తలందరు స్వయం సంతృప్తితో తులనాత్మక పద్ధతిని ఉపయోగించి ఒక నూతన పద్ధతిలో అధ్యయనము చేయుట జరిగింది. ఈ దశలో అధ్యయనం కొనసాగించిన రచయితలు మొదటి దశకు చెందిన రాజనీతి శాస్త్రవేత్తల వలెకాక సంస్థలను పోల్చి చూసేటప్పుడు చాల కష్టమైన రీతిలో వాస్తవ విషయాలను అధ్యయనం చేయటానికి ప్రయత్నించారు. వీరు ప్రధానంగా 'వ్యవస్థాపరమైన తులనాత్మక పద్ధతులను (Institutional Comparative Methods) వాస్తవిక పద్ధతిలో రాజ్యవ్యవస్థలకు, ప్రభుత్వాలకు అన్వయించి దానిని అధ్యయనము చేయుట వలన నూతన విధాన నిర్మాణ ప్రక్రియలు మరియు కార్యకలాపములు లేదా ఆ వ్యవస్థలు ఎదుర్కొను సమస్యలు కూడ నూతన పద్ధతిలో మనకు గోచరిస్తాయి. ఈ దశలో వీరు తులనాత్మక రాజనీతి పద్ధతిలో మరియు అధ్యయనము (Area studies), వ్యవస్థాపరమైన మరియు విద్యుక్తపరమైన పద్ధతులు **పోలికలు (Institutional and Functional Comparision)**, సమస్యలను ఆధారంగా పోల్చిచూడడం (problems based orientation), సమస్యాత్మకమైన విధానాలను అధ్యయనము చేయుట జరిగింది. కావున దీనిని తులనాత్మక రాజకీయాలలో అభివృద్ధి చెందుతున్న దశగా పేర్కొనడం జరిగింది.

**1.5.3. అభివృద్ధి చెందిన దశ (Developed Stage):** ఈ దశలో అభివృద్ధి ప్రయోగాలపై దృష్టి కేంద్రీకరించబడింది. మూడవదశలో ఈ తులనాత్మక అధ్యయనం కొనసాగించినవారిలో డేవిడ్ ఈస్టన్, గాబ్రియల్. ఎ. ఆల్మండ్, జేమ్స్, సి. కోల్‌మాన్, కార్లడాయస్, జి.బి. పావెల్, H.D లాస్‌వెల్, రాబర్టు ఎ.డాల్ (Robert A. Dahl), డేవిడ్ ఆప్టర్, లూసియన్ డబ్ల్యు పై మొదలగువారు ముఖ్యులు. వీరు తులనాత్మక రాజనీతిశాస్త్రం అధ్యయనంలో గణనీయమైన మార్పులు ప్రవేశపెట్టిరి. తత్ఫలితంగా అధ్యయన పద్ధతులలో ఎంతో మార్పు వచ్చినది. ఈ మార్పుతోపాటు దీనియొక్క పరిధి విస్తృత పరచబడినది. తులనాత్మక రాజనీతి అధ్యయనము యొక్క ప్రాధాన్యత రాజనీతి శాస్త్రంలో ఒక సముచిత స్థానమును పొందెను. తదుపరి తులనాత్మక రాజనీతి అధ్యయనము ఒక ప్రత్యేక శాస్త్రముగా అభివృద్ధి చెందింది. వీరు పరస్పర సంబంధమైన భావాలను తులనాత్మక విశ్లేషణలను చేయడానికి ప్రత్యేకమైన పదజాలములను వారి రచనల్లో ఉపయోగించారు. రాబర్టు చెప్పినట్లు డేవిడ్ ఈస్టన్ ఉత్పాదకాలు (In puts), ఉత్పాదితాలు (outputs) విలువలు (Values), స్పందిత సమాచారము (Feed back), మద్దతులు (Supports) పర్యావరణము (Environment), రాజకీయాధికారము (Political authority) వివిధ స్థాయిల్లో ఏ విధంగా ఉంటుంది, ఎలా కొనసాగుతుందనే వాటిని గూర్చి వివరించెను. డాయిస్‌సైబర్ నాటిక్స్ సిద్ధాంతమును తులనాత్మక రాజనీతి అధ్యయన శాస్త్రమునకు అన్వయించి కొన్ని నూతన ప్రయోగాలను చేయుట జరిగినది.

## 1.6. తులనాత్మక రాజకీయ అధ్యయన దృక్పధాలు: (Approaches to the Study of Comparative Politics)

దృక్పధము అనగా ఒక విషయమును ఒక క్రమపద్ధతిలో అధ్యయనము చేసి విశ్లేషణాత్మకముగా వివరించి ఒక భావనను కలుగ జేయడము అని అర్ధము. ఒక శాస్త్రమును అధ్యయనము చేయుటలో ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ కోణాలలో పరిశీలించవలసివుంటుంది. అందువలన ఇటీవల కాలంలో రాజనీతిశాస్త్ర అధ్యయాన్ని విశ్లేషించడంలో అనేక నూతన దృక్పధాలు, శిల్పపద్ధతులు చోటుచేసుకొన్నాయి. అదే విధంగా తులనాత్మక రాజనీతి శాస్త్రమును అవగాహన చేసుకొనుటకు భిన్న దృక్పధాలు, శిల్పపద్ధతులు (Methods) వాడుకలోనికి వచ్చాయి. ఈ దృక్పధాలు వాస్తవ రాజకీయ చర్యలను అర్ధము చేసుకొని వివరించుటకు ఎంతగానో ఉపయోగపడతాయి. ఈ భిన్న దృక్పధాల వలన ప్రపంచములోని వివిధ రాజకీయ అంశాలను, వాటి భిన్నత్వములను పోల్చి, వివిధ అంశాలను అర్థం చేసుకోవచ్చును. రాజనీతి శాస్త్ర వేత్తలు వివిధ సామాజిక, విజ్ఞాన శాస్త్రములనుండి అనేక పద్ధతులను గ్రహించి తులనాత్మక రాజనీతి శాస్త్రంలో ఉపయోగించటం జరిగింది. తులనాత్మక రాజనీతి శాస్త్రంలోని వివిధ దృక్పధాలను రాజనీతిజ్ఞులు ప్రధానంగా రెండు తరగతులుగా విభజించిరి. అవి: 1. సాంప్రదాయ దృక్పధము (Traditional approach) 2. ఆధునిక దృక్పధము (Modern approach) ఈ దృక్పధములను గూర్చి క్లుప్తంగా ఈ క్రింది విధంగా వివరించబడినది.

**1.6.1. సాంప్రదాయక దృక్పధము (Traditional Approach)** తులనాత్మక రాజకీయాలను చాలాకాలంగా సాంప్రదాయక పద్ధతుల ద్వారా అధ్యయనం చేయుటం జరిగింది. ఆ కాలంలో అధ్యయనం చాలా వరకు పాశ్చాత్య ప్రభుత్వాల అధ్యయనం ఉండేది. సాంప్రదాయక దృక్పధములో ప్రధానమైనవి.

1. తాత్విక దృక్పధము (Philosophical approach)
2. చారిత్రక దృక్పధము (Historical approach)
3. న్యాయపరమైన దృక్పధము (Legal approach)
4. సంస్థాగత దృక్పధము (Institutional approach)

**1.6.1.1. తాత్విక దృక్పథము :** ఈ దృక్పథాన్ని ప్లేటో, రూసో, హెగెల్ మొదలగువారు ఉపయోగించారు. ఈ దృక్పథము రాజనీతి శాస్త్రంలో మానవ నైజాన్ని, ఒక నిర్దుష్ట భావాలనుండి ప్రారంభించి దాని నుండి రాజ్యస్వభావము, లక్ష్యాలు, విధులు, భవిష్యత్తులను గుర్తిస్తుంది. వివిధ భావాలను అధ్యయనం చేసి వాటిలో ఏవి ఎక్కువగా ఆచరణలో వుంటాయో కనుగొనుటకు ప్రయత్నిస్తుంది. రాజ్యంపట్ల పౌరుడు ఎందుకు విధేయత చూపాలి? అనే ప్రశ్నలను, నైతిక విలువలను ప్రబోధిస్తుంది. తాత్విక వైఖరి ఒక రాజకీయ సమాజంలో పాలకులు, పాలితులు అంతా ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలంటుంది.

**1.6.1.2. చారిత్రక దృక్పథము:** ప్రభుత్వ వ్యవస్థలు చారిత్రక లేక శాసన పరమైన పద్ధతుల్లో అధ్యయనం చేయబడ్డాయి. ఈ అధ్యయనాల్లో పాశ్చాత్య ప్రజాసామ్యాల రాజకీయ సంస్థలు, వ్యవస్థలు లాంటి వాటికి ప్రాధాన్యం ఇవ్వబడేది. తూర్పు దేశాలను ఆచరణలో పూర్తిగా విస్మరించటం జరిగింది. రాజనీతి సిద్ధాంతపు సూత్రాలను చరిత్ర, న్యాయశాస్త్రం, నీతిశాస్త్రం, తత్వశాస్త్రం సహాయంతో రూపొందింపబడేవి. ఈ దృక్పథం సూత్రప్రాయ రాజకీయ సిద్ధాంత సాహిత్యానికి ప్రముఖంగా దోహదం చేసింది. ఒకవైపు సాంప్రదాయ పద్ధతిలో ప్లేటో, కాంట్, హెగెల్‌లు రాజ్యాన్ని ఆదర్శీకరించగా; మరోవైపు అరిస్టాటిల్, హాబ్స్, మాకియావెల్లీలు మరింత వాస్తవికంగా ఆలోచించి, నిర్వహణలో ఉండవలసిన రాజ్యాంగ సిద్ధాంతాలను రూపొందించారు.

చారిత్రక దృక్పథము కొంతవరకు రాజకీయ అనుభవాలను అధ్యయనం చేయటానికి ఉపకరించింది. జర్మన్ జాతీయవాదాన్ని భావపర గతితార్కిక ప్రక్రియ ద్వారా అధ్యయనం చేసినా హెగెల్, చైనా, ఇండియా, పర్షియా, ముస్లిం ప్రపంచాన్ని ప్రాచీన మధ్యయుగాల పాశ్చాత్య చరిత్రను విశ్లేషించాడు. చారిత్రక వైఖరిని అవలంబించిన వారు మాంటెస్క్యూ, సావలీ, హెరాల్డులాస్కీ ముఖ్యులు.

**1.6.1.3. చట్ట పరమైన దృక్పథము:** రాజనీతి శాస్త్రం, చట్టానికి మధ్య ఉన్న సంబంధాన్ని గ్రోషియస్, బెంధామ్, ఆస్టిన్, డైసీలు వివరించారు. సాంప్రదాయక దృక్పథంలో అధ్యయనం చేసిన శాస్త్రజ్ఞులు వ్యక్తి స్వేచ్ఛ, సమానత్వము, సార్వభౌమాధికారము, హక్కులు - బాధ్యతలు, రాజకీయబద్ధత, ప్రభుత్వాంగాలు, రాజ్యాంగము మొదలగు అంశములపై మాత్రమే దృష్టిని కేంద్రీకరించిరి. అయితే ఈ దృక్పథం చాలాకాలం ఆచరణలో ఉండి, అందుబాటులో ఉన్న సాక్ష్యాల ద్వారా రాజకీయ సంస్థలను పరిశీలించిరి. ఈ దృక్పథము తులనాత్మకం కానటువంటిది. రాజకీయ సంస్థల లేక ప్రభుత్వాల తులనాత్మకత చాల స్వల్పంగా ఉండేది. తులనాత్మకత కంటే వర్ణనాత్మక అధ్యయనం చారిత్రకంగానో, న్యాయపరంగానో ఉండేది.

చారిత్రక దృక్పథం కొన్ని సంస్థల పుట్టుకలను, ఆ వ్యవస్థల పరిణామము, ప్రజల ఆచార సాంప్రదాయములకు ప్రాధాన్యత ఇవ్వగా, న్యాయపరమైన దృక్పథం ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖల అధికారాలు, అమలులో ఉన్న రాజ్యాంగ న్యాయపరమైన అంశాలపరంగా వాటి సంబంధాలకు ప్రాధాన్యం ఇచ్చేది.

**1.6.1.4 వ్యవస్థ లేదా సంస్థా దృక్పథము:** ఈ దృక్పథాన్ని అధ్యయనం చేసిన రాజనీతిజ్ఞులలో H.J. లాస్కీ, C.M. స్ట్రాంగ్, జేమ్స్ బ్రైస్, పాలిబియస్ ముఖ్యులు. పార్టీవ్యవస్థ పుట్టుక, అభివృద్ధి, శాసన, కార్యనిర్వాహక శాఖ, న్యాయవ్యవస్థల నిర్మాణము, పరిణామాలను గూర్చి వివరించిరి.

**1.6.1.5. సాంప్రదాయ దృక్పథము - విమర్శ :** సాంప్రదాయ దృక్పథ అధ్యయనంలో అభివృద్ధి, మార్పుకు కారణమైన ప్రగతిశీల అంశాలను విస్మరించడం జరిగింది. మొత్తం దృక్పథం చాలా వరకు స్థిరంగా (Static) ఉండేది. అధ్యయనాలు ముఖ్యంగా పుస్తక రూపంలో (Monographic) ఉండేది. ఈ అధ్యయనాల్లో ఒకదేశం, ఒక ప్రత్యేక సంస్థను మాత్రమే అధ్యయనం చేయబడేది. చాలా సందర్భాల్లో దేశంలోని ఒక ప్రత్యేక సంస్థను అధ్యయనం చేయడం జరిగేది. ఈ అధ్యయనాలు పాశ్చాత్య వ్యవస్థలను గురించి చర్చించటం వలన ఇతర వ్యవస్థలు పూర్తిగా విస్మరించబడ్డాయి. ఈ అధ్యయనాలు సమాజాల నియమబద్ధం

కాని ఏర్పాట్లను, నిర్ణయ నిర్మాణ ప్రక్రియ రూపకల్పనలో వాటి పాత్రను పరిగణనలోనికి తీసుకోలేదు. ఈ దృక్పధాల పట్ల అసంతృప్తి చెందిన శాస్త్రవేత్తలు ఆధునిక పద్ధతిలో తులనాత్మక రాజనీతిని అధ్యయనం చేసిరి.

## 1.7. ఆధునిక దృక్పధాలు (Modern Approaches):

సాంప్రదాయక అధ్యయనంలో కేవలం తాత్మిక, నైతిక సంస్థ, చారిత్రక మరియు న్యాయపరమైన అంశాలు మాత్రమే తెలియును. కాని వాటి ఉద్దేశ్యములు, లక్ష్యములు తెలియవు. వాటిని తెలుసుకొనుటకు ఆధునిక అధ్యయనం అవసరం. ఈ ఆధునిక అధ్యయనము ముఖ్యంగా విషయసేకరణ మీద ఆధారపడుతుంది. దీనిని డేవిడ్ ఈస్టన్, జి.ఎ. ఆల్మండ్, మాక్స్‌వెబర్, రాబర్టు డాల్ వంటివారు విశ్లేషించారు. ఈ ఆధునిక అధ్యయమునకు సాపేక్ష విలువలు లేనప్పుడు సాధ్యంకాదు. మరియు దీనికి అనుగుణమైన దత్తాంశసేకరణ గణన (Relevant data) అవసరము. ఈ దిగువ ఇవ్వబడిన ఆధునిక దృక్పధాలను పరిశీలించుట సమంజసము.

**1.7.1. సామాజిక దృక్పధము (Sociological Approach):** రాజ్యం రాజకీయ సంస్థలకంటే ఎక్కువగా సామాజికరణమైన సంస్థగానే వున్నదన్న మాక్స్ వెబర్, స్పెన్సర్‌ల అభిప్రాయంతో సమాజిక దృక్పధాన్ని బలపరచిన డేవిడ్ ఈస్టన్, జి.ఎ. ఆల్మండ్ ఏకీభవిస్తారు. వీరి అభిప్రాయంలో రాజ్యం, సమాజం రెండూ మిళితమై రాజకీయ సామాజికీకరణ జరుగుతుంది. అనగా రాజకీయ సంస్కృతి అనేది ఉద్భవిస్తుంది. రాజకీయ సంస్కృతి అనేది కూడా సమాజశాస్త్ర దృక్పధంలో చేరింది. వ్యక్తుల రాజకీయ ప్రవర్తనను అర్థం చేసుకొనడానికి ఈ దృక్పధం ఉపయోగపడుతుంది.

**1.7.2. మనస్తత్వ శాస్త్ర దృక్పధము (Psychological Approach)** రాజనీతిశాస్త్రం వ్యక్తి మనస్తత్వమునకు చాల దగ్గరగా ఉంటుంది. రాజనీతిశాస్త్రం మనోవిజ్ఞాన శాస్త్రంలోని విషయాలకు బాగా ప్రభావితం అయింది. లాస్‌వెల్, రాబర్ట్ ఎ.డాల్ మొదలగువారు మనోవిజ్ఞాన దృక్పధమును బలపరచినారు. వీరి అభిప్రాయం ప్రకారం మానవ వ్యక్తిత్వంలో అంతర్భాగాలుగా వుండే మనోద్రేకాలు, అలవాట్లు, సహజ భావము, అహం మొదలగు అంశాలు మనస్తత్వశాస్త్ర దృక్పధంలో ముఖ్యపాత్ర వహిస్తాయి.

**1.7.3 ప్రవర్తనా దృక్పధము (Behavioural Approach):** రెండవ ప్రపంచయుద్ధం తరువాత 1950 మధ్యకాలంలో రాజకీయ ప్రవర్తనాంశమునకు అధిక ప్రాధాన్యత లభించినది. రాజనీతి శాస్త్రంలో ప్రవర్తనావాద ధోరణికి పునాదులు వేసినవారిలో బెంట్లే, మెరియములు ప్రముఖులు. అమెరికా శాస్త్రవేత్తలు దీనికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. ప్రవర్తనావాద దృక్పదము విషయసేకరణ, పరిశీలన మరియు వాస్తవికతపై ఆధారపడి ఉంటుంది. వాస్తవములను సేకరించి మానవుని ప్రవర్తనకు రాజ్యమునకు వున్న సంబంధాలను విశ్లేషిస్తుంది. మనిషి వాస్తవిక ప్రవర్తన మీదనే రాజకీయ, సామాజిక దృక్పదము కేంద్రీకరించబడుతుంది. ఇది మానవ సంఘాల ప్రత్యేక ప్రవర్తనకు ప్రాధాన్యతను ఇస్తుంది. మరియు సిద్ధాంతమునకు, ఆచరణకు ఉన్న సన్నిహితత్వమును వివరిస్తుంది.

**1.7.4. శాస్త్రీయ దృక్పధము (Scientific Approach):** ఈ దృక్పధంలో విషయ వివేచనకు అనుకూలించే ముఖ్య సాధనాలను పరిశీలించి, అలా పరిశీలించిన విషయాన్ని ఆచరణలో ఉంచిన సిద్ధాంతం, ఆశించిన ఫలితాన్ని ఇస్తుందో లేదో గమనించి అమలు చేయదగినదయితే అమలు చేయడం, తగిన ఫలితాలు రావనుకొన్నప్పుడు వదిలివేయడం జరుగుతుంది. అంతేకాక శాస్త్రీయ పద్ధతి వలన గతంలో ప్రతిపాదించబడిన రాజనీతి సిద్ధాంతాలు ప్రస్తుతం ఎంతవరకు ఉపయోగపడతాయి అనే విషయాన్ని తెలుసుకోవచ్చును.

**1.7.5. నిర్మితుల - విధుల దృక్పథము (Structure - Functional Approach)** : నిర్మితుల - విధుల దృక్పధమును గాబ్రియల్ ఆల్మండ్, హంటింగ్టన్, డేవిడ్ ఆప్టర్ మొదలగువారు విశ్లేషించారు. వ్యవస్థనిర్మితుల - విధుల అధ్యయనానికే అధిక ప్రాధాన్యతను ఇస్తుంది. ఈ దృక్పధం వలన ఉపయోగమేమిటని ప్రశ్నించుకొనగా - ఇది మొదట 'రాజకీయాలను' నిర్వచించటానికి ప్రయత్నిస్తుంది. రాజకీయ వ్యవస్థలు రెండు రకాలుగా - లాంఛనప్రాయ సంస్థల నిర్మితుల పరంగా 'ప్రభుత్వం' లేదా 'సార్వభౌమత్వ రాజ్యాలు' పరంగా నిర్మితులై నిర్వహించే కర్తవ్యపరంగా నిర్వచించవచ్చును. తులనాత్మక రాజకీయ అధ్యయనంలో నిర్మితుల - విధుల పద్ధతి నానాటికి ప్రాముఖ్యం సంతరించుకొంది. దీనికి అనేక కారణాలు దోహదం చేశాయి. వాటిలో ముఖ్యమైనవి.

1. అభివృద్ధి చెందుతున్న రాజ్యాలల్లో తరచు సంభవిస్తున్న మార్పులు త్వరితగతిన ఏర్పడుతున్న పరిణామాలు, నిర్మితుల - విధుల దృక్పధము, ఆ సమాజాల అధ్యయనానికి అనువర్తింప చేయడానికి దోహదం చేసింది.
2. సామాజికగతి తార్కికాలను విశ్లేషించడానికి పై పద్ధతిని పాశ్చాత్య రచయితలు చాలావరకు ఉపయోగించడం జరుగుచున్నది.
3. త్వరితంగా మార్పులు చెందుతున్న సామాజిక, రాజకీయ వ్యవస్థలను అధ్యయనం చేయటానికి నిర్మితి - విధుల పద్ధతిని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.

**1.7.6. వ్యవస్థా దృక్పథము (System Approach)**: ఆధునిక కాలంలో వ్యవస్థా దృక్పధం చాలా ప్రాముఖ్యతను సంతరించుకొన్నది. వ్యవస్థలోని వివిధ అంశాలు ఒక దానితో మరొకటి ముడిపడి ఉంటాయి. మరియు ఒకదానిమీద మరొకటి ఆధారపడి ఉంటాయి. ఈ భావనను ముఖ్యంగా ప్రకృతి విజ్ఞాన శాస్త్రంనుండి గ్రహించడం జరిగింది. రాజనీతి శాస్త్రంలో వ్యవస్థల విశ్లేషణ ఉపయోగాన్ని ప్రవేశపెట్టినవారు డేవిడ్ ఈస్టన్, డ్యూష్, ఆల్మండ్ మార్టిన్ కప్లాన్ మొదలగువారు. అన్ని విషయ భాగాలకు చెందిన వ్యవస్థలను ఒక సామాన్య భావన ద్వారా అర్ధం చేసుకొని, ఆ అవగాహన ద్వారా ఒక సాధారణ సిద్ధాంతము (General System Theory) ను రూపొందించటం ఈ దృక్పధము యొక్క లక్ష్యం. ఒక వ్యవస్థ పని విధానమంతా అది వాస్తవంగా ఏ విధంగా పనిచేస్తుందనే దానిమీద ఆధారపడుతుంది. ఈ దృక్పధాన్ని డేవిడ్ ఈస్టన్ జీవ శాస్త్రమునుండి గ్రహించి రాజకీయ వ్యవస్థ అనే భావనను ప్రవేశ పెట్టినాడు.

**1.7.7 ఆర్థిక దృక్పథము (Economic Approach)**: ప్రముఖ రాజనీతి తత్వవేత్తలైన జె. యస్. మిల్, విచ్చల్, ఫ్రీడ్‌మాన్, కారల్ మార్క్స్ మొదలగువారు రాజ్యమును ఆర్థికముగా నిర్వచించిరి. ఆర్థిక దృక్పధం ప్రకారము వస్తువులు ఉత్పత్తి మరియు పంపిణీ అనేది రాజ్యము యొక్క పరిధిలోనే ఉంటుంది. రాజ్యం అనేది రాజకీయ కార్యకలాపాలలో పాలుపంచుకొంటుంది. ఉత్పత్తి, పంపిణీ క్రమాన్ని రాజ్యం క్రమబద్ధం చేస్తుంది. అది రాజకీయ క్రమాన్ని ప్రభావితం చేస్తుంది. ఈ దృక్పధం మూలంగా ఉదార వాదం, సోషలిజం, కమ్యూనిజం వంటి భావనాలోచనలు రాజనీతి శాస్త్రంలోకి వచ్చాయి.

**1.7.8. అనుకరణ దృక్పథము (Simulation Approach)**: అనుకరణ పద్ధతి అనగా ఊహించుకోవడము లేదా ఒకదానిని అనుసరించడము అని అర్థము. కారల్‌డ్యూష్ (Karl Deutsh) చెప్పినట్లు ఇందులో ప్రభుత్వము అనేది మానవుని యొక్క సాంఘిక, ఆర్థిక లక్ష్యాల పరిపూర్ణతకే ప్రాధాన్యత వహించాలని నిర్ణయించబడింది. నిర్ణయము చేసే పద్ధతి ఆ శాస్త్రజ్ఞునియొక్క పరిశీలన పద్ధతి మీద ఆధారపడుతుంది. ఈ దృక్పథము ద్వారా మూడు విషయాలు మనకు గోచరిస్తాయి. అవి:

1. రాజకీయ సమాచారము (Political Communication)
2. నిర్ణయ రూపకల్ప సిద్ధాంతము (Decision Making Theory)
3. క్రీడా సిద్ధాంతము (Game Theory)

ఈ దృక్పధమును Karl, Devidson, అలెగ్జాండర్, హెమిల్టన్, సైమన్ మొదలగువారు సమర్ధించిరి.

**1.7.9. మార్క్స్ దృక్పధము (Marxian Approach):** మానవుడు ఒక ఆర్థిక జీవి అనే ప్రాతిపదికపై మార్క్స్ దృక్పధం తీర్చిదిద్దబడినది. ఈ ఆర్థికాంశంలో వట్టి వస్తువుల సేవల ఉత్పత్తి, పంపిణీ, మారక ప్రక్రియలను మాత్రమే చేర్చడం కాకుండా మొత్తం మానవ మనుగడకు అత్యవసరమైన పరిస్థితులను కూడా చేర్చడం మార్క్స్ దృక్పధంలోని ముఖ్యాంశము. మార్క్స్ దృక్పధం సరియైన శాస్త్రీయ సమాజ భావనను నిర్మించటానికి ప్రయత్నిస్తుంది. ఆయా సమాజాల యదార్థ చారిత్రక పరిణామాలను మార్క్సిస్టు సమాజ పరిణామ చరిత్రలో అధ్యయనం చేయటానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుంది. యదార్థ చారిత్రక పరిస్థితులను విస్మరించే ఏ ఇతర తాత్విక సిద్ధాంతాన్ని అయినా మార్క్సిస్టు దృక్పధం ఖండిస్తుంది. ఉత్పత్తిదారునికి, శ్రామికునికి జరిగిన ఆర్థికపోరాటమే చరిత్ర అని తెలియజేయుచున్నది. మానవ చరిత్ర సంఘర్షణలతో కూడివున్నదని వివరించాడు. చరిత్ర గమనంలో విస్తరింపబడిన రాజకీయ, ఆర్థిక విషయాలను వివరించాడు. మార్క్స్ సామాజిక మార్పుల విషయంలో శాస్త్రీయ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు.

పైన వివరించబడిన ఆధునిక దృక్పధాలను తులనాత్మక రాజకీయాలలో వాడటం జరుగుతున్నది.

## 1.8. సారాంశము :

తులనాత్మక రాజకీయాల అధ్యయనం వివిధ దశల్లో - ప్రాచీన గ్రీకుల కాలంనుండి ప్రస్తుతకాలం వరకూ - అనేక రకాలుగా అభివృద్ధి చెందింది. ప్రారంభంలో భావాలకు, ప్రమేయాలకు ప్రాధాన్యతనిచ్చింది. అటు తరువాత విలువలతో కూడిన సిద్ధాంతాలు అవతరించాయి. ఆ తరువాత ఆధునిక కాలంలో అనగా 18, 19 వ శతాబ్దంలో లాంఛనప్రాయ, చట్టబద్ధ రాజకీయ సంస్థల నిర్మితులపై రాజ్యాంగాలు, సంస్థలు - తులనాత్మక రాజకీయాల అధ్యయనం తన దృష్టిని సాధించింది. 20 వ శతాబ్దం ప్రారంభం నాటికి జాతీయ అంతర్జాతీయ రంగాల్లో ఏర్పడిన మార్పులు - ముఖ్యంగా రెండో ప్రపంచ యుద్ధానంతరము నూతనంగా ఆవిర్భవించిన పాశ్చాత్యేతర రాజ్యాలు, తులనాత్మక రాజకీయాల అధ్యయనం దృక్పధాలు విప్లవాత్మకమైన మార్పులు తీసుకొని వచ్చాయి. ఫలితంగా ఈనాడు తులనాత్మక రాజకీయాల అధ్యయనం సాంప్రదాయక వర్ణన, లాంఛనప్రాయ నిర్మితుల విశ్లేషణ శృంఖాల నుండి విముక్తి పొంది శాస్త్రీయ దృక్పథంతో వ్యవస్థల అధ్యయనం చేయడం ప్రారంభమైంది. సాంప్రదాయ అధ్యయనములో కేవలము రాజ్యము, ప్రభుత్వములను మాత్రమే అధ్యయనము చేయుట జరుగును. అయితే అధికారము ఏ విధముగా ఉపయోగించబడునో అధ్యయనము చేయుటకు తులనాత్మక రాజనీతి అధ్యయనము యొక్క ప్రత్యేకతగా భావించవచ్చును.

## 1.9. మాదిరి ప్రశ్నలు :

1. తులనాత్మక రాజకీయాలు అనగానేమి? తులనాత్మక రాజకీయాల స్వభావమును, పరిధిని వివరింపుము.
2. తులనాత్మక రాజకీయాల అధ్యయన అభివృద్ధిని విశ్లేషింపుము.
3. తులనాత్మక రాజకీయాల అధ్యయనంలో ఆధునిక దృక్పధములను పేర్కొనుము.

<u>లఘువ్యాసరూప ప్రశ్నలు:</u>

1. తులనాత్మక రాజనీతి శాస్త్ర లక్షణాలు పేర్కొనుము.
2. శాస్త్రీయ దృక్పధం అనగానేమి?
3. నిర్మితి - విధుల విశ్లేషణ
4. సాంప్రదాయక దృక్పధాలను పేర్కొనుము.
5. రెండవ ప్రపంచ యుద్ధానంతరం తులనాత్మక రాజకీయాల్లో మార్పులు తెలుపుము.

## 1.10. చదువదగిన గ్రంథాలు:


1. Pye, Lucian W : Aspects of Political Development.
2. Johari, J.C : Comparative Politics.
3. Almond G. and Powell, B : Comparative Politics a Development Approaches
4. Hari Hara Das : Comparative Politics and Government.



రచయిత :

డా॥ యం. పాండు గంగారావు

పాఠం- 2

# రాజకీయాభివృద్ధి - రాజకీయ అధునీకరణ

## 2.0 లక్ష్యం :

రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఆవిర్భవించిన రాజ్యాంగాలలో ప్రభుత్వ పద్ధతులు, శీఘ్రగతిన ఒక స్థాయి నుండి మరొక స్థాయికి తీవ్రమార్పులకు గురి అయినవి. ఈ మార్పుల ఫలితంగా కొంత అభివృద్ధిని సాధించినవి. ఆ అభివృద్ధిని పాశ్చాత్య రాజ్యాలతో పోలుస్తూ రాజనీతిజ్ఞులు అధ్యయనం చేసిరి. వారి అధ్యయనంలో 'రాజకీయాభివృద్ధి', 'రాజకీయ ఆధునీకరణ' అను పదములను ఉపయోగించబడెను. కావున వివిధ రాజనీతిజ్ఞులు రాజకీయాభివృద్ధిపై వారి భావనలను గురించి తెలుసుకోవటం ఈ పాఠం యొక్క లక్ష్యం.

## విషయ సూచిక


2.1 పరిచయం

2.2 రాజకీయాభివృద్ధి - అర్థం - నిర్వచనము

2.2.1 లూసియన్‌పై రాజకీయాభివృద్ధిపై వివరణ

2.2.1.1 సమానత్వం

2.2.1.2 సామర్థ్యం

2.2.1.3 విభిన్నతలు

2.3 రాజకీయాభివృద్ధిపై ఆల్మండ్, పోవెల్ భావాలు

2.3.1 ప్రధానాంశాలు

2.4 రాజకీయాభివృద్ధిలో సంక్షోభం

2.4.1 వ్యక్తిత్వ సంక్షోభం

2.4.2 శాసనబద్ధత సంక్షోభం

2.4.3 సునిశిత దృష్టిసంబంధమైన సంక్షోభం

2.4.4 భాగస్వామ్య సంక్షోభం

2.4.5 సమగ్రత సంక్షోభం

2.4.6 పంపిణీ సంక్షోభం

2.5 రాజకీయ ఆధునీకరణ

2.5.1 ఆధునీకరణ

2.6 రాజకీయ ఆధునీకరణ - నిర్వచనము

2.6.1 రాజకీయ ఆధునీకరణ లక్షణాలు

2.7 సామ్యుల్ హంటింగ్‌టన్ - రాజకీయ క్షీణత

2.8 రాజకీయ క్షీణతకు గల కారణాలు

2.9 మూడవ ప్రపంచ రాజ్యాలలో రాజకీయ క్షీణతకు దారి తీయు పరిస్థితులు

2.10 సారాంశము

2.11 మాదిరి ప్రశ్నలు

2.12 చదువదగిన గ్రంథాలు

## 2.1 పరిచయం :

రాజకీయాభివృద్ధి రాజనీతి శాస్త్ర పదకోశంలో కొత్తపదం. 'రాజకీయాభివృద్ధి' అన్న పదాన్ని మొదటి రాజనీతి శాస్త్రవేత్తలు విధాన నిర్మాతలు మాత్రమే ఉపయోగించారు. ఈ అభివృద్ధి అన్న పదాన్ని ఆర్థికశాస్త్ర, సామాజిక శాస్త్రవేత్తలు వాడటంతో, ఈ పదం విద్యారంగంలో ప్రవేశించింది. తులనాత్మక రాజకీయాలలో, ఈ పదం ఇటీవల కాలంలోనే వాడుకలోకి వచ్చినది. అయితే రాజకీయాభివృద్ధి అను భావనకు సంబంధించి స్పష్టమైన నిర్వచనాన్ని ఎవరు నిర్వచించలేదు. శాస్త్రవేత్తలు రాజకీయాభివృద్ధిని వివిధ భావాలతో నిర్వచించిరి. ఆధునిక కాలంలో ముఖ్యంగా తులనాత్మక రాజకీయాలలో ప్రముఖ పాత్రను నిర్వహించుచున్నది.

రాజకీయాభివృద్ధి భావనను తులనాత్మక రాజనీతి విద్యార్థులు ప్రత్యేకంగా అధ్యయనం చేయడానికి ముఖ్యకారణం, రెండవ ప్రపంచయుద్ధం తరువాత ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాలలో అనేక ప్రాంతాలు వలస పాలననుండి విమోచన చెంది స్వతంత్ర రాజ్యాలుగా రూపొందాయి. ఈ స్వతంత్ర జాతీయ రాజ్యాలను మూడవ ప్రపంచ దేశాలు అని అంటారు. ఆ దేశాలు అభివృద్ధికి ఆధునీకరణకు చేస్తున్న ప్రయత్నాలు అమెరికా రాజనీతి శాస్త్రవేత్తలను ఆకర్షించి, వారిచేత రాజకీయాభివృద్ధి భావనను అధ్యయనం చేయ ప్రోత్సహించాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల పర్యావరణ స్థితులను పరిగణనలోకి తీసుకొని వారు ఆ దేశాలకు సంబంధించిన అధ్యయనాన్ని నిర్వహించారు.

పాశ్చాత్య దేశాలకు చెందిన రాజనీతిజ్ఞులు ఈ కొత్త రాజకీయ వ్యవస్థలను అధ్యయనం చేయడంలో వీరు వారి వారి దేశాలలో రూపొందించుకొన్న సామాజిక, రాజకీయ పరిశోధనా పద్ధతులను ఉపయోగించినారు. ఈ విధంగా తులనాత్మక రాజకీయాల అధ్యయనంలో ఒక నూతన దృక్పథం అభివృద్ధి చెందింది.

## 2.2 రాజకీయాభివృద్ధి - అర్థము - నిర్వచనము :

'రాజకీయాభివృద్ధి' అను పదము సరైనటువంటి నిర్వచనము, అర్థము, వివరణ పొందలేక పోయినది. దీనికి ఒక ముఖ్య కారణము 'రాజకీయాభివృద్ధిని' అంతర్ శాస్త్రీయ దృక్పధముతో అధ్యయనం చేయడమే. ప్రధానంగా 'ఆధునీకరణ', 'అభివృద్ధి' అనే భావాలను దృష్టిలో వుంచుకొని మూడవ ప్రపంచ రాజకీయ వ్యవస్థ ప్రక్రియలను అధ్యయనం చేయడంలో జి.ఎ. ఆల్మండ్, జేమ్స్, యస్. కోల్‌మెన్, లీనార్డ్ బిండర్, లాస్‌వెల్, డేవిడ్ ఎపిటర్, మెరెన్‌వైనర్, ఎ. రోస్టో, సిడ్నీ వెర్బా, ఎఫ్.డబ్ల్యూ రిగ్స్, పి. హంటింగ్‌టన్ మొ॥ రాజనీతిజ్ఞులను ఈ సందర్భంలో మనం గుర్తుంచుకోవాలి. వీరు ముఖ్యంగా మూడవ ప్రపంచ రాజ్య విషయాలను ఆర్థిక, సాంఘీక, రాజకీయ దృక్పధాలతో అధ్యయనం చేసిరి. అయితే లూసియన్‌పై అనే అమెరికన్ రాజనీతిజ్ఞుడు ఇతర రాజనీతి శాస్త్రజ్ఞుల కంటె రాజకీయాభివృద్ధిని గురించి సుదీర్ఘ అధ్యయనం చేసి వివరించడం జరిగింది. తన రచనల్లో లూసియన్‌పై రాజకీయాభివృద్ధి, లక్షణాలు, రాజకీయాభివృద్ధి సాధన, మూడవ ప్రపంచదేశాల్లో ఉత్పన్నమవుతున్న సమస్యలను క్షుణ్ణంగా చర్చించారు. రాజకీయాభివృద్ధిపై తన అభిప్రాయాన్ని చెప్పేముందు, ఆ భావనపై వివిధ రాజనీతి శాస్త్రజ్ఞులు వెలిబుచ్చిన అభిప్రాయలను పరిశీలించిన తరువాత తన అభిప్రాయాలను ప్రకటించారు. అందువల్ల రాజకీయ అభివృద్ధి అర్థాలను పరిశీలించడం చాలా ముఖ్యమైన విషయం.

i) **ఆర్థికాభివృద్ధికి ముందు కావలసింది రాజకీయాభివృద్ధి :** బెంజిమన్, హిగ్గిన్స్, భార్బరావార్డ్‌వంటి ఆర్థిక శాస్త్రజ్ఞులు రాజకీయాలు ఆర్థికాభివృద్ధికి పూర్వాంశమన్న విషయాన్ని వెలిబుచ్చారు. వీరి దృష్టిలో ఆర్థికాభివృద్ధిపై రాజకీయ సాంఘీక పరిస్థితుల ప్రభావం ఉంటుంది. రాజకీయ , సాంఘీక పరిస్థితులు ఒక రాజ్యంలో స్థిరంగా ఉన్నప్పుడే ఆ రాజ్యంలో ఆర్థికాభివృద్ధి సాధ్యమన్నది వీరి భావన. ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రాజ్యం, రాజకీయంగా కూడా అభివృద్ధి చెందినదై ఉండాలంటున్నారు. ఇందులో రాజకీయాభివృద్ధికి తగిన పరిస్థితులు లేనప్పుడు రాజ్యం ఆర్థికంగా, పారిశ్రామికంగా వెనుకబడి ఉంటుందన్న భావం ఉంది.

లూసిన్‌పై అభిప్రాయంలో పైవివరణలో సానుకూల భావనకంటే వ్యతిరేకాత్మక భావం ఎక్కువగా ఉంది. వాస్తవంలో చాలా దేశాలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయి. అంతమాత్రం చేత ఆ దేశాలలో రాజకీయాభివృద్ధి కొరవడిందని చెప్పలేం. వెనుకబడిన దేశాల ప్రజలు ఆర్థిక ప్రగతిలో సంబంధం లేనట్టి రాజకీయ అభివృద్ధిపట్ల ఆకర్షితులై ఉన్నారు.

**ii) రాజకీయాభివృద్ధిని పారిశ్రామిక ప్రగతితో ముడివేయడం :** వాల్ట డబ్ల్యూ రోస్టోవ్ అభివృద్ధి చెందిన పారిశ్రామిక సమాజాల్లో కొన్ని రాజకీయ చర్యలు, ప్రవర్తనలు విలక్షణంగాను ప్రముఖముగాను కనిపిస్తాయి. అదే రాజకీయాభివృద్ధి. అవే రాజకీయాభివృద్ధికి చిహ్నాలు.

లూసిన్‌పై అభిప్రాయంను విభేదించెను. ఆయన అభిప్రాయంలో కేవలం పారిశ్రామిక ప్రగతి ఒక్కటే రాజకీయాభివృద్ధిని నిర్ణయించలేదు. పరిపాలనా పద్ధతులు, న్యాయవ్యవస్థ, ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు, రాజకీయ కార్యకలాపాల్లో ప్రజల చురుకైన పాత్ర మొ॥ అంశాలను కూడా పరిగణలోనికి తీసుకొనవలెనని లూసియన్‌పై అభిప్రాయపడెను.

**iii) రాజకీయాభివృద్ధి ఆధునీకరణ కల్గివుండుట :** కారల్ డూష్ (Karl Deutch) , సీమూర్ మార్టిన్ లిప్‌సెట్ (Seymore Martin Lipset), జేమ్స్ యస్ కోల్‌మాన్ (James S Coleman) వంటి సామాజిక సిద్ధాంతకారులు అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాల రాజకీయ పరిస్థితులను అభివృద్ధి చెందుతున్న దేశాలు అనుకరించి ప్రయత్నించడమే రాజకీయాభివృద్ధిగా పేర్కొన్నారు. వీరి దృష్టిలో రాజకీయాభివృద్ధికి ఆధునిక పాశ్చాత్య రాజ్యవ్యవస్థలు మార్గదర్శకాలు.

లూసిన్‌పై ఈ విషయాలను కూడ విభేదించెను. అందుకు కారణము పాశ్చాత్య - ఆధునిక (Western - Modern) అను రెండు భావాల మధ్య విభేదాన్ని విడమర్చి చెప్పటంలో వీరి వివరణ విఫలమైనదని. లూసిన్‌పై విమర్శించారు. అంతేగాక, వెనుకబడిన లేదా అభివృద్ధి చెందుతున్న రాజ్యాలు అభివృద్ధి చెందిన రాజ్యాలను అనుకరించు ప్రయత్నంలో ఎలాంటి పరిస్థితుల్లోను తమ చరిత్రను, ఆచార సాంప్రదాయాలను ఫణంగా పెట్టలేవు.

**iv) రాజకీయాభివృద్ధి రాజ్య నిర్వహణా స్తోమతను కల్గియుండుట :** కె.హెచ్. సిల్వర్, విలియం మెకార్ట్, ఎడ్వర్డ్ షిల్స్ మొదలగు సామాజిక శాస్త్రవేత్తలు ఆధునిక జాతి రాజ్యం ఏర్పడి, వ్యవస్థీకృతమైన రాజకీయ జీవితం కలిగి, రాజకీయ విధులు నిర్వహించే సామర్థ్యత ఉండటమే రాజకీయ అభివృద్ధి అని అభిప్రాయపడ్డారు. కాని రాజకీయాభివృద్ధి జాతి రాజ్య నిర్మాణంతో ఆగిపోదు. జాతీయతా భావం వివిధ వర్గాల ప్రజల మధ్య పెంపొందించి, తద్వారా ప్రజాభీష్టమైన కార్యక్రమాలు చేపట్టి, ప్రజలను సంతృప్తి పరచటమే రాజకీయాభివృద్ధి అవుతుందని లూసిన్‌పై అభిప్రాయపడ్డారు.

**v) పరిపాలనా, న్యాయపరమైన అభివృద్ధిగా రాజకీయాభివృద్ధి :** మాక్స్‌వెబర్, జోసెఫ్‌లా, టాల్కెట్‌పరసన్ వంటి సామాజిక సిద్ధాంతకారులు రాజ్యవ్యవస్థ పాలనాపరంగాను, శాసనపరంగాను, అభివృద్ధిచెందటాన్ని రాజకీయాభివృద్ధిగా పేర్కొన్నారు. ఈ నిర్వచనం ప్రకారం రాజకీయాభివృద్ధికి సమర్థవంతమైన ఉద్యోగిస్వామ్యం చాలా అవసరం. కాని రాజకీయాభివృద్ధి ముఖ్య లక్షణాలైన పౌరశిక్షణ, ప్రజాభాగస్వామ్యం, మొదలైన వాటిని ఈ భావన నిర్లక్ష్యం చేసిందని లూసియన్‌పై విమర్శించెను.

**vi) రాజ్య పాలనా వ్యవహారాలలో విస్తృత భాగస్వామ్యం కల్గిఉండటమే రాజకీయాభివృద్ధి :** రాజకీయ చైతన్యం, భాగస్వామ్యం విస్తృత పరచుకొనే దిశలో ప్రజలు ప్రవర్తించటాన్ని రాజకీయాభివృద్ధి చిహ్నాలుగా రూపర్ట్ ఎమర్సన్, బెర్ట్‌హోస్‌లిట్జ్‌లు పేర్కొన్నారు. ఇటువంటి రాజకీయాలు సమాజంలో ఉద్రేకాలకి, అవినీతికి దారితీసే అవకాశం కల్పిస్తాయని లూసియన్‌పై పేర్కొన్నారు.

**vii) ప్రజాస్వామ్యం నెలకొల్పుటయే రాజకీయాభివృద్ధి :** ప్రజాస్వామ్య వ్యవస్థలు, అలవాట్లు కలిగి ఉండటాన్ని రాజకీయాభివృద్ధిగా కొందరు రాజనీతి శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. జోసెఫ్-లాపలాంబరా ప్రజాస్వామ్యం - రాజకీయాభివృద్ధి రెండింటి సంబంధాన్ని చక్కగా వివరించారు. లూసిన్‌పై ఈ అభిప్రాయంతో కూడా పూర్తిగా ఏకీభవించలేదు. రాజకీయాభివృద్ధి ప్రజాస్వామ్యంతోనే ముడిపడి ఉంటే ప్రజాస్వామ్యేతర సమాజాల మాట ఏమిటి ? అక్కడ అభివృద్ధి ఎట్లా? అని కొందరు ప్రశ్నిస్తున్నారు.

viii) **స్థిరత్వం లేదా క్రమబద్ధమైన మార్పుగా రాజకీయాభివృద్ధి :** కారల్ డూష్, ఫ్రెడ్ డబ్ల్యు. రిగ్స్ అభిప్రాయంలో పరిసరాలలో మార్పులు తెచ్చే సామర్థ్యంతోపాటు సామాజిక, ఆర్థిక స్థిరత్వం చేకూర్చటంలో కూడా రాజకీయాభివృద్ధి ఆధారపడి ఉంది. ఏ ఉద్దేశ్యం కోసం మార్పు కావాలి? ఈ మార్పులు ఎలాంటి పద్ధతి అవలంబించాల్సి ఉంటుంది ? అనే ప్రశ్నలకు ఈ సిద్ధాంతము వివరాలు ఇవ్వలేదు.

ix) **అధికారాన్ని సమీకరించటం రాజకీయాభివృద్ధి :** జేమ్స్ ఎస్ కోల్‌మాన్, గేబ్రియల్ ఆల్మండ్‌ల అభిప్రాయంలో వివిధ రాజ్యాల వనరులు సమానంగా ఉండవు. ఆయా రాజ్యాల వనరుల స్థాయిని బట్టి ఆయా దేశాల అభివృద్ధి ఆధారపడి ఉంటుంది. తమకు ఉన్న వనరులను ప్రజలకు అవసరమైన కోర్కెలను తీర్చడానికి సక్రమంగా సమీకరించే శక్తి కలిగి ఉన్న రాజ్యమే రాజకీయంగా అభివృద్ధి చెందిందని చెప్పవచ్చును. ఇలాంటి అన్వయం కేవలం ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థలకే సరిపోతుందని లూసియన్‌పై వివరించారు.

x) **బహుముఖ ప్రక్రియలతో కూడిన సామాజిక మార్పు రాజకీయాభివృద్ధి :** డొనాల్డ్ యల్.యమ్. బ్లాక్‌మెర్, డానియల్ లెర్నర్ మొదలైన సామాజిక శాస్త్రవేత్తలు సామాజికంగా జరిగే బహుముఖమైన అభివృద్ధి నుండి రాజకీయాభివృద్ధిని వేరుచేయుటం కష్టమని భావించారు. తక్కిన వాటినుండి రాజకీయాభివృద్ధి కొంతవరకు మాత్రమే స్వతంత్రంగా ఉంటుందన్నారు. ఈ అభిప్రాయంతో అంగీకరిస్తూ లూసిన్‌పై తన స్వంత అభిప్రాయాన్ని విపులీకరించారు.

**2.2.1 లూసిన్‌పై రాజకీయాభివృద్ధిపై వివరణ :** రాజకీయాభివృద్ధి చిహ్నాలను రాజ్యవ్యవస్థలో మూడు వేర్వేరు స్థాయిలలో గుర్తించవచ్చునని లూసిన్‌పై అభిప్రాయం. అవి. 1. మొత్తం జనాభాకు సంబంధించిన స్థాయి. 2. ప్రభుత్వ స్థాయి. 3. పౌరపాలనా వ్యవస్థకు సంబంధించిన స్థాయి.

లూసిన్‌పై ఇచ్చిన వివరణలను విశ్లేషిస్తే, రాజకీయ అభివృద్ధికి మూడు ప్రధాన లక్షణాలను ఆపాదింపవచ్చును. అవి . 1 సమానత్వం (Equality) 2. సామర్థ్యం (Capacity) 3. విభిన్నతలు (Differentiation). ఈ మూడు లక్షణాలనే తరువాత "కోల్‌మన్ (Coleman) డెవలప్‌మెంట్ సింగ్రోమ్" (ముఖ్యలక్షణాలు) గా అభివర్ణించాడు.

**2.2.1.1 సమానత్వం (Equality) :** ఆదునిక రాజకీయ జీవనానికి సంబంధించిన అన్ని అంశాలలోను, సంస్కృతి, ఆదునిక రాజకీయ సిద్ధాంతాలకు సంబంధించిన అన్ని రూపాల్లోను సమానత్వం ఉండాలి. రాజకీయ అభివృద్ధికి ప్రధానంగా అంశాలలో సమానత్వం ఉండాలి.

(i) **జాతీయ సౌరసత్వం :** సామాజిక, ఆర్థిక, రాజకీయ తదితర హక్కులలో దేశపౌరులకు సమానత్వం ఉండాలి. కుల, మత, జన్మ, లింగ, రంగు తదితర ప్రాతిపదికలపై ఎలాంటి విచక్షణలు చూపరాదు.

(ii) **న్యాయవ్యవస్థ :** దేశంలో న్యాయవ్యవస్థ (Equity) ఉండాలి. శాసనం అందరికీ ఒకే విధంగా వర్తించేటట్లు న్యాయవ్యవస్థ ఉండాలి. దేశంలో న్యాయపాలన (Rule of law) ఉండాలి.

(iii) **పదవుల పంపకం :** పదవుల పంపకంలో నిష్పక్షపాతం ఉండాలి. రాజకీయ, పాలనా సంబంధమైన పదవులన్నీ ప్రతిభ ఆధారంగానే భర్తీ చేయాలి కాని కుల, మత, రంగు, సంపద లింగబేధములు ప్రాతిపదికగా జరుగరాదు.

**2.2.1.2 సామర్థ్యం (capacity) :** రాజకీయ వ్యవస్థ సమాజం నుండి ఎదుర్కొనే సవాళ్ళను, ఇతర రాజకీయ వ్యవస్థల నుండి ఎదుర్కొనే సవాళ్ళను పరిష్కరించగలిగే శక్తియే రాజకీయ వ్యవస్థ సామర్థ్యత. ఎదురైన సవాళ్ళను సమర్థవంతంగా ఎదుర్కొనగలిగితే రాజకీయ వ్యవస్థ మనుగడకు ముప్పు ఉండదు. లేని ఎడల రాజకీయ వ్యవస్థలో సమూలమైన మార్పులు స్థానం పొందుతాయి.

**2.2.1.3. విభిన్నతలు :** విభిన్నతలు వ్యవస్థలకు సంబంధించిన ప్రత్యేకతను సూచిస్తాయి. అన్ని వ్యవస్థలు, కార్యాలయాలు, సంస్థలు నిర్వహించేందుకు ఖచ్చితమైన పరిమిత విధులుండాలి. ఇది వాస్తవంగా వ్యవస్థలో శ్రమవిభజనను, విభిన్న రాజకీయ విధుల నిర్దుష్టతను సూచిస్తుంది. విభిన్నతలు అంటే భిన్నభిన్నాలుగా విడిపోవటం, విభిన్న భాగాలను వేరుచేయటమని కాదు.

## 2.3. రాజకీయాభివృద్ధిపై ఆల్మండ్, పావెల్ భావాలు :-

గేబ్రియల్ ఎ ఆల్మండ్, పావెల్‌లు రాజకీయాభివృద్ధిని నిర్మితులు - విధులు (Structural - Functional) గా వివరించారు. వీరు భావనలలో ఒక రాజ్య వ్యవస్థ నిర్మాణపరంగా ప్రత్యేక అంగాలు, పాత్రలు కలిగి ఉండి అవి స్వతంత్ర ప్రతిపత్తితో వాటి వాటి విధులు నిర్వహించటం, ఆధునిక, లౌకిక, రాజకీయ సంస్కృతి కలిగి ఉండటమే. ఈ లక్షణాలు అధికంగా ఉండే రాజకీయ వ్యవస్థను రాజకీయాభివృద్ధికి నమూనాగా పరిగణించారు. వీరి అభిప్రాయంలో రాజకీయాభివృద్ధికి నాలుగు లక్షణాలున్నాయి. అవి (1) రాజ్యనిర్మాణం (State Building) (2) జాతి నిర్మాణం (Nation Building) (3) రాజకీయ భాగస్వామ్యం (Political Participation (4) సంక్షేమం మరియు పంపిణీ (Welfare and Distribution). రాజకీయాభివృద్ధిలో ఒకదేశం సర్వసాధారణంగా ఎదుర్కొనే సవాళ్ళుగా వీటిని వారు ఉదహరించారు.

మూడవ ప్రపంచదేశాల్లో ఉన్న పరిస్థితిని గమనించినట్లయితే రాజ్యనిర్మాణం రాజకీయాభివృద్ధిలో మొట్టమొదటి అంశం. ఈ దశలో ప్రాదేశిక సమగ్రతను సమకూర్చుకోవటం, పాలనా పరంగా అధికార యంత్రాంగాలను నిర్మించుకొని వాటిని సమర్థవంతంగా నిర్వహించే పాత్రలను సృష్టించి తద్వారా ప్రభుత్వ అధికారం, సామర్థ్యతలను పెంచుకోవటం జరుగుతుంది. అలాగే మిగతా మూడు దశలు కూడా ముఖ్యమైనవే. వీటిలో జాతీయతా భావం పెరగటం, సామాన్య ప్రజానీకం రాజకీయాలలో ప్రవేశించి విధాన నిర్ణయాలలో భాగస్వాములు కావటం, ప్రభుత్వపరంగా సంక్షేమం, పంపిణీ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి ప్రజల కోర్కెలను తీర్చటం జరుగుతుంది. ఈ దశలో రాజ్య వ్యవస్థ అనేక సమస్యలను ఎదుర్కొంటుంది. ఈ సమస్యలన్నింటిని సమర్థవంతంగా పరిష్కరించి రాజ్య పరిసర పరిస్థితులలో మార్పు చేయగల సామర్థ్యం కలిగి ఉండటమే రాజకీయాభివృద్ధి. వీరు రాజకీయాభివృద్ధికి సంబంధించిన విశ్లేషణలలో పరిగణనలోనికి తీసుకోవాల్సిన ఐదు ప్రధానాంశాలను సూచించారు. అవి :

**2.3.1 ప్రధానాంశాలు : 1) రాజకీయ వ్యవస్థ ఎదుర్కొనే సమస్యల స్వభావము :** ఒక రాజకీయ వ్యవస్థ అభివృద్ధి, క్షీణత అది ఎదుర్కొనే సమస్యల స్వభావంపై ఆధారపడి ఉంటుంది. ప్రజలు విభిన్నమైన భాగస్వామ్యాన్ని, జాతీయ సమగ్రతను, ఆర్థిక స్థితిగతులను మెరుగు పరచుకోవటానికి శాంతి భద్రతలను కోరుకుంటారు. అభివృద్ధి చెందిన దేశాలు ఈ సమస్యను పరిష్కరించటంవల్ల రాజకీయవ్యవస్థపై భారం ఎక్కువగా లేదు. కాని వెనుకబడిన లేదా అభివృద్ధి చెందుతున్న దేశాల విషయంలో ఈ సమస్యలకు సంబంధించిన పరిస్థితి భిన్నంగా ఉంది.

**2) వ్యవస్థాపరమైన వనరులు :** ఆశించిన విధంగా రాజకీయ వ్యవస్థ విధులను నిర్వహించాలి. రాజకీయ వ్యవస్థనుండి ఆశించిన విధుల భారం ఎక్కువగా ఉండటం వల్ల ఆ వ్యవస్థ అలాంటి భారాన్ని మోయలేకపోవచ్చు. లేదా ఎన్నో వ్యయప్రయాసలతో భారాన్ని నిర్వహించనూవచ్చు. ఉదా ॥ ఫ్రాన్స్ దేశ ప్రజలు 1958 లో ఫ్రెంచి రిపబ్లిక్ వదులుకొని, చార్లెస్ డీగాల్ నాయకత్వంలో ఐదవ రిపబ్లిక్‌ను ఏర్పరచుకోవలసి వచ్చింది. ఫ్రెంచి వలస ప్రాంతమైన అల్జీరియాను ఫ్రెంచి ఆధీనం నుండి జారిపోకుండా ఉంచగలిగిన కారణంగా జనరల్ డీగాల్‌కు అత్యున్నత పదవినివ్వటం జరిగింది.

**3. విదేశీ సామ్యవాద వ్యవస్థా ప్రభావం :** విదేశీ రాజకీయ వ్యవస్థకు సంబంధించిన ఆర్థిక వ్యవస్థ స్థిరమైంది. అయితే దీనివలన ఎక్కువ రాజకీయాభివృద్ధి జరుగుతుంది. ఇందువల్ల రాజకీయ వ్యవస్థ తన ఆర్థిక వ్యవస్థపై ఇతర దేశాల వ్యవస్థలు సాధించిన ప్రమాణాన్ని చేరుకోవటానికి ఎక్కువ వత్తిడిని కలిగించవచ్చు. ఉదా॥ పాకిస్తాన్ అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకు వంటి అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు స్వదేశ రాజకీయ వ్యవస్థపై వత్తిడులను తగ్గించే నియంత్రణా సామర్థ్యాన్ని పెంపొందించవచ్చును.

**4. వ్యవస్థాపరమైన నిర్వహణా పద్ధతులు :** రాజకీయ అభివృద్ధి క్షీణత సమస్య రాజకీయ వ్యవస్థ నమూనాపై ఆధారపడి ఉంటుంది. రాజకీయ వ్యవస్థ ఉత్పాదకాలకు సంబంధించిన భారాన్ని సహించగల్గవచ్చు, సహించలేకపోవచ్చుకూడా, ఆ వ్యవస్థ భారాలకు సంబంధించిన శ్రమను తట్టుకోగల్గినంత దృఢంగా ఉండి కొనసాగవచ్చు. వ్యవస్థ బలహీనంగా ఉండి, కోరికలకు సంబంధించిన ఒత్తిడి వల్ల విచ్ఛిన్నం కావచ్చు.

5) రాజకీయ శ్రేష్ఠుల ప్రతిస్పందన : కోరికలకు సంబంధించిన ఒత్తిడులకు ప్రతిస్పందనగా రాజనీతి శ్రేష్ఠులు తమ లక్ష్యాలను మార్చుకొనుట ద్వారా రాజకీయ వ్యవస్థ క్షీణత నుండి కాపాడవచ్చును. ఒక్కొక్కప్పుడు కోరికలకు సంబంధించిన భావ తీవ్రతను సరిగా అంచనా వేయలేకపోవచ్చును. రాజకీయ వ్యవస్థ విచ్ఛిన్నము కావచ్చును. ఈ విధంగా వారి రాజకీయాభివృద్ధిపై తమ యొక్క భావమును వ్యక్తపరచడం జరిగింది.

## 2.4 రాజకీయాభివృద్ధిలో సంక్షోభం :

ఏ సమాజంలోనైనా విస్తృత సమానత్వము, భాగస్వామ్యం కొరకు ఆందోళన జరుగుతున్నప్పుడు ప్రభుత్వ సామర్థ్యపు అవసరం ఎంతైనా ఉంటుంది. ఈ ప్రక్రియలో రాజకీయాభివృద్ధి క్రింద సూచించిన ఆరు రకాల సంక్షోభాలకు గురౌతుందని లూసియన్‌పై భావించారు.

**2.4.1 వ్యక్తిత్వ సంక్షోభం :** ఇది అత్యంత ప్రధానమైన సంక్షోభం ప్రజలు జాతీయ రాజ్యాన్ని తమ మాతృదేశంగా భావించాలి. వారి వ్యక్తిత్వాలు తమ దేశంలో ఐక్యత సాధించగల్గిన నాడే దేశంలోని వ్యక్తిత్వాలకు కొంత నిర్వచనం ఉంటుంది. నూతన రాజ్యాల్లో సాంప్రదాయక వ్యక్తిత్వ రూపాలు విశాల జన సముదాయపు వ్యక్తిత్వ భావనతో పోటీ పడుతూ ఉంటాయి.

వ్యక్తిత్వానికి సంబంధించిన సంక్షోభంలో సాంప్రదాయక సంస్కృతీ సమస్య పరిష్కారము, ఆధునిక అలవాట్లకు సంబంధించిన సమస్యల పరిష్కారము, ప్రాంతీయ భావనలకు సంబంధించిన సమస్యలు, విశ్వనాగరికత అలవాట్లు కూడి ఉంటాయి. ప్రజలు రెండు విభిన్న ప్రాంతాలపట్ల ఆకర్షితులై, ఏ సమాజంలోనూ వారికి ఆధారంలేదని భావించినంతవరకు స్థిరమైన ఆధునిక జాతి రాజ్య నిర్మాణానికి అవసరమైన ధృడ వ్యక్తిత్వ భావం ప్రజలకు ఉండదు.

**2.4.2 శాసన బద్ధత సంక్షోభం :** వ్యక్తిత్వ సంక్షోభంలో సన్నిహితం కలదే శాసన బద్ధత సంక్షోభం. ఇది అధికారాన్ని గురించి అంగీకారం సాధించే సమస్య. కొత్తగా ఆవిర్భవించిన చాలా రాజ్యాలలో శాసన బద్ధతకు సంబంధించిన సంక్షోభం రాజ్యాంగ సమస్య. ఇది చాలా విస్తృతమైనది. ఇందులో ప్రభుత్వ స్వభావం ఎలా ఉండాలి ? జాతీయ కృషికి ప్రాథమిక లక్ష్యాలు ఏమిటి ? అన్న భావనలు ఇందులో చేరి ఉన్నాయి. రాజ్య వ్యవస్థ ఇతర లక్ష్యాలతో పోల్చినప్పుడు ప్రభుత్వ అధికారాలు ఆర్థికాభివృద్ధి సమస్యల పథకాలను ఎలా అమలు పరచాలన్న సమస్య కూడా ఇమిడి ఉంది.

**2.4.3. సువిశిత దృష్టి సంబంధమైన సంక్షోభం :** సాంప్రదాయిక సమాజాల్లో, ప్రజలు ప్రభుత్వం నుండి చాలా తక్కువగా ఆశిస్తారు. మారుతున్న సమాజాల్లో ప్రభుత్వం సాధించాల్సిన లక్ష్యాలు ఎక్కువగా ఉంటాయి. పాలకులు ఆర్థికాభివృద్ధిని త్వరితగతిని సాధించాలని సామాజిక మార్పు కావాలని కోరుతున్న సమాజాల్లో ఇది మరింత వాస్తవం. ఆర్థికాభివృద్ధి పనులు చేయాలంటే ప్రభుత్వ వ్యవస్థ గ్రామస్థాయికి చేరుకొని, ప్రజాజీవనంతో సంబంధాలు ఏర్పరచుకోవాలి. ఈ సునిశిత దృష్టి సమస్యలు ప్రభుత్వ సంస్థల సామర్థ్యం పెంపొందించటం, ప్రజలకు పాలకులకు మధ్య సత్సంబంధాలు ఏర్పడటం మిళితమై ఉన్నాయి.

**2.4.4 భాగస్వామ్య సంక్షోభం :** రాజకీయాభివృద్ధిలో ప్రజాభాగస్వామ్యం ఉంటుంది. వ్యాప్తికి సంబంధించిన విషయంలో అనిశ్చితత్వము నూతనంగా భాగస్వామ్యాన్ని చేపట్టే వారి వలన ప్రస్తుతం ఉన్న సంస్థలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొనే సందర్భంలో భాగస్వామ్య సంక్షోభం ఏర్పడుతుంది. భాగస్వామ్యతవల్ల ఉత్పాదికత పెరిగి నిర్దిష్ట ప్రయోజనాల సాధనకు వర్గాలు రూపొందటం ప్రారంభమవుతుంది. ప్రభుత్వ నిర్బంధాలవల్ల ప్రజాందోళనలు వృద్ధి చెందుతాయి. పర్యవసానంగా వ్యక్తులలోను, సమాజంలోను అసంతృప్తి అధికం కావటం కొత్తగా రూపొందిన సమాజాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు .

**2.4.5 సమగ్రతా సంక్షోభం :** అభివృద్ధి చెందుతున్న సమాజాల్లో సమగ్రత సాధించటం ఒక ప్రధాన సమస్య అయింది. పాలనావ్యవస్థ, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు ఏ విధమైన పరస్పర సంబంధాలు కలిగి ఉన్నాయన్నది సమగ్రతా సంక్షోభానికి కారకాలవుతాయి.

మరో విధంగా చెప్పాలంటే ప్రయోజనాలకు సంబంధించిన వర్గాలు రూపొందటంతోను, పార్టీ వ్యవస్థ ఏర్పడటంతోను, భాగస్వామ్య సంక్షోభము ఏర్పడుతుంది. భాగస్వామ్యంలో ఉత్పాదికత పెరగటం, నిర్దిష్ట ప్రయోజనాలకు సంబంధించిన వర్గాలు రూపొందడానికి అవకాశము ఉందా, లేక నిర్బంధాలు ప్రజాందోళనకు దారితీసి, సమాజంలోను, వ్యక్తులలోను అసంతృప్తిని పెంపొందిస్తాయా అన్నవి నూతనంగా రూపొందిన రాజ్యాలలోని సమస్యలు.

**2.4.6 పంపిణీ సంక్షోభం :** లక్ష్యాల సాధనలో సేవలు, విలువలు, సమాజమంతటా విస్తరించాలంటే ప్రభుత్వ ఉద్యోగులను వారి సేవలను ఎలా మెరుగుపరచాలన్న సమస్య ఎదురౌతుంది. అలాగే ప్రభుత్వ కార్యక్రమాల వల్ల ఎవరు లాభం పొందాలి. సమాజంలోని విభిన్న వర్గాలకు అధిక లాభాలు చేకూర్చాలంటే ప్రభుత్వం ఏం చేయాలన్నది పంపిణీ సంక్షోభపు సమస్యలు. కొత్తగా ఆవిర్భవించిన సమాజాలలో ఆర్థికాభివృద్ధిపై ఒత్తిడి, సామ్యవాద వినాదల పట్ల ప్రజాదరణ, సమాజంలోని బలహీన వర్గాలలో సంపద పెంపుదల అవకాశాలు మొదలైనవన్నీ వనరుల పంపిణీకి సంబంధించిన ప్రాథమిక సంక్షోభపు ప్రతిబింబాలే.

## 2.5 రాజకీయ ఆధునీకరణ : (Political Modernisation)

రాజకీయ ఆధునీకరణను గురించి తెలుసుకొనే ముందు ఆధునీకరణ అంటే ఏమిటో తెలుసుకొనుట సమంజసముగా ఉంది.

**2.5.1 ఆధునీకరణ (Modernisation) :** ఆధునీకరణ ప్రథమంగా ఇంగ్లాండ్‌లో 1760 - 1930 మధ్యకాలంలో సంభవించిన పారిశ్రామిక విప్లవ ఫలితంగాను, 1789 - 1794 మధ్య కాలంలో ఫ్రాన్స్‌లో సంభవించిన విప్లవం ఫలితంగాను ప్రారంభమైనది. అమెరికా సంయుక్తరాష్ట్రాలు కూడా అన్ని రంగాలలో ఆధునీకరణను ప్రవేశ పెట్టడంతో ఈ ప్రక్రియను పాశ్చాత్యీకరణంగా భావించడం జరిగింది. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలోని అభివృద్ధి చెందుతున్న దేశాలుకూడా ఆధునీకరణను ప్రారంభించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానముతో, సామాజిక, ఆర్థిక రంగాలలో మారుతున్న కాలానికి అనుగుణముగా మార్పులను ప్రవేశపెట్టడంతో ఈ ప్రక్రియను ఆధునీకరణంగా భావించవచ్చును. కనుక ఆధునీకరణ అంటే అన్ని రంగాలలోను మార్పుకు సంబంధించిన ప్రక్రియ. ఇది సామాజిక మార్పును సూచిస్తుంది.

హంటింగ్‌టన్ అభిప్రాయంలో "మానవుని చింతన, కార్యకలాపాలకు సంబంధించిన అన్ని రంగాలలోనూ మార్పును కొనితెచ్చే బహుముఖ ప్రక్రియే ఆధునీకరణ" క్లుప్తంగా చెప్పాలంటే సామాజిక సాంస్కృతిక, మనస్తత్వ, ఆర్థిక, రాజకీయ రంగాలన్నింటిలోను మార్పును కొనితెచ్చే ప్రక్రియను, ఆధునీకరణగా భావించవచ్చు. ఈ భావన ప్రధానంగా ఆర్థికపరమైనప్పటికీ సామాజిక మార్పుకు ప్రాధాన్యాన్నిస్తుంది. సాంప్రదాయిక జీవనవిధానం నుండి అధిక సంఖ్యాకులైన ప్రజలు ఆధునిక జీవన విధానానికి మార్పు చెందటాన్ని సామాజిక మార్పుగా భావించవచ్చును.

ఈ సూత్రాన్ని అనుసరించి, నిరక్షరాస్యత, పేదరికం, పురాతనమైన విశ్వాసాలు, మూఢనమ్మకాలు, ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడ్డ సమాజం, వీటినన్నింటిని విడనాడి, నూతన జీవన విధానం వైపు పురోగమించి, సామాజిక పరివర్తన, నాగరీకరణ, పారిశ్రామికీకరణ, యాంత్రీకరణ, నూతన సాంకేతిక పరిజ్ఞానం, యితోధిక అక్షరాస్యతా మార్గాలను అనుసరిస్తే, ఆ సమాజం ఆధునీకరణవైపు పురోగమిస్తుందని చెప్పవచ్చును.

## 2.6 రాజకీయ ఆధునీకరణ (Political Modernisation) నిర్వచనం :

రాజకీయాభివృద్ధిలాగే రాజకీయ ఆధునీకరణ కూడా ఖచ్చితంగా నిర్వచించలేము. అయితే కొన్ని నిర్వచనాలను పరిశీలిద్దాము.

(1) "రాజకీయ ఆధునీకరణ అనగా మానవుని శక్తి సామర్థ్యాలను, మానవునికి సంబంధించిన భౌతిక సామాజిక పరిసరాలను విభిన్న మానవ అవసరాలకొరకు, హేతుబద్ధమైన రీతిలో నియంత్రించి, వాటిని క్రమపద్ధతిలో నిరంతరంగా, శక్తివంతంగా అనువర్తింప జేయటం," అని బెంజమన్ ష్వార్జ్ నిర్వచించాడు.

(2) కాలియువిల్సు అభిప్రాయంలో రాజకీయ ఆధునీకరణ అనగా "ఆధునిక సమాజ నిర్మాణానికి వనరులను క్రమపద్ధతిలో వినియోగించి, మానవ ప్రయోజనాలకు, శారీరక, సామాజిక, వాతావరణాన్ని, వివిధ ప్రయోజనాలను, క్రమమైన బలమైన పద్ధతిలో వినియోగించుట". దీనినే ఆర్థిక, సాంఘీక, మానసిక రంగాలు ఇమిడి ఉన్నాయి.

రాజనీతి శాస్త్రజ్ఞులు తమ రచనలలో 'రాజకీయాభివృద్ధి', 'రాజకీయ ఆధునీకరణ'ను పర్యాయపదాలుగా ఉపయోగించారు. ఆధునికరణను రాజకీయ రంగమునకు వర్తింపజేస్తే, దానిని రాజకీయ ఆధునీకరణగా భావించారు.

### 2.6.1 రాజకీయ ఆధునీకరణ లక్షణాలు :

1. సామాజిక మానసిక స్థాయిలో ప్రజల ఆలోచనా పద్ధతులలో మార్పులు తీసుకొని రావటం

2. మేధాస్థాయిలో తమ సమకాలీన వాతావరణ స్థితిగతుల విషయంలో మానవుని విజ్ఞానాన్ని పెంచుట.

3. జనాభా స్థాయిలో ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరచటం, నాగరికతకు దోహదం చేయటం.

4. సామాజిక స్థాయిలో కుటుంబమునుండి విధేయతను స్వచ్ఛంద సేవా సంస్థలకు మార్చటం.

5. ఆర్థిక స్థాయిలో వ్యవసాయ మార్కెట్లను నిర్మించి, వ్యవసాయ, వాణిజ్య ఉత్పత్తులను పెంచి, వాటి ద్వారా పారిశ్రామికీకరణకు దోహదం చేయటం.

6. నాయకత్వంను వికేంద్రీకరించటం. అనగా ఆధికారం రాజ్యంలోని అన్ని ప్రాంతాలకు విస్తరింపజేయటం.

7. రాజకీయ వ్యవస్థలో విభిన్నతలు (Differentiation) కలిగి యుండటం. అనగా వ్యవస్థల్లో శ్రమ విభజన కలిగియుండటం. రాజకీయ వ్యవస్థపై వచ్చే ఒత్తిడులను, సవాళ్ళను సమర్థవంతంగా ఎదుర్కొనే శక్తిగల ఉద్యోగ బృందపాలనా వ్యవస్థలు కలిగియుండటం.

8. లౌకిక భావాలు కలిగిన రాజకీయ వ్యవస్థ ఉండటం. ప్రజల్లో లౌకిక తత్వ భావాలు ఇమిడి ఉండటం .

9. ప్రభుత్వ కార్యకలాపాల్లో పాల్గొనుటలో ప్రజలు చురుకైన పాత్రను పోషించటం. ప్రజల వత్తిడి వర్గాల ద్వారాను, రాజకీయపార్టీల ద్వారాను, ఎన్నికల ద్వారాను రాజ్యవ్యవహారాల్లో పాల్గోనుట.

10. ప్రజలకు తమ రాజకీయవ్యవస్థనందు ఏమి జరుగుచున్నది ? అలాగే ఇతర రాజకీయ వ్యవస్థలలోను, అంతర్జాతీయ వ్యవస్థలోను, తమ రాజకీయ వ్యవస్థ ఇతర వ్యవస్థలతో గల సంబంధాలను అవగాహనను రాజకీయ చైతన్యాన్ని పెంపొందించుకొనటము.

11. సమాజంలోని వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకొనే శక్తి సామర్థ్యాలు కలిగిన రాజకీయ వ్యవస్థను పెంపొందించుకొనుట. మొదలగునవి రాజకీయ ఆధునీకరణ లక్షణాలుగా పేర్కొనవచ్చును.

## 2.7 సామ్యుల్ హంటింగ్‌టన్ నిర్వచనం : రాజకీయ క్షీణత :

రాజకీయ వ్యవస్థల నిర్వహణ తీరుతెన్నుల వ్యవస్థీకరణే రాజకీయాభివృద్ధి అని హంటింగ్‌టన్ నిర్వచించారు. వ్యవస్థీకృత సమాజంలో అధిక అనుసరణీయత (Adaptability), సంకీర్ణత (Complexity), స్వయం ప్రతిపత్తి (Automony), సందర్భశుద్ధి (Coherence) కనిపిస్తాయి.

ఒకదేశ రాజకీయాభివృద్ధిని నిర్ణయించేటప్పుడు ఆ రాజ్యంలో జరిగిన వ్యవస్థీకరణను పరిగణలోనికి తీసుకొనవలెను. హంటింగ్‌టన్ సూత్రీకరించెను.

మూడవ ప్రపంచ రాజ్యాల్లో జరుగుచున్నది. రాజకీయాభివృద్ధా లేదా రాజకీయ క్షీణతా ? ఈ ప్రశ్నలకు సమాధానంగా మూడవ ప్రపంచ దేశాలలో సాంప్రదాయిక వ్యవస్థలు క్షీణించినంత తొందరగా ఆధునిక వ్యవస్థలు రూపొందుటంలేదు. అందువల్ల ఈ దేశాలలో రాజకీయాభివృద్ధి కన్నా రాజకీయ క్షీణతయే ఎక్కువగా ఉందన్నారు. సామాజిక ఆధునిక ప్రక్రియకు, రాజకీయ వ్యవస్థకు సంబంధించిన సంస్థల, అంగాల శక్తి, స్థిరత్వమునకు అవినాభావ సంబంధము ఉండి రాజకీయాభివృద్ధి దానిపై ఆధారపడి ఉండటాన్ని హంటింగ్‌టన్ ప్రతిపాదించిన సిద్ధాంతంలో ప్రధానాంశంగా మనం భావించవచ్చు.

హంటింగ్‌టన్ అభివృద్ధి చెందుతున్న దేశాలలో సాగుతున్న ఆధునీకరణ ప్రక్రియలో రెండు కీలకాంశాలున్నాయని పేర్కొనెను. అవి : 1. సామాజిక సమీకరణ, 2. ఆర్థిక ప్రగతి. సామాజిక సమీకరణ అనగా ప్రజల సాంప్రదాయ దృక్పథాలు, విలువలు, ఆర్థిక చర్యలతో ఉత్పత్తి పెరుగుదల. ఈ విధంగా సామాజిక సమీకరణ వ్యక్తుల, సమూహాల, సమాజాలలో, ఆశయాలలో, విలువలలో వచ్చే మార్పుగా, వారి సామర్థ్యలలో వచ్చే మార్పును ఆర్థిక ప్రగతిగా భావించవచ్చును. ఈ రెండు మార్పులు ఆధునీకరణకు ఆవశ్యకమని ఈయన పేర్కొనెను. సాధారణంగా ఈ రెండు రకాల మార్పుల మధ్య అంతరం ఏర్పడుతుందని హన్‌టింగ్‌టన్ సిద్ధాంతీకరించెను. ఈ అంతరం రాజకీయ వ్యవస్థ స్థిరత్వంపై ప్రభావాన్ని చూపుతుందని అతను పేర్కొన్నాడు. ఈ అంతరం సామాజిక పరమైన అసంతృప్తిని నిరాశా నిస్పృహలను పెంపొందింప చేస్తుంది. దీని ఫలితంగా రాజకీయ వ్యవస్థ అస్థిరత్వానికి గురవుతుంది.

మొత్తంమీద హంటింగ్‌టన్ ఆధునీకరణ ప్రక్రియ ప్రమాదభరితమైందనీ, విధ్వంసకరమైందనీ చిత్రించాడు. ఆధునీకరణ రాజకీయవ్యవస్థ భగ్నమవటానికీ, క్షీణించటానికీ దారితీస్తుందని పేర్కొన్నాడు. ఎందుచేతనంటే రాజకీయ ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం పెరగటం వల్ల ఉత్పన్నమైన నూతన డిమాండ్లను సంతృప్తిపరిచే సామర్థ్యం సమాజంలోని రాజకీయ సంస్థలకు ఉండదు. కాగా రాజకీయ వ్యవస్థ క్షీణతను నివారించి, ఆ వ్యవస్థలో క్రమబద్ధతను నెలకొల్పేందుకు రాజకీయ పార్టీలు సమర్థవంతంగా తోడ్పడగలవని హన్‌టింగ్‌టన్ వాదించాడు.

హంటింగ్‌టన్ అభిప్రాయంలో ఆధునీకరణ - రాజకీయ సంస్థల మధ్య సంబంధము ఇచ్చిపుచ్చుకొనే ధోరణిలో ఉండాలి అంటారు. ఈ రెండింటిలో రాజకీయ సంస్థలు బలపడటాన్ని ఎక్కువగా సమర్థించెను. ఒక దేశ రాజకీయాభివృద్ధిని నిర్ణయించుటలో ఆ దేశములోని రాజకీయ సంస్థల బలముపై ఆధారపడినదని అంటారు. ఆ రాజకీయ సంస్థలు వివిధ గడ్డు పరిస్థితులను, సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనకలిగే స్థితిలో ఉండాలని రాజకీయ వ్యవస్థ శక్తి సామర్థ్యానికి, పరిస్థితులకు (Circumstances) మధ్య ఎంతో దూరము (gap) కలదని హంటింగ్‌టన్ భావించెను.

రాజకీయవ్యవస్థ సామర్థ్యానికి - పరిస్థితులకు మధ్య ఉన్న దూరాన్ని పూరించలేనప్పుడు రాజకీయ క్షీణతకు దారితీస్తుంది. అనగా అచ్చట పోటీతత్వము, ప్రజాస్వామ్యానికి బదులు సైనిక పాలన లేదా నియంతృత్వ ప్రభుత్వ ఏర్పాటుకు దారితీస్తుంది. ఉదాహరణకు ప్రజాస్వామ్యం పతనంతో బర్మా, ఘానా, పాకిస్తాన్, చిలీ దేశాల్లో మిలటరీ ప్రభుత్వం ఏర్పడింది. అలాంటి పరిస్థితుల్లో రాజకీయ స్థిరత్వము లేక సైనిక తిరుగుబాటులు, విప్లవాలకు చోటు చేసుకుంటుంది. అలాగే జాతీయ సమైఖ్యత లోపించి దేశంలో అంతర్యుద్ధానికి దారితీస్తుందని హంటింగ్‌టన్ సూత్రీకరించెను.

## 2.8 రాజకీయ క్షీణతకు గల కారణాలు :

1. హంటింగ్‌టన్ వివరించినట్లు సమాజంలోని అధికార నిర్మాణాలు తమపై మోపబడిన డిమాండ్లను సంతృప్తి పరచడంలో విఫలమైనప్పుడు ప్రజలలో వాటిపట్ల అసంతృప్తి పెరుగుతుంది. తమ అసంతృప్తిని వారు తమ రాజకీయ నిరసన ద్వారా వెల్లడిస్తారు.

2. రాజకీయ సంస్థల క్షీణతకు ఆర్థిక, సామాజిక సంక్షోభాలు తలెత్తినప్పుడు ప్రజలలో రాజకీయ వ్యవస్థల పట్ల మరింత తీవ్రస్థాయిలో నిరసన పెల్లుబుకుతుంది.

3. హన్‌టింగ్‌టన్ అభిప్రాయం ప్రకారం కేవలం రాజకీయ సంక్షోభం, లేదా అస్థిరత ప్రజలలో నిరసన రేకెత్తించదు. ప్రభుత్వ ఉద్యోగులు తమ ఎదుటనున్న సామాజిక, ఆర్థిక సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించలేనప్పుడు ప్రజలలో నిరసన ఉత్పన్నమౌతుంది. కాగా సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించే యంత్రాంగం ప్రజల నిరసనను అణచివేయలేనంత బలహీనంగా ఉన్నప్పుడు అరాచకం అభివృద్ధి చెందుతుందని హంటింగ్‌టన్ భావించెను.

## 2.9 మూడవ ప్రపంచ రాజ్యాల్లో రాజకీయ క్షీణతకు దారితీయు పరిస్థితులు :

అభివృద్ధి చెందుచున్న రాజ్యాల్లో సామాజిక సమీకరణ (Social mobilisation) మరియు రాజకీయ భాగస్వామ్యం (Political Participation) స్థాయి పెరుగుదల చాల వేగంగా ఉండును. కావున మూడవ ప్రపంచ రాజ్యాలల్లో రాజకీయాభివృద్ధికంటే రాజకీయ క్షీణతే (Political Decay) ఎక్కువ. ఎందుకనగా ఈ రాజ్యాలల్లో వ్యవస్థీకరణ కంటే ఆధునీకరణ స్థాయి వేగం చాలా ఎక్కువగా ఉండును. ఈ ప్రక్రియయే రాజకీయ క్షీణతకు దారి తీస్తుంది.

హంటింగ్‌టన్ అభిప్రాయంలో మూడవ ప్రపంచ రాజ్యాల్లో ఆధునీకరణ, వ్యవస్థీకరణల (Institutions) మధ్య సమతౌల్యమును పాటించుటలేదు. ఉదా॥ అక్షరాస్యత పెరుగుదల వలన దేశంలో విద్యావంతుల శాతం పెరుగుతుంది. వారికి సరిపడే విధమైన ఉద్యోగ అవకాశములు కల్పించే వ్యవస్థలను ప్రభుత్వము ఏర్పరచలేనప్పుడు రాజకీయ అస్థిరత్వానికి దారితీస్తుంది. ఆసియా ఖండంలోని బర్మా, శ్రీలంక, రిపబ్లిక్ కొరియా రాజ్యాలల్లో (75%) అత్యధిక అక్షరాస్యత ఉన్నది. కాని వానిలో ఏ రాజ్యంలోని రాజకీయ స్థిరత్వము లేదు. ప్రజాస్వామ్యం విజయవంతముగా పనిచేయుట లేదు.

ఆధునీకరణ లక్షణాలైన నగరీకరణ, అక్షరాస్యత పెరుగుదల, వ్యవసాయరంగంలో యాంత్రీకరణ, పారిశ్రామికీకరణ మొదలగునవి పెరుగుదల చెందినప్పుడు, మరొకవైపు వ్యవస్థలను కూడా అభివృద్ధి చేసుకొనవలెను. ఉదా॥ నగరీకరణ జరిగినప్పుడు నగరంలో నివసించు ప్రజలందరికి విద్య, వైద్యం, ఆరోగ్యం, పారిశుధ్యము, మురుగు నీటిపారుదల, మంచినీటిసౌకర్యములను పెంపొందించే వ్యవస్థలను కూడా అభివృద్ధి చేయవలెను. అలాగే వైద్య సౌకర్యముల వలన జనాభా మరణాల రేటు తగ్గినప్పుడు వారికి కావలసిన ఆహార ఉత్పత్తులను పెంచే వ్యవస్థలను (అధిక దిగుబడులను పెంచే వ్యవసాయ ప్రయోగశాలలను) పెంపొందించుకొనవలెను. అలాగే వయోజన ఓటింగ్ పెంపుదల అనునది ఆధునీకరణకు చిహ్నం. వయోజన ఓటింగ్ పెంపుదల చేసినప్పుడు, మరొకవైపు వారు సమర్థవంతముగా ఓటును వినియోగించుకొనే విధమైన వ్యవస్థను పరిస్థితులను పెంపొందించుకొనవలెను. అట్లు జరగనప్పుడు ఆ రాజ్యలలోని ప్రజల్లో అశాంతి, ఆందోళనకు గురియై రాజకీయ అస్థిరతకు దారితీయును. దాని ఫలితముగానే ఆ రాజ్యల్లో ఏర్పాడే రాజకీయాభివృద్ధికన్నా రాజకీయ క్షీణతేనని హంటింగ్‌టన్ అభిప్రాయపడెను. అదే అభివృద్ధి చెందిన రాజ్యాల పరిస్థితిని పరిశీలించిన అచ్చట ఆధునీకరణ - వ్యవస్థీకరణ మధ్య సమతౌల్యమును పాటించెదరని, అచ్చట రాజకీయాభివృద్ధి ఉన్నదని హంటింగ్‌టన్ సూత్రీకరించెను.

ఆధునికీకరణ ప్రక్రియలకు లోనై సమాజాలలో రాజకీయ సంస్థలు క్షీణించకుండా నిరోధించేందుకు హంటింగ్‌టన్ తగిన మార్గాలను అన్వేషించాడు. సంప్రదాయ రాజకీయ సంస్థలను శక్తివంతం చేయుటం, ఉద్యోగి బృంద వ్యవస్థను అభివృద్ధి పర్చటం, ఆ వ్యవస్థకు తగిన స్వయం ప్రతిపత్తిని కల్పించటం ద్వారా ఆధునీకరణ చెందుతున్న సమాజాలలో రాజకీయ సంస్థల క్షీణతను నివారించవచ్చునని హంటింగ్‌టన్ సూచించాడు.

## 2.10 సారాంశము :

రాజకీయ ఆధునీకరణకు రాజకీయాభివృద్ధికి మధ్య వ్యత్యాసాన్ని గుర్తించటం చాల కష్టం. కొన్ని సందర్భాలలో రాజనీతి శాస్త్రజ్ఞులు తమ రచనల్లో ఈ రెండింటిని పర్యాయపదాలుగా ఉపయోగించిరి. అయితే రాజకీయ ఆధునీకరణ భావనలో స్పష్టత తక్కువ. అధికంగా బహిరంగ లక్ష్యాలకు సంబంధించినది. దీనిలో అభివృద్ధి పరమైన భావాలు యిమిడి ఉన్నాయి. రాజకీయ ఆధునీకరణను ఐరోపాలో

సంభవించిన రాజకీయ పరిణామంగా వివరించవచ్చును. రాజకీయ ఆధునీకరణ అంతర్గత ప్రక్రియ. అది వ్యవస్థాపరమైన రూపాల్లోను దానికి వ్యతిరేకంగాను బహిర్గతం కాదు కాబట్టి ఋణసేకరణ, చారిత్రక వారసత్వం, రాజకీయ పథకాలను అనుసరించటంవల్ల, రాజకీయ ఆధునీకరణలేని దేశంలో రాజకీయాభివృద్ధి ఉండవచ్చును. కాబట్టి రాజకీయ ఆధునీకరణ లేకుండానే కొంతమేరకు రాజకీయాభివృద్ధి వుండవచ్చును. అలాగే ఈ రెండు భావాలను నిర్దుష్టమైన భావంలో ఉపయోగించిన సందర్భంలో రాజకీయ ఆధునీకరణ, రాజకీయాభివృద్ధి ఫలవంతం కాకుండా ఉండిపోవచ్చును.

## 2.11 మాదిరి ప్రశ్నలు :

1. రాజకీయాభివృద్ధి భిన్న అర్థాలను తెలిపి, దానిపై లూసియన్‌పై అభిప్రాయాలను, నిర్వచనాలను తెల్పుము
2. రాజకీయాభివృద్ధి భావనను పరిశీలించి నూతన రాజ్యాలలో దానికి గల ప్రాముఖ్యతను పేర్కొనుము.
3. రాజకీయాభివృద్ధిని అంచనా వేయుటానికి ఆల్మండ్, పావెల్‌లు సూచించిన ప్రమాణాలను విశ్లేషింపుము.
4. రాజకీయ ఆధునీకరణ లక్షణాలను పేర్కొనుము.
5. హంటింగ్‌టన్ యొక్క రాజకీయ ణత సిద్ధాంతమును పేర్కొనుము.

## 2.12 లఘుప్రశ్నలు :

1. రాజకీయాభివృద్ధి సాధనలో ఎదుర్కొను సంక్షోభములను పేర్కొనుము.
2. రాజకీయ ఆధునీకరణ అనగానేమి ?
3. డెవలప్‌మెంట్ సిండ్రోమ్ అనగా నేమి ?

## 2.13 చదువదగిన గ్రంథాలు :


1. Johari, J.C. : Comparative Politics
2. Bently Arthur : The Process of Government
3. Dayal Krishna : Political Development : A Critical Perspective
4. Varma, S.P. : Modern Political Analysis.



రచయిత

డా॥ యం. పాండురంగారావు

పాఠం - 3

# ఆధీనత భావ సిద్ధాంతము
# (Dependency Theory)

## 3.0. లక్ష్యం

ఆధీనతా భావ సిద్ధాంతాన్ని, కేంద్రం - క్షైవార సిద్ధాంతాన్ని (Centre - Periphery) వివరించడం ఈ పాఠం యొక్క లక్ష్యం. ఈ పాఠాన్ని చదివిన తరువాత మీరు ఈ క్రింది విషయాలు తెలుసుకోగల్గుతారు.

- ఆధీనతా భావ సిద్ధాంతం - అర్థం
- "ఆధునికీకరణ" సిద్ధాంత తిరస్కారం
- A.G. ఫ్రాంక్ కృషి
- ఆధీనత భావ సిద్ధాంత లక్షణాలు
- సిద్ధాంతం - దాని కృషి

## విషయసూచిక :


3.1. పరిచయం

3.2. అల్పాభివృద్ధిని వివరించే పాశ్చాత్య సిద్ధాంతాలు

3.3. పత్యామ్నాయ అభివృద్ధి, అల్పాభివృద్ధి సిద్ధాంతాలు

3.3.1. అన్ని అంశాలు కలిసే ఉంటాయి

3.3.2. అల్పాభివృద్ధిని ప్రపంచ సమస్యగా అధ్యయనం చేయాలి

3.3.3. అల్పాభివృద్ధిని అర్థం చేసుకోవాలంటే చారిత్రక స్పృహ అవసరం

3.3.4. ప్రస్తుతం అమలులో ఉన్న వ్యవస్థ దోపిడీ వ్యవస్థ

3.3.5. బహిర్గత దోపిడికి, అంతర్గతమయిన సామాజిక, రాజకీయ, ఆర్థిక, నిర్మితులకు సంబంధం ఉం

3.4. అల్పాభివృద్ధి, అభివృద్ధి

3.5. ఆంద్రె గుండేర్ ఫ్రాంక్

3.6. ఆధీనతా భావ సిద్ధాంత ప్రధాన లక్షణాలు

3.7. ఆశ్రిత సిద్ధాంతం

3.8. సారాంశం

3.9. నమూనా ప్రశ్నలు

3.10. చదువదగిన గ్రంథాలు

## 3.1. పరిచయం :

ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న దేశాలుగాను, మూడవ ప్రపంచ దేశాలుగాను (Third World Countries) పిలువబడుతున్న దేశాలు ఆర్థికంగా చాలా వెనుకబడి ఉండటం మనకందరకూ తెలుసు. ఈ దేశాలన్నీ కూడా వందల సంవత్సరాల పాటు వలసపాలకుల దోపిడికి గురైన సంగతి మనకు తెలుసు. ఈదేశాలు ఎందుకు వెనుకబడి ఉన్నాయి ? అన్న ప్రశ్న సహజంగా సామాజిక సిద్ధాంత వేత్తలను ఎప్పటి నుండో ఆలోచింప చేస్తున్న ప్రశ్న. దీనికి పాశ్చాత్య సామాజిక శాస్త్రవేత్తలు అనేక కారణాలను సూచించారు. వాటన్నింటిని కలిపి రాజకీయాభివృద్ధి సిద్ధాంతం (Theory of Political Development) అని పిలవటం పరిపాటి. ఈ సిద్ధాంతం రాజకీయ, సామాజిక, సాంస్కృతిక కారణాలపై దృష్టిని పెట్టి, వాటి సహాయంతో బీద దేశాల వెనుకబాటు తనాన్ని వివరించటానికి ప్రయత్నించింది. అయితే, ఆ వాదనను త్రోసిపుచ్చి, A.G. ఫ్రాంక్ వంటి మేధావులు ఆధీనతా వాద సిద్ధాంతాన్ని వెలుగులోకి తీసుకువచ్చారు. ఈ దేశాలన్నీ అల్పాభివృద్ధి (Under development) వలన క్షీణించి పోతున్నాయని, ఇవి పెట్టుబడిదారి దేశాలకు ముడి సరుకులు అందించే దేశాలుగా, వాటి ఉత్పత్తులకు మార్కెట్‌గా మిగిలిపోయాయని, ఈ కారణం వలన అవి ధనిక దేశాలపై ఆధారపడి జరుప వలసి వస్తుందని పేర్కొన్నారు. అంతేకాకుండా ధనిక దేశాలు "కేంద్రం" అని, బీద దేశాలు "కైవారం", "అర్థ కైవారం" (Periphery and semi periphery) అని కైవార దేశాల సంపదలను కొల్లగొట్టి "కేంద్ర" దేశాలు సంపదను పోగు చేసుకుంటున్నాయని భావించారు.

## 3.2. అల్పాభివృద్ధి (Underdevelopment) ని వివరించే పాశ్చాత్య సిద్ధాంతాలు :

పాశ్చాత్య సిద్ధాంతవేత్తలు ముఖ్యంగా అమెరికా, దేశపుసిద్ధాంత వేత్తలు దేశాలు వెనుకబడి పోవటానికి అనేక కారణాలను చూపించారు. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసి అనేక దేశాలు స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్న తర్వాత ఆ దేశాల వెనుకుబాటు తనానికి కారణం జాతి వైషమ్యాలని, జాతి వెనుకబాటు తనమని, వాతావరణ ప్రతికూలత అని తీర్మానించారు. అయితే పై మూడు కారణాలు సంతృప్తికరంగా లేకపోవటం వలన "ఆధునీకరణ" (Modernisation) సమస్య వెనుకబాటు తనానికి ప్రధాన కారణమని అన్నారు. రోస్టోవ్ అనే శాస్త్రవేత్త అవసరమైన పెట్టుబడి పెట్టే శక్తి లేకపోవడం వెనుకబాటు తనానికి కారణం అని అన్నాడు. పార్సన్స్, మెక్ లెలాండ్ అనే శాస్త్రవేత్తలు విలువలు, సామాజిక-మానసిక భావనలు తీవ్ర మార్పులకు గురి కాకుండా ఆధునీకరణ, దానితో పాటు అభివృద్ధి సాధ్యం కాదని చెప్పారు. లూసియన్ పై, ఆల్మండ్, పావెల్, హన్టింగ్‌టన్ వంటి వారు రాజకీయ సంస్థలు బలపడకుండా, విధులలో ప్రత్యేకీకరణ లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని చెప్పారు. వీరందరిది వాదనల సారాంశం ఒకటే. కొన్ని దేశాలు వెనుకబడటానికి లేదా అల్పాభివృద్ధి చెందటానికి కారణం ఆ దేశాలు అంతర్గత కారణాలే. ఆ దేశాలలోని వ్యవస్థలను, వాటి పని తీరును, విలువలను, విధులను మార్చకుండా ఆ దేశాలు అభివృద్ధి చెందవు కాబట్టి అంతర్గత (internal) మార్పులు రావాలి. ఇది చాలా సంవత్సరాల పాటు ఆమోదించబడింది. ఈ రోజుకు కూడా భారతదేశం వంటి దేశాలలోని విద్యాలయాలలో ఈ సిద్ధాంతాలే బోధించబడుతున్నాయి. అయితే కొందరు సిద్ధాంత కర్తలు దాన్ని పూర్తిగా వ్యతిరేకించారు.

## 3.3. ప్రత్యామ్నాయ అభివృద్ధి, అల్పాభివృద్ధి సిద్ధాంతాలు (Alternative theories of Development and Underdevelopment) :

మరికొందరు సిద్ధాంత కర్తలు పాశ్చాత్య సిద్ధాంత వేత్తల వాదనను పూర్తిగా త్రోసి పుచ్చారు. వీరి అభిప్రాయంలో కొన్ని దేశాల వెనుకబాటు తనానికి కారణం కేవలం వాటి అంతర్గత విషయాలు కాదు అని దోపిడికి గురవుతూ ఉండటం వలన, వాటిని ధనిక దేశాలు తమ వ్యాపార అవసరాలకు అనుగుణంగా మార్చుకోవడం వలన కొన్ని దేశాలు బీద దేశాలుగా మారినవి. ఆధీనతా భావ సిద్ధాంత వేత్తలు ఆధునీకీకరణ సిద్ధాంతాన్ని అయిదు అంశాల ఆధారంగా, త్రోసిపుచ్చారు. అవి :

**3.3.1. అన్ని అంశాలు కలసే ఉంటాయి :** ఏ సమాజంలో అయినా సామాజిక, రాజకీయ, ఆర్థిక విషయాలు కలసే ఉంటాయి. వాటిని విడదీసి చూడటం సాధ్యం కాదు. "ఆధునికీకరణ" సిద్ధాంత వేత్తలు చాలా తెలివిగా సాంస్కృతిక, రాజకీయ అంశాలను మాత్రమే

6. శైవాద ప్రాంతంలో పెట్టుబడిదారి వ్యవస్థ బలపడినప్పటికి అది ఆ ప్రాంతం యొక్క వెనుకబాటు తనానికే దోహదం చేస్తుంది. కారణమేమంటే, ఈ పెట్టుబడి. విదేశీ పెట్టుబడి దీని ఉద్దేశ్యం లాభాలను ఆర్జించటమే కాని, ఆ ప్రాంతాల అభివృద్ధి, ఆ ప్రాంతాలలో నివసించేవాని అభివృద్ధి కాదు.

7. వెనుకబాటు తనం చారిత్రక పరిణామ క్రమం. దీనిని వ్యతిరేకించాలంటే స్వావలంభనతో కూడిన ఆర్థిక వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి.

8. వలసవాదం, పెట్టుబడిదారి వ్యవస్థల ప్రభావంలో నిర్మించబడిన నిర్మితులు, విధులు హానికరమైనవి. వాటికి ప్రత్యామ్నాయ నిర్మితులు, విధులు అభివృద్ధి కావాలి.

9. అనేక ప్రమేయాలు ప్రాతిపదికగా పెట్టుబడిదారి వ్యవస్థ మహా నగర ప్రాంతాలను ఏర్పాటు చేసింది. ఫలితంగా అనేక ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాలుగా మిగిలిపోయి, కేంద్రానికి ఇవి పెరడుగా లేదా శైవారంగా మారిపోతాయి.

10. శైవారంలో జరిగే దోపిడియేలు కేంద్రానికి పరిపుష్టిని ఇస్తుంది.

11. మహానగర ప్రాంతం తన చుట్టూ ఉన్న సుదూర ప్రాంతాల వనరులను అక్కడి ప్రజల శ్రమను పీల్చి పిప్పి చేస్తుంది.

12. మూడో ప్రపంచ దేశాలలో స్థానిక పెట్టుబడిదారి వర్గం బలహీనంగా ఉండటం, అక్కడి రాజ్య వ్యవస్థను బలహీనంగా తయారు చేస్తుంది. దీని వల్ల ఆ దేశాలు విదేశీ పెట్టుబడిపై ఆధారపడి, వాటి దోక్యానికి బలైపోతూ ఉంటాయి.

## 3.7. ఆశ్రిత సిద్ధాంతం :

దీనిని వాలెర్‌స్టీన్ అనే రచయిత ప్రతిపాదించాడు. దీనినే ప్రపంచ వ్యవస్థల సిద్ధాంతమని కూడా అంటారు. దీని ప్రధాన వాదనలు ఈ క్రింద వివరించబడినాయి.

1. పెట్టుబడిదారి వ్యవస్థ ఒక విశ్వ వ్యాపిత ప్రక్రియ

2. ఇది కేవలం రాజ్యాల మధ్య కాకుండా, రాజ్యాల లోపల కూడా అనేక అసమానతలను సృష్టిస్తుంది.

3. పూర్వపు ఫ్యూడల్ సామ్రాజ్యాలన్నీ పెట్టుబడిదారి వ్యవస్థ చేత నాశనం చేయబడతాయి. పెట్టుబడిదారి వ్యవస్థ విశ్వ వ్యాప్త వాణిజ్యం ప్రాతిపదికపై చిన్న చిన్న వ్యవస్థలను తనతో సమన్వయం చేసుకుంటుంది

4. బలమైన రాజ్యాలు అదనపు విలువలను తమస్వంతం చేసుకొని అసమాన మారక (Unequal Exchange) వ్యవస్థను సృష్టిస్తాయి

5. కేంద్రం, శైవార ప్రాంతాలకు మధ్య ఒక అర్థ శైవార (semi-periphery) ప్రాంతం ఏర్పడుతుంది. ఇది దళారీ పాత్రను పోషిస్తూ ఉంటుంది. స్వయం ఉత్పత్తి శక్తి లేకపోయినా, ఇది మారకంతో లాభాలను పొందుతూ ఉంటుంది.

6. కేంద్ర-శైవార రాజ్యాలకు మధ్య శ్రమ శక్తి కూడా విభజితమవుతుంది. దీని వలన కేంద్రంలోను, శైవారంలోనూ భిన్నమయిన ఆర్థిక ప్రతిఫలం, లక్షణాలు కల రెండు కార్మిక వర్గాలు పుట్టుకొస్తాయి.

7. అల్పాభివృద్ధి దేశాలు లేదా ఆధారపడిన దేశాలు లేదా వెనుకబడిన దేశాలు నిరంతరం వెనుకబడిన స్థాయిలోనే కొనసాగుతూ కేంద్రంలోని దేశాలకు మూల పదార్థాలను, భౌతిక శ్రమను అందించేవిగా మిగిలిపోతారు.

8. నిరంతర చైతన్యం, దోపిడి వ్యతిరేక రాజకీయ వ్యవస్థలు, స్వావలంబనకు సహాయపడే ఆర్థిక వ్యవస్థ నిర్మాణం మాత్రమే, ఈ ఆధీనతను పోగొడుతుంది.

ఆధీనతా సిద్ధాంతం ప్రాధాన్యత : రెండవ ప్రపంచ యుద్ధానంతరం మొగ్గ తొడిగిన సిద్ధాంతాలలో అత్యంత ప్రతిభావంతమైన సిద్ధాంతము ఆధీనతా సిద్ధాంతము. పెట్టుబడి, దాని చలనము, దోపిడి స్వరూపం వంటి విషయాలలో మార్క్సిస్టు సిద్ధాంతం చేత ప్రభావితం అయిన ఈ సిద్ధాంత కర్తలు, వెనుకబడిన సమాజాలకు ఆ సిద్ధాంతాలను క్రొత్త అర్థంలో అన్వయించారు. కొన్ని చోట్ల మార్క్సిస్టు దృక్పథంతో విభేదించారు కూడా. వెనకబడిన దేశాలలో వెనుకబడి ఉండటానికి ఆర్థిక పరమైన కారణాలను కనుక్కొని, వాటిని ప్రచారం చేయుటంలోనూ, పాశ్చాత్య దేశాలు సాగిస్తున్న క్రొత్తరకం దోపిడిని వెలుగులోకి తీసుకురావటంలోనూ ఈ సిద్ధాంతం యొక్క కృషి అమూల్యమైనది.

## 3.8. సారాంశం :

దేశాలన్నీ కూడా వందల సంవత్సరాలపాటు వలస పాలకుల దోపిడికి గురైన సంగతి మనకు తెలుసు. దేశాలు ఎందుకు వెనుకబడి ఉన్నాయి అన్న ప్రశ్నకు సహజంగా సామాజిక సిద్ధాంత వేత్తలను ఎప్పటి నుండో ఆలోచింప చేస్తున్న ప్రశ్న. A.G. ఫ్రాంక్ వంటి మేధావులు ఆధీనతా వాద సిద్ధాంతాన్ని వెలుగులోకి తీసుకువచ్చారు. పాశ్చాత్య సిద్ధాంత వేత్తలు ముఖ్యముగా అమెరికా, దేశపు సిద్ధాంత వేత్తలు దేశాలు వెనుకబడి పోవటానికి అనేక కారణాలను చూపించారు. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసి అనేక దేశాలు స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్న తర్వాత ఆ దేశాల వెనుకబాటు తనానికి కారణం జాతి వైరుధ్యాలని, జాతి వెనుకబాటు తనమని, వాతావరణ ప్రతికూలత అని తీర్మానించారు. కొన్ని దేశాల వెనుకబాటు తనానికి కారణం కేవలం వాటి అంతర్గత విషయాలు కాదు అవి దోపిడికి గురవుతూ ఉండటం వలన, వాటిని ధనిక దేశాలు తమ వ్యాపార అవసరాలకు అనుగుణంగా మార్చుకోవడం వలన కొన్ని దేశాల బీద దేశాలుగా మారినవి. దారుణమయిన దోపిడి ఆర్థిక విధానం సమూహంతో తమ వలసలను నిర్వీర్యం చేశాయి. వలసలలోని అపార ఖనిజ సంపదను దోచుకోవడమే కాకుండా, ఆయా దేశాలలో తయారయిన వస్తువులను మార్కెట్లుగా వలసలను వాడుకున్నారు.

అల్పాభివృద్ధిలో బాధపడుతున్న మూడో ప్రపంచ దేశాల ప్రగతికి అవసరమైన నమూనాలను పశ్చిమ దేశాలు లేదా పెట్టుబడి దేశాలు ఇస్తాయన్న వాదాన్ని ఆధీనతా భావ సిద్ధాంతం ఖండిస్తుంది. వెనుకబాటు తనం చారిత్రక పరిణామ క్రమం. దీనిని వ్యతిరేకించాలంటే స్వావలంబనతో కూడిన ఆర్థిక వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం ఆధీనతా భావ సిద్ధాంత లక్షణం. ఆశ్రిత సిద్ధాంతం వాలెర్ స్టీన్ అనే రచయిత ప్రతిపాదించాడు. వెనుకబడిన దేశాలలో వెనుకబడి ఉండటానికి ఆర్థికపరమైన కారణాలను కనుక్కొని వాటిని ప్రచారం చేయుటంలోనూ, పాశ్చాత్య దేశాలు సాగిస్తున్న క్రొత్త రకం దోపిడిని వెలుగులోకి తీసుకురావటం లోనూ ఈ సిద్ధాంతం యొక్క కృషి అమూల్యమైనది.

## 3.9. నమూనా ప్రశ్నలు

1. అల్పాభివృద్ధిని గూర్చి వివరించి, పాశ్చాత్య సిద్ధాంత వేత్తలు దానిని ఏ విధంగా నిర్వచించారో తెలుపుము ?
2. ఆధీనతా భావ సిద్ధాంత ప్రధాన లక్షణాలను తెలుపుము

## 3.10. చదువదగిన గ్రంథాలు :


1. S.M. Lipset : The Political Man
2. Mortan R. Davies & Vaugham A. Lewis : Models of Political Systems
3. Gwendoleq Carter & John H. Her 2 : Government and Politics in the twentieth Century.
4. Samuel, H. Beer : Modern Political Development

పాఠం - 4

# రాజకీయ భావజాలం - రాజకీయ వ్యవస్థలు

## (POLITICAL IDEOLOGY AND POLITICAL SYSTEMS)

### 4.0 లక్ష్యం :

రాజకీయ భావజాలాన్ని గురించి వివరించడం ఈ పాఠం లక్ష్యం. ఈ పాఠం చదివిన తరువాత ముందు మీరు ఈ క్రింది విషయములను తెలుసుకోగలుగుతారు.

- రాజకీయ భావజాలం - పరిచయము
- రాజకీయ భావజాలం - అర్థం, నిర్వచనం, లక్షణాలు
- రాజకీయ వ్యవస్థల వర్గీకరణ

విషయసూచిక


4.1 పరిచయము

4.2 రాజకీయ భావజాలం

4.3 రాజకీయ భావజాలం - అర్థం

4.4 రాజకీయ భావజాలం - నిర్వచనం

4.5 రాజకీయ భావజాలం - స్వభావం

4.6 రాజకీయ భావజాలం - లక్షణాలు

4.6.1 రాజకీయ సంస్కృతి - రాజకీయ భావజాలం ఒకటి కాదు

4.6.2 వ్యవస్థలను వర్గీకరించేది రాజకీయ భావజాలమే

4.6.3 రాజకీయ భావజాలాలు మారుతూ ఉంటాయి

4.6.4 భావజాలాలలో రకాలు

4.6.5 భావజాల అంతం భ్రమ

4.6.6 రాజకీయ పార్టీ లేదా రాజకీయ గ్రూపులకు ఆధారం భావజాలమే

4.7 భావజాలం రాజకీయ వ్యవస్థలు

4.8 రాజకీయ - ఆర్థిక అంశాల ప్రాతిపదికన వర్గీకరణ

4.8.1 సామ్యవాద రాజకీయ వ్యవస్థలు

4.8.2 పెట్టుబడిదారి రాజకీయ వ్యవస్థలు

4.8.3 మిశ్రమ రాజకీయ వ్యవస్థలు

4.9 ప్రాతినిధ్య పద్ధతుల ఆధారంగా రాజకీయ వ్యవస్థల వర్గీకరణ

4.9.1 రాచరిక వ్యవస్థలు

4.9.2 నామమాత్రపు రాజరిక వ్యవస్థలు
4.9.3 నియంతృత్వ దేశాలు
4.9.4 రిపబ్లిక్ ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థలు
4.9.5 రిపబ్లిక్ హోదా లేని ప్రజాస్వామ్య స్వతంత్ర రాజకీయ వ్యవస్థలు
4.10 సారాంశం
4.11 నమూనా ప్రశ్నలు
4.12 చదువదగిన గ్రంథాలు

## 4.1 పరిచయము :

ఒక నిర్దిష్ట భావాల సముదాయం లేదా భావజాలం మీద ఆధారపడి జరిగే రాజకీయ విలువల అధ్యయనానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. తులనాత్మక రాజకీయాల అధ్యయనంలో దీని ప్రాముఖ్యత మరీ ఎక్కువ. ఎందుకంటే ఎ.ఆర్. బాల్ చెప్పినట్లుగా, "రాజకీయ వ్యవస్థ ఏరకమయినది అన్న ప్రశ్నతో ప్రమేయం లేకుండా అన్ని రాజకీయ వ్యవస్థలలోనూ విధాన రూపకల్పన, నిర్ణయీకరణ ఒక నిర్దిష్ట విలువల సముదాయానికి లోబడి మాత్రమే జరుగుతుంది" కాబట్టి విలువల సమదాయమేమిటో తెలుసుకోకుండా ఆదేశ నిర్ణయీకరణ ప్రక్రియను, నిర్ణయాలను, విధానాలను అవగాహన చేసుకోలేము. ఉదా : గ్రేట్ బ్రిటన్‌లో సంప్రదాయవాదము (Conservatism) అమెరికాలో లిబరలిజమ్, చైనా క్యూబా, వియత్నాం, నార్త్ కొరియా వంటి దేశాలలో సామ్యవాదము ఎందుకు ఏవిధంగా ప్రభుత్వాలను ప్రభావితం చేస్తున్నాయో తెలుసుకోకుండా, ఆయా దేశాలలోని నిర్ణయీకరణ ప్రక్రియను అర్థం చేసుకోలేము. ఈ విలువల సముదాయాన్ని రాజకీయ పరిభాషలో భావజాలం అని, దాని ప్రభావాన్ని భావజాల ప్రభావమని పిలుస్తూ ఉంటాము. అంతేకాకుండా భావజాలాల మధ్య జరిగే ఘర్షణ యొక్క తీవ్రత ఎంతవరకు ఆయా రాజ్యవ్యవస్థల సుస్థిరత మీద తన ప్రభావాన్ని చూపిస్తుంది అన్న విషయం కూడా అధ్యయనం చేయవచ్చు. ఒక్కమాటలో చెప్పాలి అంటే వ్యవస్థలోపల జరిగే ప్రతి విషయం అంటే 1) నిర్ణయం, 2) విధాన రూపకల్పన, 3) ఘర్షణ, 4) సుస్థిరత, 5) మార్పు మొదలయినవి భావజాలంతో దగ్గర సంబంధాన్ని కల్గిఉంటుంది. కాబట్టి పైన పేర్కొన్న ఏఒక్క విషయం అర్థం కావాలన్నా ఆయా వ్యవస్థలలో ఉన్న భావజాలం అర్థం కావలసిందే.

## 4.2 రాజకీయ భావజాలం :

విలువల సముదాయమే భావజాలం అని ఇంతకుముందే తెలుసుకున్నారు. ఈ విలువలు అనేక రకాలు. కొన్ని విలువలు సంస్కృతికి సంబంధించినవి. మరికొన్ని విలువలు ఆర్థిక జీవితానికి, మరికొన్ని విలువలు సామాజిక జీవితానికి సంబంధించినవి. అదే విధంగా కొన్ని విలువలు రాజకీయ జీవితానికి సంబంధించినవై ఉంటాయి. రాజ్య లక్ష్యాలను, ప్రభుత్వ రూపాన్ని, ఉద్యోగి బృంద స్వభావాన్ని, ప్రాతినిధ్య పద్ధతులను ఈ విలువలు ప్రభావితం చేస్తూ ఉంటాయి. ఈ విలువలను రాజకీయ విలువలు అని పిలుస్తూ ఉంటాము.

## 4.3 రాజకీయ భావజాలం - అర్థం (Political Ideology - meaning) :

సాధారణ అర్థంలో రాజకీయ భావజాలం అంటే ఒక రాజకీయ వ్యవస్థ ఆపాదించుకునే విలువల సముదాయం. ఆ విలువల ఆధారంగానే ఆ రాజకీయ వ్యవస్థ మనుగడ సాగించడానికి, సుస్థిరంగా ఉండటానికి ప్రయత్నిస్తుంది. భావగర్భితంగా, ఉన్న భావజాలాన్ని ప్రతి రాజకీయ వ్యవస్థ తన దేశానికి అనువైన రీతిలో మలచుకొంటూ ఉంటుంది. రాజకీయ ప్రక్రియలో భాగంగా భావజాలం నిర్దిష్టమైన నిష్టను (Commitment), ప్రవర్తనను (Action) తయారు చేస్తూ ఉంటుంది.

### 4.9.3 నియంతృత్వ దేశాలు (Dictatorial Political Systems) :

ఎన్నికలు లేకుండా, ప్రజలకు ప్రాతినిధ్యం లేకుండా కేవలం ఒకవ్యక్తి పాలనలో ఉండే రాజకీయ వ్యవస్థలు ఇవి. ఒకప్పటి ఉగాండా, చిలీ, ప్రస్తుతం పాకిస్తాన్ దీనికుదాహరణలు. ఒక వ్యక్తి తీసుకునే నిర్ణయం దేశాన్ని మొత్తాన్ని శాసిస్తూ ఉంటుంది. ప్రజలకు నామమాత్రపు హక్కులు కూడా ఉండవు.

### 4.9.4 రిపబ్లిక్ ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థలు (Republican type of Democratic Political System) :

దేశంలోని అత్యున్నత పదవితోసహా ప్రతి ప్రతినిధి ప్రజల చేత ఎన్నుకోబడతాడు. పూర్తిస్థాయి ప్రాతినిధ్య ప్రభుత్వం ఏర్పడి పని చేస్తూ ఉంటుంది. భారతదేశం అమెరికా వంటివి ఉదాహరణలు.

### 4.9.5 రిపబ్లిక్ హోదా లేని ప్రజాస్వామ్య స్వతంత్ర రాజకీయ వ్యవస్థలు (Democratic, Governing systems without Republic Status) :

దేశంలోని పదవులన్నీ ప్రాతినిధ్య పద్ధతులలోనే నింపబడుతూ, అత్యున్నత పదవి మాత్రం "నియామకం" (Appointment) పద్ధతిన నింపబడితే దానిని రిపబ్లిక్ హోదాలేని ప్రజాస్వామ్య, స్వతంత్ర రాజకీయ వ్యవస్థ అని అంటారు. ఆస్ట్రేలియా, కెనడా, వెస్టిండీస్ దీవులు దీనికి కొన్ని ఉదాహరణలు. ఈ దేశాలలోని అత్యున్నత రాజకీయ పదవి బ్రిటన్ రాణిచే నింపబడుతుంది. అయితే, దేశ వ్యవహారాలు మాత్రం పూర్తి ప్రజాస్వామ్య పద్ధతులలోనే నిర్వహించబడుతూ ఉంటాయి.

## 4.10 సారాంశం :

తులనాత్మక రాజకీయాల అధ్యయనంలో రాజకీయ విలువల అధ్యయనానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. రాజకీయ వ్యవస్థలలోను విధాన రూపకల్పన, నిర్ణయీకరణ ఒక నిర్దిష్ట విలువల సముదాయానికి లోబడి మాత్రమే జరుగుతుంది. కనుక విలువల సముదాయమేమిటో తెలుసుకోకుండా ఆదేశ నిర్ణయీకరణ ప్రక్రియను, నిర్ణయాలను, విధానాలను అవగాహన చేసుకోలేము. విలువల సముదాయమే భావజాలం. కొన్ని విలువలు సంస్కృతికి, ఆర్థిక జీవితానికి, సామాజిక, రాజకీయ జీవితానికి సంబంధించినవై ఉంటాయి. విలువల సముదాయం ఆధారంగానే ఆ రాజకీయ వ్యవస్థ మనుగడ సాగించడానికి, సుస్థిరంగా ఉండటానికి ప్రయత్నిస్తుంది. భావగర్భితంగా ఉన్న భావజాలాన్ని ప్రతి రాజకీయ వ్యవస్థ తన దేశానికి అనువైన రీతిలో మలచుకొంటూ ఉంటుంది. రాజకీయ భావజాలాన్ని మరికొన్ని భావనలకు సమానార్థకంలో వాడడం పరిపాటి అయింది. రాజకీయ భావజాలానికి ఉన్న లక్షణాల ప్రాతిపదిక మీదనే రాజకీయ భావజాలాన్ని, మిగిలిన భావజాలాల నుండి వేరుపరచగలుగుతాము. రాజకీయ భావజాలం అంటే కార్యాచరణ ప్రణాళికలు, విశ్లేషణకు ప్రాతిపదికలు. రాజకీయ ప్రక్రియను పరిరక్షించుకోవటానికి భావజాలమే కొలబద్ద. ఒక్కొక్క భావజాలం ఒక్కొక్క నిర్దిష్టమైన ఆర్థిక, రాజకీయ, నిర్మితులు, విధులు ఏర్పడటానికి దోహదం చేస్తుంది. కాలగమనంలో రాజకీయ భావజాలాలు మార్పు చెందుతూ ఉంటాయి. ఏ భావజాలాన్నయినా మక్కీకి మక్కీ, ఆచరణలోకి తేవటం సాధ్యం కాదు. సాంప్రదాయం, సామాజిక విలువలు, వ్యక్తుల ప్రతిభావంతమైన పాత్ర, సాంప్రదాయక సమూహాలు మొదలగునవి ఆచరణలో భావజాలాన్ని ఎంతో కొంత నీరసపరుస్తాయి. రాజకీయ వ్యవస్థను సామాజిక వ్యవస్థను నిర్మించుకోవటంలో భావజాలం నిర్వర్తించే పాత్ర ఆధారంగా, భావజాలాన్ని రైటిస్ట్ భావజాలమని, లెఫ్టిస్ట్ భావజాలమని, మధ్యేమార్గ భావజాలమని వర్గీకరిస్తాము. ఈ మూడు విధాలుగానే కాకుండా ప్రతి భావజాలాన్ని ప్రోగ్రెసివ్ భావజాలమని కన్సర్వేటివ్ భావజాలమని, రివల్యూషనరీ భావజాలమని కూడా వర్గీకరిస్తూ ఉంటారు. ప్రతి రాజకీయ వ్యవస్థ ఏదో ఒక మేరకు భావజాల బంధంలో ఉండేదే

ప్రపంచంలో ఎక్కడయినా, ఏ రాజకీయ వ్యవస్థలోనయినా ప్రపంచంలో ఎక్కడయినా, ప్రజలు సమూహాలుగా, పార్టీలుగా సమీకృతం ఏకైక ప్రాతిపదిక రాజకీయ భావజాలమే. రాజకీయ వ్యవస్థ రూపకల్పన చేసే విధానాలు, అది తీసుకునే నిర్ణయాలు ఈ భావజాలం ఆధారంగానే జరుగుతాయని తెలుసుకున్నాము. రాజకీయ వ్యవస్థలను భావజాలం ఆధారంగా వర్గీకరించవచ్చు. రాజకీయ - ఆర్థిక అంశాల ప్రాతిపదికన రాజకీయ వ్యవస్థలను మూడు రకాలుగా వర్గీకరించవచ్చు. కార్లమార్క్స్ ప్రతిపాదించిన శాస్త్రీయ సామ్యవాదం స్ఫూర్తితో వ్యవస్థలను మలచుకున్న రాజ్యాలు ఈ వర్గంలోకి వస్తాయి. ప్రైవేట్ ఆస్తులు కూడబెట్టుకోవటం నిషేధించబడటమో లేదా కఠిన నిబంధనలకు లోనుకావటమో జరుగుతుంది. ఏకపార్టీ విధానము అమలులో ఉంటుంది. ప్రపంచంలో పెట్టుబడిదారి రాజకీయ వ్యవస్థలే ఎక్కువ ఉన్నాయి. బహుపార్టీ వ్యవస్థ అమలులో ఉంటుంది. ప్రపంచ మార్కెట్‌లో స్థానం సంపాదించుకోవటం కోసం పారిశ్రామిక వేత్తలు చేసే ప్రయత్నాలకు రాజకీయ వ్యవస్థ పూర్తిగా మద్దత్తు ఇస్తూ ఉంటుంది. భూములు, పరిశ్రమలు అటు ప్రైవేటు రంగంలోనూ, ఇటు ప్రభుత్వ రంగంలోనూ కూడా ఉంటాయి. బలమైన ప్రభుత్వరంగం, నిశిత ప్రభుత్వ పర్యవేక్షణకు లోబడి ఉండే ప్రైవేట్ రంగం దీని లక్షణాలు. రాజకీయ వ్యవస్థను నడిపే వ్యక్తులు ఏ పద్ధతిలో ఆ స్థితికి చేరుకుంటారు అన్న విషయం మీద ఆధారపడి రాజకీయ వ్యవస్థలను 5 రకాలుగా వర్గీకరించారు. 1) రాచరిక వ్యవస్థలు, 2) నామమాత్రపు రాజ వ్యవస్థలు, 3) నియంతృత్వ దేశాలు, 4) రిపబ్లిక్ ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థలు, 5) రిపబ్లిక్ హోదా లేని ప్రజాస్వామ్య స్వతంత్ర రాజకీయ వ్యవస్థలు.

## 4.11 నమూనా ప్రశ్నలు :

1. రాజకీయ భావజాలం అంటే ఏమిటి ? భావజాలానికి, విలువలకు ఉన్న సంబంధం ఏమిటి ?
2. రాజకీయ భావజాల అర్థం, నిర్వచనం, లక్షణాలను వివరించండి.
3. వివిధ రకాల రాజకీయ వ్యవస్థల గురించి చర్చించండి.
4. భావజాలానికి, రాజకీయ వ్యవస్థకు ఉన్న సంబంధం ఏమిటి ?

## 4.12 చదువదగిన గ్రంథాలు :


1. S.M. Lipset : The Political Man
2. Martan R. Davics & Vaugham A. Lewis : Models of Political Systems
3. Gwendoler Carter & John H. Herz : Government and Politics in the Twentieth Centuary
4. Samuel, H. Beer : Modern Political Development


డా॥ యమ్.వి.యస్. కోటేశ్వరరావు

4)

వచ్చింది. భారతదేశంలో అలా కాకుండా తరచూ విదేశీ దండయాత్రలు జరిగాయి. వీని ఫలితంగా విదేశీయులు భారతదేశంలో స్థిరపడడం జరిగింది. ఫలితంగా మనం భాషా, ప్రాంతీయ భేదాలు ఉన్నప్పటికీ లౌకిక సంక్షేమ రాజ్య విలువలను సంతరించుకో గలిగినాము.

**5.7.3 సామాజిక ఆర్థిక అంశాలు :** ఒక దేశ రాజకీయ సంస్కృతిపై సామాజిక ఆర్థిక అంశాల ప్రభావం ఉంటుంది. నగరీకరణ, పారిశ్రామిక సమాజం ఉన్నత విద్యా ప్రమాణాలు కలిగి ఉంటుంది. విధాన నిర్ణయాకరణలో భాగస్వాములుగా ఉంటారు. గ్రామీణ సమాజాలు మార్పుకు సిద్ధంగా ఉండవు. గ్రామీణ సమాజాలు చాలావరకు సాంప్రదాయ సంస్కృతిని కలిగి ఉంటాయి. సాంకేతిక, సేవా రంగాలలో నూతనత్వం, నవ్యతలు వృద్ధి చెందటంవల్ల వ్యవసాయం పరిశ్రమలపై ప్రభావం కలుగజేస్తుంది. రవాణా, ప్రసార సాధనాల ప్రభావాల వల్ల ఈ ప్రాంతంలో రాజకీయ విలువలు విశ్వాసాలు కూడ మారుతూ ఉంటాయి.

## 5.8 రాజకీయ సంస్కృతిపై విమర్శలు

రాజకీయ అభివృద్ధిని ఆధునీకరణ అంచనా వేయటానికి సంస్కృతి ఒక ముఖ్యసాధనం. రాజకీయ సంస్కృతి రాజనీతి శాస్త్రాన్ని పరిపూర్ణ శాస్త్రంగా మార్చినప్పటికీ, దేశానికి సంబంధించిన రాజకీయ సంస్కృతికి విశాల రూపాన్ని ఇచ్చి, సామాజిక, సాంస్కృతిక అంశాలను అధ్యయనం చేయటానికి రాజనీతి శాస్త్రవేత్తలను ప్రోత్సహించినప్పటికి కొన్ని విమర్శలు ఎదుర్కొన్నది.

(ఎ) ఇప్పటికి చాలామంది రాజకీయ సంస్కృతిని సాంప్రదాయమైన భావనగానే పరిగణిస్తారు.

(బి) సాధారణ సంస్కృతి నుండి రాజకీయ సంస్కృతికి కారణభూతమైన అంశాలను వేరుచేయడం కష్టం.

(సి) రాజకీయ సంస్థలు, విధానాలు రాజకీయ సంస్కృతిలో భాగంగా లేక దానివల్ల ఉత్పన్నమైనదో స్పష్టం చేయలేదు.

## 5.9 సారాంశం

ఆధునిక రాజనీతి విశ్లేషణ, తులనాత్మక రాజకీయాల అధ్యయనంలో రాజకీయ సంస్కృతి ఒక ముఖ్యమైన అంశం, ఆధునిక రాజనీతి శాస్త్రజ్ఞులు రాజకీయ సంస్కృతిపై అధ్యయనం చేసినప్పటికి 'రాజకీయ సంస్కృతి భావన ' క్లిష్టమైనది. రాజకీయ సంస్కృతి పూర్తిరూపాన్ని చిత్రించడం చాలా కష్టమని చెప్పవచ్చు. ఒక రాజకీయ వ్యవస్థలో ప్రజల అభిప్రాయాలు, వైఖరులు, అభిరుచులను పూర్తిగా అధ్యయనం చేసి అంచనా వేయటం సాధ్యంకాదు. ప్రజాస్వామ్యాల్లో అనుభవ పూర్వక సిద్ధాంతాలకు రాజకీయ సంస్కృతికి మధ్య చాలా వ్యత్యాసం కనిపిస్తుంది. రాజకీయ సంస్కృతి రాజకీయ వ్యవస్థను ప్రభావితం చేస్తున్నదా లేక రాజకీయ వ్యవస్థ రాజకీయ సంస్కృతికి రూపం కల్పిస్తున్నదా లేదా అనేది ఇంకా చర్చాంశంగా మిగిలి ఉన్నప్పటికీ ముఖ్యంగా మూడో ప్రపంచ దేశాలకు సంబంధించినంతవరకు ' రాజకీయ సంస్కృతి ' అధ్యయనం ఇటీవల కాలంలో ప్రాముఖ్యం పొందుతున్నది.

## 5.10 మాదిరి ప్రశ్నలు

1. రాజకీయ సంస్కృతి అర్థ వివరణ చేయండి
2. రాజకీయ సంస్కృతిలో వివిధ రకాలను వివరించండి
3. రాజకీయ సంస్కృతి అభివృద్ధికి దోహదం చేసే అంశాలు చర్చించండి.

**లఘు వ్యాసరూప ప్రశ్నలు**

1. రాజకీయ సంస్కృతిపై సిడ్నీ, వెర్బాల అభిప్రాయాలు
2. రాజకీయ ఉప సంస్కృతి

**5.11 చదువదగిన గ్రంథాలు**


| | |
|---|---|
| 1. Almond G. and Powell GB | Comparative Politics : A Development |
| 2. Johari J.C | Comparative Politics Approach |
| 3. Almond G & Sydney Verba | The Civil Culture |
| 4. Lipset SM | Political Man |
| 5. Lucian W. Pye | Aspects of Political Development |



**డా.బి.వి.వి. బాలకృష్ణ**
లెక్చరర్, పి.జి.డిపార్ట్‌మెంట్ ఆఫ్ పాలిటిక్స్
సర్. సి . ఆర్.ఆర్. కాలేజి, ఏలూరు.

పాఠం- 6

# రాజకీయ సామాజికీకరణ

## 6.0 లక్ష్యం :

పరివర్తన ప్రకృతి సహజం. రాజకీయ సామాజికీకరణ నిరంతరం జరిగే ప్రక్రియ. వ్యక్తి రాజకీయ వ్యవస్థతో పరిచయం కలుగ చేసుకునే ప్రక్రియ రాజకీయ సామాజికీకరణ. ఇది రాజకీయాలపై వ్యక్తి అభిప్రాయాలను నిర్ధారించడమే కాకుండా రాజకీయ ప్రక్రియతో వ్యక్తి ఏ విధంగా ప్రతిస్పందిస్తాడో తెలియజేస్తుంది. సామాజిక మార్పుకు కారణాలను అన్వేషిస్తూ, రాజకీయ సామాజికీకరణను ప్రభావితం చేసే అంశాలు, రాజకీయ సామాజికీకరణ రకాలు, దశల, ప్రతినిధులను గురించి తెలుసుకోవడమే ఈ పాఠం యొక్క లక్ష్యం.

## విషయసూచిక


6.1 సామాజిక మార్పు : అర్థ వివరణ

6.2 రాజకీయ సామాజికీకరణ - అర్థం

- 6.2.1 రాజకీయ సామాజికీకరణను ప్రభావితం చేసే అంశాలు
- 6.2.2 రాజకీయ సామాజికీకరణ భావన ఆవిర్భావం - పరిణామం

6.3 రాజకీయ సామాజికీకరణ రకాలు

- 6.3.1 బహిర్గత రాజకీయ సామాజికీకరణ (Manifest Political Socialisation)
- 6.3.2 అంతర్గత రాజకీయ సామాజికీకరణ (Latent Socialisation)
- 6.3.3 ప్రత్యేకమైన రాజకీయ సామాజికీకరణ (Particularistic Socialisation)
- 6.3.4 విశ్వవ్యాప్త రాజకీయ సామాజికీకరణ (Universal Socialisation)
- 6.3.5 ప్రేరేపించు రాజకీయ సామాజికీకరణ (Affective Political Socialisation)
- 6.3.6 సాధ్యమైన రాజకీయ సామాజికీకరణ (Instrumental Political Socialisation)
- 6.3.7 అస్పష్ట రాజకీయ సామాజికీకరణ (Diffuse Political Socialisation)
- 6.3.8 నిర్దుష్టమైన రాజకీయ సామాజికీకరణ (Specific Socialisation)

6.4 రాజకీయ సామాజికీకరణ దశలు

- 6.4.1 ప్రారంభ దశ
- 6.4.2 బాల్య దశ
- 6.4.3 కౌమార దశ
- 6.4.4 యవ్వన దశ
- 6.4.5 వృద్ధాప్య దశ

6.5 రాజకీయ సామాజికీకరణ ప్రతినిధులు

- 6.5.1 కుటుంబం
- 6.5.2 విద్యా సంస్థలు
- 6.5.3 సమస్థాయి వర్గాలు

6.5.4 ప్రజా ప్రసార సాధనాలు
6.5.5 ఉద్యోగ సంబంధమైన అనుభవం
6.5.6 ప్రభుత్వ రాజకీయ పక్షాల పాత్ర
6.5.7 సంకేతాలు
6.6 సారాంశం
6.7 మాదిరి ప్రశ్నలు

## 6.1 సామాజిక పరివర్తన (మార్పు)

పరివర్తన (మార్పు) అనేది ప్రకృతికి అత్యంత సహజము. కాలానుక్రమముగా ప్రతి వస్తువు ప్రకృతిలో పరివర్తన లేదా మార్పు చెందుతూ ఉంటుంది. పగలు తరువాత రాత్రి వెన్నెల తరువాత చీకటి ఒకదాని తరువాత మరొకటి క్రమంగా మార్పు చెందుతూనే ఉంటాయి. వృక్ష జంతుజాలాలు మానవకోటి పుట్టుక, పెరుగుదల పరిపక్వత క్షీణించి నశించడమనే దశలు క్రమంగా జరుగుతున్న విషయమే. ఈ సహజ నిరంతర పరివర్తనా ప్రక్రియ గురించి హెరాక్లిటస్ అనే గ్రీకు తత్వవేత్త ఈ క్రింది విధంగా వివరించినాడు. "మనము ఒకే నదిలో రెండుసార్లు ప్రవేశించలేము. రెండోసారి ప్రవేశించే సమయానికి పరిసరాలతోబాటు పాతనీరు పోయి కొత్తనీరు వచ్చి మార్పు చెందుతుంది".

ప్రకృతిలో పరివర్తన ఎంత సహజమో అదేవిధంగా మానవ సమాజం దాని వివిధ అంశాలతో పరివర్తన అంత సహజంగా జరుగుతుంది. సామాజిక వ్యవస్థలు వాటి యొక్క వివిధ అంశాలలో పరివర్తన ఒక క్రమపద్ధతిలో, నిదానంగాను జరుగుతున్నప్పుడు వాటిలో హెచ్చుగా అసమాయోజనము ఏర్పడకపోవచ్చు. కాని పరివర్తన శీఘ్రగతిన కలుగుతున్నప్పుడు సామాజిక వ్యవస్థలో అసమాయోజనము, అవ్యవస్థిత పరిస్థితులు ఏర్పడి మనదృష్టిని వెంటనే ఆకర్షించడం జరుగుతుంది.

సామాజిక వ్యవస్థలో పరివర్తనను లేదా సామాజిక పరివర్తనను నిర్వచించడం చాలా కష్టమైన అంశం. మైకైవర్, పేజ్ అనే ఇద్దరు సామాజిక శాస్త్రవేత్తలు "సామాజిక పరివర్తన అనగా సామాజిక సంబంధాలలో కలుగుతున్న మార్పులు మాత్రమే ఇది నాగరికత, సాంస్కృతిక పరివర్తనల కంటే భిన్నమైంది. సమాజశాస్త్రంలో సామాజిక సంబంధాలలో మార్పులను మాత్రమే ప్రధానంగా వివరించవలె" అని నిర్వచించారు.

గిల్లిన్ అండ్ గిల్లిన్ అనే శాస్త్రజ్ఞుల అభిప్రాయంలో "స్థిరపడిన సామాజిక జీవన విధానంలో మార్పులు కలుగుటకు సామాజిక పరివర్తనను నూతన కల్పనల ద్వారాగాని, వ్యాప్తి ద్వారాగాని, భౌగోళిక పరిస్థితులలో గాని, సాంస్కృతిక సాధనాలలోగాని, జనాభాలోగాని తత్వ సిద్ధాంతాలలో మార్పులు కలుగడం వల్ల ఇది సంభవించవచ్చు."

సామాజిక పరివర్తనను చాలా విశాలదృష్టితో పరిశీలించవలె. సామాజిక వ్యవస్థలోని వివిధ అంశాలలో ఏ మార్పు కలిగినప్పుడైనా దానిని సామాజిక పరివర్తనగా చెప్పుకొనవచ్చును. పరివర్తన సమాజ అభివృద్ధికి తోడ్పడవచ్చు లేదా పతనానికి దారితీయవచ్చు. ఒకప్పుడు హర్షించేటట్లు ఉండవచ్చు లేదా ఉండవకపోవచ్చు. సామాజిక పరివర్తనలో సామాజిక ఉద్యమాలు, విప్లవాలు, సంస్కరణలు, సామాజిక ప్రమేయాలు మొదలైనవి ఎన్నో కలిసి వుంటాయి. క్లుప్తంగా చెప్పాలంటే సామాజిక సంబంధాలలో ఎటువంటి మార్పు వచ్చినా దానిని సామాజిక పరివర్తనగా భావించాలి.

సామాజిక పరివర్తన ఒక సంక్లిష్టమైన ప్రక్రియ. సామాజిక వ్యవస్థలోని అంశాలు అనేక కారణాల వల్ల మార్పు చెందుతాయి. ఒక్కొక్కప్పుడు ఏదో ఒక కారణం ప్రధానంగా కనిపించడం జరుగుతుంది. సామాజిక పరివర్తనకు దోహదం చేసే కారకాలను ప్రధానాంగా 4 విభాగాలుగా విభజించి చెప్పవచ్చు.

1. భౌతిక పరిసరాలకు సంబంధించిన కారకాలు (స్థలాకృతి, శీతోష్ణస్థితి, సహజవనరులు) (Physical environmental factors)
2. జైవిక కారణాలు (Biologial factors)
3. సాంకేతిక, ఆర్థిక రాజకీయ కారణాలు
4. సాంస్కృతిక కారణాలు

మానవుడు జీవితావసరాలను భౌతిక, జైవిక పరిసరాలను సమకూర్చుకొని నివసిస్తాడు. అయితే ఈ సందర్భంలో అనేక సాధనోపకరణాలను వినియోగించుకుంటూ తత్సంబంధమైన విజ్ఞానాన్ని అభివృద్ధి పరుచుకుంటాడు. ఆదిమానవుల ఆర్థిక, సాంకేతిక విజ్ఞానాలు చాలా పరిమితమైనవి. నేటి సాంకేతిక పరిజ్ఞానం వల్ల వ్యవసాయ అభివృద్ధి శ్రమ విభజన, విశిష్టీకరణ, రవాణా, ప్రచార సాధనాల అభివృద్ధి అణుశక్తి నియంత్రణ మొ॥వి అభివృద్ధి చెంది సామాజిక పరివర్తన కలుగుతున్నది.

ప్రాచీనకాలం నుంచి ప్రభుత్వం సామాజిక నియంత్రణ సాధనంగా పనిచేస్తున్నది. ఒకప్పుడు ప్రభుత్వము సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకై పరిమితమై ఉండేది. కాని (నేడు) కొన్ని సందర్భాలలో ప్రభుత్వ నేతలు సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు రూపొందించడం వల్ల సమాజంలో మార్పులు వచ్చేవి. ఆధునిక సమాజాలలో రాజకీయ, సాంఘిక, తాత్విక సిద్ధాంతాల ప్రభావంవల్ల ప్రభుత్వ నిర్మితి ప్రకార్యాలలో మార్పులు వచ్చాయి. నేటి ప్రజాప్రభుత్వాలు అనేక ప్రణాళికలు, సంక్షేమ కార్యక్రమాల ఏర్పాట్ల వల్ల సమాజంలో ప్రణాళికాయుతమైన పరివర్తన కలుగటానికి అవకాశం కలుగుతున్నది. వ్యవస్థపట్ల వ్యక్తి ఆలోచనల్లో కూడా నిరంతర మార్పులు కలుగుచున్నవి. తాత్విక సిద్ధాంతాలు (Ideologies), మత విశ్వాసాలు, నైతిక విలువలు, శాస్త్రీయ వైఖరులు, లౌకిక వైఖరులు (Secular attitudes) నవ్య చలనాలు (Innovations), మహాపురుషుల భావాలు, సిద్ధాంతాలు మొ॥ వాటివల్ల సామాజిక (మార్పు) పరివర్తన జరుగుతూనే ఉంటుంది.

## 6.2 రాజకీయ సామాజికీకరణ

ఒక వ్యక్తి రాజకీయ వ్యవస్థతో పరిచయం కలుగజేసుకొనే ప్రక్రియను రాజకీయ సామాజికీకరణగా వ్యవహరిస్తున్నారు. వాస్తవానికి సామాజికీకరణ అంటే మానవుడు ఉద్భవించగానే సంస్కృతిని గాని, సాంఘిక సంబంధాలను గాని తనతో వెంట తీసుకొనిరాడు. వీటిని తను పుట్టి పెరిగిన తరువాత సమాజం నుంచి, సమాజంలో వున్న తనతోటి సహచరుల ద్వారా క్రమేపి గ్రహించగలుగుతాడు. సమాజంలో సంస్కృతితో అనుభవం లేని పసిబాలునికి సంస్కృతిని అందజేస్తూ అతని ప్రవర్తనలో ఆ సంస్కృతిని అంతర్లీనం చేయుటయే సామాజికీకరణగా చెప్పుకోవచ్చు. రాజకీయ సంస్కృతి అనేది సామాజిక శాస్త్ర సంబంధమైన భావన అయితే రాజకీయ సామాజికీకరణ మనస్తత్వ శాస్త్ర సంబంధమైన భావన. సమాజములో నిరంతరం రాజకీయ సామాజికీకరణ జరుగుతుంది. రాజకీయ సామాజికీకరణ అనే భావం 196( దశకం తరువాత రాజనీతి శాస్త్రములో బహుళ ప్రాముఖ్యాన్ని పొందినది. వ్యక్తి వ్యక్తిత్వం అనుభవాలు కూడా సామాజిక ప్రక్రియకు దోహదం చేస్తాయి. రాజకీయ భాగస్వామ్యం భర్తీ ప్రసరణాలు సామాజికీకరణ ప్రక్రియతో ముడిపడి ఉన్నవి.

### రాజకీయ సామజికీకరణ - అర్థం

రాజకీయ సామాజికీకరణ నిరంతరం జరిగే ప్రక్రియ. రాజకీయ సామాజికీకరణ ముఖ్యంగా రాజకీయ అంశముల పట్ల వ్యక్తికి గల ఆసక్తిని గురించి తెలియజేస్తుంది. రాజకీయ సామజికీకరణ ప్రత్యేకించి వ్యవస్థయొక్క విధానాలు రాజకీయ లక్ష్యాలకు సంబంధించినదై ఉంటుంది. రాజకీయ సామాజికీకరణ అంటే సమాజంలోని వివిధ ఏజన్సీల ద్వారా వ్యక్తికి లభించిన సామాజిక స్థితికి తగిన సామాజిక ధోరణుల అభ్యసనం అని హైమన్ నిర్వచించారు.

ఆల్మండ్ పావెల్ అభిప్రాయంలో పిల్లలు పెద్దవారుగాను, పెద్దవారు వివిధ పాత్రలలో భర్తీ అవుతున్నప్పుడు అభ్యసించే రాజకీయ అభివృత్తులు ధోరణుల అభ్యాసమే రాజకీయ సామాజికీకరణ అని పేర్కొన్నారు. అల్లన్ ఆర్. బాల్ (Allan R Ball) అభిప్రాయంలో రాజకీయ వ్యవస్థ పట్ల ప్రజలకు నమ్మకాలను వ్యవస్థాపనం చేసి అభివృద్ధి చేయడమే రాజకీయ సామాజికీకరణ. ఆస్టిన్ రెన్నె (Austin Renney) మాటల్లో రాజకీయ సామాజికీకరణ అంటే సాధారణంగా సామాన్య ప్రజలను లేదా సమూహాలను సామాజికీకరణ చేయుట. రాజకీయ ప్రక్రియ ద్వారా సామాన్య ప్రజలను రాజకీయ విధానం కొరకు వారి వైఖరులను మార్పుచేసి రాజ్యవ్యవస్థ వైపు వారిని నడిపించుటయే.

రాజకీయ సామాజికీకరణ అంటే రష్ (Rush) అభిప్రాయంలో వ్యక్తి రాజకీయ వ్యవస్థలను తెలుసుకునే ప్రక్రియ. దీనివల్ల రాజకీయ సంఘటన వల్ల వ్యక్తి ప్రతిస్పందన నిర్ణయింపబడుతుంది. ఆల్మండ్ వెర్బాలు రాజకీయ సామాజికీకరణ భావాన్ని వివరిస్తూ రాజకీయ సంస్కృతుల నిర్వహణా మార్పులకు సంబంధించిన ప్రక్రియ అని పేర్కొన్నారు.

ఈస్టన్ డెన్నిస్ అభిప్రాయంలో రాజకీయ సామాజికీకరణ అనగా వ్యక్తులు, రాజకీయ విధులతో మరియు రాజకీయ ప్రవర్తన ద్వారా అభివృద్ధి ప్రక్రియను అలవరచుకోవడమే అన్నారు. ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ సోషల్ సైన్సెస్‌లో రాజకీయ సామాజికీకరణాన్ని లాంఛనంగాను, లాంఛనేతరంగాను రాజకీయ, రాజకీయేతర విషయాలతోపాటుగా రాజకీయాలకు సంబంధించిన రాజకీయేతర వ్యక్తిత్వం మొ॥ వ్యక్తిత్వ స్వభావాలను (నేర్చుకోవడమే) అభ్యసించడమే రాజకీయ సామాజికీకరణగా పేర్కొంది.

రాజకీయ సామాజికీకరణ గురించి పై నిర్వచనాలు అధ్యయనం చేసిన తరువాత మనం ఒక అవగాహనకు రావచ్చు. ఒక వ్యక్తి సమాజంలో గల తన స్థానానికి గల సామాజిక విధులను నడవడికలను వివిధ సాధనాల ద్వారా తెలుసుకొనే లేదా నేర్చుకొనే ప్రక్రియే సామాజికీకరణ అని, రాజకీయ విలువలను ఒకతరం నుండి మరొక తరానికి సంక్రమింప చేయుట రాజకీయ సామాజికీకరణ భావనలో ప్రధానాంశం అని చెప్పవచ్చు. ఒక వ్యక్తి బాల్య, కౌమార, యవ్వన, వృద్ధాప్య దశలలో ఆయా పాత్రలకు అనుగుణమైన రాజకీయ ప్రవర్తనలను వివిధ పద్ధతులను, సమాచారాన్ని కలుగజేయుటకు రాజకీయ సామాజికీకరణ రాజకీయాలు అంటే ఏమిటి ? ఎప్పుడు ఏ విధంగా వ్యక్తికి అవగాహన కలుగుతుందో వివరించేది రాజకీయ సామాజికీకరణ. రాజకీయ సామాజికీకరణ అస్పష్టంగాను, పరోక్షంగాను వివిధ ప్రక్రియల ద్వారా జరుగుతుంటుంది. రాజకీయ సామాజికీకరణ రాజకీయ సమాచారాన్ని సేకరించడానికి ఎంత ప్రాధాన్యత ఇస్తుందో, రాజకీయ ఉద్రేకాలకు అంటే ప్రాముఖ్యం ఇస్తుంది. రాజకీయ సామాజికీకరణ వ్యక్తి జీవితాంతం జరుగుతుంది. జీవితంలో జరిగే సంఘటనలు అనుభవాల ద్వారా మౌలిక రాజకీయ దృక్పథం పరిపక్వం చెందుతుంది. రాజకీయ సామాజికీకరణలో పరిపూర్ణత అనేది లేదు నిరంతరం కొనసాగుతుంది.

**6.2.1 రాజకీయ సామాజికీకరణను ప్రభావం చేసే అంశాలు :** రాజకీయ సామాజికీకరణను ప్రధానంగా 4 అంశాలు ప్రభావితం చేస్తాయి.

1. భౌతిక అంశాలు, 2. పరిసరాలు, 3. సమాజపు సంస్కృతి, 4. వ్యక్తిగత అనుభవాలు

**జన్మత:** ఒక బాలుడు సంపాదించుకున్న లక్షణాలను పరిమితులను భౌతిక అంశాలుగా పేర్కొనవచ్చు. ఈ భౌతిక అంశాలు బాలుని రాజకీయ సామాజికీకరణకు సహాయంగా గాని, నిరోధంగా గాని ఉండవచ్చు.

పరిసరాల ప్రభావం నిరంతరం రాజకీయ సామాజికీకరణపై ఉండనే ఉంటుంది. ఒక వ్యక్తి శారీరక, మానసిక లక్షణాలతోపాటు వ్యక్తి చుట్టూ వుండే పరిసరాలు కూడా వ్యక్తిపై ఎక్కువ ప్రభావాన్ని కలిగి ఉంటాయి. ప్రతి సమూహానికి ప్రత్యేకమైన ఆచారాలు, అలవాట్లు ఉంటాయి. వ్యక్తి తనచుట్టూ గల తోటివారి చర్యలను కొన్ని ఆమోదిస్తాడు. కొన్ని తిరస్కరిస్తాడు. ఈ విధమైన చర్యలు ప్రతిచర్యలు సామాజికీకరణకు దోహదం చేస్తాయి. ఒక సమాజపు సంస్కృతి కూడా వ్యక్తి సామాజికీకరణ ప్రక్రియ వేగాన్ని ప్రభావపరుస్తుంది.

రాజకీయ వ్యవస్థలకు అంగీకార యోగ్యమైన రాజకీయ ప్రవర్తనా సూత్రాలు ఒకతరం నుండి మరో తరానికి మార్పిడి అగుటను తెలుసుకోవడాన్ని రాజకీయ సామాజికీకరణగా భావించవచ్చు. రాజకీయాలు వ్యక్తుల ప్రవర్తనను అనుసరించి ఉంటాయన్న అనుభవ పూర్వక నిర్ణయమే రాజకీయ సామాజికీకరణ సిద్ధాంతాన్ని వెలుగులోకి తెచ్చింది. రాజనీతి శాస్త్ర పరిశోధకులు ఇటీవల కాలంలో రాజకీయ సామాజికీకరణ శోధనలో అనుభవ పద్ధతిపైనే ఎక్కువ కేంద్రీకరిస్తున్నారు. రాజకీయాల్లో ఎవరు, ఎవరినుండి ఏ సందర్భంలో ఏ విధమైన ప్రభావం అనే విషయాలపై మనస్సును లగ్నం చేస్తున్నారు. రాజకీయ ధ్యేయాలపై వ్యక్తులకు గల అనుబంధాల అధ్యయనమే రాజకీయ సామాజికీకరణ.

**6.2.2 రాజకీయ సామాజికీకరణ భావన ఆవిర్భావం - పరిణామం :** రాజకీయ సామాజికీకరణ అనేది ప్లేటో రాజనీతి తత్వం నుండి మనం గమనించవచ్చు. ప్లేటో ఆదర్శవాదంలో 'పౌరశిక్షణ' ఇవ్వాలనే భావన రాజకీయ సామాజికీకరణకు మూలమైనది.

కాలక్రమంలో ఈ రాజ్యం తన విధుల నిర్వహణలో అపరిమిత అధికారాలను సంతరించుకొని వ్యక్తి స్వేచ్ఛకు భంగకరంగా వ్యవహరించే ప్రమాదం ఏర్పడింది. ఈ ప్రమాదాన్ని నివారించి, సమాజంలోని వ్యక్తుల ఉమ్మడి ప్రయోజనాలను పరిరక్షించటానికి, అభివృద్ధి చేయటానికి అవసరమైన ఏర్పాటును గురించి రాజనీతి తత్త్వవేత్తలు, మేధావులు ఆలోచన చేసినారు. రాజకీయ వ్యవస్థ స్వరూప స్వభావాలకు సంబంధించి వ్యక్తులపై రాజ్యానికి లేదా ప్రభుత్వానికి ఉండవలసిన నియంత్రణకు సంబంధించి ఏకాభిప్రాయాన్ని సాధించటం ద్వారా ఈ సమస్యను పరిష్కరించవచ్చునని భావించటం జరిగింది. ఈ ఏకాభిప్రాయం విఫలమైనపుడు అమెరికా విప్లవం (1776), ఫ్రెంచి విప్లవం (1789), రష్యా విప్లవం (1917) వంటివి తలెత్తటం ద్వారా సమాజంలో అరాచక పరిస్థితులు చోటు చేసికుంటాయి. కాబట్టి వ్యక్తి స్వేచ్ఛకు, ఆనందానికి భంగం కలిగించే విధంగా ప్రభుత్వాధికారం అపరిమితంగా ఉండరాదని, ప్రభుత్వ విధులు పరిమితంగా ఉండాలని కొంతమంది రచయితలు వాదించినారు. ఈ వాదనను ప్రాతిపదికగా చేసికొని రూపొందినదే రాజ్యాంగ వాద భావన. అందువలననే ప్రముఖ బ్రిటీష్ రాజ్యాంగ తత్త్వవేత్త ఎ.వి. డైసీ (A.V. Dicey) రాజ్యాంగ వాదం "రాజ్యం యొక్క సార్వభౌమాధికార నిర్వహణను ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని చాలా వరకు ప్రభావితం చేస్తుంద"ని పేర్కొన్నాడు.

## 7.2. రాజ్యాంగవాదం - అర్థ వివరణ :

ఆధునిక కాలంలో బాగా ప్రాచుర్యాన్ని పొందిన భావన రాజ్యాంగ వాదం. రాజ్యాంగ వాదం అంటే 'పరిమిత ప్రభుత్వం' ఏర్పాటు. చట్టం లేదా శాసనాలచే నియంత్రించబడే రాజకీయ వ్యవస్థ ఏర్పాటు ఉండాలని ఇది కోరుకుంటుంది. వ్యక్తుల కన్నా చట్టం గొప్పదని రాజ్యాంగ వాదం భావిస్తుంది. జాతీయతావాదం, ప్రజాస్వామ్యం, పరిమిత ప్రభుత్వం అనే సూత్రాలు ఇందులో ఇమిడి ఉన్నాయి. 'అధికార విభజన'కు ప్రతిరూపంగా దీనిని పరిగణించవచ్చు. అధికారాన్ని విభజించటం ద్వారా రాజ్యాంగవాదం ప్రభుత్వ చర్యల మీద ఒక విధమైన నియంత్రణా వ్యవస్థను నెలకొల్పుతోందని ఫ్రెడ్రిక్ (Friedric) అభిప్రాయపడినాడు. రాజ్యాంగ వాదాన్ని అధ్యయనం చేయటం ద్వారా క్రొత్త పద్ధతులను, సాధనాలను తెలిసికొని వాటిని అమలు చేయటం ద్వారా ప్రభుత్వ చర్యలను నియంత్రించవచ్చును. రాజ్యాంగ వాదమంటే ప్రభుత్వాన్ని బాధ్యత వహించేటట్లు చేసే కొన్ని సూత్రాల సముదాయం అని కూడా చెప్పవచ్చును. ఆ విధంగా రాజ్యాంగ వాదం రాజ్యంలో అత్యున్నత స్థానంలో రాజ్యాంగం ఉండటాన్ని సూచిస్తుంది. రాజ్యాంగం అనేది ప్రభుత్వ సాధనం, ఆ దేశ ప్రాథమిక చట్టం. రాజ్యాంగం ముఖ్య ధ్యేయం ప్రభుత్వ నిరంకుశ లేక ఏకపక్ష చర్యలను నివారించటం, ప్రజల హక్కులను కాపాడటం, సార్వభౌమాధికారం పని తీరును నిర్వచించటం. తద్వారా ప్రభుత్వ చర్యలపై నియంత్రణను నెలకొల్పటం.

## 7.3. రాజ్యాంగవాదం - రాజ్యాంగం, రాజ్యాంగ ప్రభుత్వం :

రాజ్యాంగ వాదాన్ని సక్రమంగా అర్థం చేసికోవాలంటే రాజ్యాంగాన్ని, 'రాజ్యాంగ ప్రభుత్వాన్ని' గురించి ముందుగా మనం తెలిసికోవాలి. ప్రభుత్వం యొక్క అధికారాన్ని, పాలితుల హక్కులను వివరించి, పాలితులకు ప్రభుత్వానికి మధ్యగల సంబంధాలు సక్రమంగా ఉండటానికి ఏర్పడిన కొన్ని సూత్రాల సముదాయాన్నే రాజ్యాంగం అని నిర్వచించవచ్చును. ఈ చట్టం ద్వారా, చట్టం వలన వ్యవస్థీకృతమైన రాజకీయ సమాజం యొక్క చట్రం లేదా నమూనా (frame) ను రాజ్యాంగం అని అంటారు. చట్రమే కొన్ని శాశ్వత సంస్థలను ఏర్పాటు చేసి వాటికి కొన్ని నిర్ణీతమైన విధులను మరియు ప్రత్యేక హక్కులను కల్పించింది. కె.సి. వేర్ అభిప్రాయంలో రాజ్యాంగం అనే పదాన్ని రెండు అర్థాలలో ఉపయోగించవచ్చు. 1) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే లేక నియంత్రించే కొన్ని సూత్రాల సముదాయాన్ని రాజ్యాంగం సూచిస్తుంది. ఈ సూత్రాలు రెండు రకాలు 1) చట్టపరమైనవి (Legal) 2. చట్టపరం కానివి (Non-legal). చట్టపరమైన సూత్రాలను న్యాయ స్థానాలు గుర్తిస్తాయి. వాటిని అమలు చేస్తాయి. అవగాహనలు, ఆచారాలు, సంప్రదాయాలను చట్ట పరంకాని సూత్రాలు అంటారు. వీటిని న్యాయ స్థానాలు గుర్తించవు. కాని అదే సమయంలో ప్రభుత్వాన్ని నియంత్రించటానికి ఈ సూత్రాలు పనికిరావు అని చెప్పజాలము. ప్రపంచంలోని చాలా దేశాలలో యున్న ప్రభుత్వాల ఏర్పాటు ఈ చట్టబద్ధమైన - చట్టబద్ధం కాని సూత్రాల సముదాయం మీదనే ఆధారపడి ఉంది. ఈ సూత్రాల సముదాయాన్నే రాజ్యాంగం అంటారు.

2) రాజ్యాంగాన్ని కొన్ని సందర్భాలలో ఒక సభలేక రాజ్యాంగ పరిషత్తు ఒక నిర్ణీత సమయంలో చర్చించి, ఒక ప్రమాణ పత్రం (document) లేదా కొన్ని పత్రాల రూపంలో రూపొందించవచ్చు. అందువల్ల రాజ్యాంగం ఒక పత్రం రూపంలోకాని లేదా కొన్ని ప్రత్యేక

శాసనాల సముదాయంగాని ఉండవచ్చు. ప్రపంచంలోయున్న వివిధ రాజ్యాంగాలను పరిశీలించినట్లయితే ఆయా దేశాలలో ఉన్న రాజ్యాంగాలలో ప్రభుత్వాన్ని నియంత్రణ చేసే కొన్ని చట్ట బద్ధమైన సూత్రాలు ఉంటాయి. ఈ సూత్రాలన్నింటిని ఒక డాక్యుమెంటు రూపంలో రూపొందించినారు. వీటికి విరుద్ధంగా బ్రిటన్‌లోఉన్న రాజ్యాంగ సూత్రాలు ఒక డాక్యుమెంటు రూపంలో లేవు. ఈ సూత్రాలన్నీ కాలక్రమంలో అభివృద్ధి చెందినవి. అంతే తప్ప ఒక నిర్ణీత సమయంలో తయారు చేయబడినవి కావు. అందువలననే బోలింగ్ బ్రోక్ (Bolingbroke) ఇంగ్లండ్ రాజ్యాంగం కొన్ని వివేచనతో కూడిన ఖచ్చితమైన సూత్రాలనుండి ఆవిర్భవించిన శాసనాలు, సంస్థలు, ఆచారాలతో కూడి ఉన్నదని పేర్కొన్నాడు. అంతేగాక ఈ సూత్రాల ప్రాతిపదికన పరిపాలింపబడటానికి బ్రిటీష ప్రజలు సమ్మతించినారు.

రాజ్యాంగం అంటే చట్టం ద్వారా, చట్టం వలన వ్యవస్థీకృతమైన రాజకీయ సమాజం యొక్క చట్రం లేదా నమూనా (frame) అని చెప్పుకున్నాము. ఈ చట్రమే కొన్ని శాశ్వత సంస్థలను ఏర్పాటుచేసి వాటికి కొన్ని హక్కులను, నిర్ణీతమైన అధికారాలను అప్పగించింది. "ఏ రాజ్యంలో అయితే ప్రభుత్వ అధికారాన్ని, ప్రజల హక్కులను సర్దుబాటు చేయుటం జరుగుతుందో, ఆ రాజ్యాన్ని రాజ్యాంగ రాజ్యం (Constitutional State) అని చెప్పవచ్చు. కె.సి. వేర్ (K.C. Wheare) అభిప్రాయంలో రాజ్యాంగ ప్రభుత్వం అంటే ప్రభుత్వం కంటె ఎక్కువ. దీని అర్థం చట్టం ప్రకారం నడిచే ప్రభుత్వం అని. అంతేకాని నిరపేక్ష (arbitrary) లేక ఏకపక్ష ప్రభుత్వం కాదు. రాజ్యాంగ పరిమితులకు లోబడి పనిచేసే ప్రభుత్వం, అధికారం చెలాయించే వ్యక్తుల ఇష్టా యిష్టాలను బట్టి నడిచే ప్రభుత్వం కాదు.

ఈ విధంగా రాజ్యాంగ ప్రభుత్వం అంటే కొన్ని నియంత్రణలకు లోబడి పనిచేసే ప్రభుత్వం. ఈ నియంత్రణల స్థాయి ఒక రాజకీయ వ్యవస్థనుండి ఇంకొక రాజకీయ వ్యవస్థకు మారవచ్చు. అంటే ఒక రాజకీయ వ్యవస్థలోని ఎక్కువ నియంత్రణలు, పరిమితులు ఉంటే ఇంకొక రాజకీయ వ్యవస్థలో ఈ నియంత్రణలు తక్కువ స్థాయిలో ఉండవచ్చు. నియంత్రణలు, పరిమితులు ఏ స్థాయిలో ఉన్నప్పటికి అది రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వమే. రాజ్యాంగ వాదం ఈ విధంగా పరిమిత అధికారాలున్న రాజ్యాంగ క్రమాన్ని కోరుతుంది. రాజ్యాంగ ప్రభుత్వాన్ని 'నాగరిక ప్రభుత్వం' (Civilised Government) అని కూడా అంటారు. రాజ్యాంగం యొక్క ఉనికిని రుజువు చేయాలంటే ఆ ప్రభుత్వం పరిమిత అధికారాలున్న ప్రభుత్వమై ఉండాలి. పరిపాలకులు చట్టబద్ధులై వ్యవహరించాలి. ఈ పరిమితులేకాక కొన్ని ఆచారాలు, వ్యవహారాలు, సంప్రదాయాలు రాజ్యాంగంపై ప్రభావం చూపుతాయి. ఈ వాస్తవాలను దృష్టిలో పెట్టుకుంటే రాజ్యాంగ ప్రభుత్వాలు కానివి ప్రపంచంలో ఎక్కడా వుండవు. రాజ్యాంగాన్ని ఏవగించుకునే నియంతృత్వ రాజ్యాలలో మాత్రమే రాజ్యాంగ ప్రభుత్వాలు ఉండకపోవచ్చును. అందువలన ప్రజాస్వామ్య దేశాలలో మాత్రమే రాజ్యాంగ ప్రభుత్వాలు ఉంటాయని చెప్పవచ్చు.

## 7.4. రాజ్యాంగ వాదం - పరిణామం

'రాజ్యాంగ రాజ్యం' అవతరించటం అనేది ఒక చారిత్రక ప్రక్రియ. దీని ఆవిర్భావానికి సంబంధించిన ముఖ్యాంశాలన్నీ రాజకీయ సంస్థల చరిత్రలోను, పాశ్చాత్య దేశాల రాజకీయ భావాలలోను ఇమిడి వున్నాయి. అనగా రాజ్యాంగ వాదం యొక్క పరిణామం రాజకీయ సంస్థల అభివృద్ధితో ముడిపడి వుంది. ఈ రాజకీయ సంస్థల ఆవిర్భావం పురాతన గ్రీకు, రోమన్ దేశాలలో కన్పడుతుంది. ఈ సంస్థల అభివృద్ధి మధ్యయుగంలోను, ఆధునిక యుగంలోను బాగా జరిగింది. రాజకీయ తత్వవేత్తలు ఈ అభివృద్ధి చెందుచున్న రాజకీయ సంస్థల నుండి ఉత్తేజం పొంది ఆదర్శప్రాయమైన పరిస్థితులలో రాజకీయ వ్యవస్థ ఏ విధంగా ఉండాలి అనే అంశాన్ని గురించి ఆలోచించటం ప్రారంభించినారు. చట్టబద్ధమైన రాజ్యాంగ క్రమంలో రాజకీయ సంస్థలు యింకా అభివృద్ధి చెందాలనే భావన ఈ రోజుకు కొనసాగుతున్నది. రాజ్యాంగ వాదం పరిణామాన్ని ఈ క్రింది విధంగా వివరించవచ్చు.

**7.4.1 గ్రీకు రాజ్యాంగవాదం** : రాజ్యాంగవాదం అభివృద్ధికి మొట్టమొదటిగా దోహదపడింది గ్రీకువారని చెప్పవచ్చు. వారిది రాజకీయ వేర్పాటువాదం. వారు నగరరాజ్య వ్యవస్థను కలిగియుండేవారు. నగరంలో నివసించే స్వేచ్ఛాజీవులందరికి పౌరసత్వంయుండేది. సైనిక నియంతృత్వంలో యున్న స్పార్టాను మినహాయించి, గ్రీకు నగర రాజ్యాలన్నింటిలో ప్రత్యక్ష ప్రజాస్వామ్యం యుండేది. రాజ్యాన్ని గురించి, రాజ్యంలో పౌరుల పాత్రకు సంబంధించి గ్రీకులకు కొన్ని ప్రత్యేకమైన అభిప్రాయాలుండేవి. ఒక గ్రీకు పౌరుడు వాస్తవానికి ఒక సైనికుడిగా, ఒక న్యాయమూర్తిగా, పరిపాలనా సభ సభ్యుడిగా వ్యవహరించేవాడని స్ట్రాంగ్ అభిప్రాయపడినాడు. నగరరాజ్యంలోనే అతని భౌతిక మరియు ఆధ్యాత్మిక అవసరాలన్నీ పరిపూర్ణంగా నెరవేరేవి. గ్రీకు తత్వవేత్తలైన ప్లేటో, అరిస్టాటిల్ వంటివారు రాజకీయ సంస్థలను

ఎంతో దోహదం చేసింది. అంతేగాక పార్లమెంటరీ ప్రభుత్వ విధానం అమలులోనికి రావటానికి వీలు కల్పించింది. తత్ఫలితంగా రాజు వాస్తవ సార్వభౌమాధికారం తగ్గి పార్లమెంటుకు బాధ్యత వహించే మంత్రులకు అధికారం పెరిగింది. దేశంలోవున్న ప్రజలందరికి స్వేచ్ఛ, సమానత్వాలు లభించాయి. దీనినే డైసీ సమన్యాయపాలన (Rule of Law) గా పేర్కొన్నాడు.

ఈ విధంగా చాల శతాబ్దాలుగా అమలులోలేని క్రొత్త సంస్థలకు ఇంగ్లండ్ రాజ్యాంగ వాదం జీవ పోసింది. ఈ సంస్థలు ఆ తరువాతి కాలంలో ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు వ్యాప్తి చెందినాయి. ఇంగ్లండు నుంచి విముక్తిపొందిన వివిధ దేశాలు, సమూహాలు ఆ తరువాత ఇంగ్లండ్ రాజ్యాంగాన్ని అనుసరించాయి.

**7.4.7. ఫ్రెంచి రాజ్యాంగ వాదం :** ఆధునిక రాజ్యాంగ వాదం యొక్క ప్రభావం ఫ్రాన్సు మీద కూడ పడింది. రూసో తన గ్రంథం 'సోషల్ కాంట్రాక్టు'లో మానవుడు జన్మతః స్వేచ్ఛాజీవి. కాని అతడు సర్వత్రా సంకెళ్ళలోవున్నాడు అని వ్రాసినాడు. దీని ప్రభావంతో ఫ్రాన్స్ 1789 లో తన జాతీయ అసెంబ్లీ ద్వారా మానవ హక్కుల ప్రకటన'ను వెలువరించింది. మానవులు పుట్టుకతో స్వేచ్ఛా జీవులని, వారికి సమాన హక్కులు ఉన్నాయని ప్రకటించింది. 'మానవ హక్కుల ప్రకటన ప్రాతిపదికగా 1791లో రూపొందిన ఫ్రెంచి రాజ్యాంగం ఎక్కువ కాలం నిలవలేకపోయింది. ఆనాటి అరాచక పరిస్థితులు, నెపోలియన్ నియంతృత్వం ఈ రాజ్యాంగ ప్రభుత్వాన్ని సమాధి చేసినాయి. ఆ విధంగా 1789లో తొలగించిన రాజరికం 1799లో తిరిగి ఏర్పడి 1814లో నెపోలియన్ పతనం వరకు కొనసాగింది. ఆ తరువాత రాజుల అస్థిరత్వం కారణంగా ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొని తిరిగి 1875లో మూడవ రిపబ్లిక్‌గా ఏర్పడింది. ఈ మూడో రిపబ్లిక్‌లో పార్లమెంటరీ ప్రభుత్వం, రాజ్యాంగ బద్ధమైన అధ్యక్షుడు, బాధ్యతాయుత మంత్రివర్గం ఏర్పడ్డాయి. ఈ వ్యవస్థ 1940 వరకు కొనసాగింది. రెండవ ప్రపంచ యుద్ధం కారణంగా ఈ వ్యవస్థ చిన్నాభిన్నమైంది. 1946లో తిరిగి నాల్గవ రిపబ్లిక్ ఏర్పడింది. ఇందులో పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థ, రాజ్యాంగబద్ధమైన అధ్యక్షుడు, బాధ్యతాయుతమైన కార్యనిర్వాహక వర్గం వుండేవి. కాని ఫ్రాన్స్ తన వలస రాజ్యమైన అల్జీరియాలో ఉన్న విప్లవ పరిస్థితులను అదుపు చేయలేక పోవటంతో 1958లో ఇరువది ఏండ్లకే ఏర్పడి క్రొత్త రాజ్యాంగం రూపొందింది. ఈ క్రొత్త రాజ్యాంగం ప్రకారం బలమైన అధ్యక్షుడు, బలహీనమైన ప్రధానమంత్రి, పార్లమెంటు ఏర్పడినాయి. దీనినే పాక్షిక అధ్యక్ష (Quari - Presidential) లేక పాక్షిక పార్లమెంటరీ వ్యవస్థ అని అంటారు. అధ్యక్షుడు చాలా బలవంతుడు కావటంవలన దీనిని 'రాచరిక రాజ్యాంగం' (Markcist constitution) అని కూడా అంటారు. ఈ విధంగా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రాతిపదికగా ఫ్రాన్స్‌లో రాజ్యాంగం ఏర్పడి రాజ్యాంగ వాద అభివృద్ధికి దోహదం చేసింది.

**7.4.8 అమెరికాలో రాజ్యాంగవాదం :** రూసో రచన 'సోషల్ కాంట్రాక్టు' ప్రభావం అమెరికామీద కూడ పడింది. 1776 అమెరికా స్వాతంత్ర్య ప్రకటన 'మానవులందరు సమానంగా సృష్టించబడ్డారు' అని పేర్కొంది. అంతేగాక మానవులకు అన్యాక్రాంతం చేయని కొన్ని హక్కులున్నాయని చెప్పటం జరిగింది. ప్రజల హక్కులను కాపాడటానికి ప్రజలు ప్రభుత్వాన్ని నెలకొల్పినారు. ఆ ప్రభుత్వానికి అధికారం ప్రజలనుంచి సంక్రమించింది. ఏ ప్రభుత్వమైనా సక్రమంగా పనిచేయక, ప్రజాభిమానాన్ని పొందలేని పక్షంలో దానిని మార్చే హక్కు, రద్దు చేసే హక్కు ప్రజలకుంది. ఈ ఆదర్శాల వలన ప్రభావితులైన అమెరికన్ రాజ్యాంగ మూలపురుషులు, ఫ్రెంచి రాజనీతి తత్త్వవేత్తలు, అందునా ముఖ్యంగా మాంటెస్క్యూ వివరించిన అధికార పృథఃకరణ సిద్ధాంతం (Separation of Powers) ప్రాతిపదికగా సమాఖ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కారణంగా కార్యనిర్వాహక, శాసన నిర్మాణ, న్యాయాధికారాలు వరుసగా అధ్యక్షుడు, కాంగ్రెస్, సుప్రీకోర్టులలో పొందుపరచబడినాయి. ఆ విధంగా అమెరికా ప్రభుత్వపు మూడు అంగాలను ఒకదానితో ఒకటి వేరు చేయటం జరిగింది. అదే సమయంలో ఏ ఒక్క అంగమైనా అదుపు తప్పితే మిగతా అంగాలు సరిచేయటానికి వీలుగా 'నిరోధకాలు, సమతౌల్యాలను' (Checks and balances) అమెరికా రాజ్యాంగంలో ఏర్పాటు చేయటం జరిగింది. ఉదాహరణకు అమెరికా అధ్యక్షుడు చేసిన అన్ని నియామకాలు విదేశీ ఒప్పందాలు ఎగువసభ అయిన సెనేట్ ఆమోదాన్ని పొందాలి. కాంగ్రెస్ ఆమోదించిన బిల్లులు చట్టంగా పరిగణింపబడాలంటే అధ్యక్షుని అంగీకారం కావాలి. ఒకవేళ ఆ బిల్లు రాజ్యంగ విరుద్ధమైతే దానిని కాంగ్రెసు, అధ్యక్షుడు ఆమోదించినప్పటికి దానిని రద్దుచేసే అధికారం న్యాయస్థానాలకు యివ్వబడింది. ఈ విధంగా అమెరికా రాజ్యాంగం 'అధికారం అధికారాన్ని నిరోధిస్తుంది'. అన్న సూత్రంమీద ఆధారపడింది. ఈ రకమైన రాజ్యాంగ పరమైన ఏర్పాట్ల ఉద్దేశం ఏమంటే చట్ట బద్ధమైన ప్రవర్తన ప్రజలకు, ప్రభుత్వానికి ఉండాలని

తెలియజేయుటం. ఆధునిక లిఖితరాజ్యాంగ వాదానికి అమెరికాలో సరైన ప్రారంభం జరిగిందని మనం చెప్పవచ్చు.

## 7.5 రాజ్యాంగవాదం - సమస్యలు, భవిత

రాజ్యాంగవాదం విఫలం కావటానికి, తద్వారా రాజ్యాంగవాదంమీద నమ్మకం పోవటానికి దోహదం చేసే కారణాలు ఏమిటి ? రాజ్యాంగవాదం విఫలం కావటానికి అనేక కారణాలు కన్పిస్తాయి. కాని వాటిలో ముఖ్యంగా మూడింటిని పేర్కొనవచ్చు. అవి 1) యుద్ధాలు 2) అత్యవసర పరిస్థితి విధింపు 3) సామాజిక, ఆర్థిక తిరోగమన పరిస్థితులు. యుద్ధకాలంలో శత్రువులు దండయాత్రను ఎదుర్కోవాలనే సాకుతో ప్రభుత్వం ప్రజల హక్కులను హరించివేస్తుంది. ప్రజలకు నిర్బంధ సైనిక శిక్షణ, పత్రికలపై ఆంక్షలు, భారపరిశ్రమలను జాతీయం చేయుటంవంటి చర్యలను ప్రభుత్వం చేపడుతుంది. ఆ విధంగా యుద్ధకాలంలో రాజ్యాంగ ప్రభుత్వం నాశనమైపోయినట్లు కన్పిస్తుంది. కాని ఇది అన్ని పరిస్థితులలోను రాజ్యాలలోను వాస్తవం కాకపోవచ్చు. ఉదాహరణకు రెండవ ప్రపంచ యుద్ధసమయంలో ఇటలీ, జర్మనీ, జపాన్ దేశాలలో రాజ్యాంగవాదం పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. కాని ఫ్రాన్సు, బ్రిటన్‌లలో పరిస్థితి ఆ విధంగా లేదు. యుద్ధాలు అయిపోయిన తరువాత తిరిగి సాధారణ రాజ్యాంగ ప్రభుత్వాలు అవతరించినాయి. కె.సి.వేర్. పేర్కొన్నట్లు యుద్ధకాలంలో రాజ్యాంగ ప్రభుత్వాన్ని రద్దుచేసిన తీరు ఆ పరిస్థితిని బట్టి యుంటుంది. యుద్ధం అంటే రాజ్యాంగ ప్రభుత్వం నాశనం అయినట్లు కాదు. కాని రాజ్యాంగం యుద్ధ సమయంలో విపరీతమైన ఒత్తిడికి లోనౌతుంది. తాత్కాలికంగా దానిని నిలుపుదల చేయటం జరుగుతుంది.

అత్యవసర పరిస్థితిలోకూడ రాజ్యాంగాన్ని నిలుపుదల చేయటం సమర్థనీయమేనని చెప్పవచ్చు. ఇటువంటి అత్యవసర సమయంలోనే అమెరికా అధ్యక్షుడు అబ్రహాం లింకన్ సైన్యాన్ని పంపించి, దక్షిణ రాష్ట్రాలలో చెలరేగిన అల్లర్లను అణచివేసినాడు. ఎందువల్లనంటే బానిసత్వాన్ని రద్దుచేసినందుకు దక్షిణ రాష్ట్రాలలో అల్లర్లు చెలరేగి అమెరికా అల్లకల్లోలమైంది. మొదటి, రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ఏర్పడిన విపత్కర పరిస్థితులను తట్టుకోవటానికి బ్రిటిషు ప్రభుత్వం ఎన్నో చర్యలను తీసికొంది. 1930 లో ఏర్పడిన ఆర్థికమాంద్య పరిస్థితులను ఎదుర్కోవటానికి అప్పటి అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్ట్ న్యూడీల్ శాసనాన్ని చేసినాడు. జాతీయ అత్యవసర పరిస్థితి సమయంలో భారతదేశంలో కూడ అనేక క్రొత్త చర్యలను చేపట్టడం జరిగింది. వాటిని చూసి విమర్శకులు 'ప్రజాస్వామ్య హత్య' గా కూడ అభివర్ణించినారు. అత్యవసర పరిస్థితి తొలగిన తరువాత అమెరికాలో పరిమిత ప్రభుత్వం ఏర్పడగా జర్మనీ, ఇటలీ, జపాన్ వంటి దేశాలలో రాజ్యాంగ ప్రభుత్వాలు సంక్షోభంలో కూరుకుపోయాయి.

ఇదే పంథాలో రాజ్యాంగవాదం విఫలం కావటానికి సామాజిక, ఆర్థిక తిరోగమన పరిస్థితులు కూడ దోహదపడవచ్చు. కరువుకాటకాలు, అనారోగ్యం, దారిద్ర్యం, నిరక్షరాస్యత, అంటువ్యాధులు మొదలైన వాటిని నిర్మూలించటానికి కొన్ని సమయాలలో ప్రభుత్వాలు తమ విచక్షణాధికారాలను వినియోగించవచ్చు. ప్రజల ఈతి బాధలను తగ్గించటానికి బలవంతపు చర్యలను చేపట్టవచ్చు. దేశంలో అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవటానికి ప్రభుత్వం కొన్ని సమయాలలో తక్షణ చర్యలను తీసికోవలసి యుంటుంది. అందుకుగాను ప్రభుత్వం తనకున్న పరిమితులను తొలగించుకుంటుందని కె.సి.వేర్ పేర్కొన్నారు. దేశంలో శాంతి, సౌభాగ్యాలు రాజ్యాంగ ప్రభుత్వానికి నిజమైన అనుయాయులు. వీటి అభ్యున్నతి రాజ్యంగవాద అభ్యున్నతి అని చెప్పవచ్చు.

రాజ్యాంగవాదం అంటే బాధ్యతాయుతమైన ప్రాతినిధ్య ప్రభుత్వం కాకపోయినప్పటికి ఇది సర్వాధికార ప్రభుత్వాన్ని (Totalitarian Government) వ్యతిరేకిస్తుంది. రాజ్యాంగవాదం పరిమిత ప్రభుత్వాన్నే సమర్థిస్తుంది. ప్రభుత్వం తన అధికారాన్ని దుర్వినియోగం చేయకుండా కొన్ని పరిమితులకు లోబడి కొన్ని వ్యవస్థీకృత కార్యక్రమాలను ప్రజల తరపున చేబడుతుంది. రాజ్యాంగవాదంలో జాతీయవాదం, ప్రజాస్వామ్యం, సామ్యవాదం పొందుపరచబడి ఉంటాయి. ఉదాహరణకు భారత రాజ్యాంగం ప్రజాస్వామిక ప్రభుత్వంద్వారా సామ్యవాద తరహా సమాజాన్ని స్థాపించటానికి ఉద్దేశించింది. సమాజంలోని వివిధ వర్గాల, రాజకీయ పక్షాల సమతౌల్యంమీద రాజ్యాంగవాదం ఆధారపడి యుంటుంది.

## 7.6 ముగింపు

రాజ్యాంగవాదం అభివృద్ధి మానవ చరిత్రపై కొన్ని చెరగని ముద్రలను వేసింది. రాజ్యాంగవాదం అంటే రాజ్యాంగానికి లేదా కొన్ని ప్రాథమిక శాసనాలకు బద్ధులై వ్యవహరించటం. అంటే ప్రతిదేశం రాజ్యాంగబద్ధంగా పరిపాలించబడటం. ఆ విధంగా నాగరిక రాజకీయ వ్యవస్థ వ్యక్తుల యిష్టాయిష్టాలనుబట్టి గాక, కొన్ని శాసనాలను ప్రాతిపదికగా చేసికొని పరిపాలన సాగాలని నిర్దేశిస్తుంది. కాలక్రమంలో రాజ్యాంగవాదం జాతీయతావాదం, ప్రజాస్వామ్యం, స్వపరిపాలనా ప్రభుత్వం అనే మూడు అంశాలను తనలో ఇముడ్చుకుంది. ఇప్పుడు ప్రాచీన కాలంలో యున్న నగర రాజ్యాలు కాని, మధ్యయుగంనాటి సామ్రాజ్యాలు కాని లేవు. నేడు సార్వభౌమాధికారం కలిగిన ప్రజాస్వామిక జాతీయరాజ్యాలు అంతర్జాతీయ సమాజంలో నెలకొని ఉన్నాయి. కాబట్టి రాజ్యాంగవాదం అధికారం అనేది ప్రజల చేతుల్లో ఉండాలని, దేశంలోని ఏ మార్పైనా ప్రజల ఇష్టం ప్రకారం శాంతియుతంగా జరగాలని వాంఛిస్తున్నది. అంతేగాక ఆధునిక రాజ్యం సంక్షేమరాజ్యం కావటం వల్ల ఈ రాజ్యాలు స్థిరమైన పరిపాలనను అందించటంతోబాటు ప్రజల సామాజిక, రాజకీయ, ఆర్థిక పురోగతికి దోహదపడవలెను. ఆ విధంగా రాజకీయ రాజ్యాంగవాదం ముఖ్యలక్ష్యం సామాజిక అభివృద్ధిని సాధించటం, ప్రజల హక్కులను పరిరక్షించటం, దేశ సమగ్రాభివృద్ధికి పాటుపడటం అని చెప్పవచ్చును.

## 7.7 సారాంశం

తులనాత్మక రాజకీయాల అధ్యయనంలో రాజ్యాంగవాదానికి ఒక విశిష్టస్థానమున్నది. ప్రభుత్వ నిరంకుశ అధికారాన్ని నియంత్రించటం ద్వారా వ్యక్తి స్వేచ్ఛకు రక్షణ కల్పించే సాధనంగా రాజ్యాంగవాదం పరిగణింపబడింది. అరిస్టాటిల్ చెప్పినట్లుగ రాజ్యం వ్యక్తి కనీస అవసరాలను తీర్చటానికి ఆవిర్భవించి, యింకా మంచి జీవితాన్ని ప్రసాదించటానికి కొనసాగుతుంది. కాని కాలక్రమంలో ఈ రాజ్యం తన విధుల నిర్వహణలో అపరిమిత అధికారాలను సంతరించుకొని వ్యక్తి స్వేచ్ఛకు భంగకరంగా వ్యవహరించే ప్రమాదం ఏర్పడింది. ఈ ప్రమాదాన్ని నివారించి, సమాజంలోని వ్యక్తుల ఉమ్మడి ప్రయోజనాలను పరిరక్షించటానికి, అభివృద్ధి చేయుటానికి అనువైన సాధనంగా రాజ్యాంగవాదాన్ని రాజకీయ పండితులు రూపొందించినారు.

రాజ్యాంగవాదం అంటే పరిమిత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయుటం. చట్టం లేదా శాసనాలచే నియంత్రించబడే రాజకీయ వ్యవస్థ ఏర్పాటు ఉండాలని ఇది కోరుకుంటుంది. వ్యక్తుల కన్న చట్టం గొప్పదని రాజ్యాంగవాదం భావిస్తుంది. ప్రభుత్వాన్ని బాధ్యతాయుతమైన రాజకీయ వ్యవస్థగా రూపొందించటం దీని లక్ష్యం. రాజ్యాంగాన్ని ప్రాతిపదికగా చేసికొని ఏర్పాటైన ప్రభుత్వాన్ని, రాజ్యాన్ని 'రాజ్యాంగ ప్రభుత్వం' 'రాజ్యాంగ రాజ్యం' అని పిలవవచ్చు. ఈ రాజ్యాంగం అనేది కొన్ని సమయాలలో ఒక సభ లేక రాజ్యాంగ పరిషత్తు ఒక నిర్ణీత సమయంలో రూపొందించిన ఒక పత్రం (document) రూపంలోకాని, కొన్ని పత్రాల సముదాయంగా కాని ఉండవచ్చు. లేదా బ్రిటన్‌లోవలె కాలక్రమంలో అభివృద్ధి చెందిన కొన్ని ఆచారాల, శాసనాల సముదాయంగా కూడ ఉండవచ్చు.

'రాజ్యాంగ రాజ్యం' అవతరించటం అనేది ఒక చారిత్రక ప్రక్రియ. దాని ఆవిర్భావానికి సంబంధించిన ముఖ్యాంశాలన్నీ రాజకీయ సంస్థల చరిత్రలోను, పాశ్చాత్యదేశాల రాజకీయ భావాలలోను ఇమిడి ఉన్నాయి. అనగా రాజ్యంగవాదం యొక్క పరిణామం రాజకీయ సంస్థల అభివృద్ధితో ముడిపడి ఉంది. ఈ రాజకీయ సంస్థల ఆవిర్భావం పురాతన గ్రీకు, రోమన్ దేశాలలో కన్పడుతుంది. ఈ సంస్థల అభివృద్ధి మధ్యయుగంలోను, ఆధునిక యుగంలోను బాగా జరిగింది. దానికి అనుగుణంగా రాజ్యాంగవాదం కూడ ప్రాచీన గ్రీకు నగర రాజ్యాలలోను, రోమన్ సామ్రాజ్యంలోను అభివృద్ధి చెందింది. మధ్యయుగంలో రాజ్యాంగవాదం రోమన్ సామ్రాజ్యం విచ్ఛిన్నంతోను, అనాగరికుల దండయాత్ర మూలంగాను, క్రైస్తవమత ప్రభావంతోను కొన్ని ఒడిదుడుకులకు లోనైనప్పటికి, రాజ్యాంగవాదం వ్యక్తమైందనే చెప్పవచ్చు. ఆధునిక కాలంలో రాజ్యాంగవాదానికి సంస్థారూపం లభించింది. ప్రజలు హేతుబద్ధంగా ఆలోచించటం మొదలుకావటంతో దైవదత్తాధికార సిద్ధాంతానికి కాలం చెల్లింది. ప్రజల హక్కులు, ప్రభుత్వవిధులు చట్టబద్ధంగా యుండాలనే భావన రూపుదిద్దుకుంది. ఇది ఏ ఒక రాజ్యానికో పరిమితం కాక ఇంగ్లాండ్, ఫ్రాన్స్, అమెరికా తదితర రాజ్యాలలో బాగా ప్రాచుర్యాన్ని పొందింది.

## 7.8 మాదిరి ప్రశ్నలు

1. రాజ్యాంగవాదం పరిణామ క్రమాన్ని వివరించుము

2. రాజ్యాంగవాదం అనగానేమి? ఆధునిక కాలంలో వివిధ రాజ్యాలలో నెలకొన్న రాజ్యాంగ వాదాన్ని గురించి చర్చించుమ

**లఘు వ్యాసరూప ప్రశ్నలు**

1. రాజ్యాంగవాదం ఆవశ్యకతను వివరింపుము
2. గ్రీకు రాజ్యాంగవాదంను గురించి విశదీకరించుము
3. బ్రిటన్‌లో రాజ్యాంగవాదం అభివృద్ధిని సమీక్షించుము.
4. ఫ్రాన్సులో రాజ్యాంగవాదం పరిణామాన్ని చర్చించుము.
5. అమెరికాలో రాజ్యాంగవాదం ఏ విధంగా అభివృద్ధి చెందింది ?
6. రాజ్యాంగవాదం సమస్యలను సమీక్షించుము.

## 7.9 చదువదగిన గ్రంథాలు :


1. J.C. Johari : Comparative Politics
2. S.R. Maheshwari : Comparative Government and Politics
3. S.N. Ray : Modern Camparative Politics
4. డా॥కె. రామచంద్రమూర్తి,
   ఆచార్య డి. సూరంనాయుడు : తులనాత్మక రాజకీయాలు


డా॥ ఐ. దోసగిరి రావు

పాఠం 8

# పార్టీ వ్యవస్థ, స్వభావము, విధులు, వివిధ దేశాలలో పార్టీ వ్యవస్థ

## PARTY SYSTEM, NATURE, FUNCTIONS, A TYPOLOGICAL ILLUSTRATION

### 8.0 లక్ష్యం :

ఈ పాఠమును చదివిన తరువాత మీరు ఈ క్రింది విషయములను గురించి సవివరంగా వివరించగలుగుతారు.

* రాజకీయ పార్టీలు అంటే ఏమిటీ ?
* పార్టీ వ్యవస్థ అనగానేమి, వాటిలోని రకాలు
* పార్టీ వ్యవస్థల స్వభావము, విధులు
* పార్టీ వ్యవస్థల వర్గీకరణ
* వివిధ దేశాలలో వున్న పార్టీ వ్యవస్థలు

### విషయసూచిక :


8.1 పరిచయం

8.2 రాజకీయ పార్టీల నిర్వచనాలు

8.3 రాజకీయ పార్టీల విధులు

8.3.1 ప్రాతినిధ్యం

8.3.2 మార్పిడి, సమీకరణ

8.3.3 సంఘటితం

8.3.4 అనునయం

8.3.5 రాజకీయ భర్తీ

8.3.6 విధాన రూపకల్పన

8.3.7 ప్రభుత్వంపై నియంత్రణ

8.4 పార్టీ వ్యవస్థ - రకాలు

8.4.1 ఏకపక్ష పార్టీ వ్యవస్థ

8.4.2 ద్విపక్ష పార్టీ వ్యవస్థ
8.4.3 బహుళపార్టీ వ్యవస్థ
8.5 పార్టీ వ్యవస్థ - అలెన్ ఆర్‌బాల్ వర్గీకరణ
8.6 నైల్ ఎమారిక్ డోవాల్డ్ వర్గీకరణ
8.7 ఆల్మండ్ వర్గీకరణ
8.8 సార్టొరి వర్గీకరణ
8.9 వివిధ దేశాలలో పార్టీ వ్యవస్థలు
8.9.1 బ్రిటన్‌లో పార్టీ వ్యవస్థ
8.9.2 అమెరికాలో పార్టీ వ్యవస్థ
8.9.3 ఫ్రాన్స్‌లో పార్టీ వ్యవస్థ
8.9.4 భారతదేశంలో రాజకీయ పార్టీ వ్యవస్థ
8.9.5 అభివృద్ధి చెందుతున్న దేశాలలో రాజకీయ పార్టీ వ్యవస్థ
8.10 సారాంశం
8.11 మాదిరి ప్రశ్నలు
8.12 చదువదగిన గ్రంథాలు

## 8.1 పరిచయము :

ఆధునిక కాలంలో రాజకీయ పార్టీలు 18వ శతాబ్దపు చివరి దశలో ఆవిర్భవించినాయని చెప్పవచ్చు. ప్రాతినిధ్య సంస్థల ఏర్పాటు, ఓటు హక్కు విస్తరణ ఫలితంగా అమెరికా, ఐరోపా ఖండాలలో రాజకీయ పార్టీలు రూపుదిద్దుకోవటం మొదలు పెట్టాయి. దీనికి ముందు కాలంలో ప్రపంచ దేశాలలో ట్రెండ్స్ ఆఫ్ ఒపీనియన్ (Trends of Opinion), పాపులర్ క్లబ్స్ (Popular Clubs), ఫిలాసఫికల్ సొసైటీలు (Philosophical Societies) మొదలగునవి వుండేవి. అంటే వివిధ దృక్కోణాల నుంచి దృక్పథాలు ప్రస్ఫుటం అయ్యేవి కాని రాజకీయ పార్టీలు అనే ప్రత్యేక నిర్మితులు లేవు.

రాజకీయ పార్టీల పాత్ర విశ్వజనీనమైనది. పార్టీ రహిత రాజకీయాలను మనం ఊహించజాలము. సాంప్రదాయక దేశాలైన సౌదీ అరేబియా, థాయ్‌లాండ్ మినహా ప్రపంచంలోని దేశాలలో ఏకపార్టీ, ద్విపార్టీ లేదా బహుళ పార్టీలలో ఏదో ఒకటి తప్పక వుంటుంది. వీటిలో కొన్ని జాతీయ రాజకీయ పార్టీలుగా మనుగడ సాగిస్తుండగా మరికొన్ని ప్రాంతీయ పార్టీలుగా చురుకైన పాత్రను నిర్వహిస్తున్నాయి.

## 8.2 రాజకీయ పార్టీలు - నిర్వచనాలు :

రాజకీయ పార్టీలను ప్రభుత్వానికి, సమాజానికి మధ్య "ఆవశ్యకత లింకులు" (Essential Links)గాను, ప్రధాన రోధకశక్తి (Main Moving Force)గాను పరిగణించవచ్చు. 20వ శతాబ్దంలో రాజకీయ మనుగడలో యివి ప్రముఖ పాత్రను పోషిస్తున్నాయి. పార్టీ అనే పదం "పార్టిర్" (Partir) అనే ఫ్రెంచి పదం నుంచి ఆవిర్భవించింది. పార్టిర్ (Partir) అంటే విభజించడం అని అర్థం. రాజకీయ పార్టీల పాత్ర, స్వభావం, విధుల ఆధారంగా రాజనీతి శాస్త్రజ్ఞులు అనేక నిర్వచనాలను ఈ క్రింది విధంగా నిర్వచించారు.

**గెటిల్** : ఒక పౌర సముదాయం రాజకీయ వ్యవస్థగా రూపొంది, ఓటు శక్తిని వినియోగపరచుకోవటం ద్వారా ప్రభుత్వాధికారంపై నియంత్రణ సంపాదించి తన విధానాలను అమలుపరచే లక్ష్యంతో పనిచేసినట్లయితే అది రాజకీయ పార్టీ అవుతుంది.

**ఎడ్మండ్ బర్క్** : కొన్ని రాజకీయ సిద్ధాంతాల ప్రాతిపదికపై అందరి అంగీకారంతో జాతి ప్రయోజనాల కోసం సమైక్య కృషిని కొనసాగించే జన సముదాయమును రాజకీయ పార్టీ అంటారు.

**మెకైవర్** : "రాజ్యాంగ సంబంధమైన పద్ధతుల్లో ఒక విధానాన్ని లేక సిద్ధాంతాన్ని బలపరుస్తూ ప్రభుత్వాన్ని నిర్ధారించే సంఘం రాజకీయ పార్టీ అవుతుంది".

**గిల్‌క్రిస్ట్** : "రాజకీయ పార్టీని ఈ విధంగా నిర్వచించవచ్చు. అది పౌర సముదాయంతో కూడిన వ్యవస్థ ఒకే విధమైన రాజకీయ భావాలు లేక దృక్పథాలు ఉండి, అది సంఘటితంగా ప్రభుత్వాన్ని నియంత్రించేందుకు ప్రయత్నిస్తుంది".

**లీకాక్** : "రాజకీయ పార్టీ అంటే సుసంఘటితులైన పౌరులతో కూడిన ఒక రాజకీయ వ్యవస్థ. అందులోని సభ్యులు ప్రజాసమస్యలపై ఇంచుమించు ఏకాభిప్రాయంతో ఉంటారు లేదా ఏకాభిప్రాయాన్ని వ్యక్తీకరిస్తారు. ఒక సామాన్య లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వంపై నియంత్రణను సంపాదించాలని ప్రయత్నం చేస్తుంటారు".

**డువర్‌జెర్** : "రాజకీయ పార్టీని అంటే దేశం నలుమూలలా విస్తరించి ఉండే ప్రజాసమూహాల సముదాయం ప్రజాసంఘాల కూర్పు".

**లక్షణాలు** : పై నిర్వచనాలను పరిశీలిస్తే రాజకీయ పార్టీలకు ఈ క్రింది స్వభావాలున్నట్లుగా విశదమవుతుంది.

1. రాజకీయ పార్టీ ఒక దృఢమైన సంఘమని, నదులుగా ఏర్పడిన ప్రజాసంఘం కాదని తెలుస్తుంది. ఇందులోని సభ్యుల సంఖ్య మరీ పరిమితంగా ఉండదు.
2. రాజకీయ పార్టీలకు కొన్ని ఆశయాలు, లక్ష్యాలు, నమ్మిన సిద్ధాంతాలు ఉంటాయి. ఈ విషయాన్ని రాజకీయ పార్టీలను గురించి అధ్యయనం చేసిన వారందరూ ఈ విషయాన్ని వివరించారు. ఆశయాలతో బాటు పార్టీలకు నిర్దిష్టమైన కార్యక్రమాలుంటాయి.
3. ఇవి రాజ్యాంగబద్ధమైన పద్ధతుల ద్వారా ప్రభుత్వాధికారాన్ని పొందడానికి ప్రయత్నిస్తాయి. అధికార సముపార్జనకు, విధానాల అమలుకు కార్యక్రమ నిర్వహణకు, వివిధ వర్గాల ప్రయోజనాల పరిరక్షణకు ఇది అవసరం.
4. సమిష్టి కృషి రాజకీయ పార్టీల ఏర్పాటులో అంతర్భూతమై ఉన్న లక్షణం. అందువల్ల సభ్యుల మధ్య సమన్వయభావం, సహకార ధోరణి రాజకీయ పార్టీల ఆశయసిద్ధికి ఎంతో అవసరం.

5. అధికారం పొందగోరే ప్రయత్నంలో పోటీ తప్పనిసరి. దీని నిర్వహణకు పార్టీ కార్యక్రమాల నిర్వహణకు, మార్గదర్శకత్వానికి నాయకత్వం కూడా అవసరం. నాయకత్వ లక్షణాలపై కూడా పార్టీ కార్యక్రమం, నిర్వహణ నియమావళి, ఆశయసాధన ఆధారపడి వుంటాయి.

## 8.3 రాజకీయ పార్టీల విధులు :

రాజకీయ పార్టీల విలువలు రాజకీయ వ్యవస్థల స్వరూప స్వభావాలపై ఆధారపడి వుంటాయి. ఒకే రాజకీయ వ్యవస్థలో అన్ని పార్టీలు ఒకే విధమైన కర్తవ్యాలు నిర్వహించవు. ఉదాహరణకు రాజకీయ పార్టీల విధులు విస్తృతంగా వుంటాయి. వీటితో పోలిస్తే ప్రాంతీయ పార్టీలు నిర్వహించే కర్తవ్యాలు తక్కువ సాధారణంగా రాజకీయ పార్టీలు ఈ క్రింది విధులను నిర్వహిస్తాయి.

**8.3.1 ప్రాతినిధ్యం (Representation) :** ప్రజాసమస్యలను సంబంధిత నిర్మితులకు నివేదించడంలో రాజకీయ పార్టీలు పాత్ర వహిస్తాయి. అంటే తాము ముఖ్యమని భావించిన ప్రజాసమస్యలను వ్యక్తీకరించే కృషి చేస్తాయి. ఈ వ్యక్తీకరణ చేయడంలో నాయకులు, సభ్యుల పాత్ర కూడా వుంటుంది. ఈ కర్తవ్య నిర్వహణలో ముఖ్యంగా విస్తరించి వున్న పార్టీల విషయంలో, వివిధ ప్రయోజనాలను పరిశీలించి ఒక సముదాయక నిర్ణయం తీసుకొని, ప్రయోజనాల వ్యక్తీకరణ జరుపుతాయి మరో విధంగా చెప్పాలంటే ప్రయోజనాల విషయంలో సంబంధిత వర్గాలకు, విధాన నిర్ణేతలకు మధ్య, మధ్యవర్తులుగా వ్యవహరిస్తాయి.

**8.3.2 మార్పిడి, సమీకరణ (Conversion, Aggregation) :** రాజకీయ పార్టీలు వ్యవస్థలోని వివిధ ప్రయోజనాలను, కోర్కెలను సమగ్ర పరిశీలన జరిపి అవి సాధించడానికి తోడ్పడే విధాన ప్రతిపాదనలు చూస్తాయి.

**8.3.3 సంఘటితం (Integration) :** రాజకీయ పార్టీలు సంఘటన సంబంధమైన కర్తవ్యాలు నిర్వహిస్తాయి. ఉదాహరణకు రాజకీయ వ్యవస్థలోని సమస్యలను రాజకీయంలో భాగస్వాములుగా చేసి వ్యవస్థలో వారిని విలీనం చేస్తాయి. ఇలా జరగటం వల్ల విలీనంతో బాటు సామాజీకరణ, సమీకరణ కూడా సాధ్యమవుతాయి. వర్గ ప్రయోజనాలను, విభిన్న భాషా, సాంస్కృతిక సముదాయాలను, యితర ప్రజాసమూహాలను ఒక సాధారణ నమూనాలో జొప్పిస్తాయి. ఈ సాధారణ నమూనాయే రాజకీయ వ్యవస్థ. విలీనం చేసే సాధనమే రాజకీయ పార్టీ, ఎన్నికలలో అభ్యర్థులను ఎంపికచేసి పోటీ చేయించడం ద్వారా అభ్యర్థుల పాత్రలో వ్యక్తులను విలీనం చేస్తాయి.

**8.3.4 అనునయం (Persuasion) :** రాజకీయాధికారం పొందడం సాధారణ రాజకీయ పార్టీల లక్ష్యంగా పెట్టుకొంటుందని తెలుసుకొన్నాం. ఈ లక్ష్యసాధనకు పార్టీలకు ప్రజల అండదండలు అవసరం. దీనిని పొందుట కోసం పార్టీలు తమ విధానాలను ప్రజాప్రయోజనాలు సాధించడానికి అనువైనవిగా రూపొందిస్తాయి. విధానాలను ప్రజల ముందుంచుతాయి. పార్టీలు కొన్ని విలువలను, సూత్రాలను నమ్ముతాయి. నిర్ణీతమైన సిద్ధాంతం వాటికి వుంటుంది. వీటికి అనుగుణంగా విధానాలు నిర్ణయించి ప్రజల మద్దతు పొందడానికి ఇవి నిరంతరం కృషి చేస్తాయి.

**8.3.5 రాజకీయ భర్తీ (Political Recruitment) :** రాజకీయాల నిర్వహణ రాజకీయ పార్టీలు లేకుండా ఊహించడానికి వీలులేనిది. ఈ నిర్వహణ గమనంలో నాయకులు, ఉపనాయకులు, సాధారణ సభ్యులు మొదలైన పాత్రధారులు రాజకీయ పార్టీలో వుంటారు. ఒక విధంగా చెప్పాలంటే రాజకీయ పార్టీల ద్వారానే నాయకత్వం ఆవిర్భవిస్తుంది. అలాగని నాయకత్వ లక్షణాలున్న వ్యక్తులు పార్టీ ఆవిర్భావానికి దోహదం చేయరని కాదు. ఎన్నికలలో, పోటీలో తగిన అండదండలు అభ్యర్థులకు అందిస్తాయి. పార్టీకి చెందని వ్యక్తులు, ఉన్నత రాజకీయ పదవులు పొందటం చాలా అరుదైన విషయమని చెప్పవచ్చు. ఒకవేళ పార్టీకి చెందకపోయినా ఏదైనా పార్టీ మద్దతు లేనిదే పదవి పొందడం చాలా కష్టం.

**8.3.6 విధానాల రూపకల్పన (Policy Formulation) :** విధాన నిర్ణయములో వర్గాల ప్రయోజనాలను పార్టీలు చర్చిస్తాయి. అటుమీదట అమలు చేయవలసిన విధానాలను, కార్యక్రమాలను నిర్ణయిస్తాయి. ఈ విధంగా పొందికైన సందర్భోచితమైన విధాన నిర్ణయంలో భాగస్వాములుగా పార్టీలు వ్యవహరిస్తాయని చెప్పవచ్చు.

**8.3.7 ప్రభుత్వంపై నియంత్రణ (Control of Government) :** ప్రభుత్వంపై నియంత్రణ కార్యక్రమాన్ని రాజకీయ పార్టీలు అనేక విధాలుగా అమలుపరుస్తాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యాలలో అధికార పార్టీ కార్యక్రమాలను, విధానాలను విమర్శించడంలో ప్రతిపక్షాలు నియంత్రణ విధిని నిర్వహిస్తాయి. ఈ విధమైన నియంత్రణ వల్ల ప్రభుత్వం బాధ్యతతో వ్యవహరించడానికి వీలుంటుంది.

## 8.4 పార్టీ వ్యవస్థ - రకాలు :

రాజకీయ పార్టీలను వర్గీకరించడానికి రాజనీతిశాస్త్రజ్ఞులు అనేక రకాలైన ప్రయత్నాలను చేశారు. సంఖ్య సిద్ధాంతము, నాయకత్వము, విధాన గమనం మొదలైన విషయాల ఆధారంగా ఈ వర్గీకరణ చేయడం జరిగింది.

ఆధునిక రాజ్యాలలో ప్రాబల్యం పొందిన పార్టీల సంఖ్య ఆధారంగా పార్టీ వ్యవస్థని మూడు రకాలుగా రాజనీతి శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు. అవి ఏక పార్టీ వ్యవస్థలు (Single Party System), ద్విపక్ష పార్టీ వ్యవస్థలు (Bi Party System), బహుళ పార్టీ వ్యవస్థలు (Multiple Party System) అను మూడు తరగతులుగా రాజనీతి శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు.

**8.4.1 ఏకపక్ష పార్టీ వ్యవస్థలు (Single Party System) :** ఏకపక్ష వ్యవస్థలు కమ్యూనిస్టు దేశాలలోను, కొన్ని ఆఫ్రికా దేశాలలోను మరియు నియంతృత్వ రాజ్యాలలోను, కొన్ని ప్రజాస్వామ్య రాజ్యాలలో కూడా ఈ వ్యవస్థ కనిపిస్తుంది. రాజకీయ పార్టీలన్నియు ప్రభుత్వమును ఏర్పాటు చేయునపుడు ప్రముఖమైన పాత్రను నిర్వహిస్తాయి అనుటలో సందేహము లేదు. రాజకీయపార్టీ లేనిదే ప్రభుత్వం యొక్క కార్యకలాపములను సవ్యముగా జరుపుకొనజాలవు. ఒక పార్టీగల వ్యవస్థలో అధికారములన్నియు కేంద్రీకరింపబడి వుంటాయి. దీని ఆధారముగా ప్రభుత్వము తమ యొక్క విధులను నిర్వహించడం జరుగుతుంది. "ఈ వ్యవస్థలో పార్టీ, ప్రభుత్వము కలిసి కార్యకలాపాలను కొనసాగిస్తాయి. వాస్తవానికి ప్రభుత్వానికి పూర్తిగా పార్టీ మాత్రమే నియంత్రణ చేస్తుంది".

ఒకే రాజకీయ పార్టీ ఉన్నందువల్ల ఏకీకృత లక్ష్యం, సమర్థవంతమైన సమీకరణ, పటిష్టమైన విలీనీకరణకు అవకాశమున్నదని ఈ రకమైన వ్యవస్థను బలపరచేవారు వాదిస్తారు. విధాన నిర్ణయంలో సామర్థ్యం వ్యవస్థీకరణలో పటిష్టత, సిద్ధాంతపరమైన స్పష్టత మొదలైన యితర ప్రయోజనాలు సమకూరుతాయని కూడా అంటారు. సోవియట్ యూనియన్, పోలెండ్, టర్కీ, చైనా వంటి దేశాలలో ఒకే పార్టీ వ్యవస్థలు పనిచేశాయి.

మొదటి ప్రపంచ యుద్ధం తరువాత టర్కీ, జర్మనీ, ఇటలీ మొదలగు దేశాలలో ఏకపార్టీ ప్రభుత్వాలు ఏర్పడినాయి. ఆర్థికముగా చితికిపోయిన జర్మనీలో హిట్లర్ స్థాపించిన నాజీ పార్టీ ప్రభుత్వాన్ని 1934లో నెలకొల్పింది. అదే విధంగా ఇటలీలో ఏర్పడిన ఆర్థిక దుస్థితి నుండి బయటపడుటకు ముస్సోలినీ ఆధ్వర్యంలో పాసిస్టు పార్టీ 1922లో ఏర్పడింది. ఈ రెండు దేశాల్లో కమ్యూనిస్టులు రెచ్చగొట్టిన అరాచక కల్లోలం ఫలితంగా ఏర్పడిన అశాంతి ఈ నాయకులు ఆవిర్భవించుటకు తోడ్పడింది. వీరు ప్రజలు కోరిన శాంతిభద్రతలను నెలకొల్పినారు. వారు పాలించిన కొద్ది కాలంలోనే ఆర్థికంగా, శాస్త్రీయంగా, సైనికంగా ఆధిపత్యాన్ని నెలకొల్పారు. ఈ దేశాలు బ్రిటన్, ఫ్రాన్సు, సోవియట్ యూనియన్‌లతో అన్ని రంగాలలో పోటీపడి విజయాన్ని

సాధించాయి. వారు సాంఘిక, ఆర్థిక సమస్యలకు పరిష్కారాలను తమ పార్టీ నాయకత్వం ద్వారానే సాధించారు. జర్మనీ, ఇటలీ సహాయంతో స్పెయిన్‌లో జనరల్ ఫ్రాంకో నియంతృత్వ ఏకపక్ష రాజ్యాన్ని స్థాపించాడు. అలాగే పోర్చుగల్‌లో సాలాజర్, ఈజిప్టులో కల్నల్ నాసర్ ఏకపక్ష ప్రభుత్వాలను స్థాపించారు.

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఆసియా, ఆఫ్రికా ఖండాలలో భారతదేశం తరువాత ఒక్కొక్క రాజ్యం స్వాతంత్ర్యాన్ని పొందాయి. ఆయా దేశాలలో స్వాతంత్ర్య పోరాటాలు ఒకే ఒక్క పార్టీ నేతృత్వములో జరిగి ఫలితం సాధించినప్పటికి ఆ తరువాత మతం, తెగ, జాతి, ప్రాతిపదికగా వేర్వేరు పార్టీలుగా చీలిపోవడం మొదలుపెట్టాయి. ఈ తీరును గమనించిన కొన్ని ఆఫ్రికా రాజ్యాలు ముఖ్యంగా ఘనా, కెన్యా ఒకే ఒక్క పటిష్ట పార్టీ పద్ధతిని ఏర్పాటు చేసుకోవాలని నిశ్చయించుకొన్నాయి. చాలా వరకు ఆఫ్రికా రాజ్యాలు ఒకే పార్టీ పద్ధతి ప్రజాస్వామ్యం (One Party System of Democracy)ను అనుసరిస్తున్నాయి.

**8.4.2 ద్విపక్ష పార్టీ వ్యవస్థ :** ప్రొఫెసర్ మైకేల్ కర్టిస్ (Micheal Curtis) అను రాజనీతిశాస్త్ర పండితుడు కంపారిటివ్ గవర్నమెంట్ అండ్ పాలిటిక్స్ అను గ్రంథంలో రెండు పార్టీల పద్ధతిని యిలా నిర్వచించాడు. ఏ దేశంలో యితర రాజకీయ పార్టీలు ఉన్నప్పటికి, అవి శాసనసభ కొన్ని స్థానాలను సంపాదించుకోగలిగిన ముఖ్యంగా రెండు పార్టీలు మాత్రమే ప్రధాన ప్రతిస్పర్థులై రాజకీయ నియంత్రణను వహించగలుగుతాయో ఆ దేశం రెండు పార్టీల పద్ధతి గలదని చెప్పవచ్చు. ప్రొఫెసర్ లెస్లీలిప్సన్ "ది డెమోక్రాటిక్ సివిలిజేషన్" అనే గ్రంథంలో రెండు పార్టీల పద్ధతిని ఈ క్రింది విధంగా వివరించాడు.

1. రెండు పార్టీలను మించి ఇతర పార్టీలు ఒక నిర్దిష్ట కాలంలో అధికారం పొందే అవకాశం ఉండరాదు.
2. రెండు పార్టీల్లో ఒకటి తగినంత మెజారిటీతో శాసనసభా స్థానాలను గెల్చుకొని, మూడోపార్టీ సహాయాన్ని ఆపేక్షించకుండా, ప్రభుత్వ అధికారాన్ని వహించగలగాలి.
3. కనీసం కొన్ని దశాబ్దాల కాలంలో రెండు పార్టీలు మాత్రమే ఒకటి కాకుంటే, ఇంకొకటి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వాధికారంలో వుండి వుండాలి.

పై వివరణ ఒక రాజకీయ వాస్తవాన్ని స్పష్టం చేస్తుంది. రెండు శక్తివంతమైన పార్టీలు ఉండగా ఇతర పార్టీలు కూడా వుంటే వుండవచ్చు. అయితే అవి గణనీయాలు. కావున కాలక్రమంలో ఒక పెద్ద పార్టీ అవతరించి దాని స్థానాన్ని ఇంకో పార్టీ పొందవచ్చు. బ్రిటన్‌లోనే ఇలాంటి సంఘటన జరిగింది. 1929లో లిబరల్ పార్టీ అంతరించగా దాని స్థానాన్ని లేబర్ పార్టీ పొందింది. ఒక శక్తివంతమైన పార్టీకి కాలదోషం పట్టి క్రమంగా అంతరించిపోతున్న దశలో మూడోది నెమ్మది నెమ్మదిగా ఎదుగుతూ పెద్ద పార్టీగా రూపొందవచ్చు. 1918 నుంచి 1931 మధ్య కాలంలో లిబరల్ పార్టీ అంతరించిపోతూ వుండగా అదే కాలంలో లేబర్ పార్టీ బలపడి దాని స్థానాన్ని పొందింది. చిల్లర పార్టీలు ఎన్ని వున్నా, అది రెండు పెద్ద పార్టీలు ప్రభుత్వ అధికారం కోసం పోటీపడటాన్ని ప్రభావితం చేయనంత కాలం ఆ దేశంలో రెండు పార్టీల పద్ధతిగలదనే చెప్పాల్సి వుంటుంది. ఈ కొలమానాన్ని ప్రమాణంగా తీసికొన్నట్లయితే బ్రిటన్ రెండు పార్టీల పద్ధతిగల రాజ్యమని నిశ్చయముగా చెప్పవచ్చు. బ్రిటన్‌లో వలనే ఆంగ్లభాష మాట్లాడే అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజీలాండు మొదలైన రాజ్యాల్లో రెండు పార్టీల పద్ధతి అమలులో వుంది. జపాన్‌లో కూడా రెండు పార్టీల పద్ధతి అమలులో వుంది.

**8.4.3 బహుపార్టీ వ్యవస్థ (Multiple Party System) :** ఏ దేశములో నైతే రెండు పార్టీలకంటే ఎక్కువ సంఖ్యలో రాజకీయ పార్టీలు క్రియాశీలకమై వుండి ప్రభుత్వ అధికారం కోసం పరస్పరం పోటీపడుతుంటాయో అటువంటి వ్యవస్థను బహుళపార్టీ వ్యవస్థగా చెప్పవచ్చు. లెస్లీలిప్సన్ అభిప్రాయంలో దేశ జనాభా జాతి, ఉపజాతి, తెగ, భాష, మతం, ప్రాంతం మొదలైన వైవిధ్యాలతో కూడి వున్నప్పుడు ఆయా జన సముదాయాల ఆకాంక్షలను వ్యక్తం చేయడానికి అనేక పార్టీలు ఆవిర్భవించి రూఢి పొందుతాయి.

బహుళ పార్టీ వ్యవస్థలు ఇండియా, ఫ్రాన్స్, ఇటలీ, పశ్చిమ జర్మనీ, స్విట్జర్లాండ్, నికరోగోవా మొదలైన లాటిన్ అమెరికా దేశాలలో కలవు. స్విట్జర్లాండ్ దేశములో బహుళ పార్టీ వ్యవస్థ అమలులో వున్నది. ఆ దేశంలో వివిధ జాతులు, మతములకు చెందిన ప్రజలు మరియు వివిధ భాషలు మాట్లాడే ప్రజలు వున్నారు. స్విట్జర్లాండ్‌లోని ప్రజలు ప్రధానంగా ఆరు భాషలు మాట్లాడతారు. వివిధ జాతుల ఆశలు మరియు ఆశయాలను ప్రతిబింబించుటకు వివిధ రాజకీయ పార్టీలు ఏర్పడినవి. ఈ దేశంలో సుమారు 14 రాజకీయ పార్టీలు వున్నవి. ఫ్రాన్సులో 35 రాజకీయ పార్టీలుంటే భారతదేశంలో సుమారు 90 పార్టీలు వున్నాయి.

## 8.5 పార్టీ వ్యవస్థ - ఆలెన్ ఆర్. బాల్ వర్గీకరణ :

మాడర్న్ పాలిటిక్స్ గవర్నమెంట్ అనే తన గ్రంథంలో ఆలెన్ ఆర్. బార్ అను ఒక రాజనీతి శాస్త్రవేత్త ప్రపంచ రాజ్యాలలో పార్టీ పద్ధతుల తీరుతెన్నులను విమర్శనాత్మకంగా పరిశీలించి వాటిని ఏడు రకాలుగా వర్గీకరించాడు. ఆ ఏడు రకాలను ఈ క్రింది విధంగా చెప్పటం జరిగింది.

1. అస్పష్టమైన రెండు పార్టీల పద్ధతి. ఉదాహరణ అమెరికా (USA)
2. స్పష్టమైన రెండు పార్టీల పద్ధతి. ఉదా : బ్రిటన్, ఆస్ట్రేలియా, పశ్చిమజర్మనీ
3. క్రియాశీలమైన అనేక పార్టీల పద్ధతి. ఉదా : నార్వే, స్వీడన్
4. అస్థిరమైన అనేక పార్టీల పద్ధతి. ఉదా : ఇటలీ, ఫ్రాన్స్
5. ప్రభావశాలి పార్టీ పద్ధతులు. ఉదా : భారతదేశం, మలయా
6. సర్వాధికారయుతమైన ఒక్క పార్టీ పద్ధతి. ఉదా : నాజీ జర్మనీ, సోవియట్ రష్యా
7. శక్తివంతమైన ఒక్క పార్టీ పద్ధతి.

1. **అస్పష్టమైన రెండు పార్టీల పద్ధతి (Indistinct Two Party System) :** ఈ పద్ధతిలో ప్రజాసమూహం (Mass) గల పార్టీలు వుండవు. పార్టీలకు భావాత్మక ఆదర్శాలు కూడా గొప్పగా వుండవు. పార్టీ వ్యవస్థయైనా క్రమబద్ధంగా వుండదు. పార్టీ వికేంద్రీకరణ పద్ధతిపై పనిచేస్తుంది. దీనితో రెండు పార్టీలు కేవలం ఎన్నికల్లో ఓట్లు సంపాదించడమే ఒక లక్ష్యంగా వుంటుంది.

2. **స్పష్టమైన రెండు పార్టీల పద్ధతి (Distinct Two Party System) :** ఈ పద్ధతిలో పార్టీలు వర్గ ప్రాతికపదికగా ఏర్పడి, కేంద్రీకృత వ్యవస్థ వుండడం.

3. **క్రియాశీలమైన అనేక పార్టీల పద్ధతి (Working Multi Party System) :** ఈ పద్ధతిలో రెండు కంటే ఎక్కువ పార్టీలు వుంటాయి. అయితే ఈ పార్టీలన్నీ రెండు పార్టీల పద్ధతిలో వలె యించుమించు ఒకే తరహాలో పనిచేస్తుంటాయి. ఉదాహరణకు నార్వే, స్వీడన్‌లో కన్సర్వేటివ్‌లు, కృషికారులు, క్రిస్టియన్ పార్టీలు దక్షిణపంథా దిశకు ఆవర్తితమై సోషల్ డెమోక్రటిక్ పార్టీలను వ్యతిరేకిస్తాయి.

4. **అస్థిరమైన అనేక పార్టీల పద్ధతి (Unstable Multi-Party System) :** ఈ పద్ధతిలో రాజకీయ పార్టీలో ఏ ఒక్కటి సుస్థిర ప్రభుత్వాన్ని ప్రజలకు యివ్వలేదు. ఏ ఒక్క పార్టీకి మెజారిటీ లభించని కారణం చేత సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాటై పేకమేడలవలె కుప్పకూలిపోతుంటాయి. ఐదో రిపబ్లిక్ రాజ్యాంగం అమలు జరిగేవరకు ఫ్రాన్సు పరిస్థితి

ఇలానే వుండింది. నేటికి గూడా ఇటలీలో సుస్థిర ప్రభుత్వాలు రాజాలకపోతున్నవి. చిన్న దేశమైన గ్రీసులో గూడా యిదే పరిస్థితి.

5. ప్రభావశాలి పార్టీ పద్ధతి (Dominant Party System) : అనేక పార్టీలు వున్నప్పటికీ, ఒక పార్టీ అన్నిటికన్నా ఎక్కువ ప్రభావశాలియైన ప్రభుత్వాధికారాన్ని కైవసం చేసుకొని వాటి ఉనికిని నామమాత్రం చేయడం జరిగితే అది ప్రభావశాలి పార్టీ పద్ధతి అనడం జరుగుతుంది. నవంబర్ 1989లో కాంగ్రెస్ పార్టీ నుంచి నేషనల్ ఫ్రంట్ పార్టీ ప్రభుత్వ అధికారాన్ని కైవసం చేసుకొనేవరకు మనదేశంలో ఈ పద్ధతి ప్రస్ఫూటంగా ఉండేదని రాజనీతిశాస్త్ర పండితుల అభిప్రాయం. అయితే నవంబర్ 1989 ఎన్నికల తరువాత పద్ధతి మారిపోయింది.

6. సర్వాధికారయుతమైన ఒక్క పార్టీ పద్ధతి (Totalitarian One Party System) : ఈ పద్ధతిలో సర్వాధికారాలు పార్టీ చేతుల్లో ఉంటాయి. అది సమాజం వ్యక్తికి సంబంధించిన సాంఘిక, ఆర్థిక, రాజకీయ విషయాలపై అధికారం చూపుతుంది. రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలంలో ఐరోపా ఖండంలో వెలసిన ఫాసిస్టు పార్టీ ఈ కోవకు చెందుతుంది. సోవియట్ రష్యాలో కూడా మైఖేల్ గోర్బచేవ్ స్వేచ్ఛా సమాజం (Glassnost) సమాజ పునర్నిర్మాణం (Perestraika) నినాదం లేవనెత్తక పూర్వం కమ్యూనిస్టు పార్టీకి ఈ విధంగానే సర్వాధికారాలుండేవని తెలిసింది.

7. శక్తివంతమైన ఒక్క పార్టీ పద్ధతి (Powerful One Party System) : కొన్ని ఒక్క పార్టీ పద్ధతి అమల్లో గల రాజ్యాల్లో అధికారంలో వున్న పార్టీ నియంతృత్వ ధోరణులను అవలంబించి యితర పార్టీలను తలెత్తనీయదు. ఈజిప్టులో సోషలిస్టు యూనియన్ పార్టీ వేరే పార్టీలన్నింటిని నిషేధించింది. కెన్యాలో కెన్యా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ అధికారంలో వుండి అక్టోబరు పద్ధతి గల పాలనను నిర్వహించి కాలధర్మం పొందిన జనరల్ ఫ్రాంకో ఫలాంజ్ పార్టీని మినహా యితర పార్టీలను ఆదరించలేదు.

## 8.6 నైల్ ఎమాక్ డోనాల్డ్ రాజకీయ వ్యవస్థ :

రాజకీయ వ్యవస్థలను (ఎ) సిద్ధాంత ప్రాతిపదిక గల పార్టీలు (Doctrine based Parties), (బి) ప్రత్యేక సిద్ధాంతం లేని పార్టీలు (Non-doctrinal Parties) అని రెండు విభజించారు. వీటిలో మొదటిరకం పార్టీలలో నాయకులు కొన్ని సూత్రాలు, నమ్మకాల ఆధారంగా పనిచేస్తారు. సోషలిస్టు పార్టీలు ఈ కోవకు చెందుతాయని ఇతడంటాడు. వర్గవైరుధ్యాలు, సమ్మోహనాశక్తి గల నాయకత్వం (Charismatic Leadership) మత సంస్థలు మొదలైనవి. సిద్ధాంతం లేని పార్టీలకు ప్రాతిపదికలవుతాయి. రెండో ప్రపంచయుద్ధానంతరం పశ్చిమ ఐరోపాలో రాజకీయ పార్టీలు సిద్ధాంతపరమైన నునిశితత్వాన్ని పోగొట్టుకున్నాయని క్రమంగా సమాజంలో వివిధ వర్గాలు ప్రయోజనాలు ప్రకటితం చేసి, సాధించగోరే మధ్యవర్తులుగా రూపొందాయని పరిశీలకులంటారు.

## 8.7 ఆల్మండ్ - పార్టీ వ్యవస్థ :


దీనిని నాలుగు విధాలుగా వివరించాడు (1) అధికారవాద పార్టీ వ్యవస్థలు (Authoritarian Party System) (2) ప్రాబల్య, అనధికార పార్టీ వ్యవస్థలు (Dominant, non-authoritarian party system) (3) పోటీయుత ద్విపార్టీ వ్యవస్థలు (Competitive two-party system) (4) పోటీయుత బహు పార్టీ వ్యవస్థలు (Competitive multi-party systems).

అధికార పార్టీ వ్యవస్థలలో సభ్యుల కోర్కెలు, అభ్యర్థనలు పార్టీ నిర్మితుల ద్వారా మాత్రమే ప్రసారమవుతాయి. ప్రాబల్య, అనధికార వ్యవస్థలలో పార్టీ అధికార వాదన్ననుసరించకపోయినప్పటికి హెచ్చుస్థాయి ప్రాబల్యముంటుంది. ఇటువంటి పార్టీ వ్యవస్థలు మూడో ప్రపంచదేశాలలో ఎక్కువగా వున్నాయి. (ప్రస్తుతం వర్ధమాన దేశాలు). ఈ దేశాలలో బలమైన పార్టీలు జాతీయోద్యమాలు నడిపిన సంఘటనలు కూడా వున్నాయి. భారతదేశంలో కాంగ్రెస్ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర వహించడమే కాకుండా స్వాతంత్ర్యము సిద్ధించిన తరువాత కూడా ప్రభుత్వాన్ని ఏర్పరచి పరిపాలన కొనసాగిస్తుంది. పోటీయుత ద్విపార్టీ వ్యవస్థలలో సజాతీయ, లౌకిక, యిచ్చిపుచ్చుకొనే ధోరణి గల రాజకీయ సంస్కృతి వుంటుంది. అంతేకాకుండా స్వేచ్ఛాయుత స్వయం ప్రతిపత్తి గల ప్రయోజక వర్గాలుంటాయి. (Autonomuos Associational Interest Groups) ఇక పోటీయుత బహుళపార్టీ వ్యవస్థలలో విఘటన (Fragmentation) వైరుధ్యం కనిపిస్తాయి.

## 8.8 పార్టీ వ్యవస్థలు - సార్టోరీ వర్గీకరణ :

**పార్టీ వ్యవస్థలు - సార్టోరీ వర్గీకరణ**

**(Party Systems - Sartori's Classification)**




## 8.9 వివిధ దేశాలలో పార్టీ వ్యవస్థలు :

ప్రపంచంలోని వివిధ దేశాలలో రకాలైన పార్టీ పద్ధతులు అమలులో వున్నాయి. కొన్నిటి గురించి ఈ క్రింద వివరించడం జరిగింది.

**8.9.1 బ్రిటన్‌లో పార్టీ వ్యవస్థ :** బ్రిటన్‌లో పార్టీ వ్యవస్థను కూడా ద్విపార్టీ వ్యవస్థగా పరిగణించవచ్చు. ప్రపంచంలో అత్యంత సిరత్వం కలిగిన బాధ్యతాయుతమైన పార్టీ వ్యవస్థ బ్రిటన్‌లోని ద్విపార్టీ వ్యవస్థ అని చెప్పడమైంది. ఈ దేశంలో ముఖ్యమైన

రెండు పార్టీలు కన్సర్వేటివ్ పార్టీ(Conservative Party), లేబర్ పార్టీ (Labour Party) ఇవి కాక లిబరల్ పార్టీ స్కాటిష్ వెల్ష్ నేషనల్ పార్టీ (Scottish Welsh National Party). The Marxis Left, The National Front మొదలైన పార్టీలు ఈ దేశంలో వున్నాయి. బ్రిటన్‌లో వ్యాపారస్తులు, వ్యవసాయదారులకు, కన్సర్వేటివ్ పార్టీకి దగ్గర సంబంధాలున్నాయి. ఈ సంబంధాలు ఈ సంబంధిత వృత్తులకు చెందిన పార్లమెంటు సభ్యుల ద్వారా ఏర్పడతాయి. లేబర్ పార్టీ ట్రేడ్ యూనియన్ ఉద్యమ ఫలితంగా ఆవిర్భవించింది. ఈ కారణాల వల్ల ట్రేడ్ యూనియన్‌లతో ఈ పార్టీ సన్నిహిత సంబంధాలు కలిగివుంటుంది.

బ్రిటన్‌లోని పార్టీ వ్యవస్థను గురించి రాస్తూ George Breckenridge 1988లో అంటాడు. "The British party systems is in a state of flux" పునర్నిర్మితమైన Liberal party, Social Democratic Alliance కూడా కన్సర్వేటివ్, లేబర్ పార్టీల ఆధిక్యతను సవాలు చేస్తాయి. ఈ పరిస్థితి 70లలోనూ 80లలోనూ కూడా కన్పిస్తుంది. ఈ కారణాల వల్ల ద్విపార్టీ వ్యవస్థ కొంత ఒత్తిడిని ఎదుర్కొంది. 1980లో చివరకు కన్సర్వేటివ్ పార్టీకి సంఖ్యాబలం వున్నప్పటికి యితర పార్టీల నుంచి ప్రతిఘటనను ఎదుర్కోవలసి వచ్చింది. 1897లో Social Democratic Alliance విఫలం కావటంతో ద్విపార్టీ వ్యవస్థ తిరిగి కొంత బలం పొందిందని చెప్పవచ్చు.

స్థూలంగా చెప్పాలంటే మొదటి ప్రపంచ యుద్ధానికి ముందు పార్టీ వ్యవస్థ ఈ దేశంలో మతపరమైన విధేయత ప్రాతిపదికగా వుండేది. అయితే లేబర్ పార్టీ అవతరణ కాలంలో (1920) వర్గం ప్రాతిపదికగా నిర్ణయానికి అవకాశమేర్పడింది. ఈ విధమైన వ్యవస్థ కూడా ఒడిదుడుకులను ఎదుర్కోవటంలో మూడో పార్టీ సముచిత స్థానం పొందటం మొదలైంది.

**8.9.2 అమెరికాలో పార్టీ వ్యవస్థ :** రాజకీయ పార్టీలు వ్యవస్థ మనుగడకు ప్రతిబంధకాలేయని సమైక్యతకు అంతరాయం కలిగిస్తాయని మొదట్లో అమెరికా రాజకీయ నాయకులు నమ్మారు. 1796 సెప్టెంబరు నెలలో దేశప్రజలనుద్దేశించి చేసిన ప్రకటనలో అమెరికన్ రిపబ్లిక్ "Baseful effects of the spirit of the party" వల్ల నష్టాన్ని ఎదుర్కోవలసి వస్తుందని అంటారు. ఇదే విధమైన అభిప్రాయాన్ని జెఫర్సన్, మాడిసన్ వంటి నాయకులు వ్యక్తం చేశారు. అయినప్పటికి అమెరికా రాజకీయ జీవనంలో రాజకీయ పార్టీలు చోటుచేసుకోవడం తప్పనిసరైంది. 1790లో అమెరికా కాంగ్రెస్‌లో హామిల్టన్ ప్రవేశపెట్టిన ఆర్థిక కార్యక్రమం (Economic Programme) విషయంలో సభ్యుల మధ్య బేధాభిప్రాయాలు తలెత్తాయి. దీనిలో జెఫర్సన్ వర్గీయులు అని కాంగ్రెస్ సభ్యులు రెండు భాగాలుగా చీలిపోయారు. తరువాత కాలంలో దేశ, విదేశ విషయాలపై సభ్యుల మధ్య బేధాభిప్రాయాలు కొనసాగాయి. ఈ బేధాలు రిపబ్లికన్ పార్టీ, డెమోక్రటిక్ పార్టీల అవతరణకు దారితీసాయి. పెట్టుబడిదారీ విధానం సమర్ధించడం సమస్య ప్రాతిపదికపై రాజకీయాలు, వెసులుబాటలో కూడిన క్రమశిక్షణ ఈ వ్యవస్థ ముఖ్య లక్షణాలు. ఎన్నికలు నియమిత కాలంలో నిర్వహిస్తూ ప్రజాస్వామ్య పద్ధతుల ప్రయోగాలను భారతదేశం చేస్తోంది. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం. స్థూలంగా చెప్పాలంటే భారతదేశంలో [illegible]కంగా విస్తృత ప్రాతిపదిక గల పార్టీలు వున్నాయి. పార్టీల ఆవిర్భావం ఈ దేశంలో క్రమానుగతంగా జరిగింది. అంటే మొదట వర్గాలు లేదా చీలికలు ఏర్పడి క్రమంగా అవి రాజకీయ పార్టీల స్వరూపం సంతరించుకొంటున్నాయి. చీలికలు, ఉపచీలికలు కలిగిన పార్టీలకు ముఖ్య ఉదాహరణ కాంగ్రెస్ పార్టీ. ఇక కమ్యూనిస్టు పార్టీల విషయానికి వస్తే వీటిలో CPI, CPI(M), CPI(ML) ఇవి కాక నక్సలైట్ల చీలికలు వున్నాయి. జనతాపార్టీ ప్రభుత్వం తొలగిన తరువాత నాయకత్వ ప్రాతిపదికపై భారత రాజకీయాలలో అనేక పార్టీలు ఏర్పడ్డాయి.

పై విషయాలను బట్టి భారతదేశంలో బహుళపార్టీ వ్యవస్థ వుందని స్పష్టం అవుతుంది. కాంగ్రెస్ ఆధిపత్యం వైఖరి దీనికి ఒక కారణమని కొందరు విమర్శకులు భావిస్తారు.

భారత రాజకీయ పార్టీలను అధ్యయనం చేసిన మేధావుల అభిప్రాయంలో కేంద్రీకృత ధోరణి, అధికారయుత నిర్మితి

ఏర్పాటు పార్టీ వ్యవస్థలో కనిపిస్తుంది. అంతేగాక కాంగ్రెస్, యితర పార్టీలలో చీలికల ఏర్పాటు ధోరణి వుంది. దీని ఫలితంగా రాజకీయ వివాదాలు విస్తృతం అవుతాయి. భవిష్యత్తులో వ్యవస్థ తీవ్ర పరీక్షను ఎదుర్కోవలసి వస్తుంది.

1967-69 మధ్య కాలంలో రాజకీయ పార్టీల అనుభవాలు తమ వైఖరిలో తగిన మార్పులు చేసుకోవలసిన అవసరాన్ని సూచించాయి. 1967 నుంచి కాంగ్రెస్‌లో అసంతృప్తి, వర్గీయులు పార్టీ నుంచి వైదొలగడం మొదలుపెట్టారు. తరువాత కాలంలో పార్టీలో సంయోజన ప్రయత్నాలు (Attempts for cohesion) జరిగాయి. కాంగ్రెస్‌కి లభిస్తున్న ఓటర్ల మద్దతు తగినంతగా లేదని, ఈ కారణం చేత స్థిరమైన రాజకీయ శక్తిగా వ్యవహరించడానికి మరింత కృషి చేయవలసి వుంటుందని కాంగ్రెస్ నాయకులు గ్రహించారు.

అనేక పార్టీలు, చాలా కాలం ఒకే పార్టీ ప్రాబల్యం, బలహీనమైన ప్రతిపక్షాలు కమ్యూనల్ ప్రాతిపదికపై కొన్ని పార్టీల ఆవిర్భావం, పార్టీ మార్పిడి ధోరణి, భారత రాజకీయ పార్టీ వ్యవస్థ ముఖ్య లక్షణాలు. పార్టీలలో కులం ప్రభావం కూడా గణనీయంగా వుండడం మరొక లక్షణం.

**8.9.5 అభివృద్ధి చెందుతున్న దేశాలలో రాజకీయ పార్టీ వ్యవస్థ :** వర్ధమాన దేశాలలో రాజకీయ పార్టీలు వివిధ దశలలో అభివృద్ధి చెందాయి. దేశాలనే మూడో ప్రపంచ దేశాలుగా కూడా పేర్కొంటాయి. ఈ దేశాల్లోని రాజకీయ పార్టీలను అధ్యయనం చేసిన రాజనీతి శాస్త్రజ్ఞులు, పశ్చిమ రాజ్యాలలో వున్న పార్టీలను యివి పోలి వుంటాయని (స్వరూపం, విధులలోను) పోటీయుత బహుళపార్టీ వ్యవస్థలు ఈ దేశాలలో వుంటాయని భావించారు. కాని (Tropical Africa)లో బహుళపార్టీ వ్యవస్థలకు బదులుగా ఏకపక్ష వ్యవస్థలు చోటుచేసుకున్నాయి. ఇవి జాతి సమైక్యతకు, సమగ్రతకు సాధనాలుగా పరిగణించడమైనది. అందువల్ల రాజకీయాభివృద్ధికి బదులుగా రాజకీయ క్షీణత ఈ రాజ్యాలలో ఏర్పడిందని Samuel P. Hantignton వ్యాఖ్యానించారు. అధికారం ఏర్పాటుకు సహాయకారిగా వుండే ఒక ఆధునిక సంఘం (Modern organisation) పార్టీ అని యితని భావం. అయితే ఏకపక్ష వ్యవస్థలు స్థిరత్వానికి దోహదం చేయలేకపోయాయి. ఉదా : 1966లో ఘనాలో పీపుల్స్ పార్టీ అధికారాన్ని ఒక సైనిక తిరుగుబాటు కూలబడింది. బ్రెజిల్‌లో 1964లోను, చిలీలో 1974లోను, ఉరుగ్వేలో 1973లోను యిటువంటి సంఘటనలు జరిగాయి. ఆసియా ఖండంలో కూడా పాకిస్తాన్‌లో 1958, 1977లోను, బర్మాలో 1962లోను, ఇండోనేషియా 1965లోను, ఫిలిప్పీన్స్‌లో 1972లోను సైనిక తిరుగుబాట్లు జరగడం వల్ల అధికారపార్టీ పరిపాలన తొలగింది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో పార్టీల సిద్ధాంతాలు ఆధునికమైనవైనా ఆచరణ పద్ధతులు, సంస్థాగత విషయాలు సంప్రదాయబద్ధమైనవి విమర్శించుకుంటారు. అయితే పరిస్థితులను బట్టి ఆధునిక, సంప్రదాయాల మిశ్రమ లక్షణాలను కలిగివుండడం అసమంజసం కాదని చెప్పవచ్చు.

అలీన దేశాలలో చాలాకాలం కొనసాగిన పార్టీలు కూడా లైబీరియాలో True whigs అనే పార్టీ 1878 నుంచి 1980 వరకు అధికారంలో కొనసాగింది. 1885లో స్థాపించబడిన భారత జాతీయ కాంగ్రెస్ నేటి వరకు ఒక బలమైన పార్టీగా భారతదేశంలో వ్యవహరిస్తోంది. మలేషియాలోని యునైటెడ్ పార్టీల ప్రాముఖ్యం పెరిగింది. తిరుగుబాటుని సంస్థాగతం చేసే విధంగా క్యూబాలోని కమ్యూనిస్టు పార్టీ మార్పు చెందింది. బ్రెజిల్ Movement Democratic Bragileiro i.e. Brazilian Democratic Movement ఒక బలహీనమైన ప్రతిపక్షంగా వుండేది. ఇది నేడు ప్రజాస్వామ్య పరిరక్షణ ఆశయంగా ప్రాధాన్యతను పెంచుతుంది. ఇరాక్‌లోని Bath పార్టీ 1968 నుంచి నాటకీయ ఫక్కీలో అభివృద్ధి సాధించడం మొదలుపెట్టింది. నియంత్రణా సాధనంగాను సంస్థాగతంగాను ఒకే నాయకుని ఆధీనంలో ఈ పార్టీ అభివృద్ధి చెందింది. జమైకాలో 1970 నుంచి Peoples National Party, Jamica Labour Party స్థానిక వ్యవస్థీకరణ విషయంలోను, అంతర్గత ప్రజాస్వామ్యంలోను బలం పుంజుకొన్నాయి.

ఈ దేశాలలోని సంస్థాగత కేంద్రీకరణ విషయంలో బేధాలు కలిగివున్నాయి. అధికార నాయకత్వంలో కేంద్రీకృతమైనప్పటికి పోషకత్వ ధోరణి (Patronage) ఉంటోంది. కనుక వికేంద్రీకరణ కూడా కొంత మేరకు కనిపిస్తుంది. రాజకీయ పార్టీలు సిద్ధాంతపరమైన, భౌతిక సంబంధమైన ప్రేరేపణలు లేదా ప్రోత్సాహాలు (Inducements) యివ్వలేకపోతున్నాయన్న తీవ్ర విమర్శ వుంది. అంతేకాకుండా పార్టీల కార్యక్రమాల నిర్వహణకు తగిన వనరులు లేకపోవడం ఈ దేశాల నాయకులు ఎదుర్కొంటున్న నిరంతర సమస్య (Parential Problem) ఇక అధికార పార్టీకి, ప్రభుత్వోద్యోగులకు మధ్య సరిహద్దు చాల అస్పష్టం. (Extremely hazy) Vicky Randall అభిప్రాయం. సాధారణంగా ఈ దేశాలలోని పార్టీ కేంద్రీకృత నాయకత్వం కలిగినవి. ఎన్నికల ప్రచారానికి తన సంస్థ సభ్యులకు మారుగా సాధారణంగా ఈ దేశాలలోని పార్టీలు ప్రత్యేక సంఘాల సభ్యులను పంపడం గమనించవచ్చు. ఉదా : స్త్రీలు, యువకులు Malsys National Organization, శ్రీలంకలోని United National Party, కెన్యాలో (Kenya Africa National Union), టాంజేనియాలో Chama Cha Mapinduzi, జాంబియాలో United National Independence Party ఉదాహరణలు.

సైనిక తిరుగుబాట్ల ద్వారా పదవీచ్యుతి పొందిన పార్టీలు తిరిగి అధికారములోకి వచ్చిన సంఘటనలు కనిపిస్తాయి. 1970లో ఘనా, నైజీరియాలోను, లిబియాలో 1984లోను, టర్కీలో 1983లోను, సూడాన్‌లో 1986లోను, బంగ్లాదేశ్ 1985లోను ఈ విధంగా జరిగింది. ఈ విషయాలను బట్టి రాజకీయ పార్టీలు వర్థమాన దేశాలలో పాత్ర వహిస్తున్నాయని తెలుస్తుంది.

మూడవ ప్రపంచ దేశాలలో రాజకీయ పార్టీలను గురించి Vicky Randall సంపాదకత్వంలో ప్రచురించిన పరిశోధన వ్యాసాల సంపుటిలో కొన్ని ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి. ఉదా : క్యూబాలోని కమ్యూనిస్టు పార్టీ అత్యంత క్రమశిక్షణతో కూడినది. అంతేకాకుండా వ్యవస్థీకరణలో స్థిరత్వం, సమీకరణ శక్తి కలిగివుంది. దీనికి భిన్నంగా రాజకీయాలలో ప్రముఖ పాత్ర వహించే, కొంత తక్కువ కేంద్రీకృత లక్షణాలున్న, పోషకత్వం ఆధారంగా ఏర్పడిన (Patronage based) భారతదేశంలోని కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ విషయంలో కొంత వెసులుబాటు కనిపిస్తుంది. మనాలో పార్టీ వ్యవస్థ పతనావ్యవస్థలో వున్నదని చెప్పవచ్చు. క్యూబా, బ్రెజిల్, ఇరాక్‌లలో ఈ దశాబ్దిలో రాజకీయ విద్యార్థులు, రైతులు కార్మిక సంఘాల సభ్యులు మొదలైనవారిని ప్రచారంలో వినియోగించుకోవడం జరుగుతుంది.

## 8.10 సారాంశం :

ఆధునిక కాలంలో రాజకీయ పార్టీలు 18వ శతాబ్దపు చివరి దశలో ఆవిర్భవించినాయని చెప్పవచ్చు. ప్రాతినిధ్య సంస్థల ఏర్పాటు, ఓటుహక్కు విస్తరణ ఫలితంగా అమెరికా, ఐరోపా ఖండాలలో రాజకీయ పార్టీలు రూపుదిద్దుకోవడం మొదలుపెట్టాయి. దీనికి ముందు కాలంలో ప్రపంచ దేశాలలో ట్రెండ్స్ ఆఫ్ ఒపీనియాన్ (Trends of Opinion), పాపులర్ క్లబ్స్ (Popular Clubs), ఫిలాసఫికల్ సొసైటీలు (Philosophical Societies) మొదలగునవి వుండేవి. అంటే వివిధ దృక్కోణాల నుంచి దృక్పథాలు ప్రస్ఫుటం అయ్యేవి కాని రాజకీయ పార్టీలు అనే ప్రత్యేక నిర్మితులు లేవు.

రాజకీయ పార్టీల పాత్ర విశ్వజనీనమైనది. పార్టీ రహిత రాజకీయాలను మనం ఊహించజాలము. సాంప్రదాయక దేశాలైన సౌదీ అరేబియా, థాయ్‌లాండ్ మినహా ప్రపంచంలోని దేశాలలో ఏకపార్టీ, ద్విపార్టీ లేదా బహుళ పార్టీలలో ఏదో ఒకటి తప్పక వుంటుంది. వీటిలో కొన్ని జాతీయ రాజకీయ పార్టీలుగా మనుగడ సాగిస్తుండగా మరికొన్ని ప్రాంతీయ పార్టీలుగా చురుకైన పాత్రను నిర్వహిస్తున్నాయి.

రాజకీయ పార్టీలను వర్గీకరించడానికి రాజనీతిశాస్త్రజ్ఞులు అనేక రకాలైన ప్రయత్నాలను చేశారు. సంఖ్య సిద్ధాంతము, నాయకత్వం, విధాన గమనం మొదలైన విషయాల ఆధారంగా ఈ వర్గీకరణ చేయడం జరిగింది.

ఆధునిక రాజ్యాలలో ప్రాబల్యం పొందిన పార్టీల సంఖ్య ఆధారంగా పార్టీ వ్యవస్థని మూడు రకాలుగా రాజనీతి శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు. అవి ఏకపార్టీ వ్యవస్థలు (Single Party System), ద్విపక్ష పార్టీ వ్యవస్థలు (Bi-Party System), బహుళ పార్టీ వ్యవస్థలు (Multiple Party System) అను మూడు తరగతులుగా రాజనీతి శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు.

## 8.11 మాదిరి ప్రశ్నలు :

ఈ క్రింది ప్రశ్నలకు వ్యాసరూపంలో సమాధానాలను వ్రాయండి.

1. రాజకీయ పార్టీలంటే ఏమిటి ? వాటి విధులను వివరించండి.
2. రాజకీయ పార్టీ వ్యవస్థలలోని బేధాలను పరిశీలించండి.
3. భారతదేశంలోని రాజకీయ పార్టీల వ్యవస్థలను చర్చించండి.

### లఘుప్రశ్నలు :

1. ద్విపార్టీ వ్యవస్థ
2. అమెరికాలో పార్టీ వ్యవస్థ
3. ఫ్రాన్సులో పార్టీ వ్యవస్థ
4. అభివృద్ధి చెందుతున్న దేశాలలో పార్టీ వ్యవస్థలు

## 8.12 చదువదగిన గ్రంథాలు :


1. జె.సి. జొహారి - కంపారిటివ్ పాలిటిక్స్
2. యస్.ఆర్. మహేశ్వరి - కంపారిటివ్ పాలిటిక్స్ అండ్ గవర్నమెంట్
3. సార్టోరీ - పార్టీస్ అండ్ పార్టీ సిస్టమ్
4. అల్మండ్ అండ్ పొవెల్ - కంపారిటివ్ పాలిటిక్స్
5. డి. సూరప్ నాయుడు & కె రామచంద్రమూర్తి - తులనాత్మక రాజకీయాలు


- డాక్టర్ కె. రామచంద్రమూర్తి

పాఠం - 9

# ప్రభావ వర్గాలు
# Pressure Groups

**9.0 లక్ష్యం:**

అధునిక రాజకీయ వ్యవస్థలలో ,సమూహాలు, ప్రభావవర్గాలు లేక ప్రయోజనవర్గాలు చాలా ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. ప్రజాస్వామిక ప్రభుత్వవ్యవస్థలకు అలంబనమైన ఈ రాజకీయ వ్యవస్థలలో వ్యక్తికి, ప్రభుత్వానికి మధ్య సంబంధాన్ని నెలకొల్పటంలో ఇవి చాలా ప్రముఖపాత్రను వహిస్తున్నాయి. ఈ కారణంగానే తులనాత్మక రాజకీయాల అధ్యయనంలో సమూహాలు, ప్రభావవర్గాల వ్యవహారశైలిని, వాటి ప్రభావాన్ని పరిశీలించటం చాలా ఆసక్తిదాయకమైన, ప్రయోజనకరమైన అంశంగా మారిపోయింది. 'సమూహాలు', 'ప్రభావవర్గాలు' అంటే ఏమిటి? వాటి ముఖ్యలక్షణాలను, విభిన్న ప్రభావవర్గాలను, అవి ప్రభుత్వవిధానాలను ఏవిధంగా ప్రభావితం చేస్తున్నది మొదలైన విషయాలను గురించి చర్చించటం ఈ పాఠం యొక్క లక్ష్యం.

**విషయ సూచిక:**


9.1 సమూహ సిద్ధాంతం - పరిచయం

9.2 సమూహం-అర్థవివరణ

9.3 సమూహం-ముఖ్యలక్షణాలు, విధులు

9.4 సమూహ సిద్ధాంతం-సమీక్ష

- 9.4.1 సమూహ సిద్ధాంతం-ప్రాముఖ్యత
- 9.4.2 సమూహ సిద్ధాంతం-లోపాలు

9.5 ప్రభావవర్గాలు-పరిచయం

9.6 ప్రభావవర్గాలు-అర్థవివరణ

9.7 ప్రభావవర్గాలు-ముఖ్యలక్షణాలు

9.8 ప్రభావవర్గాలు-విధులు

9.9 ప్రభావవర్గాలు-వర్గీకరణ

- 9.9.1 సంస్థాగత ప్రభావవర్గాలు
- 9.9.2 వ్యవస్థాపరం కానటువంటి ప్రయోజనవర్గాలు
- 9.9.3 వ్యవస్థాపరమైన ప్రయోజన వర్గాలు
- 9.9.4 అనామిక ప్రభావవర్గాలు

9.10 ప్రభావవర్గాలు-కార్యాచరణ పద్ధతులు

- 9.10.1 లాబీయింగ్
- 9.10.2 సమ్మె
- 9.10.3 బంద్
- 9.10.4 ఘెరావో

9.11 ముగింపు

9.12 సారాంశం

9.13 నమూనా ప్రశ్నలు

9.14 చదువదగిన గ్రంథాలు

## 9.1 సమూహ సిద్ధాంతం-పరిచయం:

సమాజంలోని వివిధ సమూహాల పరస్పర చర్యలే రాజకీయాలలో కీలకమైన అంశమని సమూహసిద్ధాంతం చెబుతుంది ప్రభుత్వాన్ని ప్రభావితం చేయటానికి గ్రూపుల మధ్య జరిగే పోరాటాలే రాజకీయాలు. ఒకే రకమైన ప్రయోజనాలు గల వ్యక్తులు లాంఛనంగా గాని, లాంఛనేతరంగా కాని సమైక్యం కావటం ద్వారా సమూహాలుగా ఏర్పడతారు. ఈ సమూహాలు తమ అభిప్రాయాలను, డిమాండ్లను వ్యక్తం చేస్తూ వాటి సాఫల్యతకు ప్రభుత్వంపై ఒత్తిడి కలుగజేస్తాయి. ఈ విధంగా సమూహాలు ప్రభుత్వ సంస్థలపై తమ ప్రభావాన్ని చూపినప్పుడే వాటిని రాజకీయ సమూహాలుగా పరిగణిస్తారు. వ్యక్తులు సమూహంలో సభ్యులుగా ఉన్నపుడే రాజకీయాల్లో గుర్తింపును పొంది, చలామణి అవుతారు. సమూహం అనేది ప్రభుత్వానికి, వ్యక్తికి మధ్య సంధానకర్తగా వ్యవహరిస్తుంది.

శ్రేష్ఠ సిద్ధాంతంలో అసంతృప్తి చెందిన రాజనీతి శాస్త్రజ్ఞులు బహుత్వ నమూనా స్వరూపం గల సమూహాల వైపు తమ దృష్టిని సారించినారు. శక్తి ఒకే వర్గంలో కేంద్రీకరింపబడి యుండే బదులు శక్తి సాధనకు పరస్పరం పోటీపడే సమూహాల యందు ఉంటుందనేది సమూహ సిద్ధాంతం యొక్క మూలము. ఈ సిద్ధాంతం 20వ శతాబ్దం తొలిదశలో ప్రారంభమైనదని చెప్పవచ్చు. సమాజానికి సమూహ సిద్ధాంతం మూలస్తంభం వంటిదన్న వాదనను జాన్ ఫిగ్గిస్ (John Figgis), మెయిట్‌లాండ్ (Mait land), జి.డి.హెచ్.కోలే (G.D.H.Cole) వంటి బహుత్వ సిద్ధాంతవాదుల రచనలనుండి గ్రహించవచ్చు. ఒక వైపు లాక్, బెంథామ్‌ల ఉదారవాదం, మరొకవైపు టి.హెచ్.గ్రీన్, బొసాంకెల ఆదర్శసామ్యవాదంలకు ప్రతిస్పందనగా బహుత్వ సిద్ధాంతవాదులు నమూనా సిద్ధాంతాన్ని ప్రతిపాదించినారు. వీరు సమాజంలో వ్యక్తికి బదులు సమూహాన్ని ప్రాతిపదికగా ఎంచుకోవటం జరిగింది.

నేటి సమూహ సిద్ధాంతానికి మూలం ఆర్థర్ బెంట్లీ (Arthur Bentley) 1908లో రచించిన 'The Process of Government' అనే గ్రంథంలో కన్పడుతుంది. ఆ తరువాత 1950, 1960 దశకాలలో ట్రూమన్, రాబర్ట్ ఎ.డాల్, గ్రంట్ (Grant), లోవి (Lowi) మొదలైన రచయితలు సమూనా సిద్ధాంతాన్ని రాజకీయాల అధ్యయనానికి ప్రాతిపదికగా సమర్థించినారు. అందువలన సమూహ సిద్ధాంతం బహుళ ప్రాచుర్యంలోనికి వచ్చింది.

## 9.2 సమూహం - అర్థవివరణ:

సామాన్య పరిభాషలో 'సమూహం' అంటే కొంతమంది వ్యక్తుల సముదాయం. దానిని దృష్టిలో పెట్టుకొనే హెరాల్డ్ లాస్వెల్ మరియు అబ్రహాం కప్లాన్‌లు సమూహం అంటే "వ్యవస్థీకృతమైన వ్యక్తుల సమ్మేళనం"గా పేర్కొన్నాడు. అయితే సమూహ సిద్ధాంతం ప్రకారం 'సమూహం' అనే మాటకు అర్థం చేప్పేటప్పుడు వ్యక్తుల కంటే క్రియకు ఎక్కువ ప్రాధాన్యం యిస్తుంది. సమూహ సిద్ధాంతానికి ఆద్యుడైన ఆర్థర్ బెంట్లీ అభిప్రాయంలో సమూహాన్ని భౌతిక సముదాయం (Physical Mass) గా కాకుండా చర్యల సముదాయం (Mass of Activity) గా పరిగణించాలి. చర్యల సముదాయంగా వ్యవహరించే ప్రతి సమూహానికి కొన్ని ప్రయోజనాలుంటాయి. సాధారణంగా ఒకేరకమైన సామాన్య ప్రయోజనాలు గల వ్యక్తులు ఒక సమూహంగా ఏర్పడి తమ ప్రయోజనాలను సాధించుకోవటానికి ప్రయత్నిస్తారు. ఒకే వ్యక్తి వివిధ పమూహాలలో సభ్యుడు కావచ్చు. సమాజం అనేది అనేక సమూహాలతో కూడి ఉంటుంది. వీటి మధ్య పరస్పర సంబంధాలుంటాయి. సామాన్య ప్రయోజనాలు వ్యక్తులను ఒకటిగా చేసి సమూహ వ్యవస్థీకరణకు తోడ్పడతాయి. ప్రతి సమూహం సాధ్యమైనంతవరకు తన ప్రయోజనాలను ఎక్కువగా సాధించుకోవటానికి ప్రయత్నిస్తుంది. వివిధ సమూహాలు ఈ విధంగా కృషి చేయటంతో సమూహాల మధ్య సంఘర్షణ, చీలిక, సమీకరణం వంటివి సంభవిస్తాయి. సమూహాల ప్రాముఖ్యం, ప్రభుత్వాన్ని ప్రభావితం చేయగల సామర్థ్యం వాటిలో సభ్యత్వంగల సభ్యులు, వ్యవస్థీకరణ, ఆశయాలు, ఆచరణ పద్ధతులు, వనరులపై ఆధారపడి ఉంటాయి. సమూహాల కార్యక్రమాలు, చర్యలు రాజకీయమైనవి లేదా రాజకీయేతరమైనవి కావచ్చు. ప్రభుత్వ సంస్థల ద్వారా తమ కోర్కెల సాధనకు కృషి చేసినప్పుడు సమూహాల కార్యక్రమాలను

రాజకీయ సంబంధమైన కార్యక్రమాలుగా, చర్యలుగా పరిగణించవచ్చు. ప్రభుత్వం సమూహాల ప్రయోజనాలను పరిరక్షించటానికి, పెంపొందించటానికే కాక, సమూహాల మధ్య సంఘర్షణను నివారించటానికి, వాటి పని తీరును క్రమబద్ధీకరించటానికి కృషి చేస్తుంది.

ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేయటానికి వివిధ సమూహాల మధ్య జరిగే పోటీలే రాజకీయాలు. వివిధ సమూహాల మధ్య గల వివాదాలను, పోటీలను క్రమబద్ధం చేయటమే రాజకీయ వ్యవస్థ ప్రధాన కార్యక్రమం. సమూహాల మధ్య వివాదాలకు క్రీడా నియమాలను ఏర్పరచటం ద్వారాను, వివిధ ప్రయోజనాల మధ్య రాజీ ఏర్పరచి సమతుల్యాన్ని నెలకొల్పటం ద్వారాను రాజకీయ వ్యవస్థలు రాజకీయాలను సజావుగా నడిపిస్తుంటాయి. వివిధ సమూహాల మధ్య పోటీ ద్వారా ఏర్పడిన రాజీ ఫలితంగానే ప్రభుత్వ విధానాల రూపకల్పన జరుగుతుంది. అలాంటి రాజీలను ప్రభుత్వ విధానాలుగా మార్చి అమలు చేయటం రాజకీయ వ్యవస్థ ప్రథమ కర్తవ్యం.

ప్రముఖ రాజనీతి శాస్త్రజ్ఞుడు ఎర్ల్‌లాథమ్ (Earl Latham) అభిప్రాయంలో రాజకీయాలకు శక్తి కేంద్రమైతే, శక్తిని నిర్వహించటానికి మధ్యమం లేదా సాధనం (Medium) సమూహం. కాబట్టి సమూహాలను అధ్యయనం చేయటం ద్వారా ఒక రాజకీయ వ్యవస్థలో శక్తి యొక్క సమగ్రాకృతిని అధ్యయనం చేయటానికి వీలౌతుంది. ఆయన సమూహ సిద్ధాంతం దృక్కోణంతో ప్రభుత్వ విధాన రూపకల్పనను వివరించినాడు. ఆయన అభిప్రాయంలో "ఏ సమయంలోనైనా సమూహాల పోరాటంలో ఉద్భవించిన సమతుల్యమే ప్రభుత్వ విధానం. పోరాటం లోని సమూహాలు, ముఠాలు తమకు అనుకూలమైన సమతుల్యం కోసం సదా అభిలషిస్తుంటాయి. సమూహాల పోరాటంలో జరిగిన లొంగుబాట్లు, రాజీలు, విజయాలను శాసనవర్గం శాసనాలుగా రూపొందిస్తుంది. వివిధ సమూహాల మధ్య జరిగిన రాజీలకు శాసనాలు ప్రాతినిధ్యం వహిస్తాయి. ఏ సమస్య విషయంలోనైనా శాసన వర్గంలో జరిగిన ఓటింగ్ సరళి ఆయా సమూహాల శక్తిని నిర్ధారిస్తుంది. శాసనసభలలో సంప్రదింపుల ఫలితంగా ఆమోదాన్ని పొందిన తీర్మానాల అమలుకు పరిపాలనా సంస్థలను నిర్దేశించటం జరుగుతుంది. ఆమోదిత శాసనాల అమలుతీరులో జరిగే పొరపాట్లను సవరించటానికి న్యాయశాఖ పర్యవేక్షక విధులను నిర్వర్తిస్తుంది."

## 11.3 సమూహం - ముఖ్యలక్షణాలు, విధులు:

తులనాత్మక రాజకీయాల అధ్యయనంలో 'సమూహం' అనే భావనకు కొన్ని ముఖ్యలక్షణాలను ఆపాదించటం జరిగింది. ఓరన్ ఆర్.యంగ్ (Oran R.Young) లక్షణాలను క్రింది విధంగా వివరించినాడు:

1) సమూహాన్ని సమాజంలోని కొంత మంది వ్యక్తుల కలయికగా కాక వ్యక్తుల చర్యల సముదాయంగా చూడవలె. సమూహం స్థిరమైన నిశ్చలస్థితిని గాక ప్రక్రియను ప్రతిబింబిస్తుంది.
2) సమూహం అనేది వివిధ సమూహాల మధ్య జరిగే ప్రతిచర్యల మధ్య (Interaction) కొనసాగుతూ ఉంటుంది. ఎప్పుడూ జరుగుతూ ఉండే కార్యక్రమాల దిశలో జరిగే వ్యక్తుల అంతర్ చర్యలనే సమూహం ప్రతిబింబిస్తుంది.
3) ప్రతి సమూహానికి ప్రత్యేకంగా ఒక ప్రయోజనం అనేది ఉంటుంది. ఆ ప్రయోజనమే ఆ సమూహం యొక్క కార్యకలాపాలను నిర్దేశిస్తుంది.
4) యథాలాపంగా గుమిగూడిన వ్యక్తుల సముదాయానికి, సమూహానికి మధ్య భేదాన్ని గుర్తించవలె. ఒక సమూహం లోని సభ్యులు ఇతర సమూహాలలో కూడా పాల్గొనవచ్చు.
5) అసంఖ్యాకమైన సమూహాల మధ్య జరిగే అంతర్ చర్యల పర్యవసానమే సామాజిక వ్యవస్థ. అంటే సమాజం అనేది వివిధ సమూహాల సమ్మిళితంగా ఉంటుంది.
6) ఒక నిర్దేశిత సమయంలో సమూహాల మధ్య చోటు చేసికునే ఒత్తిడుల సమతుల్యత ఆ సమాజం యొక్క పరిస్థితిని సూచిస్తుంది.
7) సమూహంలోని సభ్యుల సంఖ్య, సమర్థత, వ్యవస్థీకరణల ప్రాతిపదికగా వివిధ సమూహాల శక్తి సామర్థ్యాలు నిర్ధారింపబడతాయి.
8) సమూహాల కార్యక్రమాలు రాజకీయ, రాజకీయేతరమైనవి కావచ్చు. ప్రభుత్వ సంస్థల ద్వారా తమ కోర్కెల సాధనకు కృషి

చేసినప్పుడు ఆ కార్యక్రమాలను రాజకీయ సంబంధమైన కార్యక్రమాలుగా పరిగణించవచ్చు.

9) ప్రభుత్వం వివిధ సమూహాల మధ్య సంఘర్షణలను నివారించి, వాటి పని తీరును క్రమబద్ధీకరించి సర్దుబాటు చేయటానికి కృషిచేస్తుంది.

10) ప్రభుత్వం సమూహాల మధ్య సంఘర్షణను సర్దుబాటు చేయటమేగాక, విభిన్న సమూహాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది.

ఈ విధంగా సమూహ సిద్ధాంతం సమాజమనేది వివిధ సమూహాల సమ్మిళితంగా వివరిస్తుంది. ఈ సమూహాల ప్రతినిధిగా ప్రభుత్వం విభిన్న గ్రూపుల మధ్య విభేదాలను, సంఘర్షణలను సర్దుబాటు చేస్తుంది. రాజకీయవ్యవస్థ నాలుగు రకాలైన కర్తవ్యాలను నిర్వర్తించటం ద్వారా సమూహాల మధ్య సంఘర్షణలను నివారిస్తుంది. అవి 1) సమూహాల మధ్య సంఘర్షణలను సర్దుబాటు చేయటానికి అవసరమైన నియమనిబంధనలను రూపొందించటం. 2) రాజీలు, వాటి ప్రయోజనాల మధ్య సమతుల్యాన్ని సాధించటం. 3) ప్రభుత్వ విధానాల రూపంలో ఆ రాజీలను రూపొందించటం. 4) ఆ రాజీలను అమలు చేయటం, సమూహం ప్రసరించే ప్రభావం దాని సభ్యుల సంఖ్య, వనరులు, వ్యవస్థీకరణ, విధాన నిర్ణేతల మధ్య సంబంధాలు, అంతర్గత ఐక్యత అనే అంశాలపై ఆధారపడి వుంటుంది. అన్ని రకాలైన రాజకీయ చర్యలు సమూహాల మధ్య సంఘర్షణ ఫలితమని సమూహ సిద్ధాంతం వివరిస్తుంది. విధాన నిర్ణేతలపై సమూహాలు నిరంతరం ప్రభావాన్ని కలుగ జేస్తుంటాయి. ఆయా సమూహాల మధ్య సంప్రదింపులు, బేరసారాలు, రాజీలు విధాన నిర్ణేతలను ప్రభావితం చేస్తుంటాయి. రాజకీయ నాయకులు వివిధ సమూహాల మధ్య సయోధ్యకు కృషి చేస్తు ప్రభుత్వవిధానాలను రూపొందిస్తారు .

వివిధ సమూహాల సమ్మేళనమే రాజకీయ పార్టీలుగా భావించవచ్చు. ఉదాహరణకు కాంగ్రెసు పార్టీలో విభిన్న ప్రయోజనాల సాధనకు ప్రయత్నించే వివిధ సమూహాలు ఉండటాన్ని గమనించవచ్చు. వివిధ రాజకీయ సమూహాల మధ్య గల సమతుల్యమే రాజకీయ వ్యవస్థగా వ్యవహరించబడుతుంది. వ్యక్తులు వివిధ సమూహాలలో సభ్యత్వాన్ని స్వీకరించటం వలన, సమూహాల మధ్య సమతుల్యం ఏర్పడటం చాలా సులభమవుతుంది. ప్రాథమిక విలువలలో మార్పులు సంభవించినపుడు ఆయా సమూహాలు నూతన సమతుల్యాన్ని ఏర్పరచుకుంటాయి. వివిధ సమూహాల మధ్య తీవ్రమైన పోటీలు ఉండటమే సమతుల్యం ఏర్పడటానికి దోహదమవుతుంది ఏ ఒక్క సమూహానికి రాజకీయ వ్యవస్థలో మెజారిటి వుండదు. ఒక సమూహం యొక్క ప్రభావాన్ని మరొక సమూహం ఎదిరించే ప్రయత్నం చేస్తుంటుంది.

## 9.4 సమూహ సిద్ధాంతం - సమీక్ష:

### 9.4.1 సమూహ సిద్ధాంతం - ప్రాముఖ్యత:

తులనాత్మక రాజకీయాల అధ్యయనంలో సమూహ సిద్ధాంతానికి చాలా ప్రాధాన్యత వున్నది.

1. ప్రభుత్వ విధాన రూపకల్పనలో సమూహాల ప్రాధాన్యతను ఈ సిద్ధాంతం వివరిస్తుంది. సమూహాల యొక్క డిమాండ్లను, కోరికలను, అవసరాలను గుర్తించటం ద్వారా ప్రభుత్వాలు తమ విధానాలను రూపొందిస్తాయి.
2. ప్రభుత్వం వివిధ సమూహాల మధ్య మధ్యవర్తి వలె వ్యవహరిస్తూ వివాదాలను పరిష్కరించటానికి అవకాశం వుంటుందనే విషయాన్ని ఈ సిద్ధాంతం విశదీకరించింది.
3. సమూహాలు రాజకీయ వ్యవస్థపై ఎటువంటి ఒత్తిడిని తీసికొని వస్తాయో, ప్రభుత్వవిధానాలను ఏవిధంగా ప్రభావితం చేస్తాయో ఈ సిద్ధాంతం వివరించింది.
4. రాజకీయ విశ్లేషణలో సమూహం ఒక పరిశోధనా పరికరంగా ఉపయోగపడుతుంది. ఇది బాగా అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ రాజ్యాల రాజకీయదృగ్విషయాల విశ్లేషణకు బాగా ఉపకరిస్తుంది.
5. సమాజంలో వ్యక్తి ఏదో ఒక సమూహం లోనేగాక, వివిధ సమూహాలలో సభ్యుడిగా ఉంటాడు. తద్వారా తన ఆశయాలను, కోరికలను ఏవిధంగా తీర్చుకుంటాడో ఈ సిద్ధాంతం వివరిసుంది

## 9.4.2 సమూహ సిద్ధాంతం-లోపాలు:

సమూహ సిద్ధాంతంలో ఈ క్రింది లోపాలను గుర్తించటం జరిగింది. అవి: 1) సమూహ సిద్ధాంతాన్ని వివరించిన మేధావులు తమ సిద్ధాంతాన్ని వివరించటంలో 'సమూహం', 'ప్రవేశం' (access), 'ప్రయోజనం', 'సమతాస్థితి' వంటి పదాలను ఉపయోగించినారు. కాని ఈ పదాల అర్థం పట్ల వీరందరికి ఏకాభిప్రాయం లేదు.

2) సమూహ సిద్ధాంతకారులు తాము వాడిన పదాలకు సంతృప్తికరమైన వివరణను యివ్వలేక పోయినారు. ఉదాహరణకు బెంట్లీ తన సిద్ధాంతంలో 'సమూహం', 'ప్రయోజనం' అనే పదాలను ఉపయోగించినాడు. ఏ ప్రయోజనం లేకుండా సమూహం ఉండదన్నాడు. అయితే ప్రయోజనం సమూహం ఏర్పడటానికి ఉపకరిస్తుందా? అనే విషయాన్ని బెంట్లీ సరిగా వివరించలేక పోయినాడు.

3. ప్రభుత్వ విధాన రూపకల్పనను సమూహ సిద్ధాంతం సమగ్రంగా వివరించలేక పోయింది. సమూహ సిద్ధాంతం ప్రకారం ప్రభుత్వ విధానాలు సమూహాల ఒత్తిడి ద్వారా రూపొందుతాయి. కాని ఆచరణలో ప్రభుత్వవిధానాలు అన్ని వేళలా సమూహాల ప్రభావంతోనే రూపొందకపోవచ్చు. ప్రజాసంక్షేమం, ప్రజల ఆలోచనలు, జాతిస్వభావం, మతం, కులం వంటి అనేక అంశాలు ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేస్తుంటాయి. కాని ఈ విషయాలను సమూహ సిద్ధాంతం గుర్తించలేదు.

4. సమూహ సిద్ధాంతం అమెరికా సంస్కృతి నేపథ్యంలో అమెరికాలో చోటుచేసుకున్న రాజకీయ ప్రక్రియను ప్రాతిపదికగా చేసికొని రూపొందిచబడిన సిద్ధాంతమని విమర్శకుల భావన. యంగ్ అభిప్రాయంలో సమూహ సిద్ధాంతం అమెరికావంటి అర్థికంగా అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ సామాజిక వ్యవస్థకు అనుగుణమైనది.

ఈ సమూహ సిద్ధాంతం ఎన్ని విమర్శలకు లోనైనప్పటికి, అభివృద్ధి చెందుతున్న బడుగుదేశాల రాజకీయ ప్రక్రియను విశ్లేషించటానికి ఉపకరించనప్పటికి అమెరికా, బ్రిటన్ వంటి అభివృద్ధి చెందిన రాజ్యాల రాజకీయ దృగ్విషయాల అధ్యయానానికి చాలా ఉపయుక్తమైన సిద్ధాంతంగా దీనిని పేర్కొనవచ్చు. రాజకియ ప్రక్రియలో సమూహం యొక్క ప్రాధాన్యతను చాటి చెప్పినదీ సిద్ధాంతం.

## 9.5 ప్రభావ వర్గాలు-పరిచయం:

ఆధునిక రాజకీయ వ్యవస్థలలో ప్రభావ వర్గాలు చాలా ముఖ్యమైన పాత్రను వహిస్తున్నాయి. ముఖ్యంగా ప్రజాస్వామ్య పాలన సాగే భారతదేశంవంటి దేశాలలో వీటి ప్రాముఖ్యం చాలా ఎక్కువ. ప్రభావవర్గాలు ఒకేరకమైన అభిప్రాయాలు, ప్రయోజనాలు కలిగి ఉన్న వ్యక్తులతో ఏర్పడతాయి. ఇవి రాజకీయ పదవులను ఆశించకుండా, ప్రభుత్వాలపై వివిధ స్థాయిలలో ఒత్తిడి తీసికొనివచ్చి తమకు అనుకూలంగా విధానరూపకల్పన, అమలు జరిగేటట్లు చూస్తాయి. తమ కోర్కెలకు, అభిప్రాయాలకు, ప్రయోజనాలకు అనుగుణంగా ప్రభుత్వాలను స్పందింపజేయటమే ప్రభావవర్గాల ముఖ్యలక్ష్యం. ఈ ప్రభావవర్గాలు అభివృద్ధి చెందిన దేశాలలో చాలా ఎక్కువగా పనిచేస్తున్నాయి. ప్రభావవర్గాలనే 'ఒత్తిడి వర్గాలు' 'ప్రయోజనవర్గాలు' అని కూడా అంటారు.

### 9.6 ప్రభావవర్గాలు-అర్థవివరణ:

ప్రభుత్వవిధానాలను ప్రభావితం చేయటానికి ప్రయత్నించే వ్యవస్థీకృతమైన ప్రభుత్వేతర సముదాయం ప్రభావవర్గం. ప్రభావవర్గం రాజకీయ పదవులను అశించదు. కాని రాజకీయ చర్యల ద్వారా తమ ప్రయోజనాలను, అశయాలను నెరవేర్చుకోవటానికి ప్రయత్నిస్తుంది. అ విధంగా ప్రభావవర్గాలు ప్రత్యక్ష రాజకీయాలలో పాలు పంచుకోవు. కాని పరోక్షంగా రాజకీయాలను తమకు అనుకూలంగా ప్రభావితం చేయటానికి ప్రభావవర్గాలు ప్రయత్నిస్తాయి. ప్రభుత్వం నుండి ఏదో ఒక ప్రయోజనాన్ని ఇవి ఆశిస్తాయి. దీనిని దృష్టిలో పెట్టుకొనే జిగ్లర్ (Zeigler) 'సాంప్రదాయక ప్రభుత్వ పదవులలో తమ సభ్యులను నియమించకుండా, ప్రభుత్వ నిర్ణయాలను ప్రభావితం చేయటానికి ప్రయత్నించే వ్యవస్థీకృత సముదాయమే ప్రభావవర్గమ' ని నిర్వచించినాడు. అ విధంగా ప్రభావవర్గాలు ప్రభుత్వ పాలనలో పాలు పంచుకోవు. కాని రాజకీయ ప్రక్రియలో భాగంగా ప్రభుత్వ విధానాల రూపకల్పన తమకు అనుకూలంగా ఉండేటట్లు ప్రభుత్వం పై ఒత్తిడి తీసికొని వస్తాయి. తమ లక్ష్యలను, ప్రయోజనాలను నెరవేర్చుకోవటమే ప్రభా

వర్గాల ప్రధమ లక్ష్యంగా యుంటుంది.

ప్రభావవర్గాల ఆవిర్భావం, శాసన బద్ధత ఆయా దేశాల రాజ్యాంగ స్వభావం మీద ఆధారపడి యుంటుంది. బ్రిటన్, అమెరికా వంటి అభివృద్ధి చెందిన ప్రజాస్వామిక దేశాలలో ప్రయోజనవర్గాలు బహుళంగా ఉంటాయి. అవి బహిరంగంగాను, స్వేచ్ఛగాను వ్యవహరిస్తూ ఉంటాయి. కాని సోవియట్ రష్యా, చైనా వంటి సామ్యవాద రాజ్యాలలో ప్రయోజన వర్గాల పాత్ర చాలాపరిమితంగా వుంటుంది. అన్ని రాజకీయ వ్యవస్థలలోను ప్రభావవర్గాలు తమతమ ప్రయోజనాలను సాధించుకునే ప్రయత్నాలు చేస్తుంటాయి. తమ ప్రయోజనాలకు అనుగుణమైన ప్రభుత్వ విధానాల రూపకల్పనను అభ్యర్థిస్తుంటాయి. ఆ విధంగా చేయటం ద్వారా విధాన రూపకల్పనలో హేతుబద్ధతకు దోహదం చేస్తుంటాయి.

## 9.7 ప్రభావవర్గాలు - ముఖ్యలక్షణాలు:

ప్రభావవర్గాలు సాధారణంగా ఈ క్రింది లక్షణాలను కలిగి ఉంటాయి. 1) ప్రభావవర్గాల ఏర్పాటుకు ఏదైనా ఒక ప్రయోజనం లేక ప్రయోజనాలు ప్రాతిపదికగా ఉంటాయి. తమ తమ సాధారణ ప్రయోజనాలను పరిరక్షించుకోవటానికి, అభివృద్ధి చేసుకోవటానికి వ్యక్తులు ఒక సమూహంగా ఏర్పడి సంఘటితమవుతారు.

2) సిద్ధాంత పరంగా చూస్తే ప్రభావవర్గాలు ప్రత్యేక్ష రాజకీయాలలో పాలుపంచుకోవు. కాని అదే సమయంలో రాజకీయాలకు దూరంగా కూడా ఉండవు. రాజకీయాలలో ఇవి దాగుడుమూతలాట (Hide and Seek) ఆడతాయి. తెరవెనుక ఉండి రాజకీయాలను పరోక్షంగా ప్రభావితం చేస్తుంటాయి.

3) ప్రభావవర్గాలను రాజకీయ పార్టీలుగా భావించరాదు. వీటి స్వరూప స్వభావాలు విభిన్నంగా ఉంటాయి. ప్రభావవర్గాలు ఒకే రకమైన ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి. రాజకీయాధికారాన్ని ప్రభావితం చేయటానికి ప్రయత్నిస్తాయే కాని, ప్రభుత్వాధికారాన్ని చేజిక్కించుకోవటానికి ప్రయత్నించవు. రాజకీయ పార్టీలు భిన్న ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి. ప్రభుత్వాధికారాన్ని చేజిక్కించుకోవటానికి ప్రయత్నిస్తాయి.

4) ప్రభావవర్గాలు కొన్ని సమయాలలో 'వర్గ' ప్రాతిపదికన (Sectional) ఏర్పాటు అవుదాయి. ఉదా॥ కుల సంఘాలు లేక వృత్తి సంఘాలు లేదా కొన్ని సమయాలలో 'సమస్య'(Cause) ల ప్రాతిపదికన ఏర్పాటు అవుతాయి, ఉదా॥ తెలంగాణ ఉద్యమం లేక మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి. ఆ సమస్య పరిష్కారం కాగానే ఆయా ప్రభావవర్గాలు అంతర్ధానం కావచ్చు.

## 9.8 ప్రభావవర్గాలు - విధులు:

ఏ రాజకీయ వ్యవస్థలో అయినప్పటికి ప్రభావవర్గాలు ఈ క్రింది విధులను నిర్వహిస్తాయి.

1) సమాజంలో వివిధ వర్గాల ప్రయోజనాలకు ప్రభావవర్గాలు ప్రాతినిధ్యం వహిస్తాయి. ఆ విధంగా సభ్యుల ప్రమోజనాలను ప్రభావవర్గాలు వ్యక్తీకరిస్తాయి. ఈ అభిప్రాయాలను ప్రతిపదికగా చేసికొని ప్రభుత్వాలు ప్రభుత్వ విధానాలను రూపొందిస్తాయి.

2) పాలకులకు, పాలితులకు మద్య ప్రభావవర్గాలు సంధానకర్తలుగా వ్యవహరిస్తాయి. పాలితుల అవసరాలను, కోర్కెలను ప్రభుత్వానికి తెలియజేస్తూ-వాటిలో ప్రాధామ్యాల (Priorities) ను వివరిస్తూ-శాసనాల రూపకల్పనలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసికొని వస్తాయి. అదే విధంగా ప్రభుత్వ విధానాలను, వాటి మంచి చెడులను ప్రజలకు వివరించటం ద్వారా వాటి అమలుకు సహకరిస్తాయి.

3) శాసన నిర్మాణశాఖకు, అందలి సభ్యులకు, పాలక బృందానికి అవసరమైన సాంకేతిక సమాచారాన్ని సమకూర్చటంలో ప్రభావవర్గాలు చాలా ముఖ్యమైన పాత్రను వహిస్తాయి.ఆధునిక కాలంలో శాసనాల రూపకల్పనలోను, ప్రభుత్వ విధానాలను రూపొందించటంలోను శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానం, సమాచారం చాలా అవసరం. ప్రభావవర్గాలు తమకున్న సాంకేతిక పరిజ్ఞానంతో అవసరమైన సాంకేతిక సమాచారాన్ని సమకూర్చగలుగుతాయి. ఈ విధంగా ప్రభావవర్గాలు శాసన ప్రక్రియను, పరిపాలనను సులభతరం చేస్తాయి.

4) ప్రభావ వర్గాలు ప్రభుత్వ నిర్వహణ బాధ్యతను ప్రత్యక్షంగా స్వీకరించవు. కాని రాజకీయ పదవుల భర్తీ విషయంలోను, విధాన నిర్ణేతల ఎంపిక విషయంలోను ఈ వర్గాలు పరోక్షంగా తమ ప్రభావాన్ని ప్రసరింపజేస్తాయి. ఈ వర్గాల అధీనంలో వున్న వనరులను దృష్టిలో పెట్టుకొని ఏ ప్రభుత్వము వీటి అభిప్రాయాలను విస్మరించజాలదు. కొన్ని సమయాలలో ఈ వర్గాల ప్రతినిధులు రాజకీయ పదవులకు పోటీ చేసి గెలుపొందితే ప్రభుత్వ నిర్వహణలో వీటి ప్రభావం చాలా ఎక్కువగా వుంటుందని చెప్పవచ్చు.

5) ప్రభావవర్గాలు తమ తమ సమస్యలను ప్రజల, ప్రభుత్వం దృష్టికి తీసికొని రావటం ద్వారా ప్రజాసమస్యలపై చర్చల ప్రేరణకు దోహదం చేస్తాయి. తద్వారా సామాజికరణ పెంపొందించటానికి సహకరిస్తాయి.

6) శాసన నిర్మాణంలోను, విధాన రూపకల్పనలోను ప్రభుత్వానికి తోడ్పడటమేగాక ఒక్కొక్కసారి ప్రభావ వర్గాలుమారిన సమాజం అవసరాలకు అనుగుణంగా క్రొత్త విధానాలను రూపొందించవలసిన అవసరాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తాయి. అంతేకాకుండా శాసనాలకు అవసరమైన సవరణలు, నియమ నిబంధనలలో చేయవలసిన మార్పులను కూడా సూచిస్తాయి.

### 9.9 ప్రభావ వర్గాలు-వర్గీకరణ:

గాబ్రియల్ ఆల్మండ్ (Gabrial Almond) నాలుగు రకాలైన ప్రభావవర్గాలను గుర్తించినాడు. అవి:

### 9.9.1 సంస్థాగత ప్రయోజనవర్గాలు (Institutional Interest Groups)

సంస్థాగత ప్రయోజన వర్గాలు ఆయా సంస్థలకు అనుబంధంగా వ్యవహరిస్తూ, ప్రభుత్వాన్ని, ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేస్తుంటాయి. ఉదా: ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు, తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు మొ॥ వి.

### 9.9.2 వ్యవస్థాపరం కానటువంటి ప్రయోజనవర్గాలు (Non-Associational Interest Groups):

ఈ రకమైన ప్రభావవర్గాలు అసంఘటితంగా వుండి బంధుత్వం,కులం,మతం వంటి అంశాలపై ఆధారపడి ఉంటాయి. వీటి నిర్ణయాలు చట్టబద్ధమైనవి కావు. వారి సమస్యలపై వారికి నిర్దిష్టమైన అభిప్రాయాలు, విధానాలు వుండవు. ఉదా:- కుల సంఘాలు, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ (RSS) మొ॥ వి.

### 9.9.3 వ్యవస్థాపరమైన లేక ప్రత్యేక ప్రయోజనాన్ని కాపాడే ప్రభావ వర్గాలు (Associational Pressure Groups):

వ్యవస్థాపరమైన ప్రభావ వర్గాలు ఏదో ఒక ప్రయోజనాన్ని ప్రాతిపదికగా చేసికొని ఏర్పాటవుతాయి. ఆ వర్గం యొక్క ప్రయోజనాల పరిరక్షణకు, అభివృద్ధికి కృషి చేస్తాయి. ఉదా. వ్యవసాయ కార్మికుల సంఘం,ఛాంబర్ ఆఫ్ కామర్స్ మొ॥ వి.

### 9.9.4 అనామిక లేక పరిమిత కాలానికి సంబంధించిన ప్రభావవర్గాలు (Anomic Pressure Groups):

ఈ ప్రభావవర్గాలు రాజకీయ వ్యవస్థలో ఏదో ఒక సంఘటనను లేక సమస్యను ప్రాతిపదికగా చేసికొని హఠాత్తుగా ఆవిర్భవిస్తాయి. సాంప్రదాయేతర పద్ధతులను అవలంబించటం ద్వారా రాజకీయ వ్యవస్థల మీద ఒత్తిడి తీసికొని రావటానికి ప్రయత్నం చేస్తాయి. ఉదా. తెలంగాణ ఉద్యమం.

### 9.10 ప్రభావవర్గాలు-కార్యాచరణ పద్ధతులు:

ప్రభావవర్గాలు ప్రయోజనాలను, లక్ష్యాలను సాధించటానికి ముఖ్యంగా నాలుగు రకాలైన పద్ధతులను అనుసరిస్తాయి. అవి:

### 9.10.1 లాబీయింగ్ (Lobbying):

ప్రభుత్వ విధాన నిర్ణేతలను తమకు అనుకూలంగా ప్రభావితం చేయటానికి ప్రభావవర్గాలు అనుసరించే పటిష్ఠమైన కార్యాచరణ పద్ధతిగా లాబీయింగ్‌ను పేర్కొనవచ్చు. ఈ పద్ధతిలో ప్రభావవర్గాలు శాసన సభ్యులను ప్రభావితం చేయటానికి

వ్యక్తిగత సమావేశాలను నిర్వహిస్తాయి. ప్రతినిధుల ద్వారా ప్రభుత్వానికి నివేదికలను, అభ్యర్థనలను పంపుతాయి. అంతేగాక లేఖలు వ్రాయటం, టెలిఫోను ద్వారా మాట్లాడటం, టెలిగ్రాములు పంపటాన్ని సాధనాలుగా ఉపయోగిస్తారు. ప్రదర్శనలను కూడా నిర్వహిస్తాయి. నైతికంగాను, ధనరూపంలోను ఎన్నికల సమయంలో అభ్యర్థుల కందించిన మద్దతు, మద్దతు ఉపసంహరణ, బెదిరింపులను కూడా లాబీయింగ్‌లో అంతర్భాగాలుగా పరిగణించవచ్చు.

## 9.10.2 సమ్మె (Strike):

తమ కోర్కెల సాధనకు ప్రభావవర్గాలు చేపట్టే ఒక సర్వసాధారణ పద్ధతి సమ్మె. సాధారణంగా ప్రభావవర్గాలు లాబీయింగ్ ద్వారా తమ లక్ష్యాలను సాధించటంలో విఫలమైనపుడు సమ్మెకు ఉపక్రమిస్తాయి. సమ్మె అనగా పనిని తాత్కాలికంగా నిలిపివేయటం. తాము ఆశించిన లక్ష్యాలను సాధించిన తరువాత తిరిగి పనిని ప్రారంభించటమన్నది సమ్మెలోనున్న అంతరార్థం. ఇట్లా సమ్మె చేసేవారు తాము పనిచేయరు, పనిచేద్దామను కొనేవారిని కూడా పని చేయనివ్వరు. ఈ విధంగా ఉత్పత్తికి ఆటంకం కలిగించటం ద్వారా ప్రభావవర్గాలు విధాన నిర్ణేతలపై ఒత్తిడిని తీసికొని వచ్చి, తమకనుకూలమైన నిర్ణయాలను సాధించటానికి ప్రయత్నిస్తాయి. లక్ష్యాలను సాధించటానికి ప్రభావవర్గాలు వినియోగించే సమర్థవంతమైన సాధనాలలో ఒకటిగా ఇది గుర్తింపును పొందింది.

## 9.10.3 బంద్ (Bandh):

సాధారణ పరిభాషలో 'బంద్' అనగా మూసివేత. ప్రజాజీవనాన్ని స్తంభింప చేయటం ద్వారా ప్రభుత్వ విధానాలలోని లోటుపాట్లను ప్రజల దృష్టికి తీసికొనిరావటం, తద్వారా విధాన నిర్ణేతలపై ఒత్తిడిని పెంచటం బంద్ నిర్వాహకుల లక్ష్యం. బంద్‌ల ఫలితంగా కొన్ని సమయాలలో మూకుమ్మడి హింస, పెద్దఎత్తున మోహరింపులు జరుగుతాయి. ప్రజల ఆస్తులు, ప్రభుత్వ ఆస్తులు విధ్వంసం కాబడతాయి. సిద్ధాంతపరంగా చూస్తే బంద్ కూడా సమ్మెవలెనే ఒక ప్రజాస్వామిక సాధనం అయినప్పటికి, దాని ఫలితంగా ఏర్పడే అనర్థాల కారణంగా బంద్ నిర్వహణ అంత ఆమోదయోగ్యమైన పద్ధతికాదని కొంతమంది విశ్లేషణకారుల భావన. బంద్ నిర్వహణలో సామాన్య ప్రజానీకాన్ని, అమాయకులను రాజకీయ ప్రయోజనాలకు, హింసాత్మక చర్యలకు బలిచేయవచ్చు. అయినప్పటికి కొన్ని అసాధారణ పరిస్థితులలో ప్రభావ వర్గాలు విధాన నిర్ణేతలపై ఒత్తిడి తీసికొని రావడానికి ఈ పద్ధతిని అనుసరిస్తూ ఉంటాయి.

## 9.10.4 ఘెరావో (Gherao):

'ఘెరావో' అంటే చుట్టుముట్టడం లేదా నిర్బంధించటం. ఈ పద్ధతిలో ప్రభావ వర్గాలు విధాన నిర్ణేతలను తమ అధికారిక విధులను నిర్వహించకుండా, నిర్బంధించటం ద్వారా ఆటంకపరుస్తారు. ఇది సాధారణంగా కార్మికులు యజమానులపై వినియోగించే అస్త్రం. ఇట్లా చేయటం ద్వారా యజమాని తమ కోర్కెలను అంగీకరించేటట్లు ఒత్తిడి తెస్తారు. ఈ రకమైన పద్ధతిని మంత్రులు, ప్రభుత్వాధికారులు, ఫ్యాక్టరీ యజమానులు వంటి వారిపై తరచుగా వినియోగించటం జరుగుతుంది.

## 9.11 ముగింపు:

ప్రభావవర్గాల ఉనికి పెరుడువిల్లుతున్న ప్రజాస్వామ్య భావనలకు ప్రతీక. రాజకీయ వ్యవస్థలో నియంతృత్వధోరణులు చోటుచేసుకోకుండా ప్రభావ వర్గాలు నిరోధిస్తాయి. అయితే ఇవి సక్రమమైన పద్ధతులను అనుసరించటం ద్వారా తమ లక్ష్యాల సాధనకు కృషి చేయాలి. కాని దురదృష్టవశాత్తు భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో చాలా ప్రభావవర్గాలు హింసాత్మక చర్యలకు దిగుతున్నాయి. అట్లాగాక ప్రభావవర్గాలు ప్రజలలో తమ భావాలను ప్రచారం చెసుకోవటం ద్వారా బలాన్ని పెంచుకొని, ప్రభుత్వంతో సామరస్యంగా చర్చలు జరిపి పరిష్కార మార్గాలను కనుగొనటం చేయాలి. అపుడే వాటిని నెలకొల్పటం వెనుక గల పరమార్థం సార్థకం అవుతుంది.

## 9.12 సారాంశం:

ఆధునిక రాజకీయ వ్యవస్థలలో సమూహాలు, ప్రభావ వర్గాల ప్రాధాన్యత చాలా ఎక్కువ. ప్రజాస్వామిక ప్రభుత్వ వ్యవస్థలకు ఆలంబనమైన ఈ రాజ్యాలలో వ్యక్తికి, ప్రభుత్వానికి మధ్య సంబంధాన్ని నెలకొల్పటంలో ఇవి చాలా ప్రముఖ పాత్రను వహిస్తున్నాయి.ఈ కారణంగానే తులనాత్మక రాజకీయాల అధ్యయనంలో సమూహ సిద్ధాంతం చాలా ముఖ్యమైన సిద్ధాంతంగా గుర్తింపును పొందింది.

సమాజంలోని వివిధ సమూహాల పరస్పర చర్యలే రాజకీయాలలో కీలకమైన అంశమని సమూహ సిద్ధాంతం చెబుతుంది. ప్రభుత్వాన్ని ప్రభావితం చేయటానికి గ్రూపుల మధ్య జరిగే పోరాటాలే రాజకీయాలు. ఒకే రకమైన ప్రయోజనాలు గల వ్యక్తులు లాంఛనంగా కాని, లాంఛనేతరంగా కాని సమైక్యం కావటం ద్వారా సమూహాలుగా ఏర్పడతారు. ఈ సమూహాలు తమ అభిప్రాయాలను, డిమాండ్లను వ్యక్తం చేస్తూ వాటి సాఫల్యతకు ప్రభుత్వంపై ఒత్తిడి కలుగజేస్తాయి. ఈ విధంగా సమూహాలు ప్రభుత్వ సంస్థలపై తమ ప్రభావాన్ని చూపినప్పుడే వాటిని రాజకీయ సమూహాలుగా పరిగణిస్తారు. సమూహాల ప్రాముఖ్యం, ప్రభుత్వాన్ని ప్రభావితం చేయగల సామర్థ్యం వాటిలో సభ్యత్వంగల సభ్యులు, వ్యవస్థీకరణ, ఆశయాలు, ఆచరణ పద్ధతులు, వనరులపై ఆధారపడి ఉంటాయి. వ్యక్తులు సమూహంలో సభ్యులుగా ఉన్నప్పుడే రాజకీయాలలో గుర్తింపును పొంది, చలామణి అవుతారు. సమూహం అనేది ప్రభుత్వానికి, వ్యక్తికి మధ్య సంధానకర్తగా వ్యవహరిస్తుంది.

రాజకీయ పదవులను ఆశించకుండా, ప్రభుత్వాలపై వివిధ స్థాయిలలో ఒత్తిడి తీసుకొని వచ్చి తమకు అనుకూలంగా విధాన రూపకల్పన, అమలు జరిగేటట్లు చూసే వ్యక్తుల సముదాయాన్నే 'ప్రభావ వర్గాలు' అంటారు. తమ కోర్కెలకు, అభిప్రాయాలకు, ప్రయోజనాలకు అనుగుణంగా ప్రభుత్వాలను స్పందింపజేయటమే ప్రభావవర్గాల ముఖ్యలక్ష్యం. ఈ ప్రభావవర్గాలనే 'ఒత్తిడి వర్గాలు', 'ప్రయోజనవర్గాలు' అని కూడా అంటారు. ప్రభావవర్గాల ఆవిర్భావం, శాసనబద్ధత, ఆయాదేశాల రాజ్యాంగ స్వభావం మీద ఆధారపడి యుంటుంది.

ప్రభావ వర్గాలు సాధారణంగా ఏదో ఒక ప్రయోజనం లేక ప్రయోజనాలు ప్రాతిపదికగా ఏర్పడతాయి. ఇవి ప్రత్యక్ష రాజకీయాలలో పాలుపంచుకోకుండా, తెరవెనుక వుండి, రాజకీయాలను పరోక్షంగా ప్రభావితం చేస్తుంటాయి. ప్రభావవర్గాలు రాజకీయ పార్టీలకు భిన్నమైనవి. రాజకీయ పార్టీలు భిన్న ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహిస్తూ, రాజకీయాధికారాన్ని చేజిక్కించుకోవడానికి ప్రయత్నిస్తాయి. కాని ప్రభావ వర్గాలు రాజకీయాధికారాన్ని తమకు అనుకూలంగా ప్రభావితం చేయటానికి ప్రయత్నిస్తాయే కాని, ప్రభుత్వాధికారాన్ని అంది పుచ్చుకోవటానికి ప్రయత్నించవు. ప్రభావవర్గాలు కొన్ని సమయాలలో వర్గప్రాతిపదికన, మరికొన్ని సమయాలలో 'సమస్య' ప్రాతిపదికన ఏర్పాటవుతాయి.

ప్రభావ వర్గాలను గాబ్రియల్ ఆల్మండ్ నాలుగు రకాలుగా వర్గీకరించినాడు. అవి 1)సంస్థాగత ప్రయోజన వర్గాలు 2) వ్యవస్థాపరం కానటువంటి ప్రయోజన వర్గాలు 3) వ్యవస్థాపరమైన ప్రయోజన వర్గాలు 4) అనామిక ప్రభావ వర్గాలు. ఈ ప్రభావవర్గాలు తమ లక్ష్యాలను, పద్ధతులను అనుసరిస్తాయి.అవి 1)లాబీంగ్ 2) సమ్మె 3)బంద్ 4)ఘెరావ్. ప్రభవ వర్గాల ఉనికి అభివృద్ధి చెందిన ప్రజాస్వామిక భావనలను సూచిస్తుంది.రాజకీయ వ్యవస్థలో నియంతృత్వ ధోరణులు చోటు చేసుకోకుండా ప్రభవ వర్గాలు నిరోధిస్తాయి.

## 9.13 నమూనా ప్రశ్నలు:

1. సమూహ సిద్ధాంతాన్ని గురించి విమర్శనాత్మకంగా వివరించుము.
2. ప్రభావవర్గాలనగానేమి?వాటి ముఖ్య లక్షణాలను, విధులను వివరించుము.
3. ప్రభావవర్గాల వర్గీకరణను వివరించి,అవి అనుసరించు కార్యాచరణ పద్ధతులను గురించి వ్రాయుము.

### లఘువ్యాస రూప ప్రశ్నలు:

1. అధునిక రాజకీయ వ్యవస్థలలో ప్రభావ వర్గాల పాత్రను సంక్షిప్తంగా వివరించుము.
2. వివిధ రకాల ప్రయోజన వర్గాలను వివరించుము.
3. లాబీయింగ్ అనగానేమి? లాబీయింగ్ ద్వారా ప్రభావవర్గాలు ప్రభుత్వ విధానాలను ఏవిధంగా ప్రభావితం చేస్తాయి.
4. ప్రభావవర్గాలు రాజకీయ వ్యవస్థలో ప్రజాస్వామిక భావనలు బలపడటానికి ఏవిధంగా సహకరిస్తాయి.

## 9.14 చదవదగిన గ్రంథాలు:


1. J.C.Johari : Comparative Politics
2. S.N.Ray : Modern Comparative Politics
3. S.R.Maheshwari : Comparative Government and Politics
4. David L.Sills(Ed) : International Encyclopaedia of the Social Sciences, Vol.7
5. ఆచార్య డి.సూరంనాయుడు & డా॥కె.రామచంద్రమూర్తి : తులనాత్మక రాజకీయాలు


డా॥ బి.దోశగిరిరావు

పాఠం - 10

# ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందుతున్న రాజ్యాలు
# (Democracy in Developing Countries)

## 10.0 లక్ష్యం :

రెండో ప్రపంచ యుద్ధానంతరం ఆసియా, ఆఫ్రికా లాటిన్ అమెరికానందు ఏర్పడిన నూతన రాజ్యాలల్లో అత్యధిక రాజ్యాలు ప్రజాస్వామ్య వ్యవస్థను ఏర్పరచుకొన్నాయి. అయితే అవి ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టపరచుకొనుటలో అనేక ఒడుదుడుకులను, వివిధ సమస్యలను ఎదుర్కొనుచున్నాయి. మూడవ ప్రపంచ రాజ్యాలు లేదా దక్షిణాది రాజ్యాల (అభివృద్ధి చెందుతున్న రాజ్యాలు) ముఖ్య లక్షణాలు, ఆ రాజ్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను, ఆ రాజ్యాల్లో ప్రజాస్వామ్యం ప్రగతికి చేపట్టే చర్యలను గూర్చి అధ్యయనం చేయటం ఈ పాఠం లక్ష్యం.

విషయ సూచిక :


10.0 లక్ష్యం

10.1 పరిచయం

10.2 అభివృద్ధి చెందుతున్న సమాజము ముఖ్య లక్షణాలు

10.3 పాశ్చాత్యేతర లేదా అభివృద్ధి చెందుతున్న దేశాల రాజకీయ వ్యవస్థల లక్షణాలు

10.4 అభివృద్ధి చెందుచున్న రాజ్యాలల్లో ప్రజాస్వామ్య వ్యవస్థ

10.5 అభివృద్ధి చెందుచున్న రాజ్యాలు ఎదుర్కొంటున్న సమస్యలు

- 10.5.1 నవీన వలస విధానం రూపంలో అభివృద్ధి చెందుచున్న రాజ్యాలు పశ్చిమ రాజ్యాల దోపిడికి గురి అగుట.
- 10.5.2 మూడవ ప్రపంచ రాజ్యాలల్లో రాజకీయ అస్థిరత
- 10.5.3 సమాజీకరణ - వ్యవస్థీకరణల మధ్య సమతౌల్యం పాటించకపోవుట
- 10.5.4 సమర్థవంతమైన ఉద్యోగస్వామ్యం లోపించుట
- 10.5.5 పాలనా వ్యవస్థలో సైనిక జోక్యం
- 10.5.6 పాలనా వ్యవస్థలో లోపాలు
- 10.5.7 పార్టీ వ్యవస్థలో బలహీనత

10.6 అభివృద్ధి చెందుతున్న రాజ్యాలలో రాజకీయ సంస్కృతి

10.7 ప్రజాస్వామ్య విజయానికి అవసరమైన షరతులు

10.8 సారాంశము

10.9 మాదిరి ప్రశ్నలు

10.10 చదువదగిన గ్రంథాలు

## 10.1. పరిచయము :

వర్తమానకాలంలో ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాలలోని దేశాలను అభివృద్ధి చెందుతున్న దేశాలు (Developing Countries) గా పరిగణిస్తున్నారు. ఈ దేశాలు రెండవ ప్రపంచ యుద్ధానంతరం వలస పాలననుంచి రాజకీయ స్వాతంత్ర్యాన్ని సముపార్జించుకొని సామాజిక, ఆర్థిక ప్రక్రియలో నిమగ్నమగుట వలన ఈ దేశాలను నూతన దేశాలుగా, అభివృద్ధి చెందుతున్న సమాజాలుగా (Developing Societies) అభివృద్ధి చెందుతున్న దేశాలుగా (Developing Countries) పాశ్చాత్యేతర దేశాలుగా (Non-Western States) మూడవ ప్రపంచ రాజ్యాలుగా (Third World Countries) మారుతున్న దేశాలుగా లేదా సమాజాలుగా పరిగణించటం ప్రారంభమైంది. పాశ్చాత్యేతర దేశాలు లేదా అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రపంచంలోని మొత్తం భూమిలో దాదాపు 63 శాతం విస్తరించి ఉన్నాయి. ప్రపంచములోని మొత్తం జనాభాలోని 75 శాతం ప్రజలు ఈ దేశాలలోనే నివసిస్తున్నారు. ఈ దేశాలలో 80 శాతం ప్రజలు పేదరికంలో మగ్గుతూ జీవిస్తున్నారు. దాదాపు 15 శాతం ప్రజలు మధ్యతరగతికి చెందగా మిగిలిన 5 శాతం ప్రజలు మాత్రమే (నూనె ఉత్పాదక దేశాలైన కువైట్, లిబియా, యు.ఎ.ఇ. వెనిజులా, సౌదీ అరేబియా) సంపన్న వర్గ ప్రజలు. ఈ పాశ్చాత్యేతర దేశాలన్నీ జాతి నిర్మాణం, సామాజిక మార్పు, ఆర్థికాభివృద్ధి, ఆధునీకీకరణ అనే లక్ష్యాలకు కట్టుబడి, ఈ లక్ష్యాల సాధనలో వివిధ పరిమాణాలలో విజయాన్ని సాధించాయి. ఈ రాజ్యాలు సాంకేతిక, విద్య, వైద్య రంగాలలో తమ మధ్యయున్న లోటుపాట్లను సరిదిద్దుకుంటూ సంపన్న రాజ్యాలైన పశ్చిమ రాజ్యాలతో పోటీ పడుటకు ప్రయత్నిస్తున్నాయి.

సామాజిక, సాంస్కృతిక రాజకీయ, ఆర్థిక, చారిత్రక అంశాల్లో ఈ దేశాల మధ్య అనేక భిన్నత్వాలు ఉన్నప్పటికీ ఈ దేశాలన్నింటిని అభివృద్ధి చెందుతున్న దేశాలని ఒక ఉమ్మడి పేరుతో పిలవటానికి, ఈ దేశాలు సామాజిక ఆర్థిక అభివృద్ధి ప్రక్రియలో నిమగ్నమై ఉండటమే ప్రధాన కారణం. అభివృద్ధి చెందుతున్న దేశాల అవతరణ ప్రపంచ రాజకీయ రంగంలో, రాజనీతి శాస్త్రం అధ్యయనంలో అనేక మార్పులు సంభవించాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల రాజకీయ వ్యవస్థలు రాజనీతి శాస్త్రం దృష్టిని విపరీతంగా ఆకర్షించటంలో వారు ఈ రాజకీయ వ్యవస్థల అధ్యయనంపై తమ దృష్టిని కేంద్రీకరించారు. క్రమంగా రాజనీతి శాస్త్రంలో అభివృద్ధి చెందుతున్న దేశాల రాజకీయ వ్యవస్థల అధ్యయనం ఒక కీలక అంశంగా రూపొందింది. ఈ వ్యవస్థల అధ్యయనానికి తులనాత్మక రాజకీయాలు అనే నూతన దృక్పథం ప్రతిపాదింపబడింది. 1950 దశాబ్దంలో రాజనీతి శాస్త్రంలో తులనాత్మక రాజకీయాలు ఒక ప్రధాన భాగంగా రూపొందాక పాశ్చాత్యేతర దేశాల రాజకీయ వ్యవస్థల అధ్యయనానికి ప్రాధాన్యత చేకూరింది.

అభివృద్ధి చెందుతున్న దేశాలలో వాటి చారిత్రక నేపధ్యం, సామాజిక భౌగోళిక తదితర పరిస్థితులకు అనుగుణంగా అనేక రకాల రాజకీయ వ్యవస్థలు రూపుదిద్దుకొన్నాయి. ఈ దేశాలలో ప్రజాస్వామ్య వ్యవస్థ, నిరంకుశ రాజకీయ వ్యవస్థ, రాజరిక వ్యవస్థ, కమ్యూనిస్ట్ వ్యవస్థ, మిలటరీ పాలనా వ్యవస్థ, మిలటరీ నియంతృత్వ వ్యవస్థ, మతాధిపతుల పాలన మొదలైన అనేక రాజకీయ వ్యవస్థలు ఏర్పడ్డాయి. కొన్ని అభివృద్ధి చెందుతున్న దేశాలలో రాజకీయ వ్యవస్థలు తరచు మార్పుకు లోనవుతూండటం వల్ల ఆ దేశాలలో రాజకీయ అస్థిరత నెలకొని ఉంది ఈ విధంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో పలురకాల రాజకీయ వ్యవస్థలు, రాజకీయ పరిస్థితులు నెలకొని ఉన్నాయి.

మొదట్లో అధిక సంఖ్యలో పాశ్చాత్యేతర దేశాలు బ్రిటిష్ లేదా ఫ్రాన్స్ లేదా అమెరికా నమూనాలకు చెందిన ప్రజాస్వామ్య వ్యవస్థలను నెలకొల్పినప్పటికీ ఒక దశాబ్దం తరువాత అనేక దేశాలు ప్రజాస్వామ్య వ్యవస్థలను రద్దుచేసి, ప్రత్యామ్నాయ వ్యవస్థలను నెలకొల్పుకున్నాయి.

## 10.2 అభివృద్ధి చెందుచున్న సమాజము ముఖ్య లక్షణాలు : (Economic features of Developing Countries)

తృతీయ ప్రపంచ దేశాలలో ప్రజల జీవన ప్రమాణాలు (Standard of Living) అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చినచో తక్కువే. ఈ కారణముగా ఆర్థిక, రాజకీయ రంగాల్లో మార్పుకోసం ఈ దేశాలు కృషి చేయుచున్నవి. అభివృద్ధి చెందుచున్న సమాజంలో ఏ రంగంలోను పరిపూర్ణమైన స్వయం పోషకత్వము కనబడదు. అందుచేత అన్ని రంగాలలోను ఏకకాలంగా గణనీయమైన అభివృద్ధిని సాధించడానికి కృషి చేస్తుంటాయి.

**లక్షణాలు :**

1. వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత
2. గ్రామీణ వాతావరణం
3. ఆకలి బాధలు
4. జనాభా పెరుగుదల, నిరుద్యోగం
5. నిరక్షరాస్యత, అజ్ఞానం
6. పారిశ్రామికీకరణ లోపించుట
7. ఒక సమగ్రమైన జాతీయ భావం లేకుండుట, ఒకవైపు అంతర్జాతీయ గుర్తింపు పొందుటకు గాను మరొక వైపు జాతి సమగ్రతను పెంపొందించుటకు నిరంతరము కృషి చేస్తుంటాయి.
8. సమాజ వనరులు వున్నా వాటి వినియోగమునకు అవసరమైన ధనం, శాస్త్రం, సాంకేతిక విజ్ఞానం లేకపోవుట.
9. ఆచార సాంప్రదాయాలు ద్వారా నిర్వహించబడును. ఆచార సాంప్రదాయాలు పురోగతిని మార్పును నిరోధించేవిగా వుండును.
10. అభివృద్ధి చెందుతున్న సమాజం సమస్యలు అభివృద్ధి చెందిన దేశాలలో గల సమస్యలవలే కాక ప్రత్యేకత సంతరించుకొనును.

## 10.3 పాశ్చాత్యేతర లేదా అభివృద్ధి చెందుతున్న దేశాల రాజకీయ వ్యవస్థల లక్షణాలు :

మూడవ ప్రపంచ రాజ్యాలకు వ్యక్తిగతంగా ప్రత్యేక చరిత్ర, రాజకీయ అనుభవం, సంస్కృతి, సాంప్రదాయాలు, ఆర్థిక, సాంఘిక, రాజకీయ సంస్థలు మొదలగునవి ఉన్నప్పటికీ మరియు అనేక అంశాల్లో వైవిధ్యం ఉన్నప్పటికీ ఈ దేశాల మధ్య సారూప్యత కూడా లేకపోలేదు. సారూప్యతగానున్న మూడవ ప్రపంచ రాజ్యాల ఆర్థిక, రాజకీయ లక్షణాలను రోజర్ స్కాట్ (Roger Scott), సోయ్‌జీ. లూసియన్‌పై వివరించారు.

లూసియన్‌పై (Lucian Pye) పాశ్చాత్యేతర రాజకీయ వ్యవస్థల విశిష్ట లక్షణాలను వివరించాడు. వాటిలో ప్రధానమైనవి ఈ క్రిందివి.

1. పాశ్చాత్యేతర సమాజంలో రాజకీయ వ్యవస్థ సమాజంలోని ఇతర వ్యవస్థల నుండి స్పష్టంగా విభజితమై ఉండదు. ఈ దేశాలలో రాజకీయాధికారం, ప్రభావం, ప్రతిష్ట ప్రధానంగా సామాజిక హోదాపై ఆధారపడి ఉంటాయి. ఈ దేశాలలో రాజకీయాలలో పట్టణ ప్రాంతాలకు చెందిన విద్యావంతులు, అగ్రకులాలకు చెందిన వ్యక్తులు ఆధిపత్యం వహిస్తారు.
2. ఈ దేశాలలో రాజకీయ పార్టీలు స్పష్టమైన రాజకీయ సూత్రాలను అనుసరించవు.
3. ఈ దేశాలలో రాజకీయ ప్రక్రియలో ముఠాలు ప్రాధాన్యత వహిస్తాయి. దేశాలలో సమాజం నిర్మాణ పరంగా భిన్నత్వం కలిగిన సంబంధాలను కలిగి ఉండటం చేత నిర్ణయాకరణ ప్రక్రియను వ్యక్తుల మూర్తిమత్వం వారి మధ్యగల సంబంధాలు ప్రభావితం చేస్తాయి.
4. ఈ దేశాలలో రాజకీయ విధేయతకు ఏదో ఒక గణం (group) పట్ల కల అభిమానం ఆధారం. ఈ దేశాలలో ఊహలను రూపొందించుటలో, విధాన ధ్యేయాలను నిర్ణయించుటలోనూ నాయకులకు సంపూర్ణమైన స్వేచ్ఛ ఉంటుంది.
5. ఈ దేశాలలో రాజకీయ నాయకత్వం, పాలక పక్షం సమాజంలో మార్పుకు కట్టుబడి ఉండటం చేత ప్రతిపక్షాలు జాతీయాభివృద్ధి నిరోధకులుగా పరిగణింపబడతాయి.

6. పాశ్చాత్యేతర దేశాలలో రాజకీయ ప్రక్రియ ఖండాలుగా విభజింపబడి ఉండటం వలన వీటిమధ్య సమైక్యత ఉండదు. దీనికి సమాజంలో సమాచార ప్రసార వ్యవస్థ సమర్థవంతంగా లేకపోవడం ప్రధాన కారణం. దీనివల్ల ఈ సమాజాల్లో రాజకీయ అంశాల సంఖ్య పరిమితంగా ఉంటుంది. ఇందుకు ఉదాహరణగా జాతీయ రాజకీయ ప్రక్రియ (National political process) నందు గ్రామీణ ప్రాంతవాసులు సమర్థవంతంగా పాల్గొనలేక పోవుచున్నారు.

7. ఈ దేశాలలో రాజకీయ రంగంలోని ఉద్యోగాలకు నూతనంగా నియమించే వ్యక్తుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఈ దేశాలలో రాజకీయ ప్రక్రియలో పాల్గొనే పాత్రదారుల సంఖ్య, వ్యవస్థల సంఖ్య నిరంతరం పెరుగుతుంటుంది.

8. పాశ్చాత్యేతర దేశాలలో రాజకీయ చర్యల చట్టబద్ధమైన లక్ష్యాలు, వాటిని సాధించే మార్గాలపట్ల ఏకాభిప్రాయం పరిమితంగా ఉంటుంది. ఈ దేశాలలో నివసించే పట్టణ ప్రాంతాల నాయకులు, గ్రామీణ ప్రాంతాల రైతులమధ్య దృక్పథాలు, పోకడలు, ధోరణుల మధ్య భిన్నత్వం ఉండటం వలన రాజకీయాల పట్ల ఉమ్మడి దృక్పథం ఉండదు.

9. ఈ దేశాలలో ప్రజల పరిజ్ఞానం, సమాచార స్థాయిల్లో తీవ్రమైన అంతరం ఉంటుంది. ఇదే విధంగా రాజకీయాలలో వారి భాగస్వామ్య స్థాయిల్లోను వ్యత్యాసం ఉంటుంది.

10. పాశ్చాత్యేతర దేశాలలో జాతీయ నాయకులు భిన్నత్వం లేని ప్రజలకు నాయకత్వం వహించవలసి ఉంటుంది. అయినప్పటికీ ప్రజల కోర్కెలను, ప్రయోజనాలను సంతృప్తి పర్చడంలో ఈ నాయకులు అనేక క్లిష్ట సమస్యలను ఎదుర్కొనవలసి ఉంటుంది. అంతేకాక ఈ దేశాలలో ప్రజలలో అనేక అసమానతలు ఉండటంవల్ల కూడా రాజకీయ నాయకులకు అనేక తీవ్ర సమస్యలు ఎదురవుతాయి.

11. పాశ్చాత్యేతర సమాజంలో రాజకీయ వ్యవస్థ వ్యవస్థీకరింపబడి ఉండటంచేత రాజకీయ నాయకులు అంతర్గత విషయంపై కంటే అంతర్జాతీయ విషయాలపైనే స్పష్టమైన అభిప్రాయాలను కలిగి ఉంటారు.

12. పాశ్చాత్యేతర దేశాలలో రాజకీయాలు ప్రభావితపూరితమైన లేదా బహిరంగ స్వభావం సమస్యల పరిష్కారాన్ని లేదా ప్రభుత్వ విధానాలను గాఢంగా ప్రభావితం చేస్తాయి.

13. పాశ్చాత్యేతర దేశాల రాజకీయాలలో జనాకర్షణ కల నాయకులు ఆధిక్యతను కలిగి ఉంటారు. ఎందుచేతనంటే సాంస్కృతిక మార్పుకు లోనవుతున్న ఈ సమాజాలలో విలువలపట్ల సందిగ్ధత నెలకొని ఉంటుంది.

14. పాశ్చాత్యేతర దేశాలలో రాజకీయ ప్రక్రియ మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నిర్వహింపబడుతుంది. దానికి భిన్నంగా పాశ్చాత్య దేశాలలో భావ వ్యక్తీకరణ, బేరసారాల విధులను రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖ నాయకులు లేదా రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వం నిర్వహిస్తారు.

15. పాశ్చాత్యేతర దేశాలలో ధనిక - పేదరిక వర్గాల తారతమ్యము చాల ఎక్కువగా ఉంటుంది. శ్రేష్ఠుల జీవన ప్రమాణము పేదరికముతో మ్రగ్గుచున్న, దారిద్ర్యరేఖకు దిగువన జీవించుచున్న సామాన్య ప్రజానీకమునకు భిన్నముగా ఉంటుంది. కాబట్టి ప్రభుత్వ భాగస్వామ్యములో ధనిక వర్గ ప్రజానీకానికి అధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ప్రభుత్వ విధాన రూపకల్పనలో పాలక వర్గము (శేష్ఠులు elite) ప్రయోజనాలను పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని చేయబడతాయి. పేద వర్గ ప్రజల ప్రయోజనాలను విస్మరిస్తారు.

16. పాశ్చాత్యేతర రాజ్యాలు ఎక్కువగా సాంప్రదాయ సమాజాలు (Traditional Societies) ఈ రాజ్యాలలో వ్యవస్థల నిర్వహణలో, కార్యకలాపాల్లో విభిన్నతలు కనిపించవు. అనగా వ్యవస్థలో శ్రమ విభజన (functional differentiation) కన్పించదు. ఇచ్చట ప్రజలు కులం, మతంనకు అధిక ప్రాధాన్యతనిచ్చెదరు. రాజకీయ ప్రక్రియలో మతం కీలక పాత్ర వహించును.

17. అభివృద్ధి చెందుతున్న రాజ్యాలలో రాజకీయ పార్టీలు ముఠాలు, మతపరమైన ప్రయోజనాల ప్రాతిపదికపై ఏర్పడుతాయి. ఇచ్చట రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్య బద్దముగా పేరుకు మాత్రమే వ్యవహరించును. వాస్తవానికి రాజకీయ పార్టీలు దేశములోని ధనిక

వర్గాల ప్రాబల్యానికి లోబడి, జాతీయ ప్రయోజనాలకంటే ఆ ముఠాల (groups) స్వార్థ ప్రయోజనాల కొరకే పాటుబడును. ఒక్కమాటలో చెప్పాలంటే మూడవ ప్రపంచములోని రాజకీయ పార్టీలు ఎక్కువగా ధనిక వర్గాల గుత్తాధిపత్యములో ఉండును. ఇటువంటి రాజకీయ వ్యవస్థలో ప్రతిపక్ష పార్టీల మాటకు విలువ ఉండదు. అధికార పార్టీలోనే అంతర్గత ప్రజాస్వామ్యం ఉండదు. స్వపక్షములోని అసంతృప్తులను తీవ్రంగా అణచివేయబడును. అధికారపార్టీ తీసుకొన్న అణచివేత చర్యల ఫలితంగా విప్లవాలకు దారితీయుటకు అవకాశము ఉన్నది. ఈ నేపథ్యంలో బలమైన అధికార పార్టీ రాజ్యాంగేతర పద్ధతుల ద్వారానైనా రాజకీయ ప్రక్రియను తమ అదుపులోనికి తెచ్చుకొనును.

అయితే మరికొన్ని పాశ్చాత్యేతర రాజ్యాలు ఇటీవల కాలంలో జాతీయ, లౌకిక రాజకీయ పార్టీలు ఏర్పడి దేశంలో రాజకీయ సుస్థిరత్వానికి ఏర్పాటులో విజయం సాధించాయి.

## 10.4 అభివృద్ధి చెందుచున్న రాజ్యాలల్లో ప్రజాస్వామ్య వ్యవస్థ :

అభివృద్ధి చెందుచున్న దేశాలలో దాదాపు 30 శాతం ప్రజాస్వామ్య వ్యవస్థలు ఉండవచ్చునని ఒక అంచనా. ఈ దేశాలలో రెండు రకాల ప్రజాస్వామ్యాలను గుర్తించవచ్చును. అవి (1) పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ (2) అధ్యక్షతరహా ప్రజాస్వామ్య వ్యవస్థ.

పార్లమెంటరీ తరహా ప్రజాస్వామ్య దేశాలలో (ఉదా॥ భారతదేశం) శాసన సభ చట్టాలను రూపొందించటంతోపాటు కార్యనిర్వాహక వర్గాన్ని పదవినుంచి తొలగించటం, ప్రభుత్వ విత్తాన్ని నియంత్రించటం, ప్రజావిషయాలపై విధానాలు, నిర్ణయాలను రూపొందించటం మొదలైన కర్తవ్యాలను నిర్వర్తిస్తుంది. ఈ దేశాలలో పార్లమెంటు అత్యున్నత అధికారంగల సంస్థ. అయితే ఇటీవల కాలంలో ఈ దేశాల రాజకీయ వ్యవస్థల్లో రాజకీయ పార్టీలలో వచ్చిన మార్పు ఫలితంగా పార్లమెంట్ పాత్రలో, అధికారంలో మార్పు సంభవించింది. ఈ దేశాలలో ప్రస్తుతం కార్యనిర్వాహక వర్గం లేదా ప్రధానమంత్రి క్యాబినెట్ రాజకీయ వ్యవస్థలో అతి కీలకమైన, శక్తివంతమైన పాత్రను పోషిస్తున్నది. వాస్తవంలో పార్లమెంటరీ వ్యవస్థ క్యాబినెట్ ప్రభుత్వ వ్యవస్థ లేదా ప్రధానమంత్రి ప్రభుత్వ వ్యవస్థగా రూపాంతరం చెందిందని రాజనీతి శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు. ఈ దేశాలలో పార్లమెంట్ తన సహజ ఆధిక్యతను కోల్పోయి కార్యనిర్వాహక వర్గానికి అధీన సంస్థగా రూపొందింది.

అధ్యక్ష తరహా పాలన ప్రజాస్వామ్య వ్యవస్థల్లో (ఉదా॥ శ్రీలంక, కొలంబియా, మెక్సికో, అర్జెంటీనా, బ్రెజిల్, మొ॥న) అధ్యక్షుడు అత్యున్నత రాజకీయ అధికారి. కార్యనిర్వాహక అధికారాలన్నీ అధ్యక్షునిలో కేంద్రీకృతమై ఉంటాయి. అధ్యక్షుడు కార్యనిర్వాహక అధికారాలను చెలాయించటంతోపాటు శాసన నిర్మాణంలో కూడా కీలక పాత్ర వహిస్తున్నాడు. సైనిక దళాల నిర్వహణ, విదేశీ విధానం రూపకల్పన, విదేశీ సంబంధాలు ప్రభుత్వ విదానాలను ప్రకటించటం మొదలైన అనేక రంగాలలో అధ్యక్షుడు కీలక పాత్ర వహిస్తాడు.

అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రజాస్వామ్య చట్టబద్ధత కల పార్లమెంటరీ నియంతృత్వ వ్యవస్థలో భూస్వాములు తమ అల్పజన పాలన ద్వారా దేశంలో అభివృద్ధిని నిరోధించటం నిరక్షరాస్యులైన ప్రజలపై తమ నిరంకుశ అధికారాన్ని చెలాయించటాన్ని గుర్తించవచ్చును. 19 వ శతాబ్దం నుంచి అనేక లాటిన్ అమెరికా దేశాలలో మొదటి ప్రపంచ యుద్ధానంతర కాలంలో కొన్ని మధ్య తూర్పు దేశాలలో, ఆసియాలోని కొన్ని వలస రాజ్యాలలో ఈ రకమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఉన్నట్లు గుర్తించవచ్చును. అయితే భారతదేశంలో బహుళ పార్టీ వ్యవస్థగల పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రభుత్వం ఆధునిక పాశ్చాత్య నమూనాతో సారూప్యతను ఏర్పరచుకొంది. కాగా కొన్ని అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రజాభిప్రాయం ద్వారా చట్టబద్ధత పొందిన మిలటరీ పాలన వ్యవస్థలు తరచుగా పార్లమెంటరీ తరహా అల్పజన పాలనా వ్యవస్థలను తొలగించి వాటి స్థానంలో రాజ్యాధికారాన్ని చేపట్టాయి. లాటిన్ అమెరికాలో ఈ విధమైన వ్యవస్థలు ఎక్కువ సంఖ్యలో ఏర్పడ్డాయి. అయితే ఈ దేశాలలో ఈ వ్యవస్థవల్ల ప్రగాఢమైన సామాజిక మార్పులు సంభవించలేదు. అయితే ఈ మిలటరీ నిరంకుశ వ్యవస్థలలో విప్లవాలు సంభవించి వాటిద్వారా జాతీయ భావం కల మేధావులు అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు.

కొన్ని అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రజాస్వామ్య వ్యవస్థ కొన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలను సంతృప్తి పరచటంలో విఫలమైనది. దీని ఫలితంగా ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలు అల్పజన పాలనా వ్యవస్థలుగా రూపాంతరం చెందాయి. ఈ వ్యవస్థలు తమ దేశాలలో అభివృద్ధిని సాధించటంలో విఫలమయ్యాయి. ఈ దేశాలలో వివిధ రాజకీయ పార్టీల మధ్య, వివిధ ప్రభుత్వ అంగాలమధ్య తలెత్తిన పోరాటాల వల్ల రాజ్యం విచ్ఛిన్నం కావటం లేదా అధికార పార్టీ రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్య వ్యవస్థను రద్దుచేసి, బహిరంగ నియంతృత్వ వ్యవస్థకు లేదా పరిమిత ప్రజాస్వామ్య వ్యవస్థను ప్రవేశపెట్టి లేదా అంతిమంగా ఈ దేశాలలో మిలటరీ సైనిక కుట్ర ద్వారా ప్రభుత్వాన్ని కూలద్రోసి అధికారం చేపట్టడం జరిగింది. రెండవ ప్రపంచ యుద్ధానంతరం స్వాతంత్ర్యాన్ని పొందిన అనేక ప్రజాస్వామ్య దేశాలలో వివిధ రూపాలలో ప్రజాస్వామ్యం పతనం చెందటంను గుర్తించవచ్చును.

మొత్తంమీద అభివృద్ధి చెందుతున్న దేశాలలో అనేక రకాల ప్రజాస్వామ్య వ్యవస్థలు, వాటితోపాటు ఇతర రకాల రాజకీయ వ్యవస్థలు ఉన్నాయి. ఈ ప్రజాస్వామ్య వ్యవస్థల్లో బహుళ రాజకీయ పార్టీల వ్యవస్థలు, ఏక రాజకీయ పార్టీ నియంతృత్వ వ్యవస్థలు, పార్లమెంటరీ వ్యవస్థలు, అధ్యక్షతరహా పాలనా వ్యవస్థలు మొదలగు అనేక రకాల వ్యవస్థలు ఉన్నాయి. అయితే ఈ వ్యవస్థలన్నీ దేశ సామాజిక ఆర్థిక అభివృద్ధి సాధన అనే లక్ష్యానికి కట్టుబడి ఉన్నాయి. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు అధికార కేంద్రీకరణకు ప్రయత్నిస్తున్నాయి. ఈ దేశాలన్నీ అభివృద్ధి సాధించేందుకు ప్రజాస్వామ్య సూత్రాలను స్ఫూర్తిని ఉల్లంఘించటానికి కూడా వెనుకాడటం లేదు. అయితే ఈ దేశాలన్నీ ఒక స్పష్టమైన సైద్ధాంతిక భావజాలానికి కట్టుబడక బయటి ప్రపంచము నుంచి స్వేచ్ఛగా ప్రసరిస్తున్న నూతన భావాలను, ప్రభావాలను అంగీకరించగల విశాల దృక్పథాన్ని ప్రదర్శిస్తున్నాయి. ఈ విధంగా ఈ దేశాలు తమ రాజకీయ వ్యవస్థలు భవిష్యత్తులో పరిణామం చెందటాన్ని అంగీకరించటానికి సిద్ధంగా ఉన్నాయి.

## 10.5 అభివృద్ధి చెందుతున్న రాజ్యాలు ఎదుర్కొంటున్న సమస్యలు :

అభివృద్ధి చెందతున్న ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాలలో రాజ్యాంగ వాదం లక్షణాలను గుర్తించటం చాల కష్టసాధ్యం. ఈ దేశాలు ఈ మధ్యనే సార్వభౌమత్వం పొంది సంక్షేమరాజ్య లక్ష్యసాధనకు సతమతమౌతున్నాయి. ఈ దేశాలు తమను పరిపాలించిన యూరప్ దేశాల రాజ్యాంగాన్ని అనుసరించాలా ! లేక సామ్యవాద విలువలున్న స్వంత రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకోవాలా ! అనే విషయంపై ఒక నిర్ణయానికి రాలేకపోతున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలు స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య రాజ్యాంగ వ్యవస్థ ఆదర్శాలను, తమ దేశ ప్రజల ఆశయాలను మేళవించి (Synthesis) ఒక రాజ్యంగా ఏర్పాటు చేసుకొన్నాయి. కాని ఈ స్థితి ఆయాదేశాల వ్యవస్థకు సరిపడకపోవటం వలన ఈ దేశాలు పార్లమెంటరీ వ్యవస్థనుంచి అధ్యక్ష వ్యవస్థకు, ఆ వ్యవస్థనుంచి పార్లమెంటరీ వ్యవస్థకు అటు ఇటు తరచుగా మారుతున్నాయి. రాజ్యంగ రాజ్యం విఫలం కావటంవల్ల ప్రజాబాహుళ్య వ్యవస్థ (Popular System) కూలిపోయి దాని స్థానంలో సైనిక పరిపాలన తలెత్తింది. దానినే రాజ్యాంగ రాజ్యం విఫలం కావటం అని చెప్పవచ్చు. ఉదాహరణకు, ఈజిప్టు, ఇరాక్, ఇరాన్, టర్కీ, సుడాన్, ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్, బర్మా, బంగ్లాదేశ్, ఇండోనేషియా, వియత్నామ్ మొదలైన మూడో ప్రపంచ దేశాలలో రాజ్యాంగ రాజ్యం విఫలం కావటం వల్లనే సైనిక పరిపాలన ఏర్పడింది. ఘనా, టాంజానియా, ఉగండా, పాకిస్తాన్, బర్మా మొ॥ దేశాలు సరియైన రాజ్యాంగాన్ని ఎంపిక చేసుకొనలేకపోయినాయి. పశ్చిమ దేశాల రాజ్యాంగాన్ని కొంతవరకు అనుకరించినప్పటికీ ఆ దేశ రాజ్యాంగాలు తమకు సరిపడవని భావించినవి. అయితే ఇండియా, శ్రీలంక మొ॥ పశ్చిమ రాజ్యాలను అనుకరించినప్పటికి తమకు అనుగుణంగా వాటిని మలచుకొన్నవి.

### 10.5.1 నవీన వలస విధానం రూపంలో పశ్చిమ రాజ్యాలు అభివృద్ధి చెందుతున్న రాజ్యాలను దోచుకోవటం :

మూడవ ప్రపంచ రాజ్యాలు సార్వభౌమాధికారంగల స్వతంత్ర దేశాలుగా గుర్తింపు పొందినప్పటికీ, వాస్తవంలో వాటికి ఆర్థిక స్వాతంత్ర్యం సిద్ధించలేదు. రాజకీయ స్వాతంత్ర్యము పొంది, ఆర్థిక స్వాతంత్ర్యం లేక తమ మనుగడకు సంపన్న దేశాలపై ఆధారపడే పరిస్థితినే నవీన వలస విధానమనవచ్చును. సంపన్న దేశాలు, పేద దేశాల స్థితిగతులను తమకు అనుకూలంగా చేసుకొని పేద దేశాలను దోపిడీకి గురిచేసే విధానమే నవీన వలస విధానమందురు.

నవీన వలసాధిపతులు (ధనిక రాజ్యాలు) ఆర్థిక సహాయమందించి నవీన వలసలను (పేద రాజ్యాలు) నియంత్రిస్తూ, తమ ఆధిపత్యంలో ఉంచుకొనే ప్రయత్నం చేస్తాయి. చాలా ప్రాంతాలు ఆర్థికంగా వెనుకబడి ఉండటమే గాక, అవి తమ ఆర్థిక అవసరాలకు సంపన్న దేశాలవైపు నెట్టివేయబడుతున్నాయి. అంతేగాక ఈ ప్రాంతాలు వైజ్ఞానిక సాంకేతిక రంగాలలో చాల వెనుకబడి ఉన్నందున అవి తమ అభివృద్ధికై సాంకేతిక రంగాలలో సంపన్న దేశాల సహాయం అర్థించక తప్పటంలేదు. అభివృద్ధి చెందిన దేశాలు సహాయమందిస్తూ రకరకాల నిబంధనలను విధిస్తున్నాయి. వాస్తవంలో లాభాలు పొందే దేశాలు చాలా తక్కువ. లాభాలను పొందటమేగాక అవి Debt Trap లోకి నెట్టబడుతున్నాయి. ఈ ఋణ సౌకర్యాలు దాతలకే లాభపడుతున్నాయితప్ప రుణ గ్రహీతలకు ఉపయోగపడటంలేదు. బహుళ జాతి కార్పొరేషన్‌ల ద్వారా సంపన్న దేశాలు పేద దేశాలను దోపిడీకి గురి చేస్తున్నాయి. ఈ సంస్థలు పేద దేశాల (అభివృద్ధి చెందుతున్న దేశాలు) ఆర్థిక సాంకేతిక రంగంలో స్వయం సమృద్ధిని సాధించుకొనుటకు అవరోధంగా నిలిచాయి. వీటి ఉనికి అభివృద్ధి చెందుతున్న రాజ్యాలలో ప్రమాదభరితంగా మారుతున్నది. కొన్ని పేద దేశాలు ఆర్థిక రాజకీయరంగాలలో అగ్రరాజ్యాలపై పూర్తిగా ఆధారపడి, అవి వాటి ఉపగ్రహాలుగా మారిపోయాయి.

ఆఫ్రికా, ఆసియా ఖండాల రాజ్యాలు నవీన వలస విధానపు కోరల్లో చిక్కుకొనిపోయాయి. ఈ కోరలనుండి బయటపడటం అంత సులభం కాకపోయినప్పటికీ, అసాధ్యమైన విషయమేమికాదు. ప్రాబల్య పోటీలో చిక్కుకొనక, స్వశక్తిని పెంపొందించుకొని, పేదదేశాలన్నీ ఐక్యతతో మసలి, ఒకే వేదికను ఏర్పాటు చేసుకొని, క్రమశిక్షణతో ఐకమత్యంతో నవీన వలస విధానాన్ని ఎదిరించి నిలువవచ్చును.

**10.5.2 మూడవ ప్రపంచ రాజ్యాలలో రాజకీయ అస్థిరత** : మూడవ ప్రపంచ రాజ్యాలలో తీవ్రమైన రాజకీయ అస్థిరత నెలకొనటానికి అనేక కారణాలు కలవు. వాటిలో ముఖ్యమైనవి: పేదరికం, ప్రభుత్వం పట్ల వ్యతిరేకత, హింసాత్మక దృక్పథం, ప్రభుత్వ ఉద్యోగుల కొరత, ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వహించటంలో పరిమితమైన అనుభవం, నాయకత్వం గుణాత్మకత, ప్రజాదరణ కల పార్టీలు లేకపోవటం మొదలైనవి ప్రధాన కారణాలని మైఖల్ బ్రిచర్ పేర్కొన్నాడు.

పాశ్చాత్యేతర దేశాలైన ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా (దక్షిణ అమెరికా) దేశాలలో రాజకీయ పరిణామాలు ఈ దేశాలలో వివిధ వర్గాల, జాతులమధ్య సంఘర్షణల ఫలితంగా సంభవించాయని కొందరు రాజనీతి శాస్త్రవేత్తలు వాదించారు. ఈ దేశాలలో రాజకీయ పరిస్థితి క్రమంగా క్షీణించటం దాని ఫలితంగా రాజకీయ అధికారం ప్రభుత్వం సమర్థత, చట్టబద్ధత క్షీణించాయని కూడా రచయితలు పేర్కొన్నారు. దాంతోపాటు దేశాలలో ప్రజలలో ఐకమత్యం, సామాజిక స్ఫూర్తి లోపించటం, ప్రజల ప్రయోజనాలకు మార్గదర్శకత్వం వహించే సమర్థత రాజకీయ సంస్థలకు కొరవడడం మొదలైన కారణాలవల్ల ఈ దేశాలలో రాజకీయ అభివృద్ధి కాక, రాజకీయ క్షీణత (Political decay) సంభవించినట్లు సామ్యూల్ హంటింగ్‌టన్ వివరించారు.

**10.5.3 సామాజీకీకరణ (Socialisim) వ్యవస్థీకరణ (Institutionalism) మధ్య సమతౌల్యం లేకపోవుట :** పాశ్చాత్యేతర లేక అభివృద్ధి చెందుతున్న దేశాలలో రాజకీయ అస్థిరత, హింస వేగంగా అభివృద్ధి చెందటానికి ఈ దేశాలలో వేగంగా సామాజిక మార్పు (Social change) సంభవించటం, నూతన గణాలు రాజకీయాలలోకి ప్రవేశించటం, రాజకీయ సంస్థలు వేగంగా అభివృద్ధి చెందకపోవటం ప్రధాన కారణాలుగా పేర్కొనవచ్చును. సామాజిక, ఆర్థిక మార్పు, పట్టణాల అభివృద్ధి, అక్షరాస్యత, విద్యా ప్రమాణాల పెరుగుదల, పారిశ్రామికీకరణ, ప్రజాబాహుళ్య ప్రచార సాధనాలపై వ్యాప్తి మొదలైన కారణాలవల్ల ఈ దేశాలలో రాజకీయ ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం పెరిగింది. సామాజిక, ఆర్థిక అభివృద్ధితో సమానంగా రాజకీయ సంస్థలు అభివృద్ధి చెందకపోవడం ఈ దేశాలలో రాజకీయ వ్యవస్థ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యగా రూపొందింది.

**10.5.4 సమర్థవంతమైన ఉద్యోగస్వామ్యం లోపించుట** : F.W. రిగ్స్, ఫెరల్ హిడీ, కేత్ హెండర్సన్ మొదలగు శాస్త్రవేత్తలు వర్ధమాన దేశాల్లో సామాజిక మార్పుకు, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉద్యోగిస్వామ్యాల పాత్రను వివరంగా చర్చించారు. వర్ధమాన ప్రజాస్వామ్య

దేశాలలో విధాన నిర్ణయాలు చేసే రాజకీయోద్యోగులు పాలనా పరిజ్ఞానము తక్కువగా ఉండుటచే విధానాల రూపకల్పనలో కూడా అవసరమైన సమాచారమును, సలహాలను అందించుట ద్వారా ఉద్యోగి స్వామ్యము అత్యంత కీలకమైనదిగా రూపొందింది.

కానీ నేడు వర్ధమాన దేశాలలో సాంప్రదాయబద్ధమైన దృక్పధాలు, అధికారాలు గల ఉద్యోగ స్వామ్యం ఆర్థిక, సామాజిక మార్పులను సాధించు రీతిలో పనిచేయలేరు. సాంప్రదాయవాదులు, చొరవలేని ఉద్యోగులు ధైర్యంగా ఆయా దేశాలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించలేరు. అందువలన ఆదునిక రాజ్యాలు నూతన సవాళ్ళను ఎదుర్కొనుటకు సమర్థులైన వారిని ఉద్యోగులుగా ఎంచుకొని వారికి అవసరమైన శిక్షణ ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. అప్పుడే ఉద్యోగి స్వామ్యము సామాజిక మార్పుకు ఒక ప్రధానము అయిన సాధనంగా పనిచేస్తుంది.

మేహబ్బుల్ ఖాన్ అను పాలనా శాస్త్రవేత్త బంగ్లాదేశ్ పాలనా వ్యవస్థను ఘాటుగా విమర్శించాడు. బంగ్లాదేశ్ పాలనా వ్యవస్థ ఉన్నతాధికారుల భారంతో కుంగిపోయింది. అసమర్థతకు, ఆడంబర వ్యయానికి ప్రతిరూపమైంది. తమ మనుగడను కొనసాగించడమనే స్వార్థ లక్ష్యం తప్ప తన ఉనికిని సమర్థించటానికి మరే లక్ష్యం లేదు. దేశ రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో సమూలమైన ప్రక్షాళన జరిగితే తప్ప పాలనా వ్యవస్థ రోగానికి, ప్రజల కడగండ్లకు అంతం లేదు.

ఆఫ్రికా ఖండంలోని అనేక దేశాలలో పాలనా వ్యవస్థలను అసమర్థత, ఇతర లోపాలు పట్టి పీడిస్తుండటంవల్ల ఆ దేశాల్లో సామాజిక, ఆర్థికాభివృద్ధి వేగం పుంజుకోలేదు. ఆ దేశాల్లో సుశిక్షుతులైన ఉద్యోగుల కొరతతో పాటు, సాధనాత్మక విలువలున్న ఉద్యోగులు సైతం అరుదే అందువల్ల పాలనా ప్రమాణాలు పూర్తిగా దిగజారి పాలనా యంత్రాంగం అసమర్థతకు, అవినీతికి ప్రతిరూపమైంది. తత్ఫలితంగా కొన్ని దేశాల్లో ప్రజాస్వామ్యం పతనమైంది. తృతీయ ప్రపంచ దేశాలలో ఉద్యోగి స్వామ్యంనకు తగినంత స్వాతంత్ర్యముండి తనకు నచ్చిన విధంగా విధులను నిర్వహిస్తుంది.

పై తెలిపిన కారణముల దృష్ట్యా మూడవ ప్రపంచ దేశాలలో ఉద్యోగి సామ్యము అభివృద్ధికర విషయములలో అసక్తతను ప్రదర్శించుటతో అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా సాగక, అసలున్న సమస్యలకు తోడు నూతన సమస్యలు తోడయి ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రగతికి అవరోధాలుగా తయారవుతాయి.

**10.5.5 సైనిక జోక్యం :** 1980 దశాబ్దం నాటికి ప్రపంచంలో దాదాపు 40 దేశాల్లో సైనిక పాలన ఉన్నట్లు అంచనా. ఈ దేశాల్లో ఈజిప్టు, లిబియా, సుడాన్, ఘానా, సైబీరియా, ఉగండా, ఇరాక్, ఇథోపియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్ ప్రధానమైనవి.

హీగర్ ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాల్లో తరచు సంభవిస్తున్న సైనిక కుట్రల కారణాలను, ఫలితాలను విశ్లేషించాడు. ఈ దేశాల్లో రాజకీయ కార్యకలాపాల్లో సైనికాధికారుల అసాధారణ ప్రమేయం వాటి రాజకీయ స్థిరత్వానికి తీవ్రమైన విపత్తుగా పరిణమించటమేగాక అక్కడ ప్రజాస్వామ్య వ్యవస్థ ఆకృతులనే విచ్ఛిన్నం చేసింది. ఆ దేశాల్లో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమై ఆర్థిక సంక్షోభం ఏర్పడటం కూడా సైనిక కుట్రల ఫలితమే. పై పెచ్చు సైనిక కుట్రల వల్ల సైనిక దళాల్లో సైతం జాతీయవాదం ప్రజ్వరిల్లి సైనిక నాయకులు సమాజంలోని వివిధ వర్గాలతో సంలీనం చెందారు. ఈ విధంగా అధిక సంఖ్యలో లాటిన్ అమెరికా, ఆఫ్రికా దేశాల్లో, స్వల్ప సంఖ్యలో ఆసియా దేశాల్లో సైనిక దళాలు తొలినుంచి రాజకీయాల్లో తలదూరుస్తున్నాయి. కాలగమనంలో సైనిక నాయకులే రాజకీయ నాయకులుగా రూపాంతరము చెందుతున్నారు.

అభివృద్ధి చెందుతున్న ప్రజాస్వామ్య దేశాల్లో రాజకీయ నాయకుల్లో తరచూ తలెత్తే విభేదాలు, మనస్పర్థలు, అవినీతి, అసమర్థత, రాజకీయ ఆందోళనలు, హింసాత్మక సంఘటనలు, అస్థిరతకు దారితీస్తాయి. సైన్యం పరిపాలనలో జోక్యం చేసుకుంటాయి. సంక్షోభాన్ని సైనిక దళాలు తమ స్వప్రయోజనాలకనుగుణంగా మలచుకుంటాయి. అనేక అభివృద్ధి చెందుతున్న దేశాల్లో సైనిక దళాలు పౌరనాయకుల కన్నా సమర్థవంతంగా ప్రభుత్వాన్ని నిర్వహించగలమనే అతిశయంతో పరిపాలనా భారాన్ని చేపట్టాయి. కాని ఈ భారాన్ని మోయడం అంత

తేలిక కాదని అనుభవం ద్వారా గుర్తించాయి. కొన్ని దేశాల్లో సైనిక ప్రభుత్వాలు విజయవంతం కాగా అనేక దేశాలు కొంతకాలం సైనిక పాలన, కొంతకాలం పౌరపాలనను చవిచూస్తూ భయంకరమైన అనుభవాన్ని పొందాయి. సైనిక పాలకులు తాము నడుపుచున్న ప్రభుత్వమే సమర్థవంతమైన ప్రజాస్వామ్యమని భావిస్తారు.

1968 లో పాకిస్తాన్‌లోని అయూబ్‌ఖాన్ ప్రతిపాదించిన ప్రాథమిక ప్రజాస్వామ్యం కానీ, 1977 లో మళ్ళీ జియా ఉల్ హక్ నాయకత్వంలో పునారావృతం (సైనిక పాలన) అయిన ప్రాథమిక ప్రజాస్వామ్యం కానీ, ఈజిప్టులో నాజర్ ప్రతిపాదించిన అధ్యక్షతరహా ప్రజాస్వామ్యం కానీ, ఫ్రాంకో ప్రతిపాదించిన మౌళిక ప్రజాస్వామ్యం కానీ, ఇండోనేషియాలో సుకర్నోకు ప్రతిపాదించిన నిర్దేశిత ప్రజాస్వామ్యం కానీ, 2000 లో పాకిస్థాన్‌లో ముషారఫ్ ప్రతిపాదించిన రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యం గానీ, సైనిక పాలనా నిజ స్వభావాన్ని కప్పిపుచ్చటానికి వీలులేదు. అలాగే ఉదారవాద ప్రజాస్వామ్య వ్యవస్థ సూత్రాల పరంగా దానిని సమర్థించటానికి వీలు కాదు. అన్ని విధాలా సైనిక పాలనా సైనిక దళాల మద్దతులు ప్రజామోదం లేకుండా బలవంతమైన పద్ధతులలో పాలన కొనసాగించే పరిస్థితులకు ప్రాతినిధ్యం వహిస్తుంది. సైనిక పాలకులు ప్రజలను రాజకీయ సంక్షోభాల నుండి కాపాడి, వారి ప్రయోజనాలకు అంకితమయ్యాయని ప్రకటించుకొన్నప్పటికీ, వారు ప్రజాస్వామ్య సూత్రాలను స్పష్టంగా అతిక్రమించినట్లు చెప్పవలసి ఉంది.

**10.5.6 పాలనా వ్యవస్థలో లోపాలు :** దక్షిణ ఆసియా దేశాల పాలనా వ్యవస్థను విశ్లేషించిన లుత్‌ఫుల్ హక్ (Lutful Huq) అభిప్రాయం ప్రకారము ఈ దేశాల పాలనా వ్యవస్థల్లో గల లోపాలువలన పాలన వారసత్వంగా సంక్రమించాయి. ఇప్పటికీ శాంతి భద్రతల పరిరక్షణ పాలన యంత్రాంగము ప్రధాన కర్తవ్యంగా భావించి అధిక ప్రాధాన్యత కనపరుస్తున్నారు. ఈ దృక్పధం వల్ల అభివృద్ధి కార్యక్రమాలపట్ల చూపాల్సిన శ్రద్ధ చూపటం లేదు. ఈ విధంగా భారతదేశం, బంగ్లాదేశ్, పాకిస్తాన్ వంటి దేశాల పాలన వ్యవస్థల సమర్థతకు వలస పాలన వారసత్వం ప్రతిబంధకమైంది. ఈ విధానం ప్రజాస్వామ్య సూత్రాలకు వ్యతిరేకమైంది. ఈ సందర్భంలో భారత దేశాన్ని గురించి చెప్తూ బెర్నాడ్ ఈ విధంగా వివరించాడు. వలసపాలన కాలంలో సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు అవతరించిన పాలన వ్యవస్థ కొద్ది మార్పులతో ప్రజాస్వామ్య పాలన కూడ ఉపయోగించింది. వలస పాలన అవసరాలకు ప్రజాస్వామ్య వ్యవస్థల పాలన అవసరాలకు ఎంతో వైవిధ్యం ఉంది. నిర్బంధము, ప్రతి నిర్బంధం అనే వ్యతిరేక సూత్రం వలస పాలన విధానానికి ప్రాతిపదిక కాగా, ప్రజాస్వామ్యానికి నిర్మాణాత్మక నాయకత్వం తద్వార నిర్మాణాత్మక కార్యక్రమం (Positive Action) ఆలంబన.

గెరాల్డ్‌కైడర్ అనే శాస్త్రవేత్త అభిప్రాయంలో అభివృద్ధి చెందుతున్న అనేక ప్రజాస్వామ్య దేశాల్లో పాలనా వ్యవస్థ నిర్వహణ మొదట్లో ఆశించిన దానికి పూర్తిగా భిన్నంగా ఉంది. పాలనా వ్యవస్థ అభివృద్ధిని ప్రోత్సహించే బదులు అభివృద్ధికి ఆటంకంగా, అసమర్థతకు మారుపేరైంది. ప్రగతిశీల అభివృద్ధి పాలకుల వర్గాన్ని రూపొందించేందుకు బదులుగా ప్రగతి నిరోధకులు, అధికార వ్యామోహం కలిగిన పాలకులను పెంచి పోషిస్తుంది. ప్రజాస్వామ్యం క్షీణతకు కారణమౌతుంది.

**10.5.7 పార్టీ వ్యవస్థలో బలహీనత :** రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్రను నిర్వహిస్తున్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ పార్టీలు విడదీయలేని అంతర్భాగాలని చెప్పవచ్చు. పార్టీ వ్యవస్థలో కొన్ని లోపాలు ఉన్నప్పటికీ, ప్రజాస్వామ్య వ్యవస్థకు రాజకీయ పార్టీలు అత్యంత ఆవశ్యకం. అయితే అనేక అభివృద్ధి చెందుతున్న ప్రజాస్వామ్య దేశాలలో పార్టీ వ్యవస్థ, వ్యవస్థ పూర్తిగా అభివృద్ధి చెందలేదు. వెనుకబడినదశలో ఉండటమే కాక దేశ రాజకీయాలలోని నిర్మాణాత్మక పాత్రను నిర్వహించడం లేదు. ఉదా॥ భారతదేశం అభివృద్ధి చెందిన పశ్చిమ దేశాలతో పోల్చిచూస్తే అభివృద్ధి చెందుతున్న దేశాలలోని పార్టీ వ్యవస్థ పరిస్థితి ఆశాజనకంగా లేదని చెప్పవచ్చు. ఉదా॥ బర్మాలో ఏకపార్టీ వ్యవస్థ విఫలం అగుటచే మిలటరీ పాలన అధికారం చేజిక్కించుకొన్నది. వియత్నాం రెండు భాగాలుగా విభజింపబడుటకు ప్రధాన కారణము పార్టీ వ్యవస్థే. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో Democratic Republic of Vietnam గా ఉత్తర వియత్నాం, కమ్యూనిస్టుల పార్టీకి వ్యతిరేకంగా Republic of Vietnam (South Vietnam) దక్షిణ వియత్నాం ఏర్పడింది. అదేవిధంగా రాజకీయ అస్థిరతకు తరచుగా గురయ్యే మరొక కమ్యూనిస్టు రాజ్యం కాంబోడియా. ఏదీ ఏమైనప్పటికీ ప్రజాస్వామ్య వ్యవస్థకు రాజకీయ పార్టీలు జీవకర్ర అని చెప్పవచ్చును.

## 10.6 అభివృద్ధి చెందుతున్న రాజ్యాలలో రాజకీయ సంస్కృతి

దేశ రాజకీయాభివృద్ధిని, ఆధునీకీకరణను అంచనా వేయుటకు రాజకీయ సంస్కృతి ఒక ముఖ్య సాధనం. అభివృద్ధి చెందుతున్న దేశాలలో సంస్కృతి ప్రభావం రాజకీయ వ్యవస్థపై ప్రగాఢంగా ఉంటుంది. ప్రపంచంలో కొన్ని దేశాల్లో 1. ప్రాంతీయ రాజకీయ సంస్కృతి (Parochial Political Culture) 2. విషయ సంబంధమైన రాజకీయ సంస్కృతి (Subject Political Culture) 3. భాగస్వామ్య రాజకీయ సంస్కృతి (Participant Political Culture) ఉన్నట్లు ఆల్మండ్, వెర్బా అను శాస్త్రవేత్తల 'The Civic Culture' గ్రంథమునందు వివరించిరి. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ముఖ్యంగా ఆఫ్రికా ఖండంలోని కొన్ని దేశాల్లోను, లాటిన్ అమెరికా దేశాల్లోను, ప్రాంతీయ సంస్కృతి కన్పిస్తుంది. ఈ రాజ్యాలు ఇంకనూ భాగస్వామ్య రాజకీయ సంస్కృతి స్థాయికి పూర్తిగా చేరుకొనలేదు. లాటిన్ అమెరికా దేశాల్లో ప్రాంతీయ - విషయ సంబంధమైన రాజకీయ సంస్కృతి సమ్మేళనముగా ఉన్నవి. పెరు, బొలివియానందు మొదటి తరగతికి చెందినదికాగా, బ్రెజిల్, వెనిజులా, కొలంబియా, మెక్సికో, చిలి నందు రెండవతరగతికి చెందిన (Subject Political Culture) సంస్కృతి ఉన్నది. అలాగే ఉరుగ్వే, అర్జెంటియా నందు ప్రాంతీయ విషయ సంబంధమైన రాజకీయ సంస్కృతి (Parochial - Subject Political Culture) ల సమ్మేళితమై ఉన్నాయి. ఆసియా ఖండంలోని ఎక్కువ రాజ్యాలలో పై మూడు తరగతులు మిళితమైన మిశ్రమ రాజకీయ సంస్కృతి కలదు.

ఆల్మండ్, వెర్బాలు విభిన్న దేశాలకు చెందిన సంస్కృతులను విభిన్న తరగతులుగా విభజించారు. స్థూలంగా అవి 1. సమీకృత రాజకీయ సంస్కృతులు (Integrated Political Cultures), ఖండ ఖండాలుగా విభజింపబడిన (Fragmented) రాజకీయ సంస్కృతి అని రెండు తరగతులుగా విభజించారు. వివిధ రాజకీయ అంశాలపై, రాజకీయ వ్యవస్థను నిర్వహింపవలసిన పద్ధతిపై దాదాపుగా ఏకాభిప్రాయం కలిగిన ప్రజలుకల సంస్కృతిని సమీకృత రాజకీయ సంస్కృతి అనవచ్చును. ఇంగ్లాండ్, అమెరికా, కొన్ని పాశ్చాత్యేతర దేశాల రాజకీయ సంస్కృతులు సమీకృత రాజకీయ సంస్కృతికి ఉదాహరణలు. వివిధ రాజకీయ అంశాలపై, రాజకీయ వ్యవస్థను నిర్వహించే పద్ధతిపై భిన్నమైన అభిప్రాయాలు కలిగిన ప్రజల రాజకీయ సంస్కృతిని ఖండ ఖండాలుగా విభజింపబడిన రాజకీయ సంస్కృతిగా పరిగణింపవచ్చును. రెండవ ప్రపంచ యుద్ధానంతరం వలస పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన అనేక దేశాలలో ఈ రకమైన రాజకీయ సంస్కృతిని గుర్తించవచ్చును. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల్లో ఈ రకం సంస్కృతి కలదు.

రాజకీయ సంస్కృతి ఖండ ఖండాలుగా విభజింపబడిన అభివృద్ధి చెందుతున్న దేశాలలో వివిధ సామాజిక వర్గాల మధ్యగల రాజకీయపరమైన అవిశ్వాసం తీవ్రస్థాయిలో ఉండటమే కాక దాదాపు అన్ని సామాజిక వర్గాలలో ఉంటుంది. ఈ విధమైన సామాజిక విద్వేషం ప్రజల్లో క్రమశిక్షణ లేకపోవటం, ప్రభుత్వం అస్థిరతకు లోనై ఉంటాయి. ఈ దేశాలలో ప్రభుత్వ నిర్మాణాలు అత్యంత బలహీనంగా ఉంటాయి. సాధారణంగా ఖండ ఖండాలుగా ఉన్న రాజకీయ సంస్కృతిగల దేశాలలో గల సంకుచిత విధేయతలవల్ల ప్రభుత్వం పట్ల అనుబంధం బలహీనంగా ఉంటుంది. లేదా తరచుగా మారుతుంది. అంతేకాక ప్రభుత్వంపట్ల స్వరూపంపట్ల ప్రజల్లో స్థూలమైన ఏకాభిప్రాయం ఉండదు. అంతేకాక ఈ దేశాల్లో విస్తృతంగా వ్యాపించిన వర్గ సంఘర్షణలు, శాంతి పూర్వక సంక్షోభ నివారణా పద్ధతుల పట్ల సాంప్రదాయబద్ధమైన ఆమోదం లేకపోవటంవల్ల జాతిస్థాయిలో ఒక రాజకీయ పార్టీ లేదా ముఠా సాధించిన వాస్తవమైన లేదా ఊహాత్మక విజయం. ఒక ప్రత్యక్ష తిరుగుబాటుకు, లేదా ప్రజలలో క్రమబద్ధతా రాహిత్యానికి సంకేతం. ఈ పరిస్థితులలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వాలు ఏకాభిప్రాయం ద్వారా, స్వేచ్ఛా పూరితమైన ఎన్నికలు లేదా ఇతర ప్రజాస్వామ్యబద్ధమైన పద్ధతుల ద్వారా పాలించటం దుర్లభం అవుతుంది. ఈ ప్రభుత్వాలు మొదట్లో పౌరహక్కులు, రాజకీయ ప్రక్రియలో భాగస్వామ్యం పెంపొందించటానికి కట్టుబడి ఉన్నప్పటికీ, రాజకీయ గందరగోళం తీవ్రతరం అవుతుంది. దీని ఫలితంగా ప్రభుత్వం నిరంకుశంగా, అప్రజాస్వామికంగా రూపొందుతుంది. ఈ నిరంకుశ ప్రభుత్వం తన విమర్శకులను క్రూరంగా అణచివేయటానికి ప్రయత్నిస్తుంది. తీవ్ర సందర్భాలలో, రాజకీయ పార్టీల మెజారిటీలో తరుచుగా మార్పు అతి తీవ్ర సందర్భాలలో ప్రభుత్వ స్వరూపమే తరచుగా మార్పుకు లోనవుతుంది. ఈ పరిణామాలు రాజ్యాంగాల తరచు మార్పుకు, చివరగా మరింత అస్థిరతకు దారి తీస్తాయి.

## 10.7 ప్రజాస్వామ్య విజయానికి అవసరమైన షరతులు (Pre - requisities for the success of democracy)

రెండవ ప్రపంచ యుద్ధానంతరం, వలస వాదంనుండి విముక్తి పొందిన ఆసియా, ఆఫ్రికా దేశాలు చాలా ప్రజాస్వామ్య రాజ్యాంగాలను అనుసరించాయి. వాస్తవంలో అవి ఎంత త్వరగా అనుసరించబడ్డయో, అంత త్వరంగా కూలిపోయాయి. ప్రజాస్వామ్యం మనుగడకు, విజయానికి కొన్ని పరిస్థితులు (Pre - conditions) ఉన్నాయి.

1. ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని అనుసరించే దేశం హేతుబద్ధంగా సంతృప్తికరమైన ఆర్థికాభివృద్ధిని ప్రదర్శించవలసి ఉంటుంది. ఆ ఆర్థికాభివృద్ధికి సంబంధించిన ఫలితాలు ప్రజలలోని అన్ని పక్షాలకు మరియు విభాగాలకు అందాలి. తత్ఫలితంగా ప్రజలు తృప్తిపడి, సుఖంగా ఉన్నట్లు భావించి, రాజకీయ వ్యవస్థపట్ల అంకిత భావం ప్రదర్శించాలి. ఈ సందర్భంలో జపాన్ విషయం ఉచితంగా తోస్తుంది. దీనికి భిన్నంగా నిరంతర ఆర్థిక స్తబ్దత ప్రజలను నిరుత్సాహవంతులను చేయ టంతో వారు రాజకీయ వ్యవస్థకు దూరమవుతారు. ఆర్థిక స్థితిపట్ల కోపం, ప్రజాస్వామ్యంపట్ల కోపంగా మారి, ప్రజాస్వామ్యాన్ని విమర్శించేవారు దానిని తొలగించి, మరో వ్యవస్థను స్థాపించుటకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది.

2. పాలక శ్రేష్టులు సాధారణంగా విస్తృత ప్రజానీకం సంక్షేమానికి సౌభాగ్యానికి కృషి చేయాలి. వారు రాజకీయ వ్యవస్థపట్ల ప్రజల విశ్వాసం క్షీణించే విధంగా వ్యవహరించకూడదు. అధికార అన్వేషణలో రాజకీయవేత్తలు ప్రత్యేకంగా పాలక శ్రేష్టులు నైతికత ఋజువర్తనకు సంబంధించిన కొన్ని కనీస సూత్రాలను పాటించాలి. అలాగే ప్రస్తుతం ఉన్న వ్యవస్థ కుళ్ళిపోయిందని, ఆశించిన ఫలితాలను అందజేయలేదన్న భావాన్ని ప్రజల మనస్సులో ఎన్నడూ కలిగించకూడదు. జాతీయ వ్యవహారాలను సరిగా నిర్వహించకపోవటం ప్రజాస్వామ్యాన్ని అగౌరవంపాలు చేస్తుంది. ఇందుకు పాకిస్తాన్ ఉదాహరణగా చెప్పవచ్చును.

3. సమాజంలో స్వతంత్ర ప్రతిపత్తిగల స్వయం పాలనా వర్గాలు, సంఘాలు ఉనికి ప్రజాస్వామ్య విజయానికి సంబంధించిన మరో షరతు. కార్న్‌హాసర్ (Kornhauser) అభిప్రాయం ప్రకారం, స్వతంత్ర వర్గాలు, స్వచ్ఛంద సంఘాలు అన్న మధ్యంతర వ్యవస్థ ఉండాలని, అవి ప్రజాస్వామ్యానికి వెన్నెముకవలె ఉండాలని, ప్రజాస్వామ్యం సూచిస్తుంది. అలాంటి సంస్థలు మధ్యతరగతి ఆవిర్భావానికి ప్రాతినిధ్యం వహిస్తాయి. అలాంటి సంస్థలు లేకుండా ప్రజాస్వామ్యాన్ని జీవింపచేయటం తేలిక కాదు.

4. చివరిగా ప్రజాస్వామ్య విజయంలో రాజకీయ నాయకత్వం, ముఖ్యమైన చలనాంశం (variable) దృఢమైన, శక్తివంతమైన రాజకీయ నాయకత్వం రాజకీయ వ్యవస్థకు స్థిరత్వాన్ని, సంబంద్ధతను కలుగజేస్తుంది. వాస్తవంలో దీర్ఘమైన వివేకవంతమైన నాయకత్వం ప్రజాస్వామ్యానికి సక్రమత్వ (Lagitimising) ఫలితాలనిస్తుంది. దీర్ఘమైన అసమర్థ నాయకత్వం ప్రజాస్వామ్యానికి సక్రమత లోపించేటట్లు చేస్తుంది.

## 10.8 సారాంశము :

పాశ్చాత్యేతర రాజకీయ వ్యవస్థలు అనేక విశిష్ట లక్షణాలను కలిగి ఉన్నాయి. ఈ లక్షణాల విశ్లేషణ ఆధారంగా తులనాత్మక రాజకీయాల శాస్త్రవేత్తలు ఈ దేశాల రాజకీయ వ్యవస్థల అధ్యయనానికి కొన్ని కార్యచట్రాలను రూపొందించారు. అయితే ఈ కార్యచట్రాలు పాశ్చాత్యేతర దేశాల రాజకీయ వ్యవస్థలను సమగ్రంగా, ఖచ్చితంగా వివరించలేవని విమర్శింపబడింది. అందుచేత పాశ్చాత్యేతర రాజకీయ వ్యవస్థల సమగ్ర అవగాహనకు సమర్థవంతమైన కార్యచట్రాలను రూపొందించాల్సిన అవసరం ఉంది.

## 10.9 మాదిరి ప్రశ్నలు :

1. ప్రజాస్వామ్యం అమల్లో అభివృద్ధి చెందుతున్న రాజ్యాలు ఎదుర్కొనుచున్న ముఖ్య సమస్యలను పేర్కొనుము?
2. మూడవ ప్రపంచాలు అనగానేమి ? మూడవ ప్రపంచ లేదా అభివృద్ధి చెందుతున్న రాజ్యాల లక్షణాలను పేర్కొనుము ?
3. అభివృద్ధి చెందుతున్న రాజ్యాలలో ప్రజాస్వామ్యం విజయానికి అనుకూల పరిస్థితులను లేదా షరతులను వివరింపుము.

**లఘువ్యాస ప్రశ్నలు :**

1. మూడవ ప్రపంచ రాజ్యాలల్లో రాజకీయ అస్థిరతకు గల కారణలేమి ?
2. అభివృద్ధి చెందుతున్న రాజ్యాల్లో రాజకీయ సంస్కృతిని పేర్కొనుము ?

## 10.10 చదువదగిన గ్రంథాలు :


| | | | |
|---|---|---|---|
| 1. | Pye, Lucian W | : | Aspects of Political Development. |
| 2. | Johari | : | Comparative Politics. |
| 3. | Almond G. and Powell G.B. | : | Comparative Politics : A Development Approach. |
| 4. | David Apter and Harry Eckstien | | Comparative Politics. |



రచయిత :

**డా॥ యం. పాండురంగారావు**

పాఠం- 11

# ప్రాతినిధ్యము
# (REPRESENTATION)

## 11.0 లక్ష్యం :

ప్రాతినిధ్యము అనునది ఒక ప్రక్రియ. ఈ ప్రక్రియ ద్వారానే ఆధునిక రాజ్యాల్లోని ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకొని/వారి ద్వారా తమ అభిప్రాయములను వ్యక్తపరుస్తూ, తమ అభిరుచులకు, భావాలకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలను రూపొందించుకో గలుగుచున్నారు. అయితే ప్రాతినిధ్యం కల్పించటంలో రాజ్యాలు వివిధ సమస్యలను కూడా ఎదుర్కొనుచున్నాయి. కాబట్టి ప్రాతినిధ్యం అంటే ఏమిటి? సమాజంలోని అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించుటలో ఎలాంటి పద్ధతులను అవలంభించారు? వారికి ప్రాతినిధ్యం కల్పించుటలో ఎదుర్కొనుచున్న సమస్యలేవి? ప్రాతినిధ్యం కల్పించుటలో వివిధ రాజనీతిజ్ఞులు ప్రతిపాదించిన సిద్ధాంతాలు ఏవి? వీటి గురించి అధ్యయనం చేయుటయే ఈ పాఠం లక్ష్యం.

## విషయ సూచిక :


11.1 పరిచయం

11.2 ప్రాతినిధ్యం - అర్థం

11.3 యల్.పి. బార్‌దల్ - ప్రాతినిధ్య సిద్ధాంతము

11.3.1 రియాక్షనరీ సిద్ధాంతము

11.3.2 శ్రేష్టులు సిద్ధాంతము

11.3.3 సాంప్రదాయవాద సిద్ధాంతము

11.3.4 ఉదార సిద్ధాంతము

11.3.5 ర్యాడికల్ సిద్ధాంతము

11.4 ప్రాతినిధ్యం - వివిధ సిద్ధాంతములు

11.4.1 ఉదారవాద ప్రజాస్వామ్య సిద్ధాంతము

11.4.2 సంగ్రహ ప్రాతినిధ్య సిద్ధాంతములు

11.5 ప్రాతినిధ్యము అభివృద్ధి

11.6 ప్రాతినిధ్య సమస్యలు

11.6.1 సార్వజనీన వయోజన ఓటింగ్ విధానము

11.6.2 స్త్రీలకు రాజకీయంలో ప్రాతినిధ్యము

11.6.3 ప్రాంతీయ ప్రాతినిధ్య సమస్య

11.6.4 వృత్తి ప్రాతినిధ్య సమస్య

11.7 ప్రాతినిధ్యపు రకాలు - పద్ధతులు

11.7.1 అల్ప సంఖ్యాక వర్గ ప్రాతినధ్యం

11.7.1.1 నైష్పత్తిక ప్రాతినిధ్యం

11.7.1.2 రెండో బ్యాలెట్ పద్ధతి
11.7.1.3 పరిమిత ఓటు పద్ధతి
11.7.1.4. సంచిత ఓటు పద్ధతి
11.7.1.5 కుల, మత ప్రాతినిధ్యము
11.7.2 ప్రాంతీయ ప్రాతినిధ్యం
11.7.3 వృత్తి ప్రాతినిధ్యము
11.7.3.1 ప్రయోజనాలు
11.7.3.2 నష్టాలు
11.8. సారాంశము
11.9 మాదిరి ప్రశ్నలు
11.10 చదువదగిన గ్రంథాలు

## 11.1 పరిచయం :

ఆధునిక ప్రజాస్వామ్య రాజ్యాలన్నియు 'జనేచ్ఛ'పై ఆధారపడి యున్నవని రూసో అభిప్రాయపడెను. అయితే ఆధునిక కాలంలో ప్రజలందరు కలసి ఒక సమిష్టి సంస్థగా (శాసనసభ) ఏర్పడటము, వారందరు కలసి నిర్ణయాలు తీసుకొనటము సాధ్యపడే విషయం కాదు. అందుకు ప్రధాన కారణము విశాలమైన రాజ్యాలు, సార్వజనీన వయోజన ఓటింగ్ విధానం ఓటర్లు సంఖ్య అత్యధికముగా ఉండటమే. కాబట్టి ప్రజలందరు ప్రభుత్వ వ్యవహారంలో ప్రత్యక్షంగా పాల్గొనుట వీలుపడదు. అందుచే ప్రజలు తమలోని కొందరిని ప్రతినిధులుగా ఎన్నుకొని, తమ తరపున పాలించుటకు వారికి హక్కును ఇచ్చెదరు. దీనినే 'ప్రాతినిధ్యం' అందురు. ఆధునిక రాజ్యాలన్నియు పరోక్ష ప్రజాస్వామ్యాలు. ఆధునిక సమాజము ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలలో ప్రాతినిధ్యం అనేది ఒకటి. ఆదే విధంగా అల్ప సంఖ్యాక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించుట అనేది కూడా మరొక సమస్య. ప్రతి సమాజంలో మత, రాజకీయ, ఆర్థిక జాతులకు చెందిన అల్ప సంఖ్యాకులు ఉంటారు. వారిని తృప్తి పరచడం ఎలా? వారికి ప్రాతినిధ్యం ఎలా కల్పించాలి? మరియు స్త్రీలకు ప్రాతినిధ్యం కల్పించవలెనా? లేదా? ఓటు అనేది భౌగోళిక, ప్రాంతీయ, వృత్తి ఆధారంగా వుండవలెనా? మొదలగునవన్నీ ప్రాతినిధ్యమునకు సంబంధించినవి. ఈ ప్రశ్నలకు సమాధానంగా కొన్ని సిద్ధాంతములు కూడా రూపొందించబడినవి. ఈ సిద్ధాంతములను మరియు సమస్యలను గూర్చి మనము కూలంకషంగా తెలుసుకొనవలెను.

## 11.2. ప్రాతినిధ్యం - అర్థం :

'ప్రాతినిధ్యం' అనునది ఒక ప్రక్రియ. ఈ ప్రక్రియ ద్వారా ప్రజలు వారిలో కొందరిని తమ ప్రతినిధులుగా ఎన్నుకొందురు. వారు తమ భావాలను, అభిరుచులను వ్యక్తపరచి, ప్రతినిధులద్వారా విధాన రూపకల్పన చేసుకొందురు.

ప్రాతినిధ్యము అను అంశమును వివిధ రాజనీతి శాస్త్రజ్ఞులు చర్చించి, వారి రచనలలో వివిధ సిద్ధాంతములను రూపొందించి ప్రాతినిధ్య అభివృద్ధికి (Development of Representation) కృషి చేసిరి. వారిలో ముఖ్యులు ఎల్.పి. బారదత్, గార్నర్, జోసెఫ్‌లా పాలంబ్రా ప్రొఫెసర్ బాల్, బీర్ మొదలగువారు.

## 11.3. యల్.పి. బార్‌దత్ ప్రాతినిధ్య సిద్ధాంతము ;

యల్.పి. భార్‌దత్ ప్రాతినిధ్య విషయంలో కొన్ని సిద్ధాంతములను రూపొందించెను. అవి రియాక్షనరీ సిద్ధాంతము (Reactionary Theory), శ్రేష్ఠుల సిద్ధాంతము (Elite Theory), సాంప్రదాయవాద సిద్ధాంతము (Conservative Theory) ఉదారవాద (Liberal Theory) సిద్ధాంతము, రాడికల్ సిద్ధాంతము (Radical Theory) మొదలగునవి.

**11.3.1. రియాక్షనరీ సిద్ధాంతము (Reactionary Theory) :** ఈ సిద్ధాంతము థామస్ హాబ్స్, అలెగ్జాండర్ హామిల్టన్ రూపొందించిన సూత్రాలను పోలి వున్నది. కార్యనిర్వహణాధికారి (రాజు లేదా అధ్యక్షుడు), శాసన నిర్మాణసభ ప్రజా ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని పాలనను నిర్వహించవలెనని సూచించుతూనే ప్రజలు ప్రధాన బాధ్యత ప్రభుత్వము లేదా రాజ్యము తీసుకొన్న నిర్ణయాలకు బద్ధులు అగుటయే అని చెప్పిరి. అందుకు కారణము పాలకులకు పాలితుల కంటే (ప్రజలు) విధాన నిర్ణయాలు తీసుకొనే జ్ఞానము, ఆలోచన శక్తి ఎక్కువ అని అభిప్రాయపడిరి.

**11.3.2. శ్రేష్ఠుల సిద్ధాంతము :** ఈ సిద్ధాంతము ప్రకారము ప్రజా ప్రయోజనాలను పరిరక్షించే శక్తి సామర్థ్యాలు కలిగిన ఒక ముఖ్యమైన వ్యక్తిని ఎన్నుకొనుట. ఈ సిద్ధాంతము ప్రకారము వ్యక్తులలోని ఆస్తి, హోదాకు ప్రాధాన్యత ఇవ్వక, వ్యక్తిలోని శక్తి సామర్థ్యాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వబడినది. అటువంటి సామర్థ్యము ఉన్న వారికి పాలనలో ప్రాతినిధ్యం ఇవ్వవలెనని వాదించిరి. శ్రేష్ఠుల సిద్ధాంతకర్తలైన పెరిటోవో (Partoa) మాస్కో మరియు మైఖిల్స్ (Masco and Michels) ప్రజా ప్రాతినిధ్యాన్ని గుర్తించలేదు. సామాన్య ప్రజానీకమునకు పరిపాలనా పరిజ్ఞానము, రాజకీయ విజ్ఞత, విధాన నిర్ణయ సామర్థ్యం వారికి ఉండదు. కాబట్టి వారికి రాజకీయ పరిపాలనా వ్యవస్థలో ప్రాతినిధ్యం ఉండదు. అయితే రాజకీయ శ్రేష్ఠులే ప్రజా ప్రయోజనాలను కాపాడే సామర్థ్యం వారికున్నందువలన వారే పాలనలో ప్రాతినిధ్యం వహిస్తారని వాదించిరి.

**11.3.3. సాంప్రదాయువాద సిద్ధాంతము :** ఈ సిద్ధాంతమును ప్రతిపాదించిన ముఖ్యులు ఎడ్మండ్ బ్రూక్, జేమ్స్ మేడిసన్. ఈ సిద్ధాంతములోని మూల సూత్రము ప్రజలు ప్రభుత్వ పాలనా వ్యవహారంలో భాగస్వాములు కాకుండానే ప్రభుత్వమును నియంత్రణ చేయడం. ఈ ప్రక్రియలో భాగముగానే, ప్రజలు శ్రేష్ఠుల సమూహమునుండి కొందరిని పాలకులుగా ఎన్నుకొందురు. వారే పాలన వ్యవహారములను నిర్వహించెదరు. అయితే ప్రజలకు వారిని నిర్దేశించే హక్కు ఉండదు. ఒక వేళ పాలనాధికారము ప్రజలను సంతృప్తి పరచలేనప్పుడు మరల వచ్చు ఎన్నికల్లో వారిని ఓడించి పాలన నుండి తొలగించెదరు.

**11.3.4. ఉదార సిద్ధాంతము :** జాన్‌లాక్, థామస్ జఫర్ సన్ రూపొందించిన సిద్ధాంతముపై ఆధారపడియున్నది. ఈ సిద్ధాంతం ప్రకారము ప్రజలందరు సమానమే. అందుచే ప్రతి ఒక్కరికి పరిపాలన సామర్థ్యము ఉన్నది. ఈ ప్రజాస్వామ్య సిద్ధాంతము ప్రకారము ప్రతినిధి ఒక విధానకర్తగా కాకుండా, నియోజక వర్గములో ఒక ముఖ్య వార్తావరుని (Massenger) గా వ్యవహరిస్తాడు. కాబట్టి ప్రతినిధులు తమ నియోజక వర్గాల ప్రజల అభిరుచులకు అనుగుణముగా వ్యవహరించెదరని వాదించిరి.

**11.3.5. ర్యాడికల్ సిద్ధాంతము (Radical Theory) :** ఈ సిద్ధాంతము ప్రజాస్వామ్యవాదియైన రూసో వాదనతో పోలివున్నది. జనేచ్ఛకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడినది. ఈ సిద్ధాంతము ప్రాతినిధ్య ప్రభుత్వాన్ని వ్యతిరేకించింది. ఈ సిద్ధాంతము ప్రకారము ప్రభుత్వ విధాన నిర్ణయ కార్యకలాపాల్లో ప్రజలందరు ప్రత్యక్షముగా భాగస్వాములు కావలెనని వాదించిరి. ప్రజలకు తమ సమస్యల పట్ల అవగాహన ఉండునని, వారు తమ సమస్యలను పరిష్కరించుకొనగలిగే శక్తి సామర్థ్యము వారికి కలదని కాబట్టి వారికి వారి తరపున వేరేవారి ప్రాతినిధ్యం అవసరము లేదని వాదించిరి. ఈ విధానం స్వచ్ఛమైన ప్రజాస్వామ్య వ్యవస్థను సమర్థించుచున్నది.

పై నుదహరించబడిన వివిధ సిద్ధాంతములను తులనాత్మకంగా అధ్యయనం చేయగా, ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక్క ఉదారవాద (Liberal Theory) సిద్ధాంతము తప్ప మిగిలిన సిద్ధాంతములు ఎంత మాత్రము ఆచరణ యోగ్యమైనవి సమర్థనీయమైనవి కావు.

## 11.4. ప్రాతినిధ్యము - వివిధ సిద్ధాంతములు :

ప్రాతినిధ్యమును అధ్యయనము చేయుటకు వీలుగా సిద్ధాంతములను రెండు రకములుగా వర్గీకరించటం జరిగింది. అవి : (1) ఉదారవాద ప్రజాస్వామ్య సిద్ధాంతము (Liberal Democratic Theory), (2) సంగ్రహ ప్రాతినిధ్య సిద్ధాంతములు (Collective theories of Representation).

ఈ రెండు సిద్ధాంతములు వైజ్ఞానికమైనవే, కాని కొన్ని విషయములలో ఒక దానితో ఒకటి సహకరించుకొంటాయి.

**11.4.1. ఉదారవాద ప్రజాస్వామ్య సిద్ధాంతము (Liberal Democratic Theories) :** ఈ సిద్ధాంతమును సమర్థించేవారిలో ముఖ్యుడు జాన్ స్టువార్టుమిల్. దీనిని సమర్థించేవారు వ్యక్తులకు 'ఓటు హక్కు' ఉండాలని భావిస్తారు. వారి ఉద్దేశ్యములో ఓటు హక్కు ప్రజలకు ఉన్నట్లయితే రాజ్యము చేపట్టబోవు కార్యక్రమాలలో ప్రజలు బాధ్యతాయుతంగా పాల్గొనెదరు అనేది అమెరికా స్వాతంత్ర్య ప్రకటనలో గుర్తించటం జరిగింది. ఈ సిద్ధాంతము ప్రకారము అందరికీ సమాన ఓటు హక్కు వుండవలయును. అనగా ఓటు హక్కు అనేది ఆస్తి, విద్యార్హతలు మొదలగునవి ప్రాతిపదికగా ఉండరాదు. ప్రతి వ్యక్తి విజ్ఞానము కల్గి ఉంటాడని వారు భావించడం జరిగింది. అందువలన తాము ఎన్నుకోబోయే వ్యక్తి ఎలాంటివాడు అనే విషయమును గమనించి ఎన్నుకోవడం జరుగుతుంది.

రాజకీయ సంస్థలు, కొన్ని విలువలు, చారిత్రక సంప్రదాయాలు, ఆచారాలపై ఆధారపడి పని చేయడం జరుగుతుంది అని వీరు భావిస్తారు. వీరు ఎక్కువగా ప్రజల సార్వభౌమాధికారము సర్వసాధారణ సమ్మతిని గురించి వివరించడం జరిగింది. వీరు రహస్య ఓటింగ్ విధానమును సమర్థించిరి. ఎన్నిక కాబడిన ప్రతినిధులు వారిని ఎన్నుకొన్న ప్రజలకు బాధ్యత వహించాలి. వీరు ముఖ్యంగా ఒధిక సంఖ్యాకుల పాలనను గుర్తించడం జరిగింది. మెజారిటి పాలన అనగా "మూక పాలన", పరిమాణములో మాత్రమే గొప్పగా ఉంటుంది. అనుభవము మాత్రము చాలా తక్కువగా ఉంటుంది. అయితే జె.యస్.మిల్ ప్రకారము ఉదార ప్రజాస్వామ్య సిద్ధాంతంలో 'ఓటు చేసే హక్కు' (Right to Vote) అనేది విద్యావంతులకు మాత్రమే ఉండాలని సూచించడం జరిగింది.

**11.4.2. సంగ్రహ ప్రాతినిధ్య సిద్ధాంతములు (Collective Theory of Representation) :** ప్రాతినిధ్యము గురించి తెలియజేయు సిద్ధాంత వాదులలో మరొక రకమునకు చెందినవారు సంగ్రహ సమూహ సిద్ధాంతియులు. వీరికి ఐరోపా సామాజిక వాదులతో చాలా దగ్గర సంబంధం ఉంది. వీరు వ్యక్తివాద సిద్ధాంతమునకు వ్యతిరేకులు. ఎందుకంటే ఈ విధానము సమాజంలో సంక్షోభం సృష్టిస్తుంది అని వీరి భావన. కమ్యూనిస్టు మానిఫెస్టో (Communist Menifesto) ప్రకారము గతంలో జరిగిన చారిత్రక ఉద్యమములన్నియు అల్ప సంఖ్యాకుల ఉద్యమములే (లేదా) వర్గ పోరాటములే. అయితే సామాన్య ప్రజా ఉద్యమములన్నియు విజ్ఞానంతో, స్వతంత్రంతో అధిక సంఖ్యాక ఉద్యమములుగా మారి వారి అభివృద్ధికి దోహదం చేస్తాయి.

ఈ సిద్ధాంతమును అభివృద్ధికి తోడ్పడిన వారు 19వ శతాబ్దమునకు చెందినవారు. కమ్యూనిస్టులు అందరు లెనిన్ నాయకత్వమున ఉదారవాద ప్రజాస్వామ్య సంస్థలను తిరస్కరించడం జరిగినది. అనగా కమ్యూనిస్టు ఉద్యమంలో దోపిడిని నిరోధించి ఉత్తమమైన ప్రాముఖ్యం చెందిన సార్వభౌమాధికారమును స్థాపించుటయే వీరి ధ్యేయం.

## 11.5. ప్రాతినిధ్యము అభివృద్ధి (Development of Representation) :

ప్రాచీన కాలంలో ఐరోపా దేశములలోని ప్రజలు వృత్తి లేదా స్థాయిని బట్టి వారు అనేక వర్గములుగా ఏర్పడి తమ కార్యక్రమములను కొనసాగించెడివారు. మధ్యకాలములో యూరప్‌లో శాసనసభలకు ఆస్థిపరులు మాత్రమే ఎన్నిక కాబడేవారు. తరువాత కొంత కాలమునకు బలమైన రాజులు అధికారమునకు వచ్చి పైవిధానమును రద్దు గావించిరి. మొదట రాజుకు, తర్వాత ప్రతినిధులకు మాత్రమే విలువ ఇచ్చేవారు. వారు దేవుని ప్రతి రూపములు అని ప్రజలకు తెలియజేసెడివారు.

ఇటీవలి కాలంలో బ్రిటన్‌లోని ప్రజలు ఆస్తి పరంగా ఓటు హక్కు ఉంటుందని భావించి అందరికి ఓటు హక్కు మరియు ఎన్నికలలో పాల్గొనే హక్కు కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది.

అదే సమయంలో అమెరికా విప్లవం ద్వారా సార్వభౌమాధికారము పొందటం జరిగింది. అధిక సంఖ్యాక పాలన ఆమోదించడం జరిగింది.

### 11.6. ప్రాతినిధ్య సమస్యలు (Problems of Representation) :

ప్రాతినిధ్య సమస్యల విషయంలో అనేక సమస్యలున్నాయి. అందుకు చాలా కారణాలున్నాయి. ఎక్కడైనా రాజకీయాలలో చురుకుగా పాల్గొనువారే ఆర్థిక ప్రయోజనాలు పొందుతారు. అందువలన వారు సమాజములో గౌరవ స్థానమును పొంది, గొప్ప రాజకీయ వేత్తలుగా స్థానాన్ని సంపాదిస్తారు. అందువలన వారు జాతీయ, అంతర్జాతీయ విషయములను గురించి త్వరగా అర్థం చేసుకొనే విజ్ఞానాన్ని పొందగలుగుతారు. సాధారణ పౌరులకన్నా వీరు అనేక సదుపాయాలను అనుభవిస్తారు. ముఖ్యంగా ప్రాతినిధ్యం విషయంలో రెండు సమస్యలు మనకు కనిపిస్తాయి. అవి, ప్రాతినిధ్యం అంటే ఏమిటి? ఎవరు ప్రతినిధులను ఎన్నుకోవాలి?

**11.6.1. సార్వజనీన వయోజన ఓటింగ్ విధానము (Universal Adult Franchise)** : ఎలాంటి అర్హతలతో సంబంధం లేకుండా, అనగా విద్య, ఆస్తి, ఋణాలు చెల్లింపు, ప్రాంతము మొ॥ వాటితో సంబంధం లేకుండా ప్రజలందరి వయస్సును ఆధారంగా తీసుకొని కల్పించే ఓటింగ్ విధానమును "సార్వజనీన వయోజన ఓటింగ్ విధానము" అందురు. కొన్ని దేశాలలో వివిధ స్థాయిలలో వయస్సు నిర్ణయించి వారికి ఓటింగ్ హక్కును కల్పించడం జరుగుతుంది. ఈ విధానం వలన సాంఘిక, ఆర్థిక, రాజకీయ అసమానతలు నిర్మూలించబడి సమానత్వాన్ని నెలకొల్పుటకు వీలవుతుంది.

ఎవరైతే తమకు కావలసిన శాసనములను తయారు చేయగలరో వారిని ఎన్నికలలో ప్రజలు ఎన్నుకొందురు. ఒకసారి ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనినందువల్ల రాజకీయ పార్టీలన్నియు, ప్రజలను రాజకీయంగా విద్యావంతులను చేసి తద్వారా వారి ఓట్లను పొంది విజయం సాధించాలని భావిస్తారు.

ప్రజాస్వామ్య దేశాలలో ప్రతి వయోజనునికి ఓటు హక్కు ఉంటుంది. ప్రభుత్వమును ఎన్నుకొనే అధికారము ఉంటుంది. అందువలన వారు వారి యొక్క బాధ్యతలను, విధులను సక్రమంగా నిర్వహించెదరు. ప్రజలు ఎక్కువగా రాజకీయ ప్రక్రియలో పాల్గొనుట వలన దేశము అభివృద్ధి చెందుతుంది. ఈ కారణమువలన అంతిమ సార్వభౌమాధికారము ప్రజల చేతుల్లో ఉంటుంది. అలాగే పౌర హక్కులకు భద్రత ఉంటుంది.

ఈ విధానముపై విమర్శ కలదు. ప్రతి ఒక్కరు రాజకీయ ప్రక్రియలో పాల్గొనకపోవచ్చును. ప్రభుత్వాలు తరచూ మారడం వలన సాంఘిక, ఆర్థిక సంస్కరణలు చేయడం చాలా కష్టము. అయితే ప్రపంచ దేశాలన్నీ ఈ విధానమును గుర్తించి అమలు చేయుచున్నవి.

**11.6.2. స్త్రీలకు రాజకీయంలో ప్రాతినిధ్యం** : వివిధ వర్గములకు ప్రాతినిధ్యము కల్పించుటకు సార్వజనీన వయోజన ఓటింగ్ విధానము ఒక సమస్యగా తయారైనది. అంతేగాక స్త్రీలకు ఓటు హక్కు ఇవ్వవలయునా లేదా మరియు వారికి తగిన ప్రాతినిధ్యం శాసన సభలలో కల్పించవలెనా లేదా అనేది మరొక తీవ్రమైన సమస్య. ఓటు హక్కును, శాసన సభలో ప్రాతినిధ్యం కల్పించటము కేవలము లింగ భేదము ఆధారముగా నిర్ణయించడం న్యాయం కాదు. విద్యాహక్కును మాత్రము లింగ భేదము లేకుండా నిర్ణయించి ఓటు హక్కు విషయంలో భేదము సృష్టించడము అన్యాయం. కొన్ని ముస్లిం రాజ్యాలలో ఈనాటికీ స్త్రీలకు ఓటు హక్కులేదు. అలాగే శాసన సభల్లో ప్రాతినిధ్యము లేదు.

"ప్రపంచ జనాభాలో 50% మహిళలున్నారు. స్త్రీలు సాంఘిక, ఆర్థిక రంగములలో పాల్గొనుచున్నారు. కాని ఎందుకు రాజకీయాలలో పాల్గొనరాదు? ఎందుకు స్త్రీలకు ఓటు హక్కు కల్పించాలనేది" మరికొందరి వాదన. ఈ పద్ధతిపై కూడా కొన్ని విమర్శలున్నాయి. స్త్రీలకు ఓటు హక్కు ఉండరాదని అనేక మంది వాదిస్తున్నారు. వారి ప్రకారము ఒక కుటుంబములో భార్యాభర్తలకు విభిన్న రాజకీయ ధోరణులుంటాయి. మహిళలకు ఓటు హక్కు కల్పించడం వలన వారి యొక్క పిల్లల విషయంలో వారు శ్రద్ధ కనబరచరు. కొందరు రాజకీయ నాయకులు స్త్రీలను ఎన్నికల సమయంలో సాధనగా ఉపయోగించెదరు. కనుక స్త్రీలకు ఓటు హక్కు అవసరం లేదని వీరి వాదన. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య రాజ్యమైన భారతదేశంలో దాదాపుగా 50% స్త్రీలు కలరు. వారికి ఈ నాటికి కేంద్ర రాష్ట్ర శాసన సభలలో తగిన ప్రాతినిధ్యము

లేదు. వారికి కనీసం 33% స్థానాలను కేటాయించి తగిన ప్రాతినిధ్యము కల్పించాలని కొందరు భావించగా, మరికొందరు వ్యతిరేకిస్తూ మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో ఈనాటికీ చట్ట రూపత దాల్చలేక పోయినది.

**11.6.3. ప్రాంతీయ ప్రాతినిధ్య సమస్య :** తరువాత ప్రాంతములను బట్టి ప్రాతినిధ్యం కల్పించాలి అనేది మరొక సమస్య. ప్రాంతములను బట్టి ప్రాతినిధ్యం కల్పించు విధానం ప్రాంతీయ ప్రాతినిధ్యము అందురు. ప్రస్తుతము కొన్ని దేశాలు ఈ విధానమును అమలు పరచుచున్నాయి.

**11.6.4. వృత్తి ప్రాతినిధ్య సమస్య :** ఈ విధానము పూర్తిగా ప్రాంతీయ ప్రాతినిధ్యమునకు వ్యతిరేకము. ఈ విధానములో కేవలం వృత్తి ఆధారంగా ఎన్నుకోవడం జరుగుతుంది. ప్రత్యేకమైన వృత్తికి సంబంధించినవారు తమ వృత్తికి చెందిన ప్రతినిధిని మాత్రమే ఎన్నుకొంటారు. ఈ పద్ధతిని కొన్ని దేశాలలో అమలు చేయుచున్నారు. వృత్తులనుబట్టి వారి జనాభా ప్రాతిపదికగా ఎన్ని స్థానాలను కేటాయించాలనే ముఖ్య సమస్యను ఎదుర్కొనుచున్నారు.

## 11.7. ప్రాతినిధ్యపు రకాలు- పద్ధతులు :

ఆధునిక ప్రజాస్వామ్యాలు ప్రతినిధుల ప్రజాస్వామ్యములు (Representative Democracies). అనగా ప్రజలు కొందరిని తమ ప్రతినిధులుగా ఎన్నుకోవడము, ప్రతినిధులు ప్రజల తరపున పరిపాలించడము ప్రజాస్వామ్య లక్షణము. ప్రజాస్వామ్య వ్యవస్థలో అందరికి సమానమైన ప్రాతినిధ్యం ఉండాలి. అయితే తగిన విధంగా ఉండుటలేదు. సాధారణంగా సమాజంలో రెండు వర్గాలు వుంటాయి. అవి: 1. అధిక సంఖ్యాకులు (Majority), 2. అల్ప సంఖ్యాక (Minority) వర్గము. ప్రజాస్వామ్య ఎన్నికల్లో ఎప్పుడు అధిక సంఖ్యాక వర్గానికి చెందినవారు గెలుస్తారు. అల్ప సంఖ్యాకులు వేసిన ఓట్లు నిరుపయోగమవుతాయి. ఇది చాలా దురదృష్టకరమైనది. అందుకొరకే జె.యస్.మిల్ శాసన సభలో భిన్న వర్గములకు నైష్పత్తిక పద్ధతిలో ప్రాతినిధ్యం వుండాలని వాదించాడు.

ఆధునిక ప్రజాస్వామ్య రాజ్యాలలో అనుసరిస్తున్న వివిధ ప్రాతినిధ్య పద్ధతులను ఈ క్రింద చూపబడిన పటము ద్వారా వివరించబడినది. ప్రాతినిధ్యమును ప్రధానంగా మూడు తరగతులుగా విభజించవచ్చు. అవి :

ప్రాతినిధ్యం (Representation)

1. అల్పసంఖ్యాక ప్రాతినిధ్యం (Minority Representation)
   - 1. నైష్పత్తిక (Proportional)
     - ఎ) సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటు లేదా హేర్‌స్కీం
     - బి) జాబితా పద్ధతి (List System)
   - 2. రెండో బ్యాలెట్ (Second Ballot)
   - 3. పరిమిత ఓటు పద్ధతి (Limited Vote System)
   - 4. సంకుచిత ఓటు పద్ధతి
   - 5. Weightage పద్ధతి
   - 6. కుల, మత ప్రాధాన్యత
2. ప్రాంతీయ ప్రాతినిధ్యం (Territorial)
3. వృత్తి ప్రాతినిధ్యం (Functional Representation)

**11.7.1. అల్ప సంఖ్యాక వర్గ ప్రాతినిధ్యం (Minority Representation) :** మతము, భాష, తెగ, ప్రాంతీయ, సాంస్కృతిక, రాజకీయ, ప్రాతిపదికలపై అల్ప సంఖ్యాక వర్గాలు ఏర్పడుతాయి. ఉదా. భారతదేశంలో క్రైస్తవులు, ముస్లింలు, హరిజనులు, గిరిజనులు,

ఆంగ్లో ఇండియన్‌లు, వెనుకబడిన కులాలు, జాతులవారు ఈ తరగతికి చెందుతారు. రాజకీయ ప్రాతిపదికలపై అల్ప సంఖ్యాకులకు కూడా ప్రాతినిధ్యం ఇవ్వడమే ఉత్తమం. లేకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థలోని ఎన్నికలకు పరిపూర్ణతరాదు. అధిక సంఖ్యాక వర్గం, అల్ప సంఖ్యాక వర్గాలను నిర్లక్ష్యం చేసారనే భావన వచ్చిన వారిలో అసంతృప్తి, అవిధేయత, ద్రోహబుద్ధి, ఆందోళనలకు అవకాశం కల్పిస్తుంది. బ్రిటీష్ పరిపాలనా కాలంలో భారత జాతీయ జీవనంలో స్వతంత్ర్య పోరాటంలో, అల్ప సంఖ్యాకఅసంతృప్తి, ద్రోహచింతన ఏర్పడింది.

ఎన్నికల్లో అల్ప సంఖ్యాకులు వేసిన ఓట్లు నిరుపయోగమవుతున్నాయి. అందుకొరకే జె.ఎస్.మిల్ శాసన సభల్లో భిన్న వర్గాలకు నైష్పత్తిక పద్ధతిలో ప్రాతినిధ్యం వుండాలని వాదించారు. ఉదా. 10,000 ఓట్లు సంపాదించిన అభ్యర్థి ఎన్నిక కావడము, 9,950 ఓట్లు వచ్చిన అభ్యర్థి పరాజయం పొలవడము జరుగుతుంది. 9,950 మంది ప్రజల అభిప్రాయాలకు విలువ లేకుండా పోతుంది. అందువలన ఈ లోపాన్ని సరిదిద్దటానికి అల్ప సంఖ్యాకులకు కొన్ని ప్రత్యేక ప్రాతినిధ్య పద్ధతులు అమలులోనికి వచ్చినవి. పై పటములో చూపిన విధంగా అవి : 1) నైష్పత్తిక ప్రాతినిధ్యం (Proportional Representation), 2) రెండో బ్యాలెట్ (Second Ballot), 3. పరిమిత ఓటు పద్ధతి (Limited Vote System) 4) సంకుచిత ఓటు పద్ధతి. 5) Weightage పద్ధతి. 6) కులమత ప్రాధాన్యత.

**11.7.1.1 నైష్పత్తిక ప్రాతినిధ్యము (Proportional Representation) :** ప్రజల ఆమోదము, సమ్మతిపై ఆధారపడిన ప్రభుత్వము ప్రజా ప్రభుత్వమని జె.యస్.మిల్ పేర్కొనెను. జె.ఎస్. మిల్ నిర్వచనం ప్రకారం "నిజమైన ప్రజాస్వామ్యంలో అన్ని వర్గాల ప్రజలకు, వారి ఓట్ల సంఖ్యను బట్టి శాసనసభలో నైష్పత్తిక పద్ధతిలో ప్రాతినిధ్యం ఇవ్వాలి. అనగా ఈ పద్ధతి ప్రకారం శాసన సభలో రాజకీయ పార్టీ సంపాదించిన స్థానాల శాతం ఆ పార్టీ సంపాదించిన ఓట్ల సంఖ్యను నైష్పత్తికంగా ఉంటుంది. ఈ విధానంలో ఏ ఓటు వృధా కాదు. రాజ్యంలోని అన్ని వర్గాలకు వారి ఓటర్ల సంఖ్యను బట్టి శాసనసభలో ప్రాతినిధ్యం లభించవలెను.

ఈ విధానాన్ని ప్రధానంగా బలపరిచిన రాజనీతిజ్ఞుడు జె.ఎస్. మిల్ ఈ విధానంలో 1) పార్టీలు లేదా వర్గాల "మనుగడకు" రాజకీయంగా గుర్తింపు లభిస్తుంది. సభ్యుని ఎన్నిక ఓట్లను గాక కోటా (quota) ను బట్టి ఉంటుంది. 2) దీనికి బహుసభ్య నియోజక వర్గము అవసరము. ఇచ్చట మనము కోటా (quota) అంటే ఏమిటో క్లుప్తంగా తెలుసుకొందాము. ఒక అభ్యర్థి ఎన్నిక కావటానికి అవసరమైన ఓట్ల సంఖ్యనే కోటా అంటారు. ఓట్లు లెక్కించడంలో మొదటి ప్రాధాన్యాలను (First preferences) మాత్రమే లెక్కిస్తారు. నిర్ణయించిన కోటా ఓట్లు వచ్చిన అభ్యర్థి ఎన్నికైనట్లు ప్రకటిస్తారు. మిగులు ఓట్లను ఇతర అభ్యర్థులకు ఓటరు వెలిబుచ్చిన అభిప్రాయం ప్రకారం బదలాయింపు జరుగును.

**నైష్పత్తిక ప్రాతినిధ్య విధానంలో రెండు పద్ధతులున్నాయి.**

అవి : a) సింగిల్ ట్రాన్స్‌ఫర్‌బుల్ ఓటు లేదా హేర్ స్కీమ్. (Single Transferable Vote or Hare Scheme)

b) జాబితా పద్ధతి (List System)

**సింగిల్ ట్రాన్స్‌ఫర్ ఓటు (హేర్ పద్ధతి) :**

దీనినే ప్రిఫరెన్సియల్ లేదా ఆండ్రేస్కీమ్ (Andre Scheme) ఓటింగ్ పద్ధతి అని కూడా పిలువబడినది. ఈ పద్ధతిని గురించి థామస్ హేర్ (Thomas Hare) 1851 సం॥లో Electora Representive అను గ్రంథంలో వివరించెను. దీనినే ఆండ్రే అను మంత్రి 'డెన్మార్కు' దేశంలో ప్రధమంగా ప్రవేశ పెట్టడం వల్ల దీనినే Andro System అని కూడా పిలుస్తారు.

**లక్షణాలు :**

1) బహు సభ్య నియోజక వర్గాలుంటాయి.

2) ఓటు బదలాయింపు విధానం వుంటుంది. అనగా గెల్చిన అభ్యర్థుల మిగులు ఓట్లను తక్కువ ఓట్లు వచ్చిన ఇతర అభ్యర్థులకు బదలాయింపు చేస్తారు.

3) అభ్యర్థుల పేర్లకు ఎదురుగా ఓటరు తమ ప్రథమ, ద్వితీయ, తృతీయ ప్రాధాన్యతలను (Preferences) గుర్తిస్తాడు. ఓటులో ప్రాధాన్యతను గుర్తించుట (Mark) ఈ విధంగా ఉంటుంది.

బ్యాలెట్ (ఓటు) పత్రము

| నెం. | అభ్యర్థి పేరు | ప్రాధాన్యత |
|---|---|---|
| 1 | x | 3 |
| 2 | y | 1 |
| 3 | z | 2 |

4. ఈ విధానంలో అభ్యర్థి ఎన్నికగుటకు మెజార్టీ ఓట్లుగాక నిర్ణయించిన కోటా (quota) ఓట్లు పొందవలెను. Drove ఈ విధానమును క్రింది విధానముగా తెలియజేసెను.

$$\text{ఎన్నిక కోటా} = \frac{\text{మొత్తం పోలైన ఓట్లు} + 1}{\text{ఎన్నిక కావలసిన స్థానాలు} + 1} = \text{కోటాగా నిర్ణయించబడుతుంది}$$

ఉదా॥ ఒక నియోజక వర్గములో ఒక లక్ష ఓటర్లు వున్నారు. అనుకుందాము. ఎన్నిక కావలసిన అభ్యర్థులు 3, కోటా ఇలా నిర్ణయిస్తారు.

$$\frac{1,00,000 \text{ ఓట్లు}}{3 \text{ స్థానాలు}} + 1 = 25001$$

ఎన్నుకోబడవలసిన, అభ్యర్థికి కనీసం 25001 ఓట్లు రావాలి. మొదటి లెక్కింపులోనే కోటా ఓట్లు వస్తే, అభ్యర్థి ఎన్నుకోబడినట్లు ప్రకటన చేస్తారు.

**5) ఓట్లు బదలాయింపు దాని ప్రధాన లక్షణము :** ప్రతి ఓటరు ఓటుపై తన ప్రాతినిధ్యమును గుర్తిస్తాడు. ఓటరు ఇచ్చిన ప్రాధాన్యతను బట్టి, వరుస క్రమంలో ఇతర అభ్యర్థులకు బదిలీ చేస్తారు. భర్తీ కావలసిన స్థానాలు పూర్తి అయ్యేవరకు అదనపు ఓట్లు బదిలీ చేయబడతాయి. గెలుపొందినవారి మిగులు ఓట్లు మాత్రమే గాక, తక్కువ ఓట్లు వచ్చి గెలిచే అవకాశంలేని అభ్యర్థులను పోటీనుండి తొలగించి ఆయనపైగల ద్వితీయ ప్రాధాన్యతను లెక్కిస్తారు. ఈ విధంగా ఎవరు ఎక్కువగా ఓట్లు పొందుతారో వారు ఎన్నిక కాబడినట్లు ప్రకటించబడతాయి. దీని ప్రకారం ఒక్క ఓటు వృధా కాదు. తన మొదటి ఓటు గెల్చుటకు అభ్యర్థికి అవసరం కాకపోతే, కనీసం, రెండవ, మూడవ ప్రాధాన్యత ఓట్ల వలన అయినా ఇతర అభ్యర్థులు గెలుస్తారు.

ఉదా॥ స్విట్జర్లాండ్, డెన్మార్క్, గ్రీస్, జపాన్, దక్షిణాఫ్రికాలలో ఈ పద్ధతి ఉంది. భారత దేశంలో ఇది ఎక్కువగా వాడుకలో లేదు.అయితే భారత పార్లమెంటులోని రాజ్యసభ ప్రతినిధులకు, రాష్ట్ర శాసన మండలికి, రాష్ట్రపతి ఎన్నికకు ఈ విధానం అనుసరించ బడుచున్నది.

## b) జాబితా పద్ధతి (List System) - లక్షణాలు

1) ఇది బహు సంఖ్య నియోజక వర్గాలకు మాత్రమే వర్తిస్తుంది.
2) ఈ ఎన్నిక విధానంలో ఎన్నికకు నిలబడు అభ్యర్థుల జాబితాలను పార్టీ గుర్తులను బట్టి తయారు చేస్తారు.
3) ప్రతి పార్టీ ప్రతి నియోజక వర్గానికి ఎన్ని స్థానాలు ఉంటే అంతమంది అభ్యర్థులను నిర్ణయిస్తుంది. ఆ అభ్యర్థుల జాబితాను ఆ పార్టీ తమ పార్టీ అభ్యర్థులుగా ఓటర్లకు సమర్పిస్తుంది.
4) ఓటరు తన ఓటును తనకు ఇష్టమైన పార్టీకి వేస్తాడు. అనగా తన ఓటును పార్టీకి చేస్తున్నాడన్నమాటే కాని, అభ్యర్థికి కాదు.
5) ఒక్కొక్క పార్టీ జాబితాలను లభించిన ఓట్ల సంఖ్య నిష్పత్తి ప్రకారం ఆ పార్టీలకు ఆ నిష్పత్తి స్థానాలు కేటాయించబడతాయి.

ఈ విధానం సమర్థులైన వారిని ఎన్నుకోవడానికి ప్రయోజనకరంగా ఉంటుంది. పూర్తి మెజార్టీ పొందిన అభ్యర్థులు మాత్రమే



6) కోటాను ఈ విధంగా నిర్ణయిస్తారు.

$$\text{శాసనసభ్యుని ఎన్నికకు అవసరమైన ఓట్లు} = \frac{\text{పోలైన ఓట్లు (1000)}}{\text{ఎన్నిక కావలసిన అభ్యర్థుల సంఖ్య (4)}} = 250$$

7) సమయానికి మరో అభ్యర్థిని ఎంపిక చేయవలసిన అవసరం ఉన్న యెడల ఏ పార్టీకి అధిక మిగులు ఓట్లు వస్తాయో, ఆ పార్టీకి ఆ స్థానములను కేటాయిస్తారు.

జాబితా పద్ధతి ఎంతో సులభమైనది. పార్టీకి ఓటు వేయడమే ప్రధాన విధానం. ఇక్కడ మెజారిటీ నియంతృత్వమునకు తావు లేదు. అయితే ఈ విధానం తీవ్ర విమర్శకు గురి అయినది. ఇది పార్టీ నియమాలకే సర్వాధికారాన్ని ఇచ్చినట్లయింది. ఓటర్లకు అభ్యర్థులను ఎన్నుకొనే అవకాశం లేదు.

ఉదా : ఈ విధానం ఇటలీ, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్ రాజ్యాలలో అమలులో ఉంది.

**నైష్పత్తిక ప్రాతినిధ్య విధానము - అనుకూల, ప్రతికూల వాదాలు :**

1. రాజకీయంగా కొన్ని వర్గాలకు పలుకుబడి లేకపోయినా వారికి కూడా ప్రాతినిధ్యం లభిస్తుంది. ఈ ఎన్నిక విధానం వలన ఎన్నికలలో ప్రతి ఓటరుకు ఓటు విలువ వచ్చింది అన్నాడు లార్డ్ ఆక్టన్.
2. ఓటరు తన 'ఇష్టానికి' ప్రాధాన్యత ప్రకారం ఒకటి, రెండు, మూడు నిర్ణయించి ఓటు వేస్తాడు.
3. ప్రభుత్వ నిర్వహణ పట్ల ప్రజలకు ఆసక్తి పెరుగుతుంది. ఉత్తములైన, శక్తి సామర్థ్యాలు కలిగిన వ్యక్తులనే ఎన్నుకొంటారు.
4. క్రొత్త పార్టీలకు 'ప్రాతినిధ్యం' లభిస్తుంది.
5. లంచగొండితనం, దుబారా ఖర్చులు ఉండవు. ప్రతి అభ్యర్థి ఎన్నికలలో ఖర్చు పెట్టవలసిన అవసరం లేదు.
6. ఇందులో ఓట్లు వృధా కావు. అవసరాన్నిబట్టి మిగులు ఓట్ల బదలాయింపు జరుగును.
7. ప్రజలల్లో రాజకీయ పరిజ్ఞానము పెరుగుతుంది.
8. అభ్యర్థులకు ప్రాంతీయ దృక్పథం తరిగి "విశాల దృక్పథం" పెంపొందుతుంది.
9. నియోజక వర్గాలు పెద్దవైనప్పుడు అభ్యర్థుల ఎంపికలో "సంపూర్ణ స్వేచ్ఛ" ఉంటుంది.
10. అధికారపక్షం తన స్వప్రయోజనాల కొరకు నియోజకవర్గ సరిహద్దులను మార్చడానికి వీలుండదు.
11. మెజార్టీ పార్టీ నియంతృత్వానికి అవకాశం లేదు. సంఖ్యా బలాన్ని బట్టి అన్ని పార్టీలకు స్థానాలు లభిస్తాయి. ఈ విధంగా ప్రజలందరి అభిప్రాయానికి పార్లమెంట్ అద్దం పడుతుంది.
12. ఈ విధానం ప్రజాస్వామికమైన, న్యాయమైన ఎన్నిక పద్ధతి.

అయితే నైష్పత్తిక ప్రాతినిధ్యం రాజకీయ ప్రయోజనాన్ని కొందరు విమర్శించారు. వారిలో ముఖ్యులు హెచ్.జె. లాస్కీ.

1. ఈ విధానంలో బహుసభ్య నియోజక వర్గాలున్నాయి. సంపన్నులు ధనరాసులను కుమ్మరించి ఎన్నికగుటకు అవకాశం ఉంది. ఈ ఎన్నిక వ్యయ ప్రయాసలతో కూడుకొనినది.
2. ఈ ఎన్నికా విధానం వలన సాధారణ ప్రజలు అయోమయ స్థితిలో పడతారు. లాస్కీ అభిప్రాయంలో రాజకీయంగా చెప్పుకోదగిన ప్రయోజనం లేదు. నిరక్షరాస్యత/శాతం ఎక్కువగా ఉన్న దేశాలకు, అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇది నిరుపయోగం.

అధ్యయన విషయంలో ... అభిప్రాయం కాకుండా అందరికీ ఆమోదయోగ్యమైనప్పుడు రాజకీయ
పౌరసంస్కృతి వారసత్వం ద్వారా ఏర్పడుతుంది. సమాజంలోని వ్యక్తుల విలువలు, విశ్వాసాలు అందరికీ ఆమోదయోగ్యమైనప్పుడు రాజకీయ సంస్కృతిగా మారుతుంది. ఏ.ఆర్.బాల్ (A.R.Ball అభిప్రాయం ప్రకారం సమాజంలోని వ్యక్తుల రాజకీయ నడవడిక, విశ్వాసాలు, విలువలు రాజకీయ విషయాలపై అభిప్రాయాలు అన్నీ గూడా రాజకీయ సంస్కృతిగా ఏర్పడతాయి. అల్మండ్ అభిప్రాయంలో రాజకీయ వ్యవస్థలోని వ్యక్తుల రాజకీయాలను గురించి అభిప్రాయాలు, ఉద్దేశాలు, రాజకీయాల పట్ల వారు నడుచుకునే విధానం మొదలైనవన్నీ రాజకీయ సంస్కృతిని తెలిపేదే రాజకీయ సంస్కృతి అని బీర్, ఉలమ్ మహాశయులు నిర్వచించారు. డెన్నిస్ కావంగ్ (Dennis Kavangh) రాజకీయ విషయాల్లో పౌరలందరి దృక్పథాలను, ఉద్దేశాలను పౌర సంస్కృతిగా పేర్కొన్నారు.

సమాజంలో రాజకీయ వ్యవస్థ పట్ల ప్రజల విలువలు, నమ్మకాలు, ఆవేశాత్మక ధోరణులు మొదలైన రాజకీయ సంస్కృతి అంశాలకు ప్రాముఖ్యం ఉంటుంది. ఎన్నికలు నిర్ణీత కాలానికి జరగాలన్నది, స్వేచ్ఛగా, నిజాయితీగా జరగాలన్నది ప్రజలు గౌరవించే విలువ. మంత్రులు సభలో తమ విశ్వాసాన్ని కోల్పోయినపుడు రాజీనామా చేయాలన్నది వ్యక్తుల నడవడిక మీదున్న రాజకీయ విశ్వాసం. ఇటువంటి విశ్వాసమే దేశంలోని పౌరులకు రాజకీయ చర్చల్లో పాల్గొనే హక్కు ఉంటుందని అనుకోవడం. ఇహపోతే రాజకీయ ధోరణలు ఏ విధంగా ఏర్పడుతాయో తెలుసుకొందాం. బ్రిటన్‌లో రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యం కోసం జరిగిన చరిత్రాత్మక పోరాట అనుభవం, స్పీకరు నడవడిక, మాట తీరు పార్లమెంటరీ నిబంధనలకు మాత్రమే కాక రాచరికపు ఆచార, సాంప్రదాయాలకు కూడా కట్టుబడి ఉండేట్టు చేసింది. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమే అయినా, చాలామంది సభ్యులు ప్రజాస్వామ్య ఆశయాలకు కట్టుబడి వున్న ఈ ధోరణి చెలామణి అవుతోంది. దీనినే మనం రాజకీయ సంస్కృతిగా చెప్పుకొంటున్నారు.

గేబ్రియల్ ఆల్మండ్, సిడ్నీవెర్బా రాజకీయ సంస్కృతిని మూడు విధాలుగా పేర్కొన్నారు. బ్రిటన్, అమెరికా, స్కాండినేవియా రాజకీయ వ్యవస్థల్లో " పాల్గొనే రాజకీయ సంస్కృతి" ఉన్నది. అక్కడి పౌరులకు రాజకీయ వ్యవస్థలతో అనుకూలమైన విషయపూరితమైన సంబంధాలు ఉన్నప్పుడు ఆ రాజకీయ సంస్కృతిని " అధీన (Subject ) రాజకీయ సంస్కృతి అంటారు. తూర్పు యూరప్ దేశాల రాజకీయ సంస్కృతి ఈ కోవకు చెందిందే. పౌరులకు రాజకీయ వ్యవస్థలతో ఏ కొద్దిగానో సంబంధ బాంధవ్యాలు ఉండి రాజకీయ విషయాలలో ఏ మాత్రం జ్ఞానంకాని, ఆసక్తి గాని లేకుండా ఉన్నప్పుడు ఆ రాజకీయ సంస్కృతిని సంకుచిత సంస్కృతి (Parocial) అన్నారు. కొన్ని చోట్ల ఈ మూడు విధాల్లో ఏ రెండు విధాల్లో కలిసి ఉన్న సంస్కృతులు కూడా ఉండవచ్చు.

సమాజ సంస్కృతిలో రాజకీయ సంస్కృతి ఒక భాగం. ఒక విధంగా చెప్పాలంటే సాధారణ సంస్కృతి ప్రభావితం చేసే ఉప సంస్కృతి రాజకీయ సంస్కృతి. ఆదేశపు చరిత్రపై భూగోళం, సామాజిక, ఆర్థిక, కారకాలపై ఆధారపడి ఉంటుంది. పై చెప్పిన కారణాలకు కూడా అంతరంగిక సంబంధాలు ఉంటాయి. రాజకీయ సంస్కృతి స్థిరమైనది కాదు. అంటే ఎప్పుడు ఒక్కలాగానే ఉండదు. రాజకీయ వ్యవస్థలో వస్తున్న మార్పులను బట్టి, అవసరాలను బట్టి రాజకీయ సంస్కృతి మారుతూ ఉంటుంది.

ఒక రాజకీయ సంస్థ పెద్ద మార్పులకు లోనుకాకుండా అంతరాయం లేకుండా పనిచేసిందీ, లేనిదీ ఆ దేశ చరిత్ర తెలుపుతుంది. దీనిని బట్టి ఆ రాజకీయ వ్యవస్థ వెనుక ఉన్న రాజకీయ సంస్కృతి అర్థమవుతుంది. ఉదాహరణకు, బ్రిటన్‌లో రాజకీయ వ్యవస్థ దెబ్బ తీయకుండా కొనసాగటానికి కారణం ఆదేశంలో అంతరంగికంగా గాని, ఇతర దాడుల వల్ల గాని ఆవ్యవస్థకు ఎటువంటి ఆపద రాకపోవటమే. దీనికి వ్యతిరేకంగా ఫ్రాన్స్‌లో చారిత్రాత్మకాభివృద్ధి కనబడుతుంది. 1789 విప్లవం రాజకీయ వ్యవస్థను కూలగొట్టింది. తరువాత సంఘటనలు ప్రజలలో ఆవేశపూరితమైన విపరీత ధోరణులకు దారి తీసింది. ఈ విధంగా చరిత్ర ఆయా రాజకీయ వ్యవస్థల రాజకీయ సంస్కృతిని ప్రభావితం చేస్తుంది.

తులనాత్మక రాజకీయాల అధ్యయనంలో రాజకీయ సంస్కృతి మరియు పౌర సంస్కృతి ... ప్రాధాన్యతను సంతరించుకొంది. ఒక సమాజం రాజకీయ విషయాల సంక్షిప్తను అధ్యయనం చేయుటంలో రాజకీయ సంస్కృతి కీలకమైన పాత్ర నిర్వహిస్తుంది. అది వ్యక్తి పరమైన విలువల, విశ్వాసాల, అనగాహనల సమూహంగా ప్రతిబింబిస్తుంది. ఒక్కొక్క రాజకీయ వ్యవస్థకు ఒక్కొక్క రాజకీయ

అటువంటి ఎన్నిక పద్ధతిలో ఎన్నికైన ప్రతినిధి అల్పసంఖ్యాక ఓటర్లకు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తాడు. అటువంటి అన్యాయ ప్రాతినిధ్య స్వభావాన్ని నివారించేటందుకే రెండో బాలెట్ పద్ధతి అమలులోకి వచ్చినది.

భౌగోళిక కారణాలు కూడా రాజకీయ సంస్కృతిని ప్రభావితం చేస్తాయి. ఉదాహరణకు బ్రిటన్ దేశం ఒక ద్వీపం కావడం వల్ల ఆదేశం మీద దాడులు తక్కువైనాయి. అలాగే యితర దేశాల జాతులవారు ఆదేశంలోకి చొచ్చుకొని పోవడం కూడా అరుదైంది. ఈ కారణాల వల్ల ఆదేశంలో జాతి భేదాలు, ఘర్షణలు పెద్ద సమస్యలుగా ఏర్పడలేదు. దానికి విరుద్ధంగా భారతదేశంలో యితర దేశస్థుల దాడులు మాత్రమే కాక, ఇతర దేశస్థులు, ఇతర జాతీయాలు ఇక్కడ స్థిరపడడం కూడా జరిగింది. దానికి కారణం భారతదేశ సరిహద్దులే. జాతి వైరుధ్యం, వివిధ తెగల నడుమ వైరుధ్యం, వివిధ రాజకీయ సంస్కృతులను పుట్టించింది. కొన్నిసార్లు ఈ విభిన్న రాజకీయ సంస్కృతులు వైరానికి కూడా దారితీసే పరిస్థితి ఏర్పడి, జాతీయ సమగ్రతనే సవాలు చేసే పరిస్థితి ఏర్పడుతుంది. వివిధ రాజకీయ సంస్కృతులు రాష్ట్రాల వికేంద్రీకరవు కూడా భారతదేశం నుండి విడిపోయి స్వతంత్ర్యదేశం ఏర్పడాలన్న వాదం కూడా బయలుదేరింది.

ఆర్థిక, సామాజిక కారణాలు కూడా రాజకీయ సంస్కృతిని ప్రభావితం చేస్తాయి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన పట్టణ ప్రాంతాల్లో ఎక్కువగా చదువుకొన్నవారు వార్తా ప్రసరణలు ఎక్కువ కాబట్టి ప్రభుత్వ నిర్ణయాలు తీసుకోవడంలో ప్రజల పాత్ర కూడా ఎక్కువే. గ్రామీణ ప్రాంతాల్లోని సమాజంలో మార్పులు అంత తొందరగా మారవు కాబట్టి అది వెనుకనే ఉంటుంది. శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధుల ప్రభావం వ్యవసాయ రంగంలోను, పారిశ్రామిక రంగంలోను ప్రతిబింబిస్తాయి. అలాగే వార్తా ప్రమాణాలను, రవాణాలలోనూ, వలసలను, ఎగుమతులను, దిగుమతులను, విప్లవాలను, యుద్ధాలను ప్రభావితం చేస్తాయి. పైన పేర్కొన్నవన్నీ కూడా రాజకీయ విలువలను, విశ్వాసాలను మార్చి వేస్తాయి.

ఇటీవల రాజకీయ సంస్కృతిని లౌకికం చేసే ప్రసక్తి చర్చలో ఉన్నది. ప్రజల్లో అవగాహన (Political awareness ) పెంచింది. రాజకీయ వ్యవస్థ గురించి పరిజ్ఞానాన్ని ఎక్కువగా అందించి, రాజకీయ వ్యవస్థల్లో పాల్గొనేటట్లు చేసే ప్రక్రియనే రాజకీయ సంస్కృతిని లౌకికం చేయటం అంటారు.

## 12.4 రాజకీయ మార్పు - పౌర, రాజకీయ సంస్కృతి

పాశ్చాత్య, తూర్పుదేశాల రాజకీయ వ్యవస్థలను గమనించి అధ్యయనం చేసిన తరువాత శాస్త్రజ్ఞులు రాజకీయ సుస్థిరతలో రాజకీయ సంస్కృతి కీలక పాత్ర వహిస్తుందని అభిప్రాయపడ్డారు. ఉదాహరణకు, ఫ్రెంచి రాజకీయ సంస్కృతి వారు విశ్వసించిన సంపూర్ణ అధికార భావనలో ప్రతిబింబిస్తుంది. ఈ విధంగా సంపూర్ణాధికార సిద్ధాంతంలో నమ్మకమున్న ప్రజలపై పార్లమెంటరీ ప్రభుత్వ విధానాన్ని రుద్దటం కష్టం.

కొత్తగా వెలసిన రాజకీయ వ్యవస్థలో పూర్తి లేక అనుకోని మార్పులు ఆవ్యవస్థను పూర్తిగా దెబ్బతీస్తాయి. కారణం అక్కడి ప్రజలు సంప్రదాయవాదులై వారి రాజకీయ విలువలు పూర్తిగా తలకిందులు కావటం సహించలేకపోవటమే. ఇటువంటి వ్యవస్థల్లో మార్పులను క్రమంగా తీసుకొని రావటం మంచి ఫలితాన్ని చూపింది. భారతదేశం లాంటి రాజకీయ వ్యవస్థల్లో నాయకులు వివిధ రాజకీయ సంస్కృతుల మనుగడను హర్షిస్తారు. నెహ్రూగారు దీనినే " భిన్నత్వంలో ఏకత్వం" అన్నారు. అమెరికా, బ్రిటన్ వంటి రాజకీయ వ్యవస్థల సుస్థిరత్వానికి అక్కడ ఒకే సంస్కృతి ఉండటమన్నది మూలకారణమని చాలా మంది అభిప్రాయం.

అభివృద్ధి చెందుతున్న మూడో ప్రపంచ దేశాల్లో రాజకీయ సంస్కృతి పునరుద్ధరణ జరుగుతుంది.

(1) సాంస్కృతిక పరిణామం త్వరగా జరగటానికి రాజ్యం యొక్క సాధనాలను -అంటే ప్రభుత్వ ఏజన్సీలను నియమించటం జరుగుతుంది.

(2) సాధారణంగా ఇటువంటి రాజ్యాల్లో రాజకీయాలు ఎక్కువే. అంతేకాక రాజ్యాన్ని సమాజాన్ని ఒకే విధంగానూ, ఒకే వ్యవస్థగానూ చూడటం జరుగుతుంది. ఒక మంచి పార్టీ కార్యకర్తనే వ్యక్తిగానూ, మంచి పౌరుడుగానూ పేర్కొంటున్నారు.

(3) ఈ దేశాల చరిత్రకు విదేశీదాడుల వల్ల ప్రతిబంధకాలు ఏర్పడటం వల్ల, పాత విధానాలు, అభిప్రాయాలు, ఆలోచనలు కనుమరుగై కొత్త ధోరణులు, కొత్త విధానాలు చోటు చేసుకొంటున్నాయి. కొత్త సంస్థలను వ్యవస్థలో, కొత్త కార్యక్రమాలను సమర్థించటానికి సరికొత్త ఆలోచనా పంథాలు, పరళులు, ధోరణులు అవసరం.

(4) కొత్త ప్రభుత్వాలు, వ్యవస్థలు స్థిరపడడానికి వాటి విధానాలు, నిబంధనలను, విలువలను ప్రజలు స్వచ్ఛందంగా ఆమోదించటం, ఆజ్ఞలను శిరసావహించటం చాలా ముఖ్యం.

పై కారణాలవల్ల మూడో ప్రపంచదేశాల్లోని రాజకీయ సంస్కృతిని పునరుద్ధరించటం జరుగుతుంది.

## 12.5 రాజకీయ వ్యవస్థ - పౌర, రాజకీయ సంస్కృతి

న్యాయ సంస్థాపరమైన దృక్కోణానికి రాజకీయ సంస్కృతికి చాలా తేడా ఉంది. న్యాయ - సంస్థాపరమైన దృక్కోణం చట్టపరంగా ఏర్పడిన రాజకీయ సంస్థల ఆకారాలను మౌలిక శాసనానికి అనుబంధంగా తీసుకొన్న నిర్ణయాలను మాత్రమే అధ్యయనం చేస్తుంది. రాజకీయ సంస్కృతి దృక్కోణం మరో అడుగుముందుకు వేసి కుటుంబ సంబంధాలకు, జన సమూహాలకు, ఎన్నికల్లో ఓటర్లకు అధికారం యొక్క అన్ని కారకాల గురించి రాజకీయ వ్యవస్థకు సంబంధించిన అన్ని విషయాలను గురించి అధ్యయనం చేస్తుంది. రాజకీయేతర విషయాలను కూడా రాజకీయ సంస్కృతి చర్చిస్తుంది.


రాజకీయ సంస్కృతిని ఆధారంగా చేసుకొని ఆల్మండ్ అనే అమెరికన్ రాజనీతిశాస్త్రజ్ఞుడు ప్రపంచంలోని ముఖ్యమైన రాజకీయ వ్యవస్థలను, సామాజిక శాస్త్రంలోని, మానవ శాస్త్రంలోని భావాలను వాడుతూ వర్గీకరించాడు.


రాజకీయ ప్రక్రియలో సమాజంలోని వ్యక్తుల పాత్రను బట్టి రాజకీయ సంస్కృతిని వర్గీకరించవచ్చు. ప్రభుత్వ చర్యలు ప్రజలకు లాభసాటిగా ఉండేటట్లు పాత్ర వహిస్తున్నది లేదా నిర్ణయాలు తీసుకొనే ప్రక్రియ పట్ల అవగాహన ఎంతవరకు ఉన్నదీ మొదలైన అంశాలను బట్టి రాజకీయ సంస్కృతిని వర్గీకరించవచ్చు. ఆల్మండ్ అభిప్రాయం ప్రకారం రాజకీయ వ్యవస్థ, రాజకీయ సంస్కృతి ఒక దానిపై మరొకటి ప్రభావం చూపుతుండటం వల్ల వాటికి అంతరంగిక సంబంధాలుంటాయి.

ఆల్మండ్ అభిప్రాయంలో రాజకీయ చర్యలవల్ల ధోరణులు లేదా ఉద్దేశాల పరిధిలోనే రాజకీయ వ్యవస్థ నడుస్తుంది. మరో మాటలో చెప్పాలంటే రాజకీయ చర్యల పట్ల ప్రవృత్తులు విధానం అన్న రాజకీయ వ్యవస్థ. రాజకీయ సంస్కృతిని వివిధ జ్ఞాన ప్రవృత్తుల మూల్యాంకన ప్రవృత్తుల ఆధారంగా నిర్ణయించవచ్చు.

వ్యవస్థ, చారిత్రకాభివృద్ధి, భూగోళం, అధికారం, రాజ్యాంగలక్షణాలు, సమాజ వ్యవస్థ, ప్రజల సమస్యలు మొదలైన వాటి గురించి సంపూర్ణమైన జ్ఞానం ఉండటమే. జ్ఞాన ప్రవృత్తిగా భావించవచ్చు. విధానాల నిర్ణయాలను ప్రభావం చేసే రాజకీయ పార్టీలు, ప్రసార సాధనాలు, ప్రభావ వర్గాలు మొదలైనవి ప్రభావిక ప్రవృత్తులుగా పరిగణించవచ్చు. రాజకీయ ధ్యేయాల గురించి, రాజకీయ చర్యల్లో తమ పాత్ర గురించి, సభ్యులు తులనాత్మకంగా పరిశీలించటాన్నే మూల్యాంకన ప్రవృత్తులని పేర్కొన్నారు. ఆల్మండ్ అభిప్రాయంలో రాజకీయ వ్యవస్థ పట్ల సభ్యుల కన్న ఈ ప్రవృత్తులు రాజకీయ సంస్కృతిలోని అంతర్భాగాలు.

రాజకీయ వ్యవస్థలో సభ్యులు నిర్వహించే పాత్రలను బట్టి రాజకీయ సంస్కృతిని మూడు విధాలుగా వర్గీకరించారు ఆల్మండ్ అలాగే రాజకీయ సంస్కృతిని బట్టి రాజకీయ వ్యవస్థలను వర్గీకరించాడు.




ఒక సమాజం పట్ల రాజకీయ వ్యవస్థపట్ల ప్రజలు ఏర్పరచుకున్న దృక్పథాల సమాహారమే రాజకీయ సంస్కృతి. రాజకీయ సంస్కృతి భావం, వర్గీకరణ, ఆ సమాజం ప్రజల రాజకీయ భాగస్వామ్యం ద్వారా అంటే రాజకీయ ప్రక్రియలో ప్రజానీకం ఏమేరకు, ఏస్థాయిలో ఎంత మంది పాల్గొంటారో అనే అంశాలను అధ్యయనం చేయటం ద్వారా నిర్ధారించవచ్చు.

## 12.6 పౌర సంస్కృతి - అల్మండ్, వెర్బాల అధ్యయనం

1963లో అల్మండ్, వెర్బాలు " పౌర సంస్కృతి" (The Civic Culture ) అనే గ్రంథాన్ని ప్రచురించారు. 1950-60 సంవత్సరంలో అమెరికా, బ్రిటన్, పశ్చిమజర్మనీ, ఇటలీ, మెక్సికో దేశాల్లో వారు జరిపిన ఒక విస్తృత సర్వే ఆధారంగా ప్రదేశాల రాజకీయ సంస్కృతి ఉదారవాద ప్రజాస్వామ్యానికి అనుకూలంగా ఉందని భావించారు.

రాజకీయ సంస్కృతి భావన మౌలికంగా మానసికమైంది. వారి వారి విశ్వాసాలు, విలువలు, ఉద్వేగాల ననుసరించి ఒక సమాజంలోని ప్రజల రాజకీయాల గురించి ఏవిధంగా ఆలోచిస్తారో తెలుపుతుంది. అయితే రాజకీయ ప్రవర్తనను రాజకీయ సంస్కృతి ప్రత్యేకంగా నిర్వచించదు. ఎందుకంటే ప్రవర్తన కొన్ని సందర్భాలలో అమలులో ఉన్న వైఖరులకు విరుద్ధంగా ఉండవచ్చు. ఉదాహరణకు, ప్రజాస్వామ్యాలలో ప్రజల భాగస్వామ్యం లేదా వాళ్ళు ఏ మేరకు పాల్గొంటారు. అనేది ప్రజాస్వామ్య సిద్ధాంతం ప్రకారం మనకు పూర్తిగా కనిపించదు. అధిక సంఖ్యాక ప్రజలు స్వచ్ఛాయుతంగా రాజకీయ ప్రక్రియలో పాల్గొని ప్రభుత్వ వ్యవహారాలను ప్రభుత్వ పరిధిని ప్రభావితం చేసే విస్మృతంలో

కూడుకొన్న వ్యవస్థే ప్రజాస్వామ్యమైతే అభివృద్ధి చెందిన పశ్చిమ రాజకీయ ప్రక్రియలో ప్రోత్సాహంతో పాల్గొన్న దాఖలాలు మనకు కనిపించవు. ప్రాచీన ఏథెన్స్ ప్రజాస్వామ్యం నుంచి ప్రస్తుత పశ్చిమ ఉదారవాద ప్రజాస్వామ్యాల వరకు ప్రజల పాత్ర సంఖ్యాపరంగా చూసినపుడు తక్కువ స్థాయిలోనే మనకు కనిపిస్తుంది. అందువల్ల రాజనీతి శాస్త్రవేత్తలు రాజకీయ సంస్కృతిని మరింత లోతుగా అధ్యయనం చేయవలసి ఉంటుంది. నిజానికి ఉదారవాద ప్రజాస్వామ్యంలో ప్రత్యక్షంగా రాజకీయ వ్యవస్థ నిర్వహణను పూర్తిగా ప్రభావితం చేయలేక పోయినప్పటికీ అక్కడి ప్రజలు మాత్రం తాము రాజకీయ నిర్ణయాలను ప్రస్ఫుటంగా ప్రభావితం చేయగలమని భావించటం వారి రాజకీయ సంస్కృతి మౌలికంగా స్వరూపాన్ని, స్వభావాన్ని సూచిస్తుంది. రాజకీయ సంస్కృతి అధ్యయనంలో మనకు రెండు దృక్పథాలు మౌలికంగా కనిపిస్తాయి. ఇందులో మొదటిది ప్రవర్తనావాద దృక్పథం. దీని ప్రకారం అనేక ప్రజాస్వామ్యాలకు ఒక జాతీయ రాజకీయ సంస్కృతి ఉంటుంది. ఈ రాజకీయ సంస్కృతి కొన్ని శతాబ్దాల చారిత్రక పరిణామాల ఫలితంగా ఒక తరం నుంచి మరొక తరానికి బదిలీ అవుతూ వస్తుంది. ఇందులో సామాజిక సంస్థలు ఉదాహరణలు. కుటుంబ ప్రధాన పాత్ర వహిస్తుంది.

రాజకీయ సంస్కృతిని అధ్యయనం చేసే మరొక దృక్పథం మార్క్స్ వాద దృక్పథం. వాదం ప్రవర్తనావాదం సూచించిన రాజకీయ సంస్కృతిని దాని పరిణామ క్రమాన్ని తిరస్కరిస్తుంది. ఈ దృక్పథం ప్రకారం ఒక సమాజంలోని ప్రాబల్య వర్గాలు తమ విలువలను నిమ్న వర్గాల మీద రుద్దే ప్రయత్నం ఫలితంగా రాజకీయ సంస్కృతి ఏర్పడుతుంది. లాంఛన ప్రాయమైన నిర్మాణాలు, ప్రచార సాధనాలు, విద్యావ్యవస్థ, ప్రాబల్య వర్గాల ఆధిపత్యాన్ని సూచించే రాజకీయ సంస్కృతిని రూపొందిస్తాయి. అందువల్ల విలువలు సామాజీకరణ ద్వారా ఒక తరం నుంచి మరో తరానికి బదిలీ అవుతాయని ప్రవర్తనా వాదాన్ని మార్క్స్‌వాదం అంగీకరించదు. ఏ పెట్టుబడిదారీ సమాజంలోని జాతీయ సంస్కృతి అయినా అది శాశ్వత విస్తృత ప్రాతిపదికలపై మనజాలదని కేవలం ఆ వ్యవస్థ నుంచి ప్రయోజనం పొందే వారికి ఆ రాజకీయ సంస్కృతి లేదా జాతీయ సంస్కృతి పరిమితమవుతుందని మార్క్సిస్టులు నొక్కి చెబుతారు. పశ్చిమ సమాజాలలో విస్తృతంగా అధ్యయనం చేసిన ఆల్మండ్, వెర్బలు రాజకీయ సంస్కృతిని మూడు రకాలుగా వర్గీకరించారు. వాటిని సంకుచిత రాజకీయ సంస్కృతి, అధీన రాజకీయ సంస్కృతి, భాగస్వామ్య రాజకీయ సంస్కృతి అని వర్గీకరించారు

## 12.6.1 సంకుచిత రాజకీయ సంస్కృతి

సంకుచిత రాజకీయ సంస్కృతి ఉన్న సమాజంలో ప్రజలు చాలా వరకు ఒక కేంద్ర ప్రభుత్వం కొన్ని జాతీయ లక్షణాలు ఉన్న సంగతి మరిచిపోతారు. ఇటువంటి సంస్కృతి సాంప్రదాయిక సమాజాలలో మనకు ఎక్కువగా కనిపిస్తుంది. సాంప్రదాయిక సమాజాలలో తమ తమ సాంప్రదాయిక పద్ధతులనే అవలంబిస్తూ వాటి తోనే తృప్తిపడుతూ నూతనత్వాన్ని ఆహ్వానించరు, మార్పులను అంగీకరించరు. సంకుచిత రాజకీయ సంస్కృతి ప్రబలంగా ఉన్న సమాజాలలో వ్యక్తి వ్యవస్థ గురించి ఎక్కువగా ఆలోచన చేయడు. రాజకీయ ధ్యేయాల విషయంలో కొన్ని సందర్భాలలో వ్యతిరేక వైఖరిని కూడా ప్రదర్శిస్తూ ఉంటాడు. మరో మాటలో చెప్పాలంటే వ్యవస్థలోని వివిధ నిర్మితులు ఒకే వ్యక్తి లేదా సమూహాలపై ఎక్కువ ప్రభావం చూపించలేవు. ఎంతసేపూ తమ తమ సంకుచిత పరిధుల వ్యవస్థల నిర్మాణాల గురించే వారు ఆలోచన చేస్తుంటారు. అందువల్ల వ్యవస్థాపరమైన రాజకీయ చర్యల విషయంలో వ్యక్తులకు గాని, సమూహాలకు గాని సంకుచిత రాజకీయ సంస్కృతి ప్రధానంగా ఉన్న సమాజంలో ప్రత్యేకమైన అభిప్రాయాలుకానీ, అనుభూతులు కానీ ఉండవు.

### ఆల్మండ్, వెర్బల పౌరసంస్కృతి

సంకుచిత రాజకీయ సంస్కృతి

భాగస్వామ్య రాజకీయ సంస్కృతి | పౌర సంస్కృతి | సుస్థిర ప్రజాస్వామ్యం

అధీన రాజకీయ సంస్కృతి

## 12.6.2 అధీన రాజకీయ సంస్కృతి

అధీన రాజకీయ సంస్కృతి ప్రబలంగా ఉన్న సమాజాలలో ప్రజల ప్రభుత్వ ఆధీనంలో జీవించే పాలితులుగా తమను తాము భావించుకొంటారే కాని రాజకీయ ప్రక్రియలో తాము పాల్గొంటున్నట్లు అనుకోరు.

సంస్థాగత విషయంలో అధిక పరిజ్ఞాన పాలితులకు ఉండదు. వారెప్పుడూ రాజకీయ చర్యల కారకాలను, పరిణామాలను గురించి ఆలోచిస్తుంటారు. కానీ వాటి ప్రక్రియలో తమకు ఎటువంటి పాత్ర లేదన్న విషయాన్ని వారు గ్రహిస్తారు. మాజీ సోవియట్ యూనియన్, తూర్పు యూరప్ దేశాలలో ఇటువంటి ఆధీన సంస్కృతి ఇటీవలి కాలం వరకు - అంటే సోషలిస్టు వ్యవస్థ కుప్పకూలే వరకు - అమలులో ఉంటూ వచ్చింది.

అధీన రాజకీయ సంస్కృతిలో పౌరులు నిష్క్రియావాదులుగా మిగిలిపోతారు. వ్యవస్థను ప్రభావితం చేయాల్సిన అవసరం తమకు లేదని వారు భావిస్తారు. కేవలం వ్యవస్థ అందించే ప్రయోజనాల గురించి ఎప్పుడూ ఎదురు చూస్తూ ఉంటారు. వ్యవస్థలో తాము ఏ విధమైన మార్పును తమంతట తాముగా తీసుకొని రాలేమన్న భావంతో యథాతథ వ్యవస్థను అంగీకరిస్తారు.

## 12.6.3 భాగస్వామ్య రాజకీయ సంస్కృతి

ఆల్మండ్, వెర్బల విశ్లేషణ ప్రకారం పైన వర్ణించిన రెండు సంస్కృతుల కంటే పశ్చిమ ఉదారవాద ప్రజాస్వామ్యాలలో ప్ర.ఆస్వామ్య సంస్కృతి పని చెస్తున్నది. ఇక్కడ ప్రజలు ప్రభుత్వాన్ని, విధానాలను ప్రభావితం చేయగలవని వాటి ద్వారా ప్రభావితం కాగలమని గాఢంగా విశ్వసిస్తారు.

ఒక సమాజంలో విస్తృత ప్రాతిపదికపై నూతన ప్రవృత్తులు ఏర్పడే అవకాశాన్ని భాగస్వామ్య సంస్కృతిలో గమనించవచ్చు. ఇక్కడి ప్రజలు చాలా క్రియాశీలకంగా కనిపిస్తారు, వ్యవహరిస్తారు. రాజకీయ వ్యవస్థ విషయంలో ఒక వ్యక్తి వైఖరులు సమాజాన్ని ప్రభావితం చేసేవిగా గుర్తింపు పొందుతాయి. అక్కడున్న వివిధ రాజకీయ వైఖరుల పట్ల అనుకూలతను గాని, భాగస్వామ్య రాజకీయ సంస్కృతి విస్తారంగా ఉన్న సమాజాలలో ఒక పౌరుడు యథేచ్ఛగా ప్రదర్శించవచ్చు.

అయితే ఏ సమాజంలోను పైన పేర్కొన్న మూడు భిన్న రాజకీయ సంస్కృతులు పూర్తిగా మనకు కనిపించవు. అదే విధంగా అవి ఒక ఏకైక స్వరూపాన్ని చూపించవు. ఈ కారణం వల్లనే ఆల్మండ్ మిశ్రమ రాజకీయ సంస్కృతులను గురించి ప్రస్తావించాడు. వాటిని సంకుచిత పాలిత భాగస్వామ్య సంస్కృతి, సంకుచిత భాగస్వామ్య సంస్కృతి, పాలిత భాగస్వామ్య సంస్కృతి, సంకుచిత భాగస్వామ్య సంస్కృతి అని వర్గీకరించాడు.

ఈ గుణాలన్నీ ఉండే పౌర సంస్కృతి మరొకటి ఉండదు. ఇటువంటి సంస్కృతి ముఖ్యంగా బ్రిటన్, అమెరికాలలో కనిపిస్తుంది. ఎంతటి ఉదారవాద ప్రజాస్వామ్య సంస్కృతి అయినప్పటికీ బ్రిటన్‌లో వలసవాదుల పట్ల వ్యతిరేకత, అలాగే అమెరికాలో నీగ్రోల పట్ల వర్ణ వివక్షత ఈనాటికీ మనకు కనిపిస్తుంది.

## 12.6.4 సుస్థిర ప్రజాస్వామ్యం

ఆల్మండ్ వెర్బాల ప్రధాన వాదం ఏమిటంటే భాగస్వామ్య రాజకీయ సంస్కృతి ఆధీన సంకుచిత దృక్పథాలను సంకుచితం చేసే సమాజాలలో ప్రజాస్వామ్య సుస్థిర మనుగడకు దోహదం చేస్తుంది. అంటే జాతీయ రాజకీయాల పట్ల ఒక సంకుచిత దృక్పథాన్ని పై సమాజాలలో భాగస్వామ్య సంస్కృతి ప్రభావితం చేస్తుంది. ఇటువంటి సమాజాలలో పౌరుడు రాజకీయాలలో క్రియాత్మకంగా పాల్గొంటూ

రాజకీయ విషయాలను కొన్ని ప్రత్యేక సందర్భాలలో ప్రభావితం చేయుటమే కాకుండా శిష్ట వర్గాల లేదా పాలక వర్గం నిర్ణయాలను గుడ్డిగా అంగీకరించడు. వాటిన్ని చర్చనీయయాంశం చేయుటమే గాకుండా కొన్ని సందర్భాలలో ప్రభుత్వం లేదా విధాన కర్తలు తమ నిర్ణయాలను మార్చుకొనేటట్లు లేదా ఉపసంహరించుకొనేటట్లు చేయగలుగుతాడు.

పై విధంగా ఆల్మండ్, వెర్బాలు తమ అధ్యయనంలో పశ్చిమ దేశాలను కేంద్ర బిందువుగా తీసుకొన్నారు. వీరి విశ్లేషణ ప్రకారం బ్రిటన్ పౌర సంస్కృతిలో అగ్ర స్థానంలో ఉంది బ్రిటన్ తరువాత రెండో స్థానాన్ని అమెరికా ఆక్రమించింది. ఈ రెండు దేశాలలో ప్రభుత్వం పట్ల ప్రజలకు విశ్వాసం, గర్వం అధికంగా ఉన్నాయి.

ప్రభుత్వ సామర్థ్యాన్ని, చిత్తశుద్ధిని కొన్ని సందర్భాలలోనే వారు సందేహిస్తారు. అంటే రాజకీయ నిర్మితుల పట్ల పౌర విశ్వసనీయత అత్యధిక స్థాయిలో ఉంటుంది. ఆ విధంగా రాజకీయ ప్రక్రియలో క్రియాత్మకంగా పాల్గొనటం తమ గురుతరమైన బాధ్యత అని ప్రజలు గుర్తిస్తారు.

భాగస్వామ్య రాజకీయ సంస్కృతి ఉన్న సమాజాలకు, అధీన రాజకీయ సంస్కృతి ఉన్న సమాజాలకు మధ్య ఉన్న ప్రత్యేక వ్యత్యాసం ఏమిటంటే భాగస్వామ్య సంస్కృతిలో ప్రజలు విశేషంగా పాల్గొంటే అధీన సంస్కృతిలో అతి తక్కువ ఆసక్తి చూపుతారు.

ఆల్మండ్, వెర్బాలు పశ్చిమ ప్రజాస్వామ్యాలను గురించి చేసిన విశ్లేషణ 1959-60 సంవత్సరాల్లో అయితే రెండో ప్రపంచ యుద్ధానంతరం ఆ సమాజాల్లో అనేక మార్పులు వచ్చాయి. తరువాత 20 సంవలలో పశ్చిమ దేశాలు అనేక ఒడిదుడుకులకు లోనయ్యాయి. వియత్నాం యుద్ధంవల్ల లోకంలో అశాంతి, ఆర్థిక మాంద్యం, పెరుగుతున్న నిరుద్యోగం, యువతలో అశాంతి మొదలైనవి సంప్రదాయేతర పద్ధతులు రాజకీయ ప్రక్రియలో చొరబడటానికి అవకాశం కల్పించాయి. ఉదాహరణకు, అణుశక్తి వ్యతిరేక ఉద్యమం 1980లో ప్రాచుర్యం పొందింది. ఇవన్నీ పశ్చిమ సమాజాల్లో రాజకీయ భాగస్వామ్యంలో సాంప్రదాయేతర పద్ధతులకు చోటు కల్పించాయి. అందువల్ల ఆల్మండ్, వెర్బాలు,1980 సంవత్సరంలో తాజా మార్పుల నేపథ్యంలో తిరిగి కొనసాగించారు. పైన పేర్కొన్న పరిణామాలు పశ్చిమ సమాజాల్లో ముఖ్యంగా అమెరికా, ఇంగ్లండ్ దేశాల్లో - సంభవించవచ్చన్నారు. వీటి ఫలితంగా ఆయా దేశాల పౌర సంస్కృతి కొన్ని మార్పులకు గురి అయిందని అంగీకరించారు. అక్కడి రాజకీయాలు, సంస్కృతి మరింత వాస్తవ దృక్పథం సంతరించుకొన్నాయి. ప్రభుత్వ విధానం ప్రభావితం చేయటానికి ప్రజలు కొన్ని ప్రత్యక్ష చర్యలకు దిగవలసి వచ్చిందన్నారు. అయినప్పటికీ అమెరికా, ఇంగ్లండ్ దేశాల్లో పౌర సంస్కృతి గణనీయమైన మార్పులకు వారి అధ్యయనం ప్రకారం - లోను కాలేదు. ఇప్పటికీ ఆదేశాల్లో రాజకీయ సంస్థల పట్ల ప్రజల విశ్వాసం స్థిరంగానే ఉంది. ప్రజల అసంతృప్తి కొన్ని ప్రత్యేక విధానాల అమలు విషయంలో - వాటి వైఫల్యం సందర్భంగా వ్యక్తమవుతున్నదే కాని మౌలిక రాజకీయ వ్యవస్థ ఎటువంటి పెను తుఫానుకు, తీవ్ర మార్పులకు గురికాలేదు.

అలాగే పశ్చిమ జర్మనీ సాధించిన ఆర్థిక ప్రగతి ఆ దేశంలో పౌర సంస్కృతికి ప్రభుత్వాన్ని బలపరిచే విధంగా రూపొందిందే కాని రాజకీయ సంస్థల సౌలభ్యం పట్ల ప్రజలు అసంతృప్తి చెందే పరిణామాలు సంభవించలేదు. ఈ కారణం వల్లనే పశ్చిమ దేశాల్లో నెలకొన్న పౌర సంస్కృతి ఉదారవాద ప్రజాస్వామ్య వ్యవస్థ సుస్థిరతకు దోహదం చేసిందని ఆల్మండ్, వెర్బాలు భావించారు.

## 12.7 ఉప సంస్కృతి : (Sub-cultures )

రాజకీయ సంస్కృతి ఒక ముఖ్యమైన భావం అయినప్పటికీ రాజకీయ సంస్కరణ రాజకీయ విశ్లేషణలో అతి ముఖ్యమైన సాధనం అయినప్పటికీ రాజకీయ సంస్కరణ భావ విస్తరణ ఆచరణ అన్ని సమాజాల్లోను ఒక విధంగా లేవు. సమకాలీన సమాజాల్లో అన్ని చోట్లా ఏకత్వం గల రాజకీయ సంస్కృతి ఒక విధంగా లేదు. అలాగే ఏ సమాజంలోను రాజకీయ సంస్కృతి ఆ సమాజం మొత్తానికి ఏకోన్ముఖంగా వర్తించేలా లేదు. విద్యా స్థాయి, జాతి, ఉపజాతి వైవిధ్యాలు, ఉపసంస్కృతుల ఆవిర్భావానికి దోహదం చేశాయి. ప్రతి సమాజంలోను పాలక

వర్గం రాజకీయ సంస్కృతి ఒక వైపు పాలితులకు సమాజ పరంగా ఉత్పన్నమయ్యే రాజకీయ సంస్కృతులు, ఉప సంస్కృతులుగా మనటం మనం గమనించవచ్చు.

అమెరికా సంయుక్త రాష్ట్రాలలో తెల్లవారికీ, నీగ్రోలకు మధ్య రాజకీయ సంస్కృతుల్లో వ్యత్యాసాలను మనం గమనించవచ్చు. అదే విధంగా కొన్ని యూరప్ దేశాల్లో రాజకీయ కదలికలు ప్రొటెస్టెంట్‌ల మధ్య రాజకీయ సంస్కృతి పరంగా వైవిధ్యం కనిపిస్తుంది. అదే విధంగా భారత దేశంలో హిందూ, ముస్లింల మధ్య రాజకీయ సంస్కృతుల పరంగా వ్యత్యాసాలు కనిపిస్తాయి. ఏ రాజకీయ వ్యవస్థలోనైనా అందులోని మొత్తం జనాభాకు ఒకే రకమైన సంస్కృతి ఉండదు. ప్రాంతం, భాష, మతం, సామాజిక వైవిధ్యాలు అనేక ఉపసంస్కృతులకు ఆలంబన అవుతాయి. అలాగే రాజకీయ సంస్కృతికి తగిన విధంగా రాజకీయ నిర్మితులు కానప్పుడు కూడా ఉపసంస్కృతులు అవతరిస్తాయి. నిర్మితుల్లో మార్పులు లేకుండా ప్రజలవైఖరులలో మార్పులు రావాలని ఆశించటం కూడా ఉపసంస్కృతుల అవతరణకు అవకాశం కల్పిస్తుంది. ఒక రాజకీయ వ్యవస్థలోని ప్రబల రాజకీయ భావాలలో గుర్తించదగిన విభేదాలు ఉన్నప్పుడు వాటినే రాజకీయ ఉపసంస్కృతులుగా పేర్కొంటున్నాం.

సాధారణ లేదా జాతీయ సంస్కృతిలో ఒక భాగమే రాజకీయ సంస్కృతి, రాజకీయ విలువలు, విశ్వాసాలు, ఆదర్శాలు చర్యాపరమైన వ్యాఖ్యానాల సముదాయమే రాజకీయ సంస్కృతి అయితే ఈ రాజకీయ సంస్కృతి సాధారణ సంస్కృతిలో ఒక భాగమే. అందువల్లనే డెన్నిస్ కవనచ్ రాజకీయ సంస్కృతిని సాధారణ సంస్కృతిలో ఒక ఉపసంస్కృతిగా భావిస్తాడు. ఫ్రాన్స్‌లో ప్రజలకు ప్రభుత్వం పట్ల సర్వసాధారణంగా అవిశ్వాసం ప్రబలంగా ఉండటానికి కారణం సామాజిక స్థాయిలో వ్యక్తుల మధ్య అతి తగ్గ స్థాయిలో విశ్వాసం ఉండటమేనని కావనచ్ విశ్లేషిస్తాడు.

## 12.8 ప్రపంచం దేశాలలో పౌర సంస్కృతి

పాశ్చాత్య ఉదారవాద ప్రజాస్వామ్య సమాజాలలోని పౌర సంస్కృతి భాగస్వామ్య సంస్కృతిని సూచిస్తుంటే ఇటీవలి కాలం వరకు అమల్లో ఉన్న కమ్యూనిస్టు దేశాలలోని రాజకీయ సంస్కృతి అధీన సంస్కృతికి ప్రాతినిధ్యం వహిస్తే మరి అభివృద్ధి చెందుతున్న మూడు ప్రపంచ దేశాలలోని రాజకీయ సంస్కృతి ఎటువంటి రూపురేఖలను దిద్దుకొంటున్నది

అభివృద్ధి చెందిన సమాజాలతో పోలిస్తే అభివృద్ధి చెందుతున్న దేశాల్లో రాజ్య వ్యవస్థ నిస్పందేహంగా బలహీనమైంది. ఈ కారణం వల్లనే అనేక వైవిధ్యాలతో రాజకీయ సంస్కృతి ఇంకా స్థిరీకరణ చెందలేదు. అధీన సంస్కృతి కొంతమేరకు రాజ్య వ్యవస్థ బలహీనతకు కారణంగా హేగ్, హారప్‌లు వాదిస్తారు. ( Hague and Martin Harrop - Comparative govemment and Politics - Introduction )

మూడో ప్రపంచ దేశాల్లో స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన తరం జాతీయ, రాజకీయ పౌర సంస్కృతిని రూపొందించటానికి ప్రయత్నం చేస్తున్నది. ప్రాథమిక విద్య, వయోజన విద్య మొదలైన పథకాలు, జాతీయ సంస్కృతిని ప్రోత్సహించటానికి ప్రయత్నిస్తున్నది. ప్రచార, ప్రసార సాధనాలు, పత్రికలు, జాతీయ సమైక్యతను నొక్కి చెబుతున్నాయి.

అయితే మరో వైపు పెరుగుతున్న జనాభా, అందుబాటులోని సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక వెనకబడినతనం, మౌలిక వనరుల కొరత మొదలైన ప్రాంతీయ, తెగపరమైన వైవిధ్యాలను ఎగదోసే జాతీయ, రాజకీయ పౌర సంస్కృతిని బలహీనం చేస్తున్నాయి.

భారత దేశ రాజకీయాలను అధ్యయనం చేసిన మైరన్ వీనర్ భారత రాజకీయ సంస్కృతిని జన బాహుళ్య సంస్కృతి (Mass culture) గా వర్ణించారు. కుల, మత, భాషా, లింగ సామాజిక, సాంస్కృతిక వైవిధ్యాలు జనబాహుళ్య సంస్కృతి అవతరణకు ప్రాతిపదికలయ్యాయి. రాజకీయవేత్తలు సంకుచిత ప్రయోజనాల కోసం కులం, మతం, భాషా, ప్రాంతీయ వైవిధ్యాలను

ఉపయోగించుకొంటున్నారు. ఇటువంటి వర్గాలు ఆర్థిక సహాయం అత్యధిక విద్యా సౌకర్యాలు, రిజర్వేషన్ వసతుల, ఇండ్ల స్థలాల పంపిణీ మొదలైన వాటి సాఫల్యతకే భారతీయ ప్రజానీకం ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నది.

అస్సాంలో మిజో, బోడోలు, బీహార్‌లో జార్ఖండ్‌లు, పశ్చిమబెంగాల్‌లో గూర్ఖాలు, తమిళనాడులో ద్రవిడ వర్గాలు తెగల విధేయులు ప్రాంతీయ విధేయతలకే ప్రాధాన్యమిస్తున్నారు. Primordial loyalties

జాతీయ స్థాయి రాజకీయ పక్షాలు జాతీయ శిష్ట వర్గ సంస్కృతిని అలవరుచుకొన్నప్పటికీ అవి స్థానిక విషయాల్లో ఉపసంస్కృతుల వైవిధ్యాలను తరచూ ఎదుర్కొంటున్నాయి. వివిధ వర్గాల మధ్య విభిన్న ఆసక్తుల మధ్య నిరంతరం తలెత్తే విభేదాలను పరిష్కరించటానికి సామరస్య మార్గాన్ని వెదకటానికి సర్వ సమ్మతి (Consensus) ద్వారా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

## 12.9 విమర్శ

"ఆల్మండ్ వెర్బాల అధ్యయనం" పౌర సంస్కృతి రాజకీయ సంస్కృతికి సంబంధించిన సిద్ధాంతానికి ప్రాధాన్యమిచ్చింది. వారి అధ్యయనానికి సంబంధించి పరిశోధనలో నాల్గు ప్రధానమైన విమర్శలు ప్రస్తావించారు. అవి

1. రాజకీయ సంస్కృతి రాజకీయ వ్యవస్థను ప్రతిబింబిస్తుందే కాని రాజకీయ వ్యవస్థను నిర్ణయించదని బారి (Barry) అభిప్రాయం ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రభావితం చేయగలమని ప్రజలు భావిస్తారు. వాస్తవంలో వారు అంతగా ప్రభుత్వాన్ని ప్రభావితం చేయలేకపోవచ్చు అన్నది వేరే విషయం. అయితే ప్రజాస్వామ్యమే లేకపోతే తమకు మనుగడ ఉండదన్న అభిప్రాయం పశ్చిమ సమాజంలో ప్రజల్లో స్థిరంగా ఉండటం వల్ల అక్కడ పౌర సంస్కృతి ప్రశంసనీయ స్థానంలో స్థిరంగా కొనసాగుతున్నది.

2. పౌర సంస్కృతి ఒక రాజకీయ వ్యవస్థ సుస్థిరతకు సాధనంగా సామాన్యంగా ఉపకరిస్తుందే కాని ప్రత్యేకంగా ప్రజాస్వామ్య మనుగడకు అది పరిమితం కాదు. నిజానికి నిన్నటి వరకు అమల్లో ఉన్న కమ్యూనిస్టు వ్యవస్థలో ప్రజల భాగస్వామ్యం పశ్చిమ ప్రజాస్వామ్యాల్లో కంటే ఎక్కువగానే ఉండాలి. అయితే వాస్తవం అందుకు విరుద్ధంగా ఉంది.

3. ఆల్మండ్, వెర్బాలు తమ విశ్లేషణలో ప్రజాస్వామ్య సుస్థిరతకు ఇచ్చిన ప్రాధాన్యం వాస్తవంలో ఆయా ప్రజాస్వామ్యాల్లో ప్రజల స్వామ్యం ఏ మేరకు ఉందన్నది విమర్శకులు ప్రశ్నిస్తున్నారు. ప్రజాస్వామ్యాల్లో పౌర సంస్కృతి వల్ల ప్రభుత్వ నిర్ణయాల్లో సరళత్వం కనిపిస్తుందన్న వాదాన్ని విమర్శకులు అంగీకరించటం లేదు ఎందుకంటే ఉదారవాదం ప్రజాస్వామ్యాన్ని పరిమితం చేస్తుందంటారు.

4. జాతీయ సంస్కృతికి భిన్నంగా రూపొందుతున్న పౌర సంస్కృతులున్న సమాజాల అధ్యయనాన్ని ఆల్మండ్, వెర్బాలు విమర్శించారు. కొన్ని పాశ్చాత్య సమాజాల్లో కూడా ఉప సంస్కృతులు (Sub-cultures) జాతీయ సంస్కృతికి భిన్నంగా రూపొందుతున్నాయని విమర్శకులు భావించారు. వర్గం, వర్ణం ఎంత తీవ్రంగా ఉన్నాయంటే అవి జాతీయ సంస్కృతికి ఒక సవాలుగా నేడు పాశ్చాత్య దేశాలలో కూడా పరిణమించాయి. అందువల్ల మార్క్సిస్టుల పెట్టుబడిదారీ సమాజాలలోని రాజకీయ సంస్కృతిని వర్గ ప్రాబల్య రాజకీయ సంస్కృతి (Political Culture of the Dominant Class) గా భావిస్తున్నారు.

## 12.10 సారాంశం

ఆధునిక రాజకీయ విశ్లేషణలో పౌర సంస్కృతి ఒక ముఖ్యాంశం. పౌర సంస్కృతి అధ్యయనం ప్రాముఖ్యాన్ని అందరూ గుర్తించినప్పటికీ, రాజకీయ శాస్త్రజ్ఞులు రాజకీయ సంస్కృతి అధ్యయనం పై అనేక రచనలు చేసినప్పటికీ రాజనీతి శాస్త్రంలోని అనేక భావనల్లాగా పౌర సంస్కృతి భావన కూడా చాలా సంక్లిష్టమైంది. దీనిపై జరిగిన అనేక అధ్యయనాలను మనం పరిశీలిస్తే ఈ విషయం బోధపడుతుంది.

రాజకీయ సంస్కృతి అధ్యయనంలో మనకు స్పష్టంగా కనిపించే ఒక ఇబ్బంది ఏమిటంటే అనేక రాజకీయ, సామాజిక చలాంకాల (Variables ) ప్రాముఖ్యాన్ని తగ్గించటానికి చేసే ప్రయత్నం - ముఖ్యంగా పాశ్చాత్య ఉదారవాద ప్రజాస్వామ్యాలను దృష్టిలో ఉంచుకొని చేసిన అధ్యయనాల్లో దీన్ని మనం స్పష్టంగా గమనించవచ్చు.

రాజకీయ సంస్కృతి పూర్తి రూపాన్ని చిత్రించటం చాలా కష్టమని కొందరు భావిస్తారు. ఎందుకంటే ఒక రాజకీయ వ్యవస్థలోని సమస్త ప్రజానీకం వైఖరులు, అభిప్రాయాలు, అభిరుచులు పూర్తిగా అధ్యయనం చేసి అంచనా చేయటం సాధ్యం కాదు. అలాగే విలువలకు, ప్రభుత్వ నిర్వహణకు మధ్య లంకెను నిర్ధారించటం అన్ని సందర్భాల్లోను, అన్ని సమాజాల్లోను సాధ్యం కాదు. ప్రజాస్వామ్యాల్లో కూడా అనుభవ పూర్వక సిద్ధాంతాలకు రాజకీయ సంస్కృతికీ మధ్య చాలా వ్యత్యాసం కనిపిస్తుంది.

అలాగే రాజకీయ సంస్కృతికి సంబంధించిన సిద్ధాంతాలు, సాంప్రదాయక సిద్ధాంతాల కంటే ఏ విధంగాను ఎరుగ్గా లేవని విమర్శకులు భావిస్తారు. బేజ్‌హాట్, డీటోక్వెవెల్లి, డైసీ ఇంకా అనేక మంది సాంప్రదాయిక రచయితలు వక్కాణించిన రాజకీయ విలువలను ప్రతీకలను, ప్రస్తుత పౌర సంస్కృతికి సంబంధించిన అధ్యయనాలు వ్యక్తం చేస్తున్నాయి. అయితే సదరు రచనలన్నీ అభిప్రాయ ప్రకటనలే, ( Impressionstic ) కాని వాస్తవాలను ప్రతిబింబించేట్లు లేవు. ముఖ్యంగా మూడో ప్రపంచ దేశాలకు సంబంధించినంత వరకు "రాజకీయ సంస్కృతి" అధ్యయనం ఇటీవలి కాలంలో విశేష ప్రాధాన్యం సంతరించుకుంది.

## 12.11 నమూనా ప్రశ్నలు

వ్యాసరూప ప్రశ్నలు

1. పౌర సంస్కృతి భావనకు ఆల్మండ్ వెర్బాలు చేసిన సేవలను వివరించండి
2. ప్రపంచ దేశాలలో పౌర సంస్కృతిని చర్చించండి
3. పౌర సంస్కృతి అనగా నేమి?

## లఘు ప్రశ్నలు

1. ఉప సంస్కృతి
2. సంకుచిత రాజకీయ సంస్కృతి

## 12.12 చదువదగిన గ్రంథాలు :


1. ఆల్మండ్ అండ్ వెర్బా - ది సివిక్ కల్చర్
2. ఆచార్య డి యస్ నాయుడు & కె.రామచంద్రమూర్తి - తులనాత్మక రాజకీయాలు
3. ఆల్మండ్ అండ్ పొవెల్ - కంపారిటివ్ పొలిటిక్స్


డా॥ కె. రామచంద్రమూర్తి

(DPS 21)

M.A. (Final) DEGREE EXAMINATION, JUNE 2010.

Second Year

Political Science

Paper I — COMPARATIVE POLITICS

Time : Three hours. Maximum : 100 marks

Answer any FIVE questions.

All questions carry equal marks.

1. What do you mean by comparative politics? Explain the nature and scope of comparative politics.
తులనాత్మక రాజకీయాలనగానేమి? మరియు తులనాత్మక రాజకీయాల స్వరూపం మరియు దాని పరిధిని గూర్చి చర్చించుము.

2. Define political socialization. And what are the main agents of political socialization.
రాజకీయ సామాజీకరణను నిర్వచించుము మరియు రాజకీయ సామాజీకరణ యొక్క ప్రధాన అంశాలేమిటి?

3. Evaluate the nature and structure of party systems in India and Pakistan.
భారత్ మరియు పాకిస్తాన్ దేశాలలోని పార్టీ వ్యవస్థలను మరియు వాటి స్వరూపాలను గూర్చి అంచనా వేయుము.

4. Examine Lucian Pge's views on political development.

రాజకీయ అభివృద్ధిపై లూసియన్ యొక్క భావాలను పరిశీలించుము.

5. Discuss the meaning, nature and characteristics of political ideology.

రాజకీయ సిద్ధాంతం యొక్క అర్థాన్ని, స్వరూపాన్ని మరియు దాని లక్షణాలను గూర్చి చర్చించుము.

6. Define 'constitutionalism' and distinguish it from "constitution" and "constitution Government".

"రాజ్యాంగవాద" పదాన్ని నిర్వచించుము మరియు "రాజ్యాంగానికి", "రాజ్యాంగ ప్రభుత్వానికి" మధ్యగల వ్యత్యాసాలను పేర్కొనుము.

7. Critically examine the problems of democracy in developing countries.

అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఉన్న ప్రజాస్వామ్యానికి గల సమస్యలను గూర్చి విమర్శనాత్మకంగా పరిశీలింపుము.

8. Define 'civic culture'. Discuss its importance in the study of comparative politics.

పౌర సంస్కృతిని నిర్వచించుము. తులనాత్మక రాజకీయాల అధ్యయనంలో పౌర సంస్కృతి యొక్క ప్రాముఖ్యతను గూర్చి చర్చించుము.

9. Discuss the characteristic features and functions of pressure groups.

ప్రభావ వర్గాల లక్షణాలను మరియు విధులను గూర్చి చర్చించుము.

10. Write short notes on any TWO of the following :

(a) Political modernisation.

(b) Political mobilization.

(c) Neo-colonialism.

(d) Globalization.

క్రింది వాటిలో రెండింటికి లఘువ్యాఖ్య వ్రాయుము :

(a) రాజకీయ ఆధునికీకరణ.

(b) రాజకీయ సమీకరణ.

(c) నవీన వలసవాదం.

(d) ప్రపంచీకరణ.

**(DPS 21)**

M.A. (Final) DEGREE EXAMINATION,
DECEMBER 2010.

Political Science

Paper I — COMPARATIVE POLITICS

Time : Three hours Maximum : 100 marks

Answer any FIVE questions.

All questions carry equal marks.

1. What do you mean by comparative politics? Explain the nature and scope of comparative politics.

తులనాత్మక రాజకీయాలనగానేమి? తులనాత్మక రాజకీయాల స్వభావము మరియు పరిధిని గూర్చి వివరింపుము.

2. Examine Samuel Huntington's views on political development and political decay.

రాజకీయాభివృద్ధి మరియు రాజకీయ క్షీణతలపై శ్యామూల్ హంటింగ్‌టన్ యొక్క భావాలను పరిశీలించుము.

3. Describe the major changes and landmarks of comparative politics after 1945.

1945 తర్వాత తులనాత్మక రాజకీయ అధ్యయనంలో సంభవించిన ప్రధాన మార్పులు, ఘట్టాలను వర్ణించుము.

4. Critically examine the dependence theory.

పరాధీనత సిద్ధాంతాన్ని విమర్శనాత్మకంగా పరిశీలింపుము.

5. Examine the basic features of parliamentary form of government. Explain the merit and demerits.

పార్లమెంటరీ తరహా ప్రభుత్వ ప్రధాన లక్షణాలను పరిశీలించుము దాని లాభనష్టాలను వివరింపుము.

6. Define representation. What are the characteristics of proportional representation.

ప్రాతినిధ్యం అనగానేమి? నైష్పత్తిక ప్రాతనిధ్య పద్ధతి యొక్క లక్షణాలేవి?

7. Discuss the role of political culture in the development of political system.

రాజకీయ వ్యవస్థ అభివృద్ధిలో రాజకీయ సంస్కృతి యొక్క పాత్రను గూర్చి చర్చించుము.

8. What are the causes for the birth of social and political movements?

సామాజిక మరియు రాజకీయ ఉద్యమాలకు దారితీసే కారణాలేవి?

9. Critically examine the interrelationships between executive legislature and judiciary in democratic political systems.

ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థలలో కార్యనిర్వాహక శాసన మరియు న్యాయశాఖల మధ్యగల పరస్పర సంబంధాలను గూర్చి విమర్శనాత్మకంగా పరిశీలించుము.

10. Write short notes on any TWO of the following :

(a) Group theory

(b) Civil culture

(c) Political parties

(d) Neo-colonilization.

క్రింది వాటిలో రెండింటికి లఘు వ్యాఖ్యలు వ్రాయుము :

(a) సమూహ సిద్ధాంతము

(b) పౌర సంస్కృతి

(c) రాజకీయ పార్టీలు

(d) నయా వలసవాదము.

**(DPS 21)**

# M.A. DEGREE EXAMINATION, MAY 2011.

Second Year

Political Science

Paper I — COMPARATIVE POLITICS

Time : Three hours Maximum : 100 marks

Answer any FIVE questions.

All questions carry equal marks.

1. Give an account of the growth of the study of comparative politics.

   తులనాత్మక రాజకీయాల అధ్యయన పెరుగుదలను వివరింపుము.

2. Examine the Lucian Pye's analysis of concept of development syndrome.

   లూసియన్‌పై అభివృద్ధి పంథా భావనను విశ్లేషించిన విధానమును పరిశీలింపుము.

3. Discuss the meaning and nature of political culture.

రాజకీయ సంస్కృతి యొక్క అర్థాన్ని మరియు స్వభావాన్ని చర్చింపుము.

4. Evaluate the impact of region and religion in the nation-building process with special reference to Pakistan.

పాకిస్థాని, దృష్టిలో ఉంచుకొని జాతి – నిర్మాణంలో ప్రాంతము మరియు 'మతము' యొక్క ప్రభావమును మదింపు చేయుము.

5. Discuss the meaning, nature and general characteristics of political ideology.

రాజకీయ తత్వ సిద్ధాంతము యొక్క అర్థంను, స్వభావాన్ని మరియు దాని సాధారణ లక్షణాలను చర్చింపుము.

6. What is Civil Culture? Explain its role in comparative politics.

సౌరసంస్కృతిని వివరించి, తులనాత్మక రాజకీయాలలో దాని పాత్రను విపులీకరింపుము.

7. Explain the growing importance of constitutionalism in the multi-nation of state system.

వివిధ జాతి రాజ్య వ్యవస్థలో రాజ్యాంగతా వాదము పెరుగుతున్న ప్రాధాన్యతను వివరింపుము.

8. Discuss the importance of Elections in developing democracies.

అభివృద్ధి చెందుతున్న ప్రజాస్వామ్య దేశాంలో ఎన్నికల యొక్క ప్రాధాన్యతను చర్చింపుము.

9. Explain the nature, role and importance of political parties.

రాజకీయ పార్టీల స్వభావాన్ని పాత్రను మరియు ప్రాధాన్యతను వివరింపుము.

10. Write short notes on any TWO of the following :

(a) Monitory Representation.

అల్ప సంఖ్యాకుల ప్రాతినిధ్యము.

(b) Political socialisation.

రాజకీయ సామాజీకరణము.

(c) Ethnicity.

యత్నిసిటి.

(d) Political mobilisation:

రాజకీయ సమీకరణము.

(కత్తిరించి పంపవలెను)

## అధ్యాపకులు, విద్యార్థుల సలహాలు, సూచనలు :

అధ్యాపకులు, విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్‌కు సంబంధించిన సలహాలు, సూచనలు, ముద్రణ దోషాలు తెలియపరచినచో, పునర్ముద్రణలో తగు చర్యలు తీసుకొనగలము. తెలియపరచవలసిన చిరునామా : **డిప్యూటీ డైరెక్టర్, దూరవిద్యా కేంద్రం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్ – 522 510.**

| Course | Year | Paper No. & Title |
|---|---|---|
| M.A. Political Science | IInd year | Paper - I : Comparative Politics |

(కత్తిరించి పంపవలెను)